


మనసులో
# మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 189: ఆదివారం 8 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25:- వెలరూ/ 7-
శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



### ప్రపంచ గమనంలో భారతీయులదే
# కీలక పాత్ర
### ఎక్కడికి వెళ్లినా భారతీయ నిపుణులు కనిపిస్తారు

**గ్రీన్ ఎనర్జీలో స్వయం సమృద్ధితో పాటు ఎగుమతికి అవకాశం**

**త్వరలో రివర్స్ మైగ్రేషన్ కూడా సాధ్యమే**

**సంతానోత్పత్తిని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉంది**

**ఢిల్లీ సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు**



**న్యూఢిల్లీ, మార్చి 7:** నిపుణులు, వనరులు ఉన్న చోటుకే అవకాశాలు వెతుక్కుంటూ వచ్చే రోజులు వచ్చాయని, త్వరలోనే 'రివర్స్ మైగ్రేషన్' ప్రారంభమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోస్యం చెప్పారు.గతంలో మన నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రాంతాలకు వెళ్లడం 'మేధో వలస'గా భావించేవారని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని ఆయన విశ్లేషించారు. ప్రపంచ గమనంలో భారతీయుల పాత్ర, నాలెడ్జ్ ఎకానమిలో దేశం సాధించబోతున్న

మిగతా 2 లో



## నీటిపారుదల లస్కర్లకు శుభవార్త

రోజువారీ వేతనం 350 నుంచి 550కి పెంపు
ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

2

### ఆందోళనకరంగా
# ఏపీ ఆర్థికస్థితి
### తప్పుడు లెక్కలతోతప్పుదోవ పట్టించే యత్నం



- అభివృద్ధికి, ఆదాయ లెక్కలకు పొంతనేదీ
- ఎక్స్ వేదికగా పయ్యావుల కేశవ్‌పై బొత్స ఆగ్రహం

**అమరావతి, మార్చి 7:** ఏపీలో ఆందోళనకరమైన ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోందని, కల్పిత జీఎస్‌డీపీ గణాంకాలతో వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రచారం చేస్తున్నారంటూ కాగ్ లెక్కలను మంలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ బహిర్గతం చేశారు.

మిగతా 2 లో




## కల్తీ నెయ్యి కేసులో విజయభాస్కర్‌రెడ్డికి చుక్కెదురు

ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు

2

## నేడు ఇంద్రకీలాద్రిలో మహాకుంభాభిషేకం

2





## జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు అస్వస్థత

అధికారులతో సమీక్ష చేస్తుండగా వాంతులు

వివరాలు 2లో

## డ్రైవర్ హత్య కేసులో కీలక పరిణామం

అనంతబాబు భార్యకు నాన్‌బెయిలబుల్ వారంట్



వివరాలు 3లో

### తిరుమల లడ్డూపై పదేపదే
# అవాస్తవాలు

**చంద్రబాబు కుట్ర రాజకీయాలు**

**జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే విమర్శలు**

**వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి**



వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.

3

### విజయవాడలో
# కాల్పుల కలకలం
### పోలీసులపైకి కాల్పులు చేసేందుకు యత్నం

వ్యక్తిని పట్టుకుని తరలించిన పోలీసులు




**విజయవాడ, మార్చి 7:** విజయవాడలో కాల్పుల ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. పోలీసులపైనే కాల్పులు జరిపేందుకు ఓ దుండగుడు ప్రయత్నించాడు. అయితే, ట్రిగ్గర్ బ్లాక్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. అనంతరం, అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడలోని బాలాజీ హోటల్‌లో పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఓ దుండగుడు పోలీసులపై కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు. ఈ సమయంలో గన్ ట్రిగ్గర్ లాక్ కావడంతో బుల్లెట్ బయటకు రాలేదు. దీంతో, అక్కడ హైడ్రామా చోటుచేసుకుంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు.. సదరు వ్యక్తిని పట్టుకున్నారు. దుండగుడి వద్ద నుంచి 9 ఎంఎం పిస్టల్, ఐదు రౌండ్ల బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు.

మిగతా 2 లో

### పాలల్లో విష రసాయనాలు
# మిళితం

3



ఎసీల్ పూత కారణంగా రసాయనాల ఉత్పత్తి

అవి పాలల్లో కలవడంతో విషపూరితంగా మార్పు

ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు వెల్లడి

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




# విజయవాడలో కాల్పుల కలకలం

మొదటి పేజీ తరువాయి

కాగా, కాల్పులు జరిపిన వ్యక్తిని వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. అతడిని ఈగల్ టీమ్ విచారిస్తున్నట్టు పోలీసులు చెప్పుకొచ్చారు. విజయవాడ బస్టాండ్ సమీపంలోని హోటల్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఊహించని పరిణామం ఎదురైంది. ఓ వ్యక్తి పోలీసులపైనే తుపాకీతో కాల్పులు జరిపేందుకు ప్రయత్నించడం నగరంలో సంచలనంగా మారింది. విజయవాడ పోలీసులు, ఈగల్ అధికారులు బస్టాండ్ సమీపంలోని బాలాజీ హోటల్లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. తనిఖీ చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి అకస్మాత్తుగా తన వద్ద ఉన్న తుపాకీతో అధికారులపై కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు. ఈ సమయంలో నిందితుడు ట్రిగ్గర్ నొక్కినప్పటికీ, టెక్నికల్ లోపం కారణంగా బుల్లెట్ ఛాంబర్‌లోకి రాకపోవడంతో అధికారులు ప్రాణాపాయం నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. కాల్పులు విఫలం కావడంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో పోలీసులు, ఈగల్ అధికారులు ప్రాణాలకు తెగించి అతడిని వెంటాడి పట్టుకున్నారు. అసలు ఆ వ్యక్తి విజయవాడకు ఎందుకు వచ్చాడు, గన్ ఎలా వచ్చింది., ఎవరినైనా హతమార్చేందుకు అతడు కుట్ర పన్నాడా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బహిరంగ ప్రదేశంలో, అది కూడా రద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతంలో ఇలాంటి ఘటన జరగడం సామాన్య ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేసింది.

# జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు అస్వస్తత

**అధికారులతో సమీక్ష చేస్తుండగా వాంతులు**



**రాజమండ్రి, మార్చి 7:** రాజమండ్రి పర్యటనలో ఉన్న జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మాక్వానా శనివారం అస్వస్తతకు గురయ్యారు. ఆయన రాజమండ్రిలో విస్తృత్తంగా పర్యటించారు. ఈ పర్యటనలో కిషోర్ మాక్వానా.. స్వల్ప అస్వస్థతకు గురికావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రాజమండ్రిలోని ఓఎన్జీసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఓఎన్జీసీ అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. సమావేశం జరుగుతున్న సమయంలోనే కిషోర్ మాక్వానా అస్వస్థతకు గురయ్యారు. ఈ సమావేశంలో ఉండగానే ఆయనకు వాంతులు కావడంతో వెంటనే అధికారులు స్పందించి సమీపంలోని డెల్టా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించగా ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతున్నట్లు సమాచారం. అధికారులు వెంటనే స్పందించడంతో ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో కిషోర్ మాక్వానా చికిత్స పొందుతున్నారు.

# నేడు ఇంద్రకీలాద్రిలో మహాకుంభాభిషేకం

**అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు అని, అచ్చన్న**



**విజయవాడ, మార్చి 7:** మహా కుంభాభిషేకం సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మను హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి అచ్చెన్నాయుడు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు దేవస్థానం అధికారులు. అమ్మవారి దర్శనానంతరం కంచి కామకోటి పీఠాధిపతులను హోం మంత్రి అనిత కలిశారు. అనంతరం హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారిని ఎన్నిసార్లు దర్శించుకున్నా తనివి తీరదని తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు మహా కుంభాభిషేకం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈరోజు, రేపు అంతరాలయ దర్శనం నిలిపివేస్తారని అన్నారు. ప్రతి 12 ఏళ్లకు వచ్చే ఈ మహా కుంభాభిషేకం మహోత్సవాన్ని వీక్షించేందుకు లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేక మహోత్సవాలు రెండోరోజుకు చేరుకున్నాయి. రేపు(ఆదివారం) ఉదయం 9:34 గంటలకు ప్రధాన ఘట్టమైన కుంభాభిషేకం జరుగనుంది. మహోత్సవాల్లో భాగంగా కంచి పీఠాధిపతి శంకర జయేంద్ర సరస్వతి కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు.

# ప్రపంచ గమనంలో భారతీయులదే కీలక పాత్ర

మొదటి పేజీ తరువాయి




ప్రగతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారన్నారు. సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో నిర్వహించిన 'రైసినా డైలాగ్' సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. కేంద్రంతో కలిసి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐటీలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందే. డిప్లమసీ, ఫ్లెక్సిబిలిటీ విషయాల్లో భారతీయులకు మంచి పేరుంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోంది. మన దేశం భవిష్యత్‌లో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తుంది. విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం ఏపీ వాళ్లే ఉన్నారు. ప్రస్తుతం అనేక దేశాల్లో వృద్ధులు పెరుగుతున్నారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5శాతమే ఉంది. 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. ఇప్పుడు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండాలని చెబుతున్నా. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తాం. భవిష్యత్‌లో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉంది. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం. విభిన్నంగా ఆలోచించే వారికోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నాం. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్ సిటీలు కూడా నిర్మిస్తున్నాం. భవిష్యత్‌లో ఆరోగ్య రంగంలో పెను మార్పులు వస్తాయి. త్వరలో డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఐటీ రంగం నుండి గ్రీన్ ఎనర్జీ వరకు, జనాభా విధానం నుండి ఏఐ వరకు భవిష్యత్ భారత్ ఎలా ఉండబోతోందో తన విజన్‌ను పంచుకున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ డిప్లొమాట్లు భారతీయులేనని చంద్రబాబు కొనియాడారు. ఎక్కడికి వెళ్లినా స్థానిక సంస్కృతులతో కలిసిపోవడంలో భారతీయులకు మించిన వారు లేరన్నారు. నవ్యాంధ్రను డేటా సెంటర్ల హబ్‌గా మార్చేందుకు గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. భారత్ ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్ సాధిస్తోందని, భవిష్యత్తులో దేశం విద్యుత్తును ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఏఐ , క్వాంటం ఏఐ అల్గారిథమ్స్ రంగాల్లో యువతకు అపారమైన అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. దీనికి నిదర్శనంగా ఇటీవల శిక్షణ కోసం పిలుపునిస్తే 50 వేల మంది యువత రిజిస్టర్ చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. దేశం ఎదుర్కోబోతున్న 'ఏజింగ్' అంటే వృద్ధాప్య జనాభా సమస్యపై చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. గతంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడిన తాను, ఇప్పుడు భవిష్యత్ ప్రమాదాన్ని గుర్తించి 'జనాభా నిర్వహణ' గురించి మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఏపీలో ఫెర్టిలిటీ రేటును 1.5 నుండి 2.1కు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించారు. మూడో బిడ్డ పుడితే రూ. 25 వేల ఆర్థిక సాయంతో పాటు, ప్రతి నెలా రూ. 1,000 అందించాలని నిర్ణయించాం అన్నారు. తల్లిదండ్రులకు ప్రోత్సాహకంగా చైల్డ్ కేర్ లీవ్ వంటి సౌకర్యాలపై ఆలోచన చేస్తున్నాం. గతంలో భారతదేశంలో ఉన్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దేశానికి పెద్ద ఆస్తి అని, ప్రస్తుతం మైక్రో ఫ్యామిలీల వల్ల వస్తున్న మార్పులపై ప్రజల దృక్పథం మారాలని ఆయన పిలుపునిచ్చారు.

# నీటిపారుదల లస్కర్లకు శుభవార్త

**రోజువారీ వేతనం 350 నుంచి 550కి పెంపు**

**ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం**



**అమరావతి, మార్చి 7:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సాగునీటి వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బందికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం తీపి కబురు అందించింది. జలవనరుల శాఖలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న 'లస్కర్ల' దశాబ్దాల కష్టాన్ని గుర్తించి.. వారి రోజువారీ వేతనాన్ని భారీగా పెంచుతూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో వీరికి అందుతున్న అరకొర వేతనాల స్థానంలో.. గౌరవప్రదమైన జీతభత్యాలను కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం జారీ చేసిన జీవో ప్రకారం.. ఇప్పటివరకు లస్కర్లకు చెల్లిస్తున్న రోజువారీ వేతనం రూ.350 నుంచి రూ.550కి పెరిగింది. అంటే ప్రతి రోజూ రూ.200 అదనంగా లబ్ది చేకూరనుంది. నెలకు సగటున లెక్కగడితే.. ఒక్కో కార్మికుడికి సుమారు రూ.6,000 వరకు అదనపు వేతనం లభిస్తుంది. పెరిగిన జీవన ప్రమాణాలు, నిత్యావసర ధరలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ సానుకూల నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ రంగమే వెన్నెముకగా ఉన్న రాష్ట్రంలో.. సాగునీటి పంపిణీ వ్యవస్థను కంటికి రెప్పలా కాపాడేది లస్కర్లే. వీరు సాగునీటి కాలువలు, తూముల ద్వారా పొలాలకు సక్రమంగా నీటిని విడుదల చేయడం.. షట్టర్ల మూసివేత, ఓపెనింగ్ మరియు గేట్ల నిర్వహణను పర్యవేక్షించడం.. కాలువల గట్టుల పటిష్టతను చూడటం, ప్రమాదకరమైన లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టడం.. ఆఖరి ఆయకట్టు రైతు వరకు నీరు అందేలా నిరంతరం పహారా కాయడం వంటి పనులు చేస్తుంటారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ వేతన పెంపు డిమాండ్‌ను పరిష్కరించడం ద్వారా.. క్షేత్రస్థాయిలో పని చేసే కార్మికుల్లో మనోధైర్యం పెరగనుంది. ముఖ్యంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వల్ల వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కలగడమే కాకుండా.. సాగునీటి పంపిణీ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆందోళనకరంగా ఏపీ ఆర్థికస్థితి

**తప్పుడు లెక్కలతోతప్పుదోవ పట్టించే యత్నం**

**అభివృద్ధికి, ఆదాయ లెక్కలకు పొంతనేదీ**

**ఎక్స్ వేదికగా పయ్యావుల కేశవ్‌పై బొత్స ఆగ్రహం**



అమరావతి, మార్చి 7: ఏపీలో ఆందోళనకరమైన ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోందని, కల్పిత జీఎస్‌డీపీ గణాంకాలతో వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రచారం చేస్తున్నారంటూ కాగ్ లెక్కలను మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ బహిర్గతం చేశారు. తప్పుడు లెక్కలపై బొత్స మండిపడ్డారు. ఈ మేరకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కి శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ కౌంటరిచ్చారు. మంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి.. కాగ్ రిపోర్టు డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేయలేక పోతున్నానని చెప్పడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఈ మేరకు విపక్షనేత బొత్స సత్యనారాయణ ఎక్స్ వేదికగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌పై విమర్శలు గుప్పించారు. రాష్ట్రం ప్రస్తుతం ఒక ఆందోళనకర మైన ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాల్లో అది స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, మీ ప్రభుత్వం కల్పితమైన గణాంకాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్న తప్పుడు అభిప్రాయాన్ని కల్పిస్తోంది. వృద్ధిలో ఈ సంవత్సరం రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలలో 3వ స్థానంలో ఉందని మీ ప్రభుత్వం చెప్పుకుంటోంది. అయితే మీ ప్రభుత్వం తరఫున మీరు ఇస్తున్న అంకెలు, గణాంకాలు ఏ స్వతంత్ర సంస్థ విడుదల చేసినవి కావు. ఇవన్నీ చంద్రబాబు కార్యాలయం తయారు చేసిన గణాంకాలు, కాకిలెక్కలు. ఈ గణాంకాలు నిజమైతే, అదే స్థాయిలో ప్రభుత్వ ఆదాయాల్లో కూడా వృద్ధి కనిపించాలి. ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి 9 నెలలకు సంబంధించి విడుదలచేసిన గణాంకాలు చూస్తే ఈ విషయం చాలా స్పష్టంగా వెల్లడి అవుతోంది. మీరు చెప్పుకుంటున్నట్టుగా 'విజనరీ నాయకత్వం' కింద తయారుచేసిన కల్పిత గణాంకాల వల్ల మాత్రమే ఇది సాధ్యమైంది. దీంతోపాటు ఈ ఆర్థిక సంవత్సరపు మొదటి 9 నెలలకు సంబంధించి 23 రాష్ట్రాలకు వచ్చిన ఆదాయాలకు సంబంధించిన ఖాతాలనుకూడా అంఉ అప్‌లోడ్ చేసింది. ఆ రాష్ట్రాలతో పోల్చి చూస్తే పన్ను ఆదాయ వృద్ధి విషయంలో ఆంధప్రదేశ్ పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని తెలుస్తోంది. 23 రాష్ట్రాలలో పన్ను ఆదాయ వృద్ధి విషయంలో ఆంధప్రదేశ్ 22వ స్థానంలో ఉంది ? అంటే కిందనుంచి రెండవ స్థానం. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ స్థూల పన్ను ఆదాయం అదే కాలంలో 9.64? పెరిగింది, కానీ ఆంధప్రదేశ్ పన్ను ఆదాయాలు కేవలం 1.97శాతం మాత్రమే పెరిగాయి. కానీ, మీరు ఆర్థిక రంగంలో ఆంధ్రప్రదేశ్ పనితీరు కేంద్ర ప్రభుత్వాన్ని కూడా మించి ఉందని గొప్పలు చెప్పుకుంటున్నారు. బాధ్యత గల విపక్షంగా వాస్తవాలను మేం శాసన మండలిలో ప్రస్తావించినప్పుడు, రాష్ట్రం చూపుతున్న ఈ నిరాశాజనక ఆర్థిక పనితీరుపై ఒక ఆర్థిక మంత్రిగా మీరు ఆత్మపరిశీలన చేసుకోకుండా, మేం సభద్వారా ప్రజలముందు ఉంచిన ఈ గణాంకాలను ఎగతాళి చేస్తూ, వ్యంగ్యంతో వ్యాఖ్యలు చేయడం నిజంగా దురదృష్టకరం. ఇప్పుడు మేము జతపరిచిన అన్ని పత్రాలను మీరు పూర్తిగా పరిశీలించి, మేము చేసిన ఆరోపణలను ఖండించగలరా? అని మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాను. బాధ్యతగల పదవిలో ఉన్న వ్యక్తిగా మీరు ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని పోస్టులో పేర్కొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లోనూ ఎదగాలి

**వైసిపి అధ్యక్షులు జగన్**



**అమరావతి, మార్చి 7:** మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే వారు పురోగతి సాధించినట్లవుతుందని వైసిసి అధినేత జగన్ తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉన్నప్పుడే కుటుంబం బావుంటుందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో మహిళా సాధికారత కోసం పనిచేశామని, వారిని ప్రోత్సహించామని, 32కుపైగా పథకాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని తెలిపారు.

# తిరుమల లడ్డూపై పదేపదే అవాస్తవాలు

**చంద్రబాబు కుట్ర రాజకీయాలు**

**జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే విమర్శలు**

**వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి**



**అమరావతి, మార్చి 7:** వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని పార్టీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపారని చంద్రబాబు పదేపదే అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు, కెమికల్ కలిపారని దుష్ప్రచారం చేశారు. వైఎస్సార్సీపీని రాజకీయంగా దెబ్బతీయాలని చంద్రబాబు ఎ÷–లాన్. వైఎస్సార్‌సీపీ హయాంలో క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్‌ను తీసుకొచ్చాం. మార్కెట్లో ఫిబ్రవరి 24న కేజీ హెరిటేజ్ నెయ్యి రూ.541 ఉంది. అదే రోజు మార్కెట్‌లో ఇందాపూర్ నెయ్యి రూ.578గా ఉంది. కేజీ అమూల్ నెయ్యిని రూ.525కే ఇస్తున్నారు' అని సజ్జల తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డూలో జంతు కొవ్వు కలవలేదని కేంద్ర దర్యాప్తు బృందం ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సుప్రీంకోర్టు తెలిపిందని అన్నారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని చెప్పిన తర్వాత కూడా సీఎం, డిప్యూటీ సీఎం, చివరికి హోం మంత్రి కూడా దిగజారి మాట్లాడుతున్నారని చెప్పారు. వారి తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో కూటమి నేతలు లేనిపోనివన్నీ మాట్లాడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కూటమి నేతలు భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దు. లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేయడానికి కులాల ప్రస్తావన తీసుకురాకూడదు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు పెట్టినా కూటమిని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాజకీయాల్లో ఉన్నారు.. ప్రజలకు మంచి చేయండి.. అని అన్నారు.

# పరిశోధనలు సమాజ వికాసానికే కావాలి

**గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్**

**పద్మావతి మహిళా వర్సిటీ 22వ స్నాతకోత్సవం క్షిపణి**

**శాస్త్రవేత్త శశికళ సిన్హాకు గౌరవ డాక్టరేట్ ప్రదానం**




**తిరుపతి, మార్చి 7:** విశ్వవిద్యాలయాల్లో జరిగే పరిశోధనలు కేవలం ప్రయోగశాలలకే పరిమితం కాకుండా, సమాజ అభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. శనివారం తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శాస్త్ర సాంకేతిక రంగంలో విశేష సేవలు అందించిన ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త శశికళ సిన్హాకు ఈ సందర్భంగా గవర్నర్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ వేడుకలో భాగంగా విశ్వవిద్యాలయంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 102 మంది విద్యార్థులకు బంగారు పతకాలను, మరికొందరికి నగదు బహుమతులను అందజేశారు. మొత్తం 2,591 మంది విద్యార్థులకు పీహెచ్‌డీ, ఎంఫిల్, పీజీ డిగ్రీలను ప్రదానం చేశారు. చదువుకున్న మహిళలు కేవలం తమ కుటుంబాలకే కాకుండా దేశ ఆర్థిక పురోగతికి, సామాజిక స్థిరత్వానికి ప్రధాన కారణమవుతారని గవర్నర్ పేర్కొన్నారు. విద్య అనేది కేవలం ఉద్యోగ అవకాశాలకే కాకుండా బాధ్యతను, లక్ష్య నిర్దేశాన్ని ఇస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. పద్మావతి విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిశోధనలు ఇప్పటికే అనేక జాతీయ సంస్థలకు ఉపయోగకరంగా ఉండటం అభినందనీయమని గవర్నర్ కొనియాడారు. తన ప్రసంగం ముగింపులో 'దేవి మహత్యం'లోని శ్లోకాలను పఠించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సతీమణి సమీరా నజీర్, తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ, నగరపాలక సంస్థ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే, వివిధ విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్‌లర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీశైలంలో శృంగేరి పీఠాధిపతి

**శ్రీశైలం, మార్చి 6:** శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురు విధుశేఖర భారతీ మహాస్వామి శ్రీశైలానికి శనివారం రాత్రి వచ్చారు. సాక్షి గణపతిని దర్శించుకున్నారు. ముందుగా ఈవో శ్రీనివాసరావు, అధికారులు, అర్చక వేదపండితులు ఘనంగా స్వాగతం పలికారు. పీఠాధిపతి ఆదివారం పాలధార పంచధార క్షేత్రంలో శారదాదేవి అమ్మవారు, ఆదిశంకరాచార్యుల విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొననున్నారు.

## సెక్స్ రాకెట్ ముఠా లిస్టు ఇరాన్ దగ్గర ఉంది

**నితీష్‌ను మింగినట్లే చంద్రబాబును బీజేపీ మింగబోతుంది**


**కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్**



**కడప, మార్చి 7 :** సెక్స్ రాకెట్ ముఠా లిస్టు ఇరాన్ దగ్గర ఉందని, ఆ లిస్టు బయటపడుతుందని దేశాధినేతలు భయపడుతున్నారని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ విమర్శించారు. ఈ మధ్యకాలంలో ప్రపంచంలో ఉన్న దేశాధినేతలు పొరపాట్లు చేయడం ప్రారంభించారని, సెక్స్ రాకెట్‌లో ఇరుక్కుపోయారని, ఎప్‌స్టీన్ అనే వ్యక్తి ఒక సెక్స్ బ్రోకరని, దేశాధినేతలకు ఉన్న వ్యక్తిగత బలహీనతలను ఆసరాగా చేసుకుని వాడుకున్నాడని అన్నారు. శనివారం కడప ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతికొద్ది రోజుల్లో ఆర్థిక మాంద్యం రాబోతోందని, రూపాయి విలువ పడిపోతుందని పేర్కొన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పోతాయని, నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ కాలం వరకూ భారతదేశం హుందాగా ఉందని అన్నారు. రష్యా నుంచి 30 రోజుల పాటు చమురు దిగుమతి చేసుకునేందుకు అమెరికా ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి రావడాన్ని బట్టి ఎన్‌డిఎ ప్రభుత్వం ట్రంప్‌కి ఎంతలా సరెండర్ అయిందో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. నితీష్ కుమార్ బీజేపీ ప్రభుత్వానికి లంగిపోయారని, బీజేపీ, ఉత్తరప్రదేశ్‌ను ఎలా కబళించిందో బిహార్‌ను కూడా అలాగే మింగేయబోతోందని అన్నారు. నితీష్‌ను మింగినట్లే చంద్రబాబును కూడా బిజెపి మింగబోతోందని విమర్శించారు.

# జగన్ మద్య నిషేధం వెనక అసలు కథ ఇదేనా

**ఆంగ్ల పత్రిక కథనాన్ని కోట్ చేసిన లోకేశ్**



**అమరావతి,మార్చి 7:** ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి , గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి నారా లోకేశ్ మరోసారి విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వం ఇచ్చిన మద్య నిషేధం హామీ గురించి ప్రస్తావిస్తూ.. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మంత్రి లోకేశ్ సంచలన పోస్ట్ చేశారు. ఒక ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని తన ట్వీట్‌కు అటాచ్ చేసిన మంత్రి.. 2019 ఎన్నికల్లో జగన్ ఇచ్చిన 'మద్య నిషేధం' హామీ వెనుక ఇదే నిజమైన స్టోరీనా అంటూ వ్యాఖ్యలు చేశారు.'ప్రతి నెలా రూ.100 కోట్లు కిక్‌బ్యాగ్స్, రూ.3,500 కోట్లు మనీ లాండరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెలికి తీసిన రూ.1,048 కోట్ల లావాదేవీల జాడ ఎక్కడ' అని ప్రశ్నించారు. ఒక ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని తన ట్వీట్‌కు అటాచ్ చేసిన లోకేశ్... '2019 ఎన్నికల్లో జగన్ మీరు ఇచ్చిన మద్య నిషేధం హామీ వెనుక ఇదే నిజమైన స్టోరీనా. మీరు మద్య నిషేధం గురించి ప్రసంగిస్తూ ఉండగానే ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ మద్యం వేలాది కుటుంబాలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నాశనం చేసింది. ఇదే టైంలో మీ అనుచరుల జేబులు వేల కోట్ల రూపాయలతో నిండిపోయాయి. ఏపీ ప్రజలకు మీరు సమాధానం చెబుతారా? లేక మౌనంగా ఉండడమే మంచిదని అనుకుంటున్నారా?' అని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు.

## కల్తీపాల ఘటనలో మరొకరు మృతి

**11కు మృతుల సంఖ్య**

**తొమ్మిది మందికి వెంటిలేటర్లపై చికిత్స**

**రాజమహేంద్రవరం, మార్చి 7 :** తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో సంచలనం సృష్టించిన కల్తీ పాల సంఘటనలో శనివారం మరొకరు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 11కు చేరింది. రాజమహేంద్రవరంలోని ఆర్‌టీవో కార్యాలయం ఎదురుగా ఉన్న ఆనాల ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న బళ్ల అనంతలక్ష్మి (72) కల్తీపాల ఘటనలో గత నెల 17వ తేదీ నుంచి చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించారు. ఇదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న ఇద్దరు కల్తీపాల సంఘటనలో పది రోజుల క్రితం మృతి చెందారు. అనంతలక్ష్మి మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. మరో తొమ్మిది మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.




## కల్తీ నెయ్యి కేసులో విజయభాస్కర్‌రెడ్డికి చుక్కెదురు

**ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు**

**అమరావతి, మార్చి 7:** కల్తీ నెయ్యి కేసులో నిందితుడిగా ఉన్న టీటీడీలో డెయిరీ నిపుణుడు విజయభాస్కర్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట దక్కలేదు. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు పూర్తయి ప్రాథమిక చార్జ్ షీట్ దాఖలు చేయడంతో బెయిల్ ఇవ్వాలని మోహన్ రెడ్డి వాదించారు. హవాలా మార్గంలో పిటిషనర్‌కు 75 లక్షల రూపాయలు అందాయని సీబీఐ తరఫు న్యాయవాది సురేష్ కుమార్ కోర్టుకు వివరించారు. కాగా, సికింద్రాబాద్‌కు చెందిన విజయభాస్కర్‌రెడ్డిని టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో నిందితుడిగా(ఏ34) చేరుస్తూ గత నవంబరు 23న నెల్లూరు ఏసీబీ కోర్టులో సిట్ మెమో దాఖలు చేసింది. అర్హత లేని డెయిరీలకు సహకరించడం ద్వారా ఆయా సంస్థల నుంచి ఆయన భారీగా లబ్ధి పొందారని సిట్ తెలిపింది. ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డెయిరీ ఎండీ జగ్‌మోహన్ గుప్తా నుంచి రూ.2.50లక్షలు లంచంగా తీసుకున్నారని వెల్లడించింది. ఆల్ఫా డెయిరీ ప్రతినిధుల నుంచి 8 గ్రాముల గోల్డ్ కాయిన్.. వైష్ణవి, భోలేబాబా, మాల్‌గంగా, ప్రీమియర్ ఫుడ్స్ తదితర డెయిరీల నుంచి హైదరాబాద్‌లోని హవాలా ఏజంట్ ద్వారా మొత్తం రూ.83 లక్షలు లంచంగా తీసుకున్నారని ఆరోపించింది.

## పాలల్లో విష రసాయనాలు మిళితం

**ఎంసీల్ పూత కారణంగా రసాయనాల ఉత్పత్తి**

**అవి పాలల్లో కలవడంతో విషపూర్తింగా మార్పు**

**ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు వెల్లడి**



**అమరావతి, మార్చి 7:** రాజమండ్రిలో కల్తీ పాల మరణాలపై ఫోరెన్సిక్ ల్యాబ్ సంచలన విషయాలు వెల్లడించింది. ఈ కేసులో ఐదుగురి మరణాలకు సంబంధించిన ల్యాబ్‌ల నుంచి వచ్చిన తుది రిపోర్టును శనివారం అధికారులు వెల్లడించారు. ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం.. పాల వ్యాపారి సరఫరా చేసిన పాలలో 'విషపూరిత కెమికల్ కలిసినట్లు నిర్ధారణ అయ్యింది. రసాయనాలు కలిసిన కల్తీ పాలను తాగడం వల్ల బాధితుల కిడ్నీలు పూర్తిగా దెబ్బతిని వారు మరణించినట్లు అధికారులు వెల్లడించారు. కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన అడ్డాల గణెశ్వరరావు 'వరలక్ష్మి పాల కేంద్రం' పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్నాడు. పాలను నిల్వ చేసే ఫ్రీజర్ లీక్ అవ్వడంతో, ఆ ప్రదేశంలో ఎం–సీల్ తో అతికించాడు. అయితే, గత నెల 15వ తేదీన పాల కేంద్రంలోని పాలు చేదుగా ఉన్నాయని కొంతమంది ఖాతాదారులు ఫిర్యాదు చేసినప్పటికీ, వ్యాపారి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. మరుసటి రోజు కూడా అవే పాలను రాజమండ్రిలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేశాడు. ఫ్రీజర్ నుంచి లీక్ అయిన రసాయనాలు పాలలో కలవడం వల్లే అవి విషతుల్యంగా మారినట్టు దర్యాప్తులో తేలింది. పోలీసులు అక్కడ ఉన్న ఫ్రిజర్‌తో పాటు ఇతర పదార్థాలను స్వాధీనం చేసుకొని ల్యాబ్‌కు పంపగా ఈ షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. గత నెల 16న ఈ కల్తీ పాలు సేవించి అస్వస్థతకు గురైన 20 మందిలో ఇప్పటి వరకు 10 మంది మరణించారు. మిగిలిన 10 మంది ఇంకా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దారుణానికి బాధ్యుడైన అడ్డాల గణెశ్వరరావును పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆయనపై 9 కేసులు నమోదయ్యాయి. డీఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది.

## డ్రైవర్ హత్య కేసులో కీలక పరిణామం

**అనంతబాబు భార్యకు నాన్‌బెయిలబుల్ వారంట్**

**కాకినాడ, మార్చి 7:** డ్రైవర్ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ అనంత బాబు భార్య అనంత లక్ష్మీ దుర్గపై జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఈ ఆదేశాలు జారీ చేశారు. కేసుకు సంబంధించి కోర్టు ముందు హాజరు కాకపోవడంతో అనంత లక్ష్మి దుర్గపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం అనంత లక్ష్మి దుర్గ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆమెను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు. ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. కేసు దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో పోలీసులు మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ హత్య కేసులో ఆయన భార్య అనంత లక్ష్మిదుర్గ అలియాస్ రోజా పాత్ర ఉందని పోలీసులు పేర్కొంటూ అనుబంధ చార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేసిన విషయం విదితమే.. దీంతో ఆమెను ఈ కేసులో ఏ–2గా చేర్చిన పోలీసులు అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. డ్రైవర్ సుబ్రమణ్యం హత్యలో అనంత లక్ష్మిదుర్గ ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు కీలక ఆధారాలను కూడా అనుబంధ చార్జిషీట్‌కు జత చేశారు. ప్రస్తుతం ఆమె పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులు ఆమె కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఈ డ్రైవర్ హత్య కేసు అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. ప్రారంభ దర్యాప్తులో అనంతబాబును మాత్రమే ప్రధాన నిందితుడిగా చేర్చినప్పటికీ, తర్వాతి దర్యాప్తులో ఆయన భార్య పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే ఆ సమయంలో ఆమె పేరు ఎఫ్ఐఆర్ లేదా చార్జిషీట్‌లో చేర్చలేదు. ఇప్పుడు అనంత లక్ష్మిదుర్గపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేయడం ఆసక్తికరంగా మారింది..



సంపాదకీయం

# మహిళలకు వందనాలు!

భారతీయ సంస్కృతిలోనే స్త్రీలకు అత్యంత గౌరవం ఉంది. అనాదిగా స్త్రీని పరమ పూజ్యనీయంగా చూసే వారు. అందుకేనేమో మన ఇతిహాసంలో మహిళనే ఎక్కువగా గౌరవించేవారు. సతీ అనసూయ, సతీ అరుంధతి, సీత, సావిత్రి, ద్రౌపది ఇలా గౌరవప్రదమైన స్థానాల్లో స్రీలు ఉండేవారు. అమ్మవారిగా కూడా కాళీ, లక్ష్మి, సరస్వతి, దుర్గా ఇలా పూజలు నిర్వహించేవారం. నదులకు కూడా గంగా, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, పేర్లతో గౌరవించుకున్నాం. ఇంతటి ఉత్కృష్టత కలగిన మన చరిత్ర నుంచి మనం పక్కకు తప్పుకున్నామా అన్న బాధ కలుగుతోంది. స్త్రీని స్త్రీగా కాకుండా ఆటవస్తువుగా, భోగవస్తువుగా చూస్తున్న తీరుకు తలదించుకోవాలి. స్త్రీకి ఇప్పుడు గౌరవంగా చేస్తున్నందుకు సిగ్గుపడాలి. యత్రనార్యంతు పూజ్యంతే.. అన్న ఆర్యోక్తికి భిన్నంగా మన ప్రవర్తన, మన నడత మారడం ఆందోళనకరం. ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవారుల జరుపుకుంటున్నా మార్పులు రావడం లేదు. సమాజంలో మృగాళ్లు విజృంభిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోక పోవడం కూడా ఓ కారణం. మన సమాజం గతంలో ఇచ్చిన గౌరవాన్ని మళ్లీ పునరుద్ధరించుకోవాల్సి ఉంది. మహిళలకు అన్నరంగాల్లో పెద్దపీట వేసేలా ప్రతిన తీసుకోవాలి. ఏటా అంతర్జాతీయ దినోత్సవాలను కాకుండా నిత్యం మనమంతా మహిళలను గౌరవించేలా మన సమాజాన్ని మార్చుకోవాలి. మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సొవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రల్లో బాధ్యతగా ఇమిడి పోతోంది. సమాజంలో మగవారితో సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. అంతెందుకు యుద్ధరంగంలోనూ మహిళ సమర్థంగా తన బాధ్యతలను నిర్వహిస్తోంది. అంటే ఆమెకు ప్రోత్సాహం అందిస్తే ..ఎంతటి పాత్రను అయినా అవలీలగా పోషించే శక్తి మహిళ సొంతం. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరివించే రోజు. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు. 1909 ఫిబ్రవరి 28న జాం న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కోయిల్ నగరంలోని రెడీమెడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు. ఈ నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది.లింగ సమానత్వాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం.ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు(పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హామిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు. అమ్మ, గురువు, అక్క, చెల్లి,భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞతలు అదే విధంగా అభినందనలు తెలపడం మన బాధ్యత. విధి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించినట్లుగా అవుతుంది. అందుకే మనమంతా మాతృమూర్తి అయిన స్త్రీలను గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇంటినుంచే ఈ ఆచారం రావాలి. సమాజంలో ఆమె గౌరవాన్ని కాపాడాలి. అప్పుడే మన సంస్కృతిని ముందుకు తీసుకుని పోగలం. అంతేగాకుదు మహిళ లేకుంటే మనుగడ లేదని, సృష్టి లేదని గుర్తించాలి.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# ట్రంప్ తదితరుల హత్యకు ప్లాన్

- ఇరాన్ ప్రోద్బలంతో రంగంలోకి ఆసిఫ్ మర్చంట్
- పాకిస్థానీని దోషిగా తేల్చిన స్థానిక కోర్టు





**న్యూయార్క్, మార్చి 7:** డోనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ప్లాన్ చేసిన కేసులో పాకిస్థానీ వ్యక్తిని అమెరికా న్యాయశాఖ శుక్రవారం దోషిగా తేల్చింది. ఇరాన్ ఆదేశాల ప్రకారం అతను అమెరికా రాజకీయ వేత్తలను హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు అమెరికా న్యాయశాఖ ఆరోపించింది. నిందిత వ్యక్తిని ఆసిఫ్ మెర్చంట్‌గా గుర్తించారు. 2020లో ఇరాన్ మిలిటరీ నేత ఖాసిమ్ సొలేమని హత్యకు ట్రంప్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో పాటు కొందరు అమెరికా నేతలను హత్య చేయాలని ఆసిఫ్ మెర్చంట్ ప్లాన్ చేశారు. దీని కోసం అమెరికాలో కొందర్ని రిక్రూట్ చేసేందుకు అతను ప్లాన్ చేశాడు. ఆసిఫ్ టార్గెట్‌లో ట్రంప్‌తో పాటు జో బైడెన్, నిక్కీ హేలీ కూడా ఉన్నారు. ఇరాన్ అధికారుల ఆదేశాల ప్రకారం అమెరికా నేతల హత్య కోసం ఆసిఫ్ రిక్రూట్మెంట్‌కు పాల్పడ్డాడని, దీన్ని ఉగ్రవాద చర్యగా భావిస్తున్నామని అమెరికా న్యాయశాఖ పేర్కొన్నది. న్యూయార్క్ సిటీ కోర్టు ఈ కేసుపై గత వారం వాదనలు జరుగుతున్నాయి. అయితే ఇరాన్‌లోని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్‌తో కలిసి హత్యలకు ప్లాన్ చేసినట్లు ఆసిఫ్ మర్చెంట్ అంగీకరించాడు. అయితే టెహ్రాన్‌లో ఉన్న తన ఫ్యామిలీని కాపాడుకోవాలన్న భయంతో ఆ పనిచేసినట్లు చెప్పాడు. ఇరాన్ టాప్ కమాండర్ ఖాసీం సులేమాని హత్యకు ప్రతీకారంగా.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో సహా ఇతర రాజకీయ నేతల హత్యకు కుట్రలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటోన్న పాకిస్థాన్ వ్యాపారి ఆసిఫ్ మర్చంట్ ను యూఎస్‌లోని బ్రూక్లిన్ న్యాయస్థానం దోషిగా తేల్చింది. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. ఇరాన్‌తో సంబంధాలున్న అతడికి ఈ కుట్ర కేసులో జీవిత ఖైదు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ వద్ద ఆసిఫ్ మర్చంట్ శిక్షణ పొందినట్లు రుజువైందని అమెరికా న్యాయస్థానం పేర్కొంది. ప్రముఖ రాజకీయ నాయకుల హత్య కోసం ఐఆర్‌జీసీ తనను 2024లో అమెరికాకు పంపించిందని అతడు విచారణలో అంగీకరించాడు. అయితే, తుది లక్ష్యం ఎవరనేది తనకు వెల్లడించలేదని తెలిపాడు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, మాజీ అధ్యక్షుడు జో బైడెన్ , 2024 అధ్యక్ష రేసులో ఉన్న నిక్కీ హేలితో సహా పలువురు కీలక రాజకీయ నేతలు తమ టార్గెట్‌లో ఉన్నట్లు పేర్కొన్నాడు. అయితే, ఈ ఆరోపణలను ఇరాన్ గతంలోనే ఖండించింది. ఈ హత్య కుట్రతో తమకు సంబంధం లేదని తెలిపింది. పాకిస్థాన్‌లోని పలు బ్యాంకుల్లో కొన్నేళ్ల పాటు పనిచేసిన ఆసిఫ్.. ఆ తర్వాత వస్త్ర వ్యాపారంలోకి అడుగుపెట్టాడు. అతడికి పాక్‌లో వివాహం కాగా.. ఇరాన్‌కు చెందిన మహిళనూ పెళ్లి చేసుకున్నట్లు తెలిసింది. 2024 ఏప్రిల్‌లో అమెరికాకు వచ్చిన ఆసిఫ్.. కిరాయి హంతకుల ఏర్పాటు కోసం ఓ వ్యక్తితో తన ప్రణాళిక గురించి చర్చించాడు. అయితే, ఆ వ్యక్తి అండర్‌కవర్‌లో ఉన్న అధికారిగా సమాచారం. అధ్యక్ష ఎన్నికల సమయంలో పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. దీనికి ఒకరోజు ముందు అండర్‌కవర్ అధికారి సమాచారం మేరకు.. ఆసిఫ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పాక్‌కు పారిపోయేందుకు విమానం ఎక్కడానికి సిద్ధమవుతుండగా అతడిని పట్టుకున్నారు.

# మా దాడులు ఉద్దేశ్యపూర్వకం కాదు

## గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడి క్షమాపణలు



**టెహ్రాన్, మార్చి 7:** గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ క్షమాపణలు చెప్పారు. ఇరుగుపొరుగు దేశాలపై క్షిపణలు, డ్రోన్ దాడులు చేసే ఉద్దేశం తమకు లేదని చెప్పారు. అయితే ఆయా దేశాలు తమ భూభాగాల నుంచి ఇరాన్‌పై దాడిని ప్రారంభించకుంటే తాము కూడా దాడి చేయమని అన్నారు. ఇరాన్ తాత్కాలిక నాయకత్వ మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు లక్ష్యంగా ఇరాన్ దాడులు కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆ దేశం తాజా ప్రకటనతో ఉద్రిక్తతలు సడలే అవకాశం ఉంది. ఘర్షణల కారణంగా పొరుగుదేశాల్లో అనిశ్చితి తలెత్తడంపైనా పెజిష్కియాన్ క్షమాపణలు చెప్పారు. గల్ఫ్ ప్రాంతంలో సంక్షోభం మరింత విస్తరించాలని ఇరాన్ కోరుకోవడం లేదని అన్నారు. 'ఇరాన్ జరిపిన దాడులకు పొరుగు దేశాలకు వ్యక్తిగతంగా, ఇరాన్ తరఫున క్షమాపణలు తెలియజేసుకుంటున్నాను' అని ఆయన పేర్కొన్నట్టు ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తెలిపింది. పొరుగుదేశాలపై దాడులు చేయమని ఇరాన్ అధ్యక్షుడు ఓవైపు చెబుతూనే మరోవైపు అమెరికా-ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలవంచే ప్రసక్తే లేదని చెప్పారు. ఇరాన్ ప్రజలు ఎన్నడూ లొంగిపోరని, ఇరాన్‌ను లొంగదీసు కోవచ్చని అనుకునే వాళ్లు ఎప్పటికీ సక్సెస్ కారని, తమ దేశాన్ని తాము కాపాడుకుంటామని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. కాగా, పొరుగుదేశాలపై దాడి చేయమని ఇరాన్ అధ్యక్షుడు ప్రకటించిన ప్పటికీ గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. దుబాయ్, అబుదాబి వంటి ప్రధాన నగరాల్లో పేలుళ్లు వినిపిస్తున్నాయి. క్షిపణులు, డ్రోన్‌లను ఎయిర్ డిఫెన్స్ సిస్టంలు అడ్డుకుంటున్న శబ్దాలు వినిపిస్తున్నాయి. విమానాశ్రయం సమీపంలో పెద్ద శబ్దం వినిపించడంతో దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆపరేషన్లను శనివారం నాడు నిలిపివేశారు. ఇది చిన్న ఘటనేనని, అయితే ప్రయాణికుల భద్రత రీత్యా విమాన సర్వీసులను రద్దు చేశామని అధికారులు తెలిపారు. తాజా ఘర్షణల్లో ప్రాణనష్టం కూడా భారీగానే ఉన్నట్టు చెబుతున్నారు. ఇరాన్‌లో 1,200మంది ప్రాణాలు కోల్పోగా, లెబనాన్‌లో సుమారు 200 మంది ఇజ్రాయెల్‌లో డజను మంది ప్రాణాలు కోల్పోయారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఆరుగురు అమెరికా సైనికులు మరణించినట్టు చెబుతున్నారు. గల్ఫ్ వ్యాప్తంగా ఎయిర్ ట్రావెల్‌కు అంతరాయం కలగడంతో వేలాది విమానాలు రద్దవుతున్నాయి. క్షిపణులు, డ్రోన్ దాడుల భయంలో పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి.



# గూగుల్ సీఈఓ పిచాయ్‌కు భారీ జీతం

## కంపెనీ లాభాల దృష్ట్యా 692 మిలియన్ డాలర్లకు పెంపు

**న్యూయార్క్, మార్చి 7:** గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ నాయకత్వంలో అల్ఫాబెట్ మార్కెట్ విలువ పైపైకి దూసుకెళుతోంది. కంపెనీ భారీ మె-్తంలో లాభాలు గడిస్తోంది. గతంలో 535 బిలియన్ డాలర్లు ఉన్న మార్కెట్ విలువ ఇప్పుడు 3.6 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ నేపథ్యంలో కంపెనీ ఉన్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్న సుందర్ పిచాయ్‌కి అల్ఫాబెట్ శుభవార్త చెప్పింది. తాజాగా, భారీ మొత్తంలో ప్యాకేజీని ప్రకటించింది. ది ఫైనాన్షియల్ టైమ్స్ శనివారం తెలిపిన వివరాల మేరకు.. పిచాయ్ ప్యాకేజీని రానున్న మూడేళ్లలో 692 మిలియన్ డాలర్లకు పెంచుతూ అల్ఫాబెట్ కీలక నిర్ణయం తీసుకుంది. మన ఇండియన్ కరెన్సీలో దాని విలువ 6,361 కోట్ల రూపాయలు. 692 మిలియన్ డాలర్లలో పిచాయ్ జీతం కేవలం 2 మిలియన్ డాలర్లు మాత్రమే. మిగిలినదంతా పనితీరు ఆధారిత స్టాక్స్ , పరిమిత స్టాక్స్ రూపంలో ఉండనుంది. పిచాయ్‌కి ఇచ్చే పనితీరు ఆధారిత స్టాక్స్ విలువ 126 మిలియన్ డాలర్లుగా ఉంది. పరిమిత స్టాక్స్ ద్వారా పిచాయ్ 84 మిలియన్ డాలర్లు అందుకోనున్నారు. అల్ఫాబెట్ అనుబంధ సంస్థలు వ్యోమోలో 130 మిలియన్ డాలర్ల విలువైన షేర్స్.. వింగ్ ఏవియేషన్‌లో 45 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను యజమాన్యం కేటాయించింది. పిచాయ్ నాయకత్వం మీద ఉన్న నమ్మకంతోటే ప్యాకేజీ భారీగా పెంచినట్లు అల్ఫాబెట్ బోర్డ్ పేర్కొంది. కాగా, 53 ఏళ్ల సుందర్ పిచాయ్ 2004లో అల్ఫాబెట్‌లో ఉద్యోగంలో చేరారు. క్రోమ్‌ను అభివృద్ధి చేయటంలో కీలక పాత్ర పోషించారు. అంచెలంచెలుగా ఎదిగి గూగుల్ సీఈఓ స్థానానికి చేరుకున్నారు.

# ఖమేనీ నలుగురు కుమారులు క్షేమం

## ఆన్‌లైన్‌లో ఫోటోలు విడుదల

**టెహ్రాన్, మార్చి 7:** ఇజ్రాయెల్ తొలి దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లి అలీ ఖమేనీ మృతి తీవ్ర సంచలనమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఒక్కసారిగా ఉద్రిక్తతలు తలెత్తాయి. ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీపాటు ఆయన కొడుకుల్లో ఒకరు మృతి చెందినట్టు తొలి వార్తలు వచ్చాయి. అయితే తాజా సమాచారం ప్రకారం ఆయన కుమారులు నలుగురు క్షేమంగా ఉన్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు ఆన్‌లైన్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. ఖమేనీ మరణించినప్పటికీ ఆయన నలుగురు కొడుకులైన ముస్తాఫ్ ఖమేనీ, మొజ్తబా ఖమేనీ, మసూదు ఖమేనీ, మెయిసమ్ ఖమేనీలు సురక్షిత ప్రాంతంలో ఉన్నట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. వారి ఫోటోలు సర్క్యులేట్ అవుతున్నాయి. ఖమేనీ మృతి తర్వాత సుప్రీం లీడర్ ఎంపిక కోసం అన్వేషణ జరుగుతున్న తరుణంలో ఫోటోలు విడుదల కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఖమేనీ తన వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ రహస్యంగా ఉంచేవారు. అరుదుగా మాత్రమే ఆయన తన భార్య, కుమారులతో కనిపించే వారు. క్రియాశీలక రాజకీయాలకు కుమారులను దూరంగా ఉంచేవారు. ఆయన కుటుంబంలోని ఒకరిద్దరు మాత్రమే రాజకీయాల్లో ప్రభావం కనబరచే వారని చెబుతుంటారు. ఖమేనీ భార్య మన్సూరే భోజస్తే బాఘెర్జాదే ఎప్పుడూ ప్రచారానికి దూరంగానే ఉండేవారు. ఇరాన్‌లోని ఓ ప్రముఖ వ్యాపారి కుటుంబంలో 1947లో ఆమె జన్మించారు. 1964 ఖొమేనీని వివాహమాడారు. ఇరాన్‌లోని తలెత్తిన ఇస్లామిక్ విప్లవంతో సహా ఇరాన్ రాజకీయ చరిత్రలో సంక్లిష్ట పరిస్థితి ఏర్పడినప్పడల్లా ఖమేనీకి ఆమె బాసటగా నిలిచారు. ఇజ్రాయెల్ ఇటీవల జరిపిన దాడల్లో ఖమేనీ మరణించడంలో ఆయన కుటుంబం భవిష్యత్తు, ప్రతీకార చర్యలకు దిగే అవకాశాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో ఖమేనీ స్థానంలో ఎవరు వచ్చినా వాళ్లను లక్ష్యంగా చేసుకుంటామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశ ప్రభుత్వం నియమించిన ఏ నాయకుడినైనా నిస్సందేహంగా అంతం చేస్తామని హెచ్చరించారు. ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టేది లేదన్నారు. ఈ క్రమంలోనే ఖమేనీ రెండో కుమారుడు మజ్తబాను తమ సుప్రీం నేతగా ఇరాన్ అసెంబ్లీలోని కీలక నేతలు ఎన్నుకున్నట్టు ప్రచారం జరుగుతోంది.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
ఆదివారం 8 మార్చి 2026


# రాష్ట్రంలో 125 ఆటిజం కేంద్రాలను ఏర్పాటు చేయాలి



**అనకాపల్లి జిల్లా... మనసులో మాట ప్రతినిధి..** భారత దేశంలో మరి ఎక్కడ లేని, ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదట అసెంబ్లీలో ఆటిజం పై కమిటీ వేసి ఆ పిల్లల శారీరక ,మానసిక పరిస్థితిని పరిశీలించి ఏ విధంగా , వారి తల్లిదండ్రులకు సహాయ పడగల వచ్చే అని రాష్ట్రంలో 125 ఆటిజం కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆ విధంగా ఏర్పాటు చేసిన మొదటి కేంద్రాన్ని నేడు(07.03.26) మంగళగిరి సమీపంలో గుంటూరు నందు గల పెదకాకాని ఉన్నత పాఠశాల నందు గల ఆటిజం సెంటర్ పర్యవేక్షణ జరిగినది. ఈ పర్యవేక్షణలో ఆటిజం పిల్లల శారీరక, మానసిక ఇబ్బందులు వారికి కావలసిన ఏర్పాటులు ప్రస్తుతం వారికి ఇస్తున్న శిక్షణ వివిధ అంశాల మీద ప్రత్యక్షంగా ఈ ప్రాంతంలో పర్యటించి పిల్లల కుటుంబ సభ్యులు మరియు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులతో సమీక్ష చేసి భవిష్యత్తులో ఇంకా వారికి కావలసిన అత్యుత్తమ పరికరాలు ఏర్పాట్లు మరియు వివిధ జిల్లాల పర్యటన, ఆటిజం పిల్లలను గుర్తించేందుకు మరియు సహాయ సహకారాలు తీసుకునేందుకు వివిధ శాఖల అనగా ఆశా వర్కర్లు, అంగన వాడి, సంబంధిత అంశాలపై సుదీర్ఘ సమీక్ష చేయడం జరిగింది. ఈ సమీక్షలో కమిటీ సభ్యులైన సుందరపు విజయ్ కుమార్. శాసనసభ్యులు ఎలమంచిలి, కాకర్ల సురేష్ శాసనసభ్యులు ఉదయగిరి, అదితి గజపతిరాజు శాసనసభ్యులు, విజయనగరం, కంచర్ల శ్రీకాంత్ శాసనమండలి సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు హాజరయ్యారు.



సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర

# ఎంతో కీలకం

- నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు
- మహిళల భరోసా పై విద్యార్థిని విద్యార్థులతో పోలీసుల భారీ ర్యాలీ.. మానవహారం



నర్సీపట్నం రూరల్, మార్చి 7, ( మనసులో మాట) : సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని నర్సీపట్నం డిఎస్పి పి శ్రీనివాసరావు అన్నారు.
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల భద్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం నర్సీపట్నం పట్టణ, రూరల్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పలు కళాశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, మహిళా పోలీసులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక అబిడ్స్ సెంటర్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు కొనసాగిన ఈ ర్యాలీలో మహిళల రక్షణ దేశ సౌభాగ్యం, మహిళ అబల కాదు సబల అంటూ నినాదాలతో హోరెత్తించారు. ర్యాలీ అనంతరం అబిడ్ సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ పీ.శ్రీనివాసరావు మాట్లాడుతూ, సమాజంలో మహిళల పాత్ర కీలకమని, మహిళలు భయం వీడి సమాజంలో ధైర్యంగా అడుగు ముందుకు వేయాలన్నారు. మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రస్తుత సాంకేతికతను వినియోగించుకుని ప్రతి మహిళ తమ స్మార్ట్ ఫోన్లో "శక్తి యాప్" ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఆపద సమయంలో ఒక్క బటన్ నొక్కితే నిమిషాల్లో పోలీసులు మీ వద్దకు చేరుకుంటారని ఆయన భరోసా ఇచ్చారు. ముఖ్యమైన ప్రదేశాల వద్ద శక్తి బృందాల నిఘా ఉంటుందని, ఏదైనా వేధింపులు ఎదురైతే మౌనంగా భరించవద్దని వెంటనే పోలీసులను సంప్రదించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని, ముఖ్యంగా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, వాటి ప్రభావం నుంచి దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన అన్నారు. మహిళల పట్ల గౌరవభావం కలిగి ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ షేక్ గఫూర్, రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ, పట్టణ రూరల్ ఎస్సైలు జి ఉమామహేశ్వరావు, జె రమేష్, పి రాజారావు, ట్రాఫిక్ ఎస్ఐలు రాజారావు సత్యనారాయణ, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వీఅభివృద్ధి కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయండి

## - ప్రాజెక్టుల భూసేకరణపై కలెక్టర్ సమీక్ష



**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చి 07 :** జిల్లాలో కొనసాగుతున్న కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, రైల్వే లైన్లు మరియు జాతీయ రహదారుల భూసేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి శనివారం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టరేట్ లో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుల వారీగా పెండింగ్లో ఉన్న అంశాలను పరిశీలించిన కలెక్టర్, నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించి ఇప్పటికే 2712.51 ఎకరాల సేకరణ పూర్తయిందని, ఇతర పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తోటపల్లి, తారకరామ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులపై సమీక్షించారు. తారకరామ తీర్థసాగరం ప్రాజెక్టు విషయంలో మిగిలి ఉన్న 204.53 ఎకరాల భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, సాగునీటి పనులకు ఎటువంటి ఆటంకం కలగకూడదని స్పష్టం చేశారు. రైల్వే ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ, విజయనగరం – సంబల్పూర్ మూడవ లైన్ పనులకు సంబంధించి వారం రోజుల్లోగా విత్ డ్రావల్ ప్రపోజల్స్ సమర్పించాలని ఆర్డీవోను ఆదేశించారు. కొత్తవలస విజయనగరం నాలుగో లైన్ మరియు ఖుర్దా రోడ్ విజయనగరం మూడవ లైన్ పనులకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్లు, స్ట్రక్చర్ వ్యాల్యుయేషన్ రిపోర్టులు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జాతీయ రహదారులైన ఎన్ .హెచ్.-516దీ (పెందుర్తి – బొబ్బిలి) మరియు ఎన్హెచ్-130 ఎ (రాయ్పూర్ – విశాఖపట్నం) పనులలో ఎదురవుతున్న వివాదాలను త్వరితగతిన పరిష్కరించి, భూసేకరణ అవార్డులు జారీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే జిల్లాలో మంజూరైన 17 రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల స్థితిగతులను సమీక్షిస్తూ, గెజిట్ నోటిఫికేషన్ ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలన్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ప్రాజెక్టులన్నీ సకాలంలో పూర్తయ్యేలా రెవెన్యూ మరియు రైల్వే అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఈ సమావేశంలో ఆదేశించారు. మున్సిపాల్టీల్లో మురుగునీటి సమస్యకు పరిష్కారం కోసం ప్రతిపాదించిన ఎస్టీపీలకి, పరిశ్రమల విస్తరణకు, కొత్తగా ఏర్పాటు చేయనున్న పరిశ్రమలు, హోటళ్ళు, బాడంగి నావెల్ డిపో, రెల్లి గ్రేహౌండ్స్, పతంజలి, ఫుడ్ పార్కులు, ఐటీ పార్కులు, ప్రతిపాదిత గుర్ల స్టీల్ ప్లాంట్, ఎంఎస్ఎంఈ పార్కులు తదితర వాటికి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్, డిఆర్వో సిహెచ్ సత్తిబాబు, ఎస్డీసిలు కళావతి, శ్రీరాములనాయుడు, ఆర్డీవోలు వెంకటేశ్వరరావు, సుధారాణి, మోహనరావు, వివిధ శాఖల ప్రతినిధులు, తహసీల్దార్లు, ఎలఏ యూనిట్ల డిటిలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ వజ్రప్రహార్ - డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం

- జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డీ ఐపిఎస్
- అదనపు ఎస్పీలు స్వీయ పర్యవేక్షణలో విస్తృతంగా కార్డెన్ & సెర్చ్ ఆపరేషన్ తనిఖీలు.
- ఈ సోదాలలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా. - శ్రీకాకుళం పట్టణ కేంద్రంతో పాటు, టెక్కలి, కాశీబుగ్గ పట్టణ కేంద్రాలలో "మెగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సోదాలు



**శ్రీకాకుళం, మార్చి 07..** గౌరవ రాష్ట్ర డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్., గారి ఉత్తర్వుల మేరకు ఈగల్ చీఫ్ & ఐజిపి శ్రీ ఆకే రవి కృష్ణ ఐపిఎస్., గారి పర్యవేక్షణలో శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డీ ఐపిఎస్ గారు ఆదేశాల మేరకు శనివారం ఉదయం శ్రీకాకుళం పట్టణంలో స్థానిక వాంబే కాలనీ, టెక్కలిలో ఆది ఆంధ్రా వీధి మరియు కాశీబుగ్గలో సూదికొండ ప్రాంతంలో ఆపరేషన్ "వజ్రప్రహార్"లో భాగంగా మెగా కార్డెన్ & సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.
జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయి.ఈ మెగా ఆపరేషన్ లో అదనపు ఎస్పీలు కెవి రమణ – అడ్మిన్,(శ్రీకాకుళం ),పి శ్రీనివాసరావు – క్రైమ్ (కాశీబుగ్గ) పాటు టెక్కలి డీఎస్పీ డి లక్ష్మణరావు (టెక్కలి ) మరియు ఆధ్వర్యంలో సుమారు 170 పోలీసు అధికారులు, సిబ్బంది,స్పెషల్ టీమ్లు కలిసి ముందస్తుగా గుర్తించిన హాట్స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.
జిల్లా వ్యాప్తంగా ఆయా కాలనీలలో 1030 ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించి,బహిరంగ ప్రదేశాలలో పార్కింగ్ చేసిన వాహనాలపై తనిఖీలు చేశారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు తదితర 535 వాహనాల రికార్డులు, పత్రాలు పరిశీలించి పత్రాలు సరిగా లేని 55 వాహనాలు సీజ్ చేశారు.1620 వ్యక్తులను తనిఖీలు చేయగా ఇందులో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారణ చేపట్టారు.5 మంది పాత గంజాయి నేరస్థులు జీవన విధానం ఆరా తీసి,పాత కేసుల్లో ఉన్న నేరస్తుల కదలికలపై సమాచారం సేకరించారు. అదేవిధంగా శ్రీకాకుళం పట్టణంలో ఓ ఇంట్లో అమ్మేందుకు సిద్ధంగా ఉంచిన అక్రమ మద్యం బాటిళ్లు 15 స్వాధీనం చేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి " ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ " నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అదనపు ఎస్పీ కెవి రమణ పేర్కొన్నారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలు [illegible] ఉంచబడతాయన్నారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... డ్రగ్స్ రహిత జిల్లా, రాష్ట్రమే లక్ష్యంగా ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు. గంజాయి,ఇతర మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా, క్రయ విక్రయాలు కార్యకలాపాలు వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత నేరస్థులు తరచుగా నేరాలకు పాల్పడితే వారిపై హిస్టరీ షీట్లు ఓపెన్ చేసి ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును, కుటుంబ వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తుందని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు స్వస్తి పలికి సన్మార్గంలో జీవించాలని సూచించారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సబ్ డివిజన్ ల వారి సి.ఐలు,ఎస్సైలు, స్థానిక పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు, ఈగల్ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను ప్రజల ముందుకు

# విస్తృతంగా చేరవేయాలి

## క్యాలెండర్ను ఆవిష్కరణలో జిల్లా కలెక్టర్ ఎ ఎస్ .దినేష్ కుమార్

**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు , మనసులో మాట మర్చి 7 :** రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టితో ప్రణాళిక కార్యక్రమలు "స్వర్ణాంధ్ర ఏ 2047" లక్ష్యాలను ప్రజలకు ముందుకు విస్తృతంగా చేరవేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై, ప్రజల వద్దకు విస్తృత స్థాయిలో సమాచారం చేరవేయాలనే ఉద్దేశంతో రూపొందించిన ప్రత్యేక క్యాలెండర్ను సంబంధిత జిల్లా అధికారులతో కలిసి శనివారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించుకొని 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ను సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు గాను కార్యాచరణతో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు పారదర్శకత, సాంకేతిక వినియోగం, ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి ప్రణాళికలు, సుస్థిర పాలనతో పాటు వృద్ధి లక్ష్యాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాల వివరాలతో రూపొందించిన ఈ క్యాలెండర్ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజా ప్రతినిధులకు పంపిణీ చేయాలని సూచించారు. సిపిఓ ప్రసాద్, సమగ్ర శిక్షణాధికారి స్వామినాయుడు,సమాచార శాఖ డివిజనల్ పీఆర్వో వెంకటరావు, స్వర్ణ గ్రామ స్వర్ణ అవార్డు మోడల్ ఆఫీసర్ డిఎల్పిఓ, డిఎల్పిఓ పి ఎస్ కుమార్ సిబ్బంది, ఎ పిఓ కార్యాలయ సిబ్బంది సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ల కాన్ఫరెన్స్పై జిల్లా అధికారులతో

# ముందస్తు సమీక్ష



**పాడేరు రూరల్, మార్చి 7 (మనసులో మాట)..** ఈ నెల 11, 12 తేదీలలో రాష్ట్ర రాజధానిలో నిర్వహించనున్న 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్కు సంబంధించి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ శనివారం జిల్లా స్థాయి అధికారులతో ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ శాఖల పనితీరు సూచికలు (పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ ), కెపిఐ (కేపీ ఐ ), ఐవీఆర్ఎస్, పీజీఆర్ఎస్ అప్లికేషన్ల రీ ఓపెన్, ఈ-ఆఫీస్ ఫైలింగ్, ఆర్టీజీఎస్ వంటి కీలక అంశాలపై చర్చించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. గత కలెక్టర్ల కాన్ఫరెన్స్లో ప్రభుత్వం సూచించిన లక్ష్యాల అమలు పరిస్థితులపై సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.
ప్రభుత్వ ప్రాధాన్యత సంక్షేమ పథకాల అమలు, జిల్లాలో విద్య, వైద్య రంగాలకు సంబంధించిన ఐఎంఆర్, ఎంఎంఆర్ సూచికలు, అలాగే మౌలిక సదుపాయాల అభివృద్ధిలో జిల్లాలో సాధించిన పురోగతిని స్పష్టంగా ప్రతిబింబించేలా నివేదికలు రూపొందించాలని చెప్పారు. శాఖల వారీగా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు, నిధుల మంజూరు, వినియోగం, పాలనాపరమైన అంశాలపై వివరాలను సేకరించి కాన్ఫరెన్స్కు సిద్ధం చేయాలని సూచించారు.
అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ఖచ్చితమైన గణాంకాలను అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో ఈ కలెక్టర్ల కాన్ఫరెన్స్ కీలకమని తెలిపారు. జరిగిన నాలుగు కాన్ఫరెన్స్లకు భిన్నంగా ఈసారి కాన్ఫరెన్స్ నిర్వహించనున్నందున అధికారులు తమ శాఖల వారీగా పూర్తి స్థాయి సన్నద్ధతతో ఉండాలని సూచించారు.
ఇకపై కలెక్టర్ల కాన్ఫరెన్స్లో చర్చించిన అంశాలపై ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి కార్యాలయం నుండి ఈ-ఆఫీస్ ద్వారా మాత్రమే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐవీఆర్ఎస్ కాల్స్పై ప్రజల సంతృప్తి పెంచాలని, పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించి రీ ఓపెన్ కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.
సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించినప్పుడే ప్రజల సంతృప్తి పెరుగుతుందని, జిల్లాలో జరుగుతున్న అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. అనంతరం మహిళా దినోత్సవం నిర్వహణ ఏర్పాట్లపై పీడీ ఐసీడీఎస్, పీడీ డీఆర్డీఏ అధికారులను అడిగి తెలుసుకున్నారు.
ఈ సమావేశంలో రెండు జిల్లాల ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులు, సీపీఓ, డీఈఓ, డీడీ ట్రైబల్ వెల్ఫేర్, పీడీ డీఆర్డీఏ, పీడీ ఐసీడీఎస్, ఫారెస్ట్, పోలీస్, విద్యుత్, పరిశ్రమలు, వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి తదితరులు పాల్గొన్నారు.

# డైట్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**అనకాపల్లి, మార్చి 7 (మనసు లో మాట ):** అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్ )అటానమస్, లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాలలోని అన్ని విభాగాల మహిళా అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మహిళల సాధికారత ను ప్రతిబింబించే విధంగా విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా హజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా విభాగాధిపతులు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు విద్య, విజ్ఞానం, సాంకేతికత, వ్యాపారం వంటి అనేక రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని తెలిపారు. మహిళల ధైర్యం, పట్టుదల మరియు కృషి సమాజ అభివృద్ధికి ముఖ్యమైనదని పేర్కొన్నారు.
కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రతి ఓటమి విజయానికి దారి తీసే ఒక మెట్టు వంటిదని తెలిపారు. మహిళలు తమ ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలతో సమాజంలోని ప్రతి రంగంలో విశేష విజయాలను సాధిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో ఫేస్ పెయింటింగ్, మెహందీ, టాటూ డిజైన్, రీల్ మేకింగ్ పోటీలు, పోస్టర్ ప్రెజెంటేషన్ వంటి పలు సృజనాత్మక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన ఆకట్టుకుంది. కాగా ఈ పోటీలలో విజేతలకు మొదటి, రెండవ విన్నర్స్ కు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి. ఫణిబాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఉత్తమ రీల్స్కు ప్రత్యేకంగా బహుమతులు ప్రదానం చేశారు. అలాగే కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లు లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తల్లుల సేవలను గుర్తించి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ సంవత్సరం థీమ్ గా "గివె టు గైన్" భాగంగా మహిళా ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు క్యాంపస్ లో క్యాంపస్ వాక్ తాన్ అందర్ డిగ్నిటీ చాంప్స్ ర్యాలీ నిర్వహించారు. అదనంగా విద్యార్థులు చిన్న చిన్న ప్రసంగాలు, సందేశాలు కూడా అందించారు. మహిళల పాత్ర కుటుంబం నుంచి సమాజ అభివృద్ధి వరకు ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమం కళాశాల విద్యార్థుల్లో మహిళల పట్ల గౌరవం, సమానత్వ భావనను మరింత పెంపొందించేలా సాగింది.



## అనారోగ్యంతో ఉపాధ్యాయురాలి మృతి

**కొయ్యూరు మార్చి 7 (మనసులో మాట):** మండల కేంద్రంలోని బాయ్స్1 పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న బాలాకుమారి ఈరోజు కన్నుమూశారు. ఆమె స్వగ్రామం రేవళ్ళులో ఈ ఘటన జరిగింది.కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉన్న బాలాకుమారి ఈరోజు కన్నుమూసినట్లు తోటి సిబ్బంది తెలిపారు. ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే ఉపాధ్యాయులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.పాఠశాలలో ఆమె సేవలు గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### అనకాపల్లి జిల్లా లో తక్షణమే దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయం

## ఏర్పాటు చేయాలి

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్



**అనకాపల్లి, మార్చి 7 (మనసు లో మాట ):** అనకాపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత దివ్యాంగులకు జిల్లా కార్యాలయం ఇంతవరకు ఏర్పాటు కాలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు దివ్యాంగులకు ప్రభుత్వం సమకూరుస్తున్న సదుపాయాలు త్రిచక్ర వాహనాలు , స్కూటర్లు , వృద్ధులకు చెవి పరికరాలు గాని అందుబాటులో ఉండే కార్యాలయం అనకాపల్లిలో ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగుల అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లడం కష్టతరమవుతుంది. అందువల్ల అనకాపల్లి లో దివ్యాంగుల జిల్లా కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా కార్యాలయానికి అసిస్టెంట్ డైరెక్టర్, సీనియర్ అసిస్టెంట్, ఇతర సిబ్బందిని నియమించవలసిన అవసరం ఉన్నప్పటికీ కూడా విజయనగరం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కి అదనపు బాధ్యతలు అప్పగించారన్నారు. దానివల్ల ఒక సీనియర్ అసిస్టెంట్ విజయనగరం ఆఫీస్ నుంచి అనకాపల్లి వికలాంగుల అవసరాలను పర్యవేక్షించడం జరుగుతున్నదన్నారు. దీనివల్ల దివ్యాంగుల కొసం 70 స్కూటర్ల ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ వాటిని అందజేయటానికి అనకాపల్లి జిల్లాకు సిబ్బంది లేకుండా పోయారని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులు తమ అవసరాలను తీర్చుకోవడానికి కనీసం నివేదించుకోవడానికి కూడా సిబ్బంది లేరని ఆయన అన్నారు. ఇప్పటికైనా దివ్యాంగుల కొరకు కార్యాలయాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ లో లేదా పట్టణంలో ఎక్కడైనా పూర్తిస్థాయి సిబ్బందితో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కి రత్నాకర్ విజ్ఞప్తి చేశారు.

## ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



నర్సీపట్నం రూరల్, మార్చి 7, ( మనసులో మాట) : ఈనెల 14వ తేదీ శనివారం 9 గంటలు రెండు నిమిషాలకు నర్సీపట్నం మున్సిపాలిటీ కొత్త బయపురెడ్డి పాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ధ్వజస్తంభశీ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ రేజేటి ఆదిశేషు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శ్రీమాన్ ఇరగవరపు శ్రీధర్ స్వామి, ఆలయఅర్చకులు ఆది శేషు ఆధ్వర్యంలో జరుగుతుందని యావన్మంది భక్తులు ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు తీసుకోవాలని కోరారు. ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం రెండు రోజులూ అంగరంగ వైభవంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయం వద్ద భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఏప్రిల్ 1 నుండి వి.బి జి రామ్ జీ పథకం...




**అల్లూరి సీతారామరాజు జిల్లా /పోలవరం జిల్లా రంపచోడవరం, మనసులో మాట మార్చి 7 :-** ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తారీఖు నుండి వి.బి జి రామ్ జీ పథకం యుక్త ధార సాఫ్ట్వేర్ పోర్టల్ ద్వారా (ఉపాధి పనులు) చేయించడం జరుగుతుందని వి.బి జి రాంజీ ఎపిడి ఎల్.రాంబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో పోలవరం జిల్లాలోని 12 మండలాలకు సంబంధించిన ఏపీఓ లతో, ఈసీలతో, జేఈ లతో, బి ఎఫ్ టి లతో యుక్త ధార సాఫ్ట్వేర్ పోర్టల్ విధివిధాలపై శిక్షణ కార్యక్రమం వి.బి జి రామ్ జీ పథక ఎ పి డి లు ఎల్ .రాంబాబు, శ్రీకాంత్, సి ఆర్ డి టెక్నికల్ పర్సన్ సునీల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వి. బి జి రాంజీ పథక ఎపిడి ఎల్ రాంబాబు మాట్లాడుతూ వి. బి జీ రాంజీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఈ సంవత్సరం ఒకటో తారీకు నుండి ప్రతి కుటుంబానికి125 రోజులు పనులు కల్పించే విధంగా ప్రభుత్వం నుండి అనుమతులు రావడం జరిగిందని తెలిపారు. వి. బి జి రాంజీ పథకం ద్వారా యుక్త ధార సాఫ్ట్వేర్ పోర్టల్ ద్వారా ప్రతి పనికి అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ పనులుకు సంబందించి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఈ శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మంజూరైన పనులు ఎప్పటికప్పుడు పరివేక్షించి సకాలంలో పూర్తి చేయించే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నెల నుండి గుర్తించిన కొత్త పనులను మంజూరైన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. వి. బి జి రామ్ జి పథకం ద్వారా ముఖ్యంగా జల సంరక్షణ పనులు, గ్రామీణ మౌలిక వసతులకు సంబంధించిన పనులు, జీవన ఉపాధిలో మెరుగుదలకు సంబంధించిన పనులు, పకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే పనులకు ముఖ్య ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పోలవరం జిల్లాలోని 12 మండలాలకు సంబంధించిన ప్రతి గ్రామంలో యుక్త ధార సాఫ్ట్వేర్ పోర్టల్ విధివిధానాలు పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వి. బి జి రామ్ జీ పథకం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేయడం జరిగిందని అదేవిధంగా ప్రతి కుటుంబానికి 125 రోజులు ఉపాధి పనులు కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవోలు సురేష్ కుమార్ ,ప్రకాష్,సాయిబాబా, సత్యనారాయణ, చిరంజీవి, మణి కుమారి,స్వామి,శ్రీనివాస్, రాఘవయ్య, శ్యాం రాజు,అరవాలు, ఈసీలు, జేఈలు,టి ఏ లు,బిఎఫ్ టీలు తదితరులు పాల్గొన్నారు.

## వెట్టిచాకిరీ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

### - జిల్లా న్యాయసేవాధికార సంస్థ పిలుపు




**శ్రీకాకుళం, మార్చి 7:** జిల్లాలో వెట్టిచాకిరీ వ్యవస్థను పూర్తిగా రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు పిలుపునిచ్చారు. శనివారం శ్రీకాకుళం జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవా సదన్లో వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలన చట్టం వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ, 'నేచర్' స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అప్పు తీసుకున్నందుకు ప్రతిఫలంగా తక్కువ వేతనంతో లేదా వేతనం లేకుండా బలవంతంగా పని చేయించుకోవడం నేరమని స్పష్టం చేశారు. వెట్టిచాకిరీ నిర్మూలనను ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలని కోరారు. సదస్సు అనంతరం అధికారులు కొత్తరోడ్డు సమీపంలోని ఇటుక బట్టీలను సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి, ఎవరైనా వెట్టిచాకిరీకి గురవుతున్నారా అనే అంశంపై ఆరా తీశారు. అసంఘటిత రంగాల్లో కార్మికులు దోపిడీకి గురయ్యే అవకాశం ఉన్నందున, చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేచర్ ఎన్జీవో ప్రతినిధి జి.కె. దుర్గ, ఐజేఎం ప్రతినిధి కిరణ్, లేబర్ డిప్యూటీ కమిషనర్ అజయ్, శ్రీకాకుళం తహశీల్దార్ గణపతి, బి. గోపాలరావు, ఎస్. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు కోళ్ల పెంపకం పై శిక్షణ - డాక్టర్ ప్రదీప్ కుమార్



**పెదబయలు మార్చి 7 మనసులో మాట :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం లో అడుగులు పుట్టు పంచాయతీలో పశు వైద్య కార్యాలయంలో నాటు కోళ్ల పెంపకం పై శిక్షణ నిర్వహించారు. జాతీయ స్థాయి వెటర్నరీ డాక్టర్ ప్రదీప్ కుమార్,గణేష్,జ్యోతి, స్వరూప పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో నాటు కోళ్ల పెంపకం పై శిక్షణ 23 గ్రామ పంచాయతీల డ్వాక్రా సంఘ ల మహిళలకు రైతులకు నాటు కోళ్ల పెంపకం పై వాటి యొక్క ఆదాయాన్ని ఎలా పెంపొందించు కోవాలో ఆయన మాట్లాడుతూ మొదటగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ జీవ భద్రత చర్యలు నాటు కోళ్ల పై ఎలా పెంపొందించుకోవాలో అవగాహన కల్పించారు. మాట్లాడుతూ మండలాలకు ఈ సందర్భంగా ఆయన అల్లూరి జిల్లాలో ఏడు ఈ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఒక్కొక్క రైతుకి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న యూనిట్ 50 నుండి 72 కోళ్ల కు రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. మొదటగా స్థలం 150 నుండి 200 గజాల చదరపు అడుగులు లతో నిర్మించుకోవాలని తెలిపారు. రక్షణ కంచి ద్వారా ప్రతి రైతుకు అందిస్తామని తెలిపారు. పెంపకం షెడ్లు నిర్మాణంపై రైతు తమ వంతు కృషి నిర్వహించాలని కోరారు.ఒక నాటు కోడి గుడ్లు 60 గుడ్లు జనవరి నుండి జనవరి వరకు ఇస్తుందని తెలిపారు. వాటికి పోషక విలువలు పెంపొందించడానికి పిండి పదార్థాలు కొవ్వు పదార్థాలు కూరగాయలు బొప్పాయి పళ్ళు అరటిపళ్ళు తదితర ఆహారం ప్రతి కోడికి ఇవ్వాలని ఆయన తెలిపారు, నాటు కోళ్లు పెంపకం ద్వారా మీరు అధిక ఆదాయాన్ని పొంది బలోపేతం చేసుకోవాలని కోరారు.మీరు తరచుగా వీటిని సక్రమంగా నిర్వర్తించుకుంటే అభివృద్ధి ఇంకా ముందుకు కొనసాగవచ్చని ఒక నాటు కోడి ఒక ఏటీఎం అనే పదంతో ఆయన వివరించారు. పూర్తి గా రైతులు అవగాహన కలిగి టీకాలు వేయాలని నాటు మందులు కూడా మీరు అవగాహన పొంది తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం టీకాలు ఉచితంగానే అందిస్తుందని వాటిని పూర్తిస్థాయిగా మీరు సద్వినియోగం చేసుకొని నాటు కోళ్ల పెంపకం పై ఆధారితంగా అభివృద్ధి చెంది చెందేల చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెట్నారి సిబ్బంది వరహాలమ్మ తదితర పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు..




అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, మనసులు మాట మార్చి 7 : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం...... జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ మరియు, మహిళా సాధికారిక శాఖ, ఐక్యూఏసీ వారి ఆధ్వర్యంలో కళాశాలలో నేడు ప్రపంచ మహిళా దినోత్సవ ఘనముగా నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి ఎన్ రసూల్ మాట్లాడుతూ..... నేటి సమాజంలో మహిళలందరూ శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందు ఉండాలని, విద్యార్థును అందరూ మహిళా శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే పి కోటేశ్వరరావు మాట్లాడుతూ... సమాజంలో నేటి యువత స్త్రీలను గౌరవించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు కేటాయించిన పథకాలు గురించి మీ యొక్క గ్రామాలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి రమేష్ మాట్లాడుతూ మహిళా సాధికారిక శాఖ యొక్క ఔన్నత్యాన్ని కొనియాడారు.మహిళా సాధికారిక శాఖ కన్వీనర్ కే నిర్మల మాట్లాడుతూ.... ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో వ్యాసరచన, వక్రత్వ పోటీలు, ముగ్గులు పోటీలు, పోస్టరె ప్రజెంటేషన్, మొదలైన కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జి దామోదర్,జి భాస్కర్ రావు, ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్, మచ్చ రాజు డాక్టర్ చంటి బాబు నాయుడు, మహిళా అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులో సెల్ సిగ్నల్ లేకపోవడంతో సరఫరాలో అంతరాయం!

### - రేషన్ సేవల విఘుతం లేకుండా పూర్తిస్థాయిలో అందించాలి - తాసిల్దార్ కు వినతి ఇస్తున్న గ్రామస్తులు



**హుకుంపేట మర్చి 07 మనసులో మాట..** మండలంలోని తీగలవలస పంచాయతీ పరిధిలోని కామయ్యపేట గ్రామంలో ఉన్న నెం.162 రేషన్ షాప్ (డి.ఆర్. డిపో) వద్ద సెల్ సిగ్నల్ సమస్య తీవ్రంగా ఉండడంతో రేషన్ సరఫరా అంతరాయం కలుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ఆన్లైన్ ఫింగర్ ప్రింట్ విధానం పనిచేయకపోవడంతో వృద్ధులు, వితంతువులు, చిన్నపిల్లలు మరియు ఇతర లబ్ధిదారులు రేషన్ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆన్లైన్ ఫింగర్ ప్రింట్ బదులుగా ఆఫ్లైన్ విధానం ద్వారా రేషన్ సరఫరా చేయాలని కోరుతూ హుకుంపేట మండల తహసీల్దార్కు వినతి పత్రం సమర్పించారు. సెల్ సిగ్నల్ లేని కారణంగా పలుమార్లు లబ్ధిదారులు ఖాళీ చేతులతో తిరిగి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఫెలోస్ మరియు ఆర్టీఐ సామాజిక కార్యకర్తలు కిల్లో కామరాజు, గెమ్మెలి కామేశ్వరరావు, మర్రి బుచ్చిబాబు, మజ్జి కొండబాబు, పాంగి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. అలాగే పీసా ఉపాధ్యక్షులు గుర్రాలతోట గ్రామానికి చెందిన నాయకులు కూడా హాజరయ్యారు. సెల్ సిగ్నల్ సమస్యను గుర్తించి లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా తక్షణమే ఆఫ్లైన్ విధానం అమలు చేయాలని వారు అధికారులను కోరారు. అధికారులు స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.



## అగ్నికి ఆహుతైన జీడిమామిడి తోట

### - రైతుకు భారీ నష్టం

కొయ్యూరు మార్చి 7 (మనసులో మాట): రావణాపల్లి పంచాయితీ పరిధిలోని తోటలూరు గ్రామానికి చెందిన రైతు రుత్తల శివప్రసాద్కు చెందిన సుమారు ఐదు ఎకరాల జీడిమామిడి తోట శుక్రవారం అగ్నికి ఆహుతైంది. చింతాలమ్మ ఘాటీ పై వైపున ఉన్న ఈ తోటలో అనుకోకుండా మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. దీంతో తోటలో ఉన్న జీడిమామిడి చెట్లు మొత్తం కాలిపోయాయి. మంటలు ఎలా చెలరేగాయో స్పష్టంగా తెలియకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సమాచారం తెలుసుకున్న వెంటనే మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే తోటకు భారీ నష్టం జరిగిపోయింది. ఈ ఘటనతో రైతు శివప్రసాద్కు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. నష్టపోయిన రైతుకు ప్రభుత్వం తగిన సహాయం అందించాలని కోరుతున్నారు.

## నేడు హోమియో ఉచిత వైద్య శిబిరం..

**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చి 7 ::** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ - విజయనగరం జిల్లా శాఖ నందలి హోమియో వైద్యులు తేదివారం ఉదయం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కొరకు ప్రత్యేకంగా ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. స్త్రీల సమస్యలైన ఫైబ్రాయిడ్, పి.సి.ఓ.డి, క్యాన్సర్లు, రుతు సంబంధ వ్యాదులు, అధిక రక్త స్రావాలు, రొమ్ములో పెరుగుతున్న గడ్డలు, మెనోపాజ్ సమస్యలు , శారీరక, మానసిక వ్యాదులకు చికిత్సలు జరిపి ఒక నెలకు సరిపడా హోమియో మందులు పంపిణీ చేస్తామని సంస్థ అధ్యక్షులు-డాక్టర్. బి.శ్రీనివాస్, కార్యదర్శి-డాక్టర్.సాయి ప్రవీణ ఎలిశెట్టి, మహిళా విభాగపు కన్వీనర్లు డాక్టర్.పి.భాగ్య వినీష, డాక్టర్ టి.విష్ణుప్రియ లు తెలిపారు. మహిళల ఆరోగ్యం పై హోమియో వైద్య ప్రాముఖ్యతను తెలియజెప్పే అవగాహన ర్యాలీని వైద్యులు నిర్వహిస్తారని సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ కె.శశి కుమార్, కార్యదర్శి డాక్టర్ సాయి ప్రవీణ ఎలిశెట్టి లు తెలిపారు. నగరం లో హోమియో వైద్యులందరూ పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.

## దోమతెరలు సద్వినియోగం చేసుకోండి

**పెదబయలు మార్చి7 మనసులో మాట :** ప్రభుత్వం పంపిణీచేస్తున్న దోమతెరలని సద్వినియోగం చేసుకోవాలి ని పెదబయలు ప్రాథమిక వైద్యాధి కారులు జి.నిఖిల్, పి. సత్య శ్రీ లు అన్నారు. దోమతెరలని కంచెలు, ఇతరత్రా వాటికి వినియోగించవద్దని పేర్కొన్నారు. వీటిని వాడడం వల్ల మలేరియా, డెంగీ వంటి జ్వరాలను నియంత్రించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ పెంపుదల ఉపసంహరించుకోవాలి

### - సిపిఐ(యం) డిమాండ్

**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, మనసులో మాట మార్చి 7:** వంట గ్యాస్ సిలిండర్కు రూ.60లు, వాణిజ్య సిలిండర్కు రూ.115లు కేంద్ర ప్రభుత్వం పెంచడాన్నిసిపిఐ(యం) అల్లూరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి అప్పలనర్స అన్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి, రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ఈ ధరల పెంపుదల ప్రజలపై శరాఘాతంగా మారిందని అన్నారు. ఈ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. ఆ భారాన్ని నేడు ప్రజలపైనెట్టడం ఘోరమని, ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు పెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంట గ్యాస్ దర పెంపు పెద్ద దెబ్బ అని అన్నారు.అలాగే ఉపాధి కోసం తోపుడు బళ్ళు, ఇతర చిన్న చిన్న వ్యాపారాలతో పొట్ట గడుపుకుంటున్నచిరు వ్యాపారులను వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక అసంఘటిత కార్మికులు స్వల్ప ఆదాయాలు కలిగిన వారు కొనుక్కునే టిఫిన్, కర్రీ తదితర ఆహార ధరలు కూడా పెరుగుతాయని అన్నారు. అన్నివిధాల ప్రజా జీవితాన్ని ఘోరంగా నష్టపరిచే గ్యాస్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలనిడిమాండ్ చేస్తున్నామని అన్నారు.కేంద్ర ప్రభుత్వ మనుగడకు ఆక్సిజన్ సమాకురుస్తున్న టిడిపి కూడా ఒత్తిడి చేయాలని కోరుతున్నామని అన్నారు. గ్యాస్ భారాన్ని ఉపసంహారించాలని ఎక్కడికక్కడ నిరసన తెలపాలని ప్రజలకు సిపిఐ(యం)విజ్ఞప్తి చేస్తున్నదని ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు.

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి




కోటవురట్ల(మనసులో మాట) మార్చి 7: వేతనాలు పెంచి న్యాయం చేయాలని అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. శనివారం కోటవురట్లలో ర్యాలీ నిర్వహించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. కనీస వేతనం రూ.26,000 కు పెంచాలన్నారు. విజయవాడలో చర్చలకు ఆహ్వానిస్తామని చెప్పి టెంట్స్ కూల్చివేసి అక్రమంగా అరెస్టులు చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులను ఖండించాలన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు చిన్నమ్మి, గంగ మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పని ఒత్తిడి తగ్గించాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# ఘనంగా శ్రీ నూకాంబిక అమ్మవారి దేవాలయంలో పంచామృత అభిషేక మహోత్సవం

## అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చే ప్రత్యేక పూజలు

**అనకాపల్లి, మార్చి 7 (మనసు లో మాట ):** అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవాలయం లో శనివారం పంచామృత అభిషేకం, కలశ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కు దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను, కార్యనిర్వహణ అధికారి శ్రీధర్ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి, సత్కరించారు.అనంతరం అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణ అమ్మవారి దేవాలయం పునః ప్రారంభ పూజ కార్యక్రమంలో పాల్గొని కలశ పంచామృత అభిషేకం చేశారు. తదనంతరం ఈనెల 8 న జరగబోవు కలశ ప్రతిష్ట కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించారు. అంతకుముందు ఆదికారులతో సమీక్ష నిర్వహించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ శ్రీ పీలా నాగ శ్రీను, దేవస్థాన ఈవో శ్రీధర్, ధర్మకర్తలు,అర్చకులు పాల్గొన్నారు.



# ఎండల తీవ్రతతో జ్యూస్ దుకాణాలకు జనం రద్దీ

**హుకుంపేట మర్చి 07 మనుసులో మాట..** వేసవి కాలం ప్రారంభమవడంతో ఎండలు రోజు రోజుకు తీవ్రతరమవుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో శనివారం నిర్వహించిన వారపు సంతలో జ్యూస్ దుకాణాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎండ వేడిని తట్టుకోవడానికి చల్లని పానీయాలు తాగేందుకు జనం ఆసక్తి చూపడంతో జ్యూస్ షాపుల వద్ద రద్దీ నెలకొంది. వారపు సంతకు గ్రామాల నుంచి వచ్చిన రైతులు, వ్యాపారులు, కొనుగోలు దారులు ఎండ తీవ్రతను ఎదుర్కొంటూ కొంత ఉపశమనం కోసం జ్యూస్ దుకాణాల వద్దకు చేరుకున్నారు. ముఖ్యంగా నిమ్మరసం, పుచ్చకాయ జ్యూస్, చెరకు రసం, మామిడి పానీయాలు వంటి చల్లని పానీయాలు ఎక్కువగా అమ్ముడవుతున్నాయని వ్యాపారులు తెలిపారు.

సంతలో కూరగాయలు, ధాన్యాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటూ చల్లని జ్యూస్ తాగి ఎండ నుంచి ఉపశమనం పొందారు. చిన్నపిల్లలు, యువకులు, మహిళలు కూడా జ్యూస్ దుకాణాల వద్ద క్యూలలో నిలబడి తమకు నచ్చిన పానీయాలను కొనుగోలు చేశారు.

వేసవి ప్రారంభం కావడంతో రాబోయే రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో చల్లని పానీయాలు, జ్యూస్‌లకు డిమాండ్ పెరుగుతుందని వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వారపు సంతలో ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు జనం జ్యూస్ దుకాణాలను ఆశ్రయించడం అక్కడ ప్రత్యేక దృశ్యంగా కనిపించింది.

# ప్రపంచ రికార్డు సాధించడమే లక్ష్యంగా "వందే విష్ణు" చిత్ర నిర్మాణం

- దర్శకుడు కే కే వర్మ
- ఒకేసారి ఐదు భాషల్లో నిర్మాణం
- మానవజాతిని మేల్కొల్పడమే చిత్ర లక్ష్యం



నర్సీపట్నం రూరల్, మార్చి 7, ( మనసులో మాట) : ప్రకృతిని కాపాడే విషయంలో మానవజాతిని మేల్కొల్పడమే ప్రధాన ఉద్దేశం గా నిర్మిస్తున్న "వందే విష్ణు" చిత్రం ద్వారా ప్రపంచ రికార్డు సాధించడమే లక్ష్యమని వందే విష్ణు చిత్ర దర్శకుడు కే కే వర్మ వెల్లడించారు. నర్సీపట్నం పరిసర ప్రాంతాలలో లొకేషన్స్ పరిశీలించడానికి ఇక్కడికి వచ్చిన ఆయన కుసర్లపూడిలో ప్రముఖ రాజకీయ నాయకుడు గండి సింహాద్రితో కలిసి విలేకరులతో మాట్లాడారు. జగన్నాథ ఆర్ట్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రంలో భారతదేశంలో ప్రసిద్ధి పొందిన సూపర్ స్టార్లతో ఈ చిత్రాన్ని 5 భాషల్లో ఒకేసారి నిర్మిస్తున్నామన్నారు. ఈ చిత్రానికి దర్శకత్వంతో పాటు మరో 23 సాంకేతిక నైపుణ్యాలు తానే నిర్వహిస్తున్నామన్నారు. కుశర్లపూడి పరిసర ప్రాంతాలలో తాను ఊహించిన విధంగా లొకేషన్స్ ఉన్నాయని, ఉగాది నుండి 28 రోజులపాటు మొదటి షెడ్యూల్ షూటింగ్ ఇక్కడే నిర్వహిస్తామన్నారు. ఈ సృష్టిలో దేని వలననూ భూమికి హాని జరగడం లేదని, కేవలం మనిషి ఆలోచనలు, జ్ఞాన వృద్ధి, స్వార్థం వల్లనే భూమికి హాని జరుగుతుందన్నారు. భూమికి మనిషి అవసరం లేదని, మనిషికి భూమి అవసరమని, అందువల్ల భూమిని, ప్రకృతిని కాపాడుకుంటూ తద్వారా మానవజాతి మనుగడను ఈ భూమి మీద సుస్థిరం చేసేలా చైతన్యం తీసుకురావడమే ఈ చిత్రం ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ చిత్రానికి నిర్మాతలుగా పి జె ఎన్ రెడ్డి, డాక్టర్ పారినాయుడు, ఎస్ ఎస్ శివరాజ్, నేలపాటి కొండ బాధ్యతలు వహిస్తారని, ప్రముఖ సూపర్ స్టార్ లతోపాటు సుమన్, నాగబాబు, తనికెళ్ల భరణి, బ్రహ్మానందం, నాజర్, బ్రహ్మాజీ, తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారన్నారు. షూటింగ్ సమయంలో నర్సీపట్నం పరిసర ప్రాంత ప్రజల సహాయ సహకారాలు తాను కోరుకుంటున్నానని దర్శకుడు కే కే వర్మ తెలిపారు.

# నేడు అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవాలయ పునఃప్రతిష్ట, రాజగోపుర ప్రతిష్ట, మహాసంప్రోక్షణ మహోత్సవం

- ఘనంగా నూకాంబిక అమ్మవారి ఆలయంలో జలాదుద్దరణ, పసిడి కలశ క్షీరాభిషేక మహోత్సవం





**అనకాపల్లి, మార్చి 7 (మనసు లో మాట):** ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవాలయ పునః ప్రతిష్ట, రాజగోపుర ప్రతిష్ట, మహా సంప్రోక్షణ మహోత్సవం ఈనెల 8 న ఉదయం 10.58 గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ పీలా నాగశ్రీను తెలిపారు. అమ్మవారి పండగ ను రాష్ట్ర పండుగగా గుర్తింపు ను ప్రభుత్వం కల్గజేయడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవాలకు
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రత్యేక ఆహ్వానం పలకడం జరిగింది.
ఇదిలావుంటే నూతన ప్రధాన ఆలయ మండపంలో శనివారం వేద పారాయణం, పంచగవ్య ప్రవచన, జలాదుద్దరణ, పసిడి కలశ లకు క్షీరాభిషేకం, క్షీరాధివాసము, నిత్య హోమాలు, వీరాజనం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ దంపతులు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర దంపతులు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు, దేవస్థాన ఛైర్మన్ పీలా నాగశ్రీను (గొల్లబాబు) దంపతులు చే శ్రీమాన్ రేజేటి శ్రీ రామాచార్యుల సంపూర్ణ పర్యవేక్షణలో రేజేటి గోప అప్పలాచార్యులు (చక్రవర్తి ), రేజేటి సీతారామాచార్యులు తదితర వేదపండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లలో దేవాదాయ ధర్మదాయ సహాయ కమిషనర్, ఆలయ కార్యానిర్వహణాధికారి యాళ్ళ శ్రీధర్, జిల్లా సహాయ కమిషనర్ కె.ఎల్ సుధారాణి, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్, స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులుకు నిదులు కేటాయింపులలో

# కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం..

**అనకాపల్లి జిల్లా మనసులో మాట ప్రతినిధి...** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు నిదులు కేటాయింపు కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకన్న పేర్కొన్నారు. శనివారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు.ఒక రాష్ట్రం ఆర్థికంగా. సామాజికంగా బలోపేతం కావాలంటే వ్యవసాయం కీలకం. ఆ వ్యవసాయానికి ప్రాణాధారం సాగునీటి ప్రాజెక్టులు.

ఆంధ్రప్రదేశ్ వంటి వ్యవసాయ ఆధారిత రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావడమంటే లక్షలాది ఎకరాలకు జలకళ రావడమే కాకుండా, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి బాటలు వేయడమే.

అయితే గత రెండు దశాబ్దాలుగా ప్రాజెక్టుల నిర్మాణం పట్ల ప్రభుత్వాలు చూపుతున్న వైఖరి, బడ్జెట్ కేటాయింపుల్లోని అస్తవ్యస్తత రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తోంది.

2019 నుంచి 2024 వరకు ఐదు సంవత్సరాలలో ప్రాజెక్టుల నిర్మాణానికి సుమారు రూ.62 వేల కోట్లు కేటాయిస్తే అందులో సగం కూడా ఖర్చు చేయని దుస్థితి.బడ్జెట్ కేటాయింపులు - వాస్తవ పరిస్థితి ఏమిటంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టింది. మొదటి ఏడాదిలో రూ.13.846 కేటాయించినప్పటికీ రూ.9 వేల కోట్లే ఖర్చు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.రెండో ఏడాది కేటాయించిన రూ.12.903 కోట్లల్లో రూ.11 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు అధికార గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జరిగిన పనుల విషయానికి వస్తే సగ భాగం పోలవరం పనులకు, ఇతర ప్రాంతాల్లో పెండింగ్ పనులు బిల్లులకు, మొత్తం జీతభత్యా లకు సరిపోయినట్లు అధికారులు చెబుతున్నారు.

2026-27 వార్షిక బడ్జెట్లో జలవనరుల శాఖకు రూ.14.276 కోట్లు కేటాయించి నట్లు ప్రభుత్వం చెబుతోంది. ఇది గత ఏడాది కంటే కొంత అధికమని ప్రభుత్వం వాదిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయి అవసరాలకు ఇది ఏమాత్రం సరిపోదని గణాంకాలు చెబుతున్నాయి. 2026-27 ఏడాదికి కేటాయించిన రూ.14.276 కోట్లలో సగభాగం పోలవరానికి ఖర్చు పెడతారు. మిగిలిన రాయలసీమలోని
12పెండింగ్ ప్రాజెక్టుల కోసం రూ.6వేల కోట్లులోపు వెచ్చించాలని ఆలోచన ఉంది.
మిగిలేది రూ.2276 కోట్లు మాత్రమే. రాష్ట్రంలో మిగతా ప్రాజెక్టులకు
ఈ నిధులు ఖర్చు చేయాలి. ఇది ఏం మాత్రం చాలదు. అంతే కాదు కేటాయింపులన్నీ ఖర్చు చేస్తారని గ్యారెంటీ లేదు.
రాష్ట్రంలోని ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నవి మరియు శంకుస్థాపన చేసిన వాటితో కలుపు కుంటే 82 ప్రాజెక్టులను పూర్తి చేయాలంటే సుమారు రూ.1,64,815 కోట్లు అవసరమని నిపుణుల అంచనా.కేవలం ప్రాధాన్యత క్రమంలో ఉన్న ప్రాజెక్టుల కోసమే ఇటీవల జలవనరుల శాఖ రూ.48,488 కోట్లు కోరగా, ప్రభుత్వం అందులో సగానికి పైగా నిధులను కుదించి 22 ప్రాజెక్టుల నిర్మాణాల కోసం రూ.14.276 కోట్లతో సరిపెట్టింది.అంటే సుమారు 29.4% నిధులను మాత్రమే ఆర్థిక శాఖ కేటాయించింది. ఇరిగేషన్ శాఖ కోరిన మొత్తంలో మూడో వంతు కంటే తక్కువ( 29%) కుదిలించింది.

కోరిన బడ్జెట్ కంటే సుమారు 70.56% తక్కువ నిధులు ప్రతిపాదన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జలవరుల అభివృద్ధి పట్ల చిత్త శుద్ధి ఏ పాటితో దీన్ని బట్టి అర్థమవుతుంది.



పైగా ఇందులో పోలవరానికే రూ.6వేల కోట్లు పోగా, మిగిలిన అన్ని ప్రాజెక్టులకు కలిపి నిధులు అరకొరగానే ఉన్నాయి.

ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం, వెలుగొండ, చింతలపూడి, వంశధార వంటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

కానీ, బడ్జెట్ కేటాయింపులు చూస్తే ఆ హామీలు నెరవేరుతాయా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మాటల్లో నీటిపారుదల రంగం గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటుంది. ఆచరణలోను, నిధులు కేటాయింపులలోను, ఖర్చులోను రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం శ్రద్ధ లేదు. చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తికి రూ.9 వేల కోట్లు అసరం.

ఇప్పటికే రూ.4200కోట్లు ఖర్చు చేశారు. ప్రస్తుతం పనులు ప్రారంభించాలంటే తక్షణం రూ.2,043 కోట్లు అవసరం కాగా, 2024-25 బడ్జెట్లో రూ.150 కోట్లు చూపి చివరకు రూ.3 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 2025-26 బడ్జెట్లో కేవలం రూ.30 కోట్లు కేటాయించి 2026 జూన్ నాటికి నీళ్లు ఇస్తామన్నారు. అతిగతి లేదు. 2026- 2027 బడ్జెట్లో రూ.435 కోట్లు కేటాయించి ఆదే పాట పాడటం హాస్యాస్పదంగా ఉంది.

ప్రస్తుతం ఈ ప్రాజెక్టు సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉంది. పర్యావరణ శాఖకు రూ.70 కోట్ల పైగా జరిమానా చెల్లించాలి.

అది కూడా క్లియర్ కాలేదు. అన్ని సమస్యలు పరిష్కారమయ్యాని ప్రభుత్వం చెబుతున్న పూర్తిగా క్లియరెన్స్ రాలేదని తెలుస్తోంది. భూ సేకరణ విషయంలో రైతులు గందరగోళంలో ఉన్నారు. అన్ని రకాల అనుమతులు లేకుండానే పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు గురించి ప్రజలను మభ్య పెట్టడం ఇంతకన్నా దుర్మార్గం మరోకటి లేదు.

వెలుగొండ ప్రాజెక్టు మొదటి,రెండు దశలు పూర్తి కావాలంటే రూ.5వేల కోట్లు పైగా అవసరమని ఇంజినీర్లు చెబుతుంటే రాబోయే ఆర్థిక సంవత్సరానికి కేవలం రూ.492 నిధులతో 2026 జూన్ నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పటం చాలా విడ్డూరంగా ఉంది. గోదావరి-పెన్నా అనుసంధానానికి తొలి దశ పూర్తికి రూ.5,372 కోట్లు అవసరం కాగా ఇప్పుడు దాని పరిస్థితి ఏమిటో అర్థం కావటం లేదు. రాయలసీమ,
ఉత్తరాంధ్రల
పట్ల వివక్ష ఎక్కువగా కనుబడుతుంది.
రాయలసీమ ప్రాజెక్టులన్ని పూర్తి కావాలంటే తక్షణం రూ.10వేల కోట్లు అవసరం.
ఈ విషయంలో ప్రభుత్వం కొత్త పల్లవి అందుకుంటోంది. హంద్రీ-నీవా కాలువల సామర్థ్యాన్ని పెంచే పనులను కుదించడం, డిస్ట్రిబ్యూటరీలకు నిధులు ఇవ్వకపోవడం వల్ల సాగునీరు అందడం అసాధ్యంగా కనిపిస్తోంది.
కానీ 42 టీ యంసీల నీటిని హంద్రీ-నీవా ద్వారా ఎా రి ం చా వ ు ని గొ వ్పలు చె వ్పు కో వ డ ం సిగ్గుచేటు.
అటు ఉత్తరాంధ్రలో వంశధార-నాగావలి సహా 13 ప్రాజెక్టుల ఆధునీ కరణకు రూ.5 వేల కోట్లు అవసరమున్నా, అక్కడ కూడా అరకొర నిధులే కేటాయించ బడ్డాయి.
నిర్వహణలోపాల వలన అనేక ప్రాజెక్టులు ప్రమాదంలో ఉన్నాయి.
కేవలం కొత్త ప్రాజెక్టుల నిర్మాణమే కాదు, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణకూడా అత్యంత దారుణంగా ఉంది. గతంలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడం, గుండ్లకమ్మ,
తుంగభద్ర, పులిచింతల వంటి ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనం.
రాష్ట్రంలో ఉన్న 1000కి పైగా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్లలో కేవలం 420 మాత్రమే పనిచేస్తున్నాయి. చాలా లిఫ్టులలో మోటార్లు పని చేయడంలేదు.
వాటిని రిపేర్లు చేయాలి.కొన్నిటిని మార్చాలి. రాష్ట్రలో ఉన్న 40 వేల చెరువుల్లో సగం చెరువులు మరమ్మ తులకు నోచుకోక పూడికతోనిండి
పోయాయి.
గుర్రపుడెక్క, తూడుకాడ,పిచ్చి చెట్లుతో అడివిని తలపిస్తున్నాయి. వీటి నిర్వహణకు రూ.2 వేల కోట్లు అవసరం అవుతాయి కానీ వందల కోట్ల కేటాయించి చేతు లుపుంటుంది.
పైగా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పిపిపి మోడల్లో నడపడానికి ప్రయత్నాలు చేయటం వ్యవసాయం పూర్తిగా ప్రైవేటు వారి చేతిలో పెట్టినట్లు అవుతుంది.
గతంలో నీటి మీటర్లు పెట్టినప్పుడు రైతాంగం ఆందోళన చేయడంతో చంద్రబాబు ప్రభుత్వం వెనక్కి తగ్గింది. మరల అటువంటి విధానాలు తీసుకురావడానికి సిద్ధపడుతుందంటే ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? పి పి పి మోడల్లో నిర్వహణ జరిగితే ప్రైవేటు వారి దందాలకు అంతులేకుండా పోతుంది.
రైతులు తీవ్ర ఇక్కట్లు పడతారు. ఇప్పటికే వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. లిఫ్ట్ నిర్వహణ భారం రైతాంగం మీద పడితే తలకు మించిన భారం అవుతుంది.
ఉట్టికి ఎక్కలేనమ్మ స్వర్గానికి నిచ్చెన వేసినట్లు" దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయకుండా, కొత్త పథకాలతో ప్రజలను మభ్యపెట్టడం సరికాదు.
గత ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచూపుతూనే, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే దారిలో పయనించడం రాష్ట్ర ప్రగతికి గొడ్డలిపెట్టు. ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయ విమర్శలు పక్కన పెట్టి, చిత్తశుద్ధితో నిధులు కేటాయించి, యుద్ధ ప్రాతిపదికన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి.
అప్పుడే వ్యవసాయం అబివృద్దివుతుందని కూటమి కూటమి ప్రభుత్వం గుర్తించాలని వెంకన్న స్పష్టం చేసారు,



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

## మహిళలపై దాడులు అరికట్టాలి!

## మహిళలపై రక్షణ కల్పించాలి ఆదివాసి మహిళా సంఘం డిమాండ్!

**హుకుంపేట మార్చి 7 మనసులో మాట..** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆదివాసీ మహిళా సంఘం కార్యదర్శి ఎస్. ఐమావతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్సై దుర్గాప్రసాద్, మాజీ జెడ్పీటీసీ కొర్రా కాసులమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు, మానభంగాలు వంటి ఘటనలు ఆందోళనకరమని అన్నారు. మహిళల భద్రతకు పోలీసులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. మహిళలు ఎలాంటి అన్యాయం జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ జెడ్పీటీసీ కొర్రా కాసులమ్మ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అయితే ఇటీవలి కాలంలో మహిళలపై దాడులు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు మహిళలకు మరింత భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల రక్షణ కోసం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అధికారి సత్యవతి,మహిళా సంఘం అధ్యక్షురాలు కొర్రా. అరుణ,కొమ్మలి, కుమారి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

# అచ్చుతాపురం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన




**అనకాపల్లి జిల్లా మనసులో మాట ప్రతినిధి...** అచ్యుతాపురం మండలం, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, అచ్చుతాపురంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న, స్కీం వర్కర్స్, శ్రామిక మహిళలతో సిఐటియు ఆధ్వర్యంలో అచ్చుతాపురం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి, కూండ్రపు సోమునాయుడు మాట్లాడుతూ, నేటి సమాజంలో సగభాగంగా ఉన్న, మహిళలు అన్ని రంగాలలో ఉన్నప్పటికీ, మహిళలకు తగిన ప్రాధాన్యత గాని, గుర్తింపు గానీ, సమాన వేతనాలు కానీ చెల్లించడంలో వివక్షత కొనసాగుతుందని అన్నారు. సంపద ఉత్పత్తిలో సమాజ అభివృద్ధిలో, మానవ అభివృద్ధిలో మహిళలు శ్రమ ఉన్నప్పటికీ, మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం గానీ, మహిళలను గుర్తించడంలో గాని ప్రభుత్వాలు తీవ్రమైన అన్యాయం చేస్తున్నాయని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను పొగడడం తప్ప, వారి శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్క లేదు అని సోమునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, శ్రామిక మహిళలను అన్ని విధాల ఆదుకుంటామని ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన, కనీస వేతనాలు పెంచడంలో, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలం చెందుతున్నారని అన్నారు. రాబోయే కాలంలో మహిళలు అన్ని రంగాలలో, మరింత ఐక్యమత్యంతో పోరాడి, మహిళా హక్కులు, కనీస వేతనాలు సాధించుకోవాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కన్వీనర్ రొంగలిలక్ష్మీ పి.నారాయణమ్మ ఎన్.వరలక్ష్మి.మంగ పాల్గొన్నారు.

# మహిళలకు ఆత్మస్థైర్యమే ఆభరణం

- నక్కపల్లి ఎస్ఐ సాహిబా అంజుం



**పాయకరావుపేట మార్చ్ 7 మనసులో మాట..** మహిళలు ఆత్మస్థైర్యమే ఆభరణంగా ముందుకు సాగాలని నక్కపల్లి ఎస్ఐ సాహిబా అంజుం విద్యార్థినులకు పిలుపునిచ్చారు.స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని,ఫోన్ వాడేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,నమ్మకం లేని యాప్ లు ఉపయోగించరాదని తెలిపారు. విద్యార్థినులకు ఈ రోజుల్లో అనేక రంగాల నందు విరివిగా అవకాశాలు లభిస్తున్నాయని ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల సహకారంతో ఉన్నత స్థితి కి చేరుకొనే మార్గం దిశగా అడుగులు వేయాలని ఆమె పిలుపు నిచ్చారు. మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు ఆమె బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆమెను మహిళా ఉపాధ్యాయులంతా ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. ఏ.రామకృష్ణా రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ పెనుగొండ సుబ్బారావు,మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భూ సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ

**గాజువాక(మనసులోమాట )** మార్చి6 జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ జరిగినది. అనంతరం శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత కవిత వైద్య శిబిరం త్రినేత్ర ఐ కేర్ శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి, మెడికవర్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి

స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. ఉత్తరాంధ్ర గాజువాక నియోజకవర్గంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది ఒక్కటే స్వామివారిని ఏడు వారాలు దీక్షపుని స్వామి వారిని నిష్ఠగా పూజలు చేసే దీక్ష విరమించుకొని మనసులో కోరికలు ఏమైతే ఉన్నవా స్వామి వారికి చెప్పుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. 11 12 13 14 15 తేదీలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని నిర్వాహకులు తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మాధవాచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పెంటకోట రాజు, డాక్టర్ ఏం ఎస్ ఎల్ రాజు, హిమజ,మంగమ్మ,,లక్ష్మమ్మ, జీవన జ్యోతి, గవర లక్ష్మి,నాగమణి,రమ, కళ, భావనామ్మ, కుమారి, పి.రాము, ప్రభావతి, సిహ్ .దుర్గా,నాగరత్నం, ఎస్.లక్ష్మి, సంతోష్, బంగారు నాయుడు మరియు ఆలయ సేవకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 20 లక్షలతో కొత్త వీధిలో వేగంగా రోడ్డు పనులు



**మాకవరపాలెం, మార్చి 7 (మనసులో మాట):** మాకవరపాలెం మండలం మాకవరపాలెం పంచాయతీ పరిధిలోని కొత్త వీధిలో రూ.20 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులు సర్వ వేగంగా కొనసాగుతున్నాయి. ఉప సర్పంచ్ లాలం రాము ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టడం జరుగుతోంది. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ రోడ్డు నిర్మాణాన్ని వేగవంతంగా చేపట్టినట్లు ఉప సర్పంచ్ లాలం రాము తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.

ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానికులకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పనుల నాణ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## గుడివాడ అమర్నాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బొడ్డేడ ప్రసాద్

**- అమర్నాథ్ సత్కరించిన బొడ్డేడ ప్రసాద్**



**మునగపాక, మార్చి 7, మనసులో మాట ..** ఇటీవల అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షునిగా నియమితులైన బొడ్డేడ ప్రసాద్ మాజీ మంత్రి రీజనల్ కోఆర్డినేటర్ చోడవరం నియోజవర్గం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ బొడ్డేడు ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నర్సీపట్నం నియోజవర్గం సమన్వయకర్త పెట్ల ఉమాశంకర్ గణేష్ కూడా పాల్గొన్నారు.

# కార్యకర్త అండగా జనసేన పార్టీ



**చీడికాడ, మార్చి7, (మనసులో మాట)** కార్యకర్త అండగా జనసేన పార్టీ పనిచేస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పంచ కర్ల రమేష్ బాబు అన్నారు

జనసేన పార్టీ సభ్యత్వ నమోదుకు సంబంధించి మాడుగుల నియోజవర్గం ముఖ్య నాయకులతో మండల కేంద్రమైన చీడికాడలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంట్ల వరహామూర్తి అధ్యక్షతన సమీక్ష సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి శాసనసభ్యులు జిల్లా జనసేన పార్టీ రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు పాల్గొన్నారు ఈ సమావేశంలో నాయకులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఎన్నో ప్రజా పోరాటాలను ఉద్యమాలను చేసి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఒక బలమైన పార్టీగా ఎదిగిందని ఆ పార్టీలో పని చేయడం మన అదృష్టం అని అలాగే బూతు స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పార్టీని మరింత పటిష్టం చేయడానికి సభ్యత్వ నమోదు చాలా కీలకమని ఈ ప్రక్రియలో నాయకులందరూ పూర్తిస్థాయిలో పనిచేయాలని గ్రామాల్లో ప్రజలను కలిసి వారిని చేతనందులు చేసి జనసేన పార్టీ సభ్యులుగా చేర్చాలని అన్నారు అలాగే భవిష్యత్తులో ప్రతి పార్టీ సభ్యునికి పార్టీ అండగా ఉంటుందని రాబోయే రోజుల్లో ఈ సభ్యత్వం నుంచి నాయకులుగా ఎదిగే ప్రక్రియను పార్టీ చేపట్ట పోతుందని అన్నారు...ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ రాజు మాట్లాడుతూ మన పార్టీకి సభ్యత నమోదు అత్యంత కీలకమని మాడుగుల నియోజకవర్గంలో అధిక సంఖ్యలో సభ్యత నమోదు చేయాలని సూచించారు... ఈ సమావేశంలో దేవరపల్లి, మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు, రామ్మూర్తి నాయుడు,శివాజీ నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## విశేషమైన సేవ కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న దేవవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్ట్




**పాయకరావుపేట మార్చి 7 మనసులో మాట.** దేవవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు పెట్టింది పేరుగా మారింది. విద్యార్థులకు సహకారాన్ని అందిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వయసు పైబడిన వారికి ధార్మిక క్షేత్రాల దర్శనం చేయిస్తూ సంస్థ సభ్యులు ముందుకు సాగుతున్నారు. మరీ ప్రధానంగా హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు తన తండ్రి దివంగత దేవవరపు లోవరాజు పేరు మీదుగా చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఆయన లక్ష రూపాయల వ్యయంతో స్కూల్ బెంచీలను నిర్మాణం చేయించి జడ్పీ హైస్కూల్ కు అందజేశారు. విద్యతో పాటుగా వినయాన్ని జోడించి విద్య నేర్పిన గురువుకు అగ్ర తాంబూలం ఇస్తూ శ్రీనివాస్ మాస్టారు చేతుల మీదుగా బెంచీలను పాఠశాల సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు ఇరువురిని కోల్పోయిన అనాధ చిన్నారులకు అండగా నిలిచారు. తోట మల్లి కుమారులు ఇరువురికి నిత్యావసర సరుకులు అందజేయడంతో పాటుగా ఉన్నత చదువులు చదివించేందుకు సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాంబాబును కొనియాడుతూ యంగ్ డైనమిక్ బాయ్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ మాస్టారు గ్రామ ప్రజలు పెద్దలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవవరపు వెంకట్రావు,దేవరపు శ్రీనివాసరావు,జీను రమణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సుందర్రావు తెలుగు మాస్టర్ సత్తిబాబు,పెద్దలు కొంకిపూడి తమ్మారావు,దాసరి ఉప్పయ్య, ఉండ్రాసి బొజ్జియలోవతల్లి,కొంకిపూడి మూలయ్య , విశ్వనాధుని వెంకటేష్ ,సిద్ధ దొరబాబు , దేవవరపు సత్యనారాయణ ,తెలుగుంట సత్తిబాబు,గోనెల సత్తిబాబు,గోనెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీ మహిళలను అడ్డం పెట్టుకొని

# చట్టాల్ని ఉల్లంఘిస్తే ఊరుకొనేదిలేదు

**గూడెం/ సీలేరు మార్చి 07:(మనసు లో మాట).** ఆదివాసీ మహిళలను ఉంపుడు గత్తెలుగానో లేదా పెళ్లి చేసుకొనో వారిని అడ్డం పెట్టుకొని ఆదివాసీ చట్టాల్ని, హక్కుల్ని ఉల్లంఘిస్తే ఊరుకొనేదిలేదని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు హెచ్చరించారు. తంటేపురెడ్డి వీర్రాజు అనే గిరిజనేతరుడు మైదాన ప్రాంతం నుండి వలస వచ్చి కొయ్యూరు మండలం మర్రివాడ పంచాయితీ దొడ్డవరం గ్రామంలో నివశిస్తూ,జి మాడగుల మండలం నిట్టపుట్ గ్రామానికి చెందిన ఆదివాసి మహిళ సాగెని సంధ్యరాణిని చేసుకొని,గ్రామకంఠం భూమిలో ఆమె పేరుతో శాశ్వతంగా ఇల్లు కట్టాలని ప్రయత్నం చేస్తే గ్రామస్తులు అడ్డుకొనగా, గిరిజన మహిళనని, ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయించాలని కలెక్టర్ ని కోరడంతో స్థానిక తహసీల్దార్ గ్రామకంఠంలో ఒక్క సెంట్ స్థలం కేటాయించి గ్రామసభ అనుమతితో రేకుల షెడ్డు నిర్మించుకోవాలని ఎండార్స్ మెంట్ ఇవ్వగా,గ్రామసభ అనుమతి లేకుండానే సెంట్ కు మించి స్థలంలో శాశ్వతంగా ఇల్లు నిర్మించడాన్ని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడంతో కొయ్యూరు తహసీల్దార్ పి. మురళీబాబు గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి ఇరువర్గాలను శాంతింపచేసారు. సాగెని సంధ్యరాణి తల్లిదండ్రుల తరుపు కుటుంబ సభ్యుల అభ్యర్ధన మేరకు కమ్యూనిటీ హాలుకు వెళ్ళే దారికి అడ్డు లేకుండా ఒక సెంట్ స్థలంలో మాత్రమే రేకుల షెడ్డు కట్టుకోవడానికి గ్రామస్తులు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో మొట్టడం రాజబాబు మాట్లాడుతూ ఐదో షెడ్యూల్ ప్రాంతాన్ని కాపాడుకోవడంలో ఎవరి గ్రామాన్ని వారు కాపాడుకోవడానికి ముందుకు రావాలని అలా ముందుకు వచ్చిన దొడ్డవరం గ్రామస్తులను అభినందిస్తూ, ఆదివాసీ అమ్మాయిలు ఆదివాసీ అబ్బాయిలను పెళ్లి చేసుకొంటే ఇలాంటి ఇబ్బందులు రావని, ఆదివాసీ మహిళలను ఉంపుడు గత్తెలుగానో లేదా పెళ్లి చేసుకొనో వారిని అడ్డం పెట్టుకొని చట్టాల్ని ఉల్లంఘిస్తే ఊరుకొనేదిలేదని హెచ్చరిస్తూ, ఆదివాసీ అమ్మాయిలు ఆదివాసేతరులకు పెళ్లి చేసుకొంటే తనకున్న హక్కులు, చట్టాలను కోల్పోవలసి వస్తుందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ,పెసా ఉపాధ్యక్షులు వెంకటరావు,ఆదివాసీ జెఏసి నాయకులు నర్సి పాపారావు, బూరుగుల వెంకట్రావు,బొబ్బిలి కామేశ్వరరావు,సాగెని కోటేశ్వరరావు, గ్రామపెద్ద మడపల నూకరాజు, ఆర్ఐ రాజన్నదొర,విఆర్వోవో జీవరత్నం, పంచాయతీ కార్యదర్శి మహేష్, దొడ్డవరంగ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదివాసీ లారా కదిలి రండి

### ఆదివాసీ హక్కులు ఆగమై పోతున్నాయి కలిసి కాపాడుకుందాం ఆల్ ఇండియా ఆదివాసీ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్:గరిడె బాబూరావు పిలుపు

**గూడెం సీలేరు మార్చి 07:(మనసు లో మాట).** ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసీల చేతుల్లోహక్కులు ఉన్నాయి అని చెప్పుకోవడమే కాని ఏ హక్కు ఆదివాసీకి అండదండాగా లేదని మనల్నిపాలించే పాలకుల చేతుల్లో ఆదివాసీల హక్కులు చట్టాలు నలిగి పోతా ఉన్నాయని వాటిని కాపాడుకోవడం కోసం ఆదివాసీలందరు ఏకం కావాలని లేదు అంటే అనేక రకాల పేర్లతో అడవి నుండి దూరం చేస్తారని ఇప్పుడు ఏకం అయితేనే రేపటి భావి తరాలకు భవిష్యత్తునందించగలమని ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు, ప్రతినిధులు ,ఉద్యోగ ఉపాధ్యాయ,కార్మిక,కర్షక ,విద్యార్థి ,మహిళా సంఘాల, కుల సంక్షేమ సంఘాల నాయకులు అందరు ఏకం కావాలని ఒక చక్కని వేదికను ఏర్పాటు చేయటం జరిగిందని ఆ వేదిక జాతీయ ఆదివాసీ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్వయ సమితి అని అలాగే పెసా చట్టం ద్వారా గ్రామసభ ఏర్పాటు చేసి తీర్మానం ఇచ్చిన తరువాత చేయవలసిన పనులు చేపట్టవలసి ఉందని తెలిసినా గాని అధికారులు పెసా (చట్టం) గ్రామ సభలను నిర్వీర్యం చేస్తున్నారని ఆదివాసీ మిత్రులే పెసా గ్రామసభ ఉపాధ్యక్ష కార్యదర్శులుగా ఉన్న గాని అమలు పరుచుకొవడంలో వెనుక బడి ఉన్నారని దానికి కారణం పెసా గ్రామసభల ఎన్నిక జరిపినారే తప్పా దానియొక్క నియమ నిబంధనలు ఆదివాసీలకు తెలియజేయటం లో అధికారులకు చిత్తశుద్ధి లేదని అందుకనే జాతీయ ఆదివాసీ స్వయం పాలన సాధన సమితి ఏర్పాటు చేయటం జరిగిందని మన గ్రామం మన పాలన అదే స్వయం పాలన దిశగా అడుగులు వేయాలని అందుకోసం ఆదివాసీ ప్రజలు కదిలి వచ్చి ది 07/03/2026 న శనివారం ఉదయం 10 గంటలకు రంపచోడవరం ఆదివాసీ వర్తక కేంద్రంలో జరుగుతున్న జాతీయ ఆదివాసీ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సదస్సును జయప్రదం చేయాలని గరిడె. బాబురావు కోరుతున్నారు. పోలవరం జిల్లా లో ఉన్న ప్రతి ఒక్క ఆదివాసీ సంఘాల నాయకులు. కుల సంక్షేమ సంఘాల నాయకులు. విద్యార్థి సంఘాల నాయకులు. మహిళా సంఘాల నాయకులు. పెసా గ్రామసభల ఉపాధ్యక్ష కార్యదర్శులు. ఉద్యోగ ఉపాధ్యాయులు మరియు నాయకులు ప్రతినిధులు. రాజకీయ పార్టీల నాయకులు కదిలి రావాలని కోరుచున్నామని గరుడె .బాబురావు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసారు .

# మోదకొండమ్మ జాతరకు ఉత్సవ కమిటీ ఎన్నిక



**హుకుంపేట మార్చి 7 మనసులు మాట..** హుకుంపేట మండలంలోని శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఉత్సవ కమిటీ ఎన్నికలను శనివారం సాయంత్రం నిర్వహించారు. గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్న సమావేశంలో జాతర నిర్వహణకు కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మోదకొండమ్మ అమ్మవారి జాతర వేడుకలను మే 3, 4, 5 తేదీలలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. జాతర ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా కొర్ర నాగబాబు, ఉపాధ్యక్షుడిగా శోభ సంతోష్, ప్రధాన కార్యదర్శిగా వొలుగు వాసుదేవ్, కోశాధికారులుగా సిరగం సూర్యకాంతం, నైని సత్తిబాబు ఎంపికయ్యారు. కార్యదర్శులుగా మజ్జి రామకృష్ణ, వంతాల రామయ్య, వండాలి విశ్వనాథం నియమితులయ్యారు. గౌరవ అధ్యక్షురాలిగా సమీడ వెంకట పూర్ణిమ (సర్పంచ్), కొమ్మ రమ ఎంపీటీసీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మరియు కార్యదర్శులు మాట్లాడుతూ మోదకొండమ్మ అమ్మవారి జాతరను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులందరి సహకారం తో జాతరను విజయవంతం చేయాలని కోరారు. తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నెరవేర్చేందుకు కృషి చేస్తామని, జాతర నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపడతామని వారు పేర్కొన్నారు.




## జైత వరంలో స్వచ్ఛత సేవ

**చీడికాడ, మార్చి 7, (మనసులో మాట)..** మండలంలో , జైతవరం గ్రామ పంచాయతీ లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ను పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ చెండా వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి చీడికాడ మండల డిప్యూటి ఎంపీడీవో నాగేశ్వరావు పర్యవేక్షించి ఇంటి ఇంటి కి మన గ్రామం మన పరిసరాల పరిశుభ్రత గురించి, ప్లాస్టిక్ వాడకం ను నిర్వీర్యం చేయుట ,అలాగే ఐ వి ఆర్ ఎస్ గురించి ప్రజలకు అవగాహనా కల్పించారు.. ఈ కార్యక్రమం లో జైతవరం సర్పంచ్ కోడూరు సత్యవతి ఎంపీటీసీ పైలా ముత్యాలనయుడు అలాగే స్వర్ణ గ్రామం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గున్నారు

### విజయనగరం జిల్లా కేజీబీవీల్లో ప్రవేశాలకు

# దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లాలోని 26 కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు**

**- సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త డా. ఎ. రామారావు**

విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చి 07 :: విజయనగరం జిల్లాలోని 26 కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో 2026–27 విద్యా సంవత్సరానికి గానూ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త డా. ఎ. రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాల వివరాలు ఆయన వివరిస్తూ 6వ తరగతి మరియు 11వ (ఇంటర్ మొదటి సంవత్సరం) తరగతుల్లో కొత్త ప్రవేశాలు వుంటాయని, మిగిలిన సీట్లు 7, 8, 9, 10 మరియు 12వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ చేస్తామని, దరఖాస్తు గడువు మార్చి 12 నుండి ఏప్రిల్ 01 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ పాఠశాలల్లో ప్రవేశానికి కేవలం బాలికలు మాత్రమే అర్హులని, ముఖ్యంగా అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు), పేద విద్యార్థినులు, ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనారిటీ మరియు బి.పి.ఎల్ కుటుంబాలకు చెందిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులుహ్ట్రజూం://ఖజూన్స్త్రఎజ.ఖజూఎటంం.అఅ/ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంపికైన విద్యార్థులకు వారి ఫోన్ నంబర్‌కు మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత పాఠశాలల నోటిఫికేషన్ బోర్డులను చూడవచ్చునని లేదా స్థానిక కేజీబీవీ ప్రిన్సిపాల్‌లను సంప్రదించవచ్చుని తెలిపారు.

# కెజిబివి హుకుంపేటలో ప్రవేశాలకు ఆహ్వానం




**హుకుంపేట మార్చి 07మనుసులో మాట ..** హుకుంపేటలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కెజిబివి)లో 202627 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అనిత ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6వ తరగతికి 40 సీట్లు, అలాగే 11వ తరగతి బైపీసీ ( బైపిసి ) గ్రూపులో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అర్హత కలిగిన బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

దరఖాస్తులు మార్చి 12, 2026 నుండి ఏప్రిల్ 1, 2026 వరకు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. బడిబయట ఉన్న బాలికలు ( ఓ ఎస్ సి ) మరియు తల్లిదండ్రులు లేని బాలికలకు ప్రవేశాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 13, 2026న ఎంపికైన విద్యార్థినుల జాబితాను విడుదల చేస్తామని చెప్పారు. అలాగే దరఖాస్తులో నమోదు చేసిన మొబైల్ నంబర్‌కు ఎంపికైనట్లు సందేశం పంపబడుతుందని, దాని ద్వారా తమ కుమార్తె ఎంపికైన విషయాన్ని తల్లిదండ్రులు తెలుసుకోవచ్చని వివరించారు. అర్హత కలిగిన బాలికల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లల భవిష్యత్తు కోసం కెజిబివిలో ప్రవేశాలకు దరఖాస్తు చేయాలని ప్రిన్సిపాల్ అనిత కోరారు.

### మాకవరపాలెం మండల నూతన తహసీల్దార్‌గా

# ముసీబ్ బాధ్యతల స్వీకారం



**మాకవరపాలెం, మార్చి 7:(మనసులో మాట)..** మాకవరపాలెం మండల నూతన తహసీల్దార్ (ఎమ్మార్వో)గా ముసీబ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు చెందిన తోటి సిబ్బంది నూతన తహసీల్దార్ ముసీబ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో రెవెన్యూ సేవలను సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానని ముసీబ్ తెలిపారు. రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం.. నిరుపేదలకు ఉచితంగా శుక్లాల ఆపరేషన్లు

**రోలుగుంట మనసులో మాట, మార్చి 07..** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన రోలుగుంటలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, అనకాపల్లి కో–ఆపరేటివ్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. రోలుగుంట ప్రభుత్వ ఆసుపత్రి పక్కనున్న కో–ఆపరేటివ్ భవనంలో ఈ శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు ఉచితంగా చేస్తారు. శుక్లాల (కటారాక్ట్) సమస్యతో బాధపడుతున్న నిరుపేదలను ఎంపిక చేసి, ఉచిత శస్త్రచికిత్స అందిస్తారు. అర్హులైనవారికి ఆరోగ్యశ్రీ, ఈ హెచ్ ఎస్, ఏపీ ఈపీడీసీఎల్, ఈసీహెచ్ఎస్ పథకాల ద్వారా ఆధునిక వైద్య సేవలు అందుతాయి. కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలు, ఈ అవకాశాన్ని పొందుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ శిబిరం ద్వారా అనేక మంది కంటి దృష్టిని తిరిగి పొందే అవకాశం ఉంది. స్థానికులు భుజర్భులు ఈ కార్యక్రమంలో చేరి, ప్రయోజనం పొందాలని కోరారు

## 11 మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్

# స్కాలర్షిప్ మంజూరు

**- ప్రిన్సిపల్ సత్య సునీల్**




రావికమతం మార్చి 7 ( మనసులో మాట) మండలంలో మరుపాక మోడల్ స్కూల్లో 11 మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్లు మంజూరయ్యాయని ప్రిన్సిపల్ సక్సెస్ సునీల్ శనివారం తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 7న నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ ప్రవేశపరీక్షలో తమ పాఠశాల నుంచి 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని చెప్పారు వీరిలో కుసుమ చంద్ర, అక్ష, లీలా ప్రదీప్, యశో వర్ధన్, కళ్యాణదుర్గ, హై దేవి, భాను శ్రీధర్, మోషితో, జ్ఞానేశ్వర్, దేవి విస్సన్న భాగ్యశ్రీ లకు స్కాలర్షిప్ లు మంజూరు చేస్తూ జారీ అయిన ఉత్తర్వులు పాఠశాలకు చేరుకున్నాయని వివరించారు.

# పార్టీని బలోపేతం చేద్దాం

**బూత్ అబ్జర్వర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**




అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు,మనసులో మాట మార్చి 7 : స్థానిక ఎన్నికలలో శత శాతం విజయమే లక్ష్యంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని తెలుగుదేశం పార్టీ బూత్ అబ్జర్వర్లకు మాజీ శాసన సభ్యులు, పాడేరు ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి సూచించారు. పాడేరులోని ఆమె క్యాంపు కార్యాలయంలో శనివారం బూత్ అబ్జర్వర్లు, మండల స్థాయి నాయకులు బూత్ లెవెల్ క్యాడర్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయే బూత్ ల్లో పార్టీ పరిస్థితి ఎలా ఉందన్న దానిపై సమీక్షించారు. పార్టీ నిర్మాణం పైన బూత్ స్థాయిలో బలోపేతం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఆయా బూత్ ఇన్చార్జిలు వద్దన్న యాక్షన్ ప్లాన్ తెలుసుకున్న అనంతరం గిడ్డి ఈశ్వరి వారికి దిశ నిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఎదగాలంటే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఆ విషయంలో మనం వెనక పడుతున్నామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వం ఏం చేస్తుందో తెలియజేస్తే అవి ప్రభుత్వానికి అనుకూలంగా మారే అవకాశం ఉంటుందని స్థానిక ఎన్నికల్లో ప్రజల మద్దతు మరింత పెరగడానికి ఇదొక్కటే ప్రధాన ఆధారమని చెప్పారు. కార్యకర్తలు అంతా కుటుంబ సభ్యుల్లా వ్యవహరిస్తూ గ్రామీణ స్థాయిలో ప్రతి ఇంట్లోనూ తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఉండేలా చూసుకునే బాధ్యత బూత్ అబ్జర్వర్దేనని చెప్పారు. లక్ష్యాలను చేరుకోవడంలో వెనకడుగు వేయొద్దని సంబంధిత బూత్ ఇన్చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ క్యాడర్ తో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గం బూత్ అబ్జర్వర్లు, ఆ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు బొర్ర విజయ రాణి, పాడేరు పిఏసిఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పులి చంపిన ‘లేడి’’ నెత్తురు

**(అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రత్యేక వ్యాసం)**

**ఎం.విజయ భాస్కర్ (మనసులో మాట: విజయనగరం)**



“కార్యేషుదాసి...కరణేషు మంత్రి...భోజేషు మాత..శయనేసు రంభ...క్షమయాధరిత్రి” గతకాలపు నీతినియమాలలో మహిళకు నిర్వచనం ఇది....సమాజగతులు మారుతున్నకొద్ది...“తానొక పుండై...ఒకరికి పండై...తానొక శవమై...వేరొకరికి వశమై” ఇలా మహిళ నిర్లక్ష్యానికి....భోగలాలసత్వ భావజాలానికి ...ఒక అంగడి వస్తువుగా....ఇతర దేశాల విష సంస్కృతి లో బానిసగా మారింది. ప్రకృతిసిద్ధమైన మార్పులు..శరీరక లక్షణాలను....బలహీనతలుగా చూసి... విలువలని త్యజించి....రక్త సంబాధాలను,బాంధవ్యాలను మరిచి మృగాలు వేటా డుతుంటే....తనే ఒక ఆయుధం కాకతప్పదు. లేడి చంపిన పులినెత్తురు ఏ సెగతో...ఉంటుందో రుచిచూపించకతప్పదు. మహిళా దినోత్సవం నాడు ప్రతి స్త్రీ తన భవితను నిర్ణయించుకోవాలి.దానిని నిర్ధేసించాలి. ఈ దశలో....ఒక్కసారి గతంలో మహిళలకోసం రూపొందించిన చట్టాలు..వారి రక్షణకోసం చేస్తున్న ప్రయత్నాలు పరిలాలోకించాలి.

1917 ఫిబ్రవరి విప్లవం సందర్భంగా సోవియట్ రష్యాలో మహిళలు ఓటు హక్కును పొందిన జ్ఞాపకార్థం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న జాతీయ సెలవుదినంగా ప్రకటించబడింది. ఆ తర్వాత కమ్యూనిస్ట్ దేశాలు మరియు సోషలిస్ట్ ఉద్యమాలు ఈ రోజున దీనిని పాటించాయి.

**గతకాలపు.. జ్ఞాపకాలలలో....**

1960ల చివరలో ప్రపంచవ్యాప్తంగా స్త్రీవాద ఉద్యమం దీనిని చేపట్టింది. ముందు చాలా కాలం పాటు తీవ్ర వామపక్ష పాలనలువారి భావజాలంతో ముడిపడి ఉంది. కిమినల్ లా (సవరణ) చట్టం, 2018 అమలులోకి వచ్చిన తర్వాత సుప్రీంకోర్టు సువో మోటు రిట్ (క్రిమినల్) నం. 1/2019 ఆదేశాన్ని అనుసరించి, ప్రతి సంవత్సరం మార్చి 8న, దీనిని ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా గౌరవిస్తున్నారు.

ఇది మహిళా హక్కుల ఉద్యమ చరిత్రలో ఒక మలుపును సూచిస్తుంది, పునరుత్పత్తి హక్కులు, లింగ సమానత్వం, మహిళలపై హింస,దుర్వినియోగ నివారణ వంటి ముఖ్యమైన సమస్యలపై దృష్టిని ఆకర్షిస్తుంది.

**ఈ దశాబ్దపు ప్రారంభంలో..**

20వ శతాబ్దం ప్రారంభంలో ఉత్తర అమెరికా యూరప్‌లోని కార్మిక సమూహాలకు ఆజ్యం పోసిన సార్వత్రిక ఓటు హక్కు ఉద్యమం ప్రారంభమైంది. ఈ సెలవుదినం మొట్టమొదటి వేడుక ఫిబ్రవరి 28, 1909న న్యూయార్క్ నగరంలో జరిగిన “మహిళా దినోత్సవం”, దీనిని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా స్పాన్సర్ చేసింది. దీని ఫలితంగా 1910లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ మహిళా సమావేశంలో, నిర్ణీత తేదీ లేకుండా, వార్షిక ‘ప్రత్యేక మహిళా దినోత్సవం’ను ప్రతిపాదించడానికి జర్మన్ ప్రతినిధులు ప్రేరేపించారు. మరుసటి సంవత్సరం యూరప్ అంతటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క మొట్టమొదటి నిరసనలు అలాగే..వేడుకలు కూడా జరిగాయి.

**దేశంలో... మహిళాఅభ్యుదయం....**

మహిళకోసం మన కేంద్ర వాటాగా 1207.24 కోట్లు..నమూనాలో నిర్భయ నిధి నుండి ఖర్చు చేయబడుతుంది.గత ఏడాది సెప్టెంబర్ 30వ తేదీకి 400 ప్రత్యేక కోర్టులతో సహా 773 కోర్టులు 29 రాష్ట్రాలు పనిచేస్తున్నాయి, ఇవి ఈ పథకం ప్రారంభం నుండి 3,50,685 కేసులను పరిష్కరించాయి.

రాజ్యాంగ చట్రం ప్రకారం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 233 మరియు 234 తో చదవబడిన ఆర్టికల్ 309 నిబంధన ప్రకారం ఇవ్వబడిన అధికారాలను వినియోగించడంలో, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుతో సంప్రదించిన్యాయాధికారుల నియామకం మరియు నియామకానికి సంబంధించి నియమాలను రూపొందిస్తుంది. రాష్ట్రంలో ఒక ఏడాది కాలంలో 188 మంది బాలికలు, మహిళలపై అత్యాచారాలు జరగడం విస్మయాన్ని కల్గిస్తుంది. మరో 9మంది అనుమానాస్పదంగా తిచెందారు. 15 అత్యాచారాలు మరియు హత్యలకు గురిఅయ్యారు.

# ఆపరేషన్ వజ్రప్రహార”లో భాగంగా జిల్లాలో కార్డన్ అండ్ సెర్చ

**- జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**





**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చి 07 :** అదనపు ఎస్పీ పి.సౌమ్యలత పర్యవేక్షణలో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు ఆధ్వర్యంలో విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో తనిఖీలు నిర్వహించగా, బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలో డిటిసి డిఎస్పీ, ఎం.వీరకుమార్, చీపురుపల్లి సబ్ డివిజన్ పరిధిలో చీపురుపల్లి డిఎస్పీ, ఎస్.రాఘువులు ఆధ్వర్యంలో సుమారు 1600 ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు రికార్డులు సక్రమంగాలేని మొత్తం 60 మోటారు సైకిళ్ళను సీజ్ చేసి, సంబంధిత పోలీసు స్టేషనుకు పోలీసులు తరలించారు. ఈగల్ చీఫ్ శ్రీ ఆకే రవి కృష్ణ,పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు జిల్లాలో శనివారం తెల్లవారుజామున 5 గంటల నుండి జిల్లాలో మెగా ‘కార్డన్ అండ్ సెర్చ్’ ఆపరేషన్స్ చేపట్టారు. “ఆపరేషన్ వజ్రప్రహార” లో భాగంగా ప్రజల రక్షణ, భద్రత, నేరాలు నియంత్రణ, గంజాయి నిర్మూలన, అనుమానిత వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడమే లక్ష్యంగా ‘కార్డన్ అండ్ సెర్చ్’ ఆపరేషన్స్ నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మాట్లాడుతూ -- విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు ఆధ్వర్యంలో విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో 1వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని జొన్నగుడ్డి ప్రాంతంలో 150మంది పోలీసు అధికారులు, సిబ్బంది, ఈగల్ టీం అధికారులు మరియు సభ్యులుతో బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత, నేరాలు నియంత్రణ, గంజాయి నిర్మూలన, అనుమానిత వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడమే లక్ష్యంగా సుమారు 100 ఇండ్లలోను, బహిరంగ ప్రదేశాల్లో ఆకస్మికంగా సోదాలు నిర్వహించామన్నారు. జొన్నగుడ్డి ప్రాంతంలో అన్ని ఇండ్లలో ఆకస్మికంగా సోదాలు నిర్వహించి, అపరిచత వ్యక్తుల వివరాలు సేకరించి, వారి వ్రేలి ముద్రలను ఎం. ఎన్.సి.డి. పరికరాలతో తనిఖీలు చేసామన్నారు. అదే విధంగా వారి వద్ద లభించిన వాహనాల రికార్డులను పరిశీలించి, రికార్డులు సక్రమంగాలేని 22 ద్విచక్ర వాహనాలను తదుపరి చర్యల నిమిత్తం పోలీసు స్టేషనుకు తరలించామన్నారు. అనుమానిత వ్యక్తులు పారిపోయేందుకు అవకాశం ఉన్న మార్గాలను ముందుగా గుర్తించి, ఆయా మార్గాలను పోలీసు బృందాలతో ముందుగానే దిగ్బంధనం చేసామన్నారు. రాబోయే రోజుల్లో ‘‘ఆపరేషన్ వజ్రప్రహార”భాగంగా ఇదే తరహాలో జిల్లాలో తరుచూ మరిన్ని ప్రాంతాల్లో “కార్డన్ అండ్ సెర్చ్” ఆపరేషన్స్ ఆకస్మికంగా చేపట్టనున్నామన్నారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ వారి సూచనలు, ఆదేశాలమేరకు ఈ ఆపరేషన్లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందితో సంబంధిత ఇంచార్జ్ అధికారులు మమేకమై “కార్డన్ అండ్ సెర్చ్” ఉద్ధేశ్యాన్ని, ఈ ఆపరేషన్ లో అధికారులు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించి, ప్రజలెవ్వరితో దురుసుగా వ్యవహరించ వద్దని దిశా నిర్దేశం చేసారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషనులో ఎటువంటి నిషేధిత వస్తువులు, గంజాయి, నాటుసారావంటివి లభ్యం కాలేదన్నారు. జొన్నగుడ్డి ప్రాంతంలో ఉన్న హిస్టరీ షీట్ ఉన్న వ్యక్తులతో మాట్లాడి, వారి కదలికలపై నిత్యం నిఘా ఉంటుందని తెలిపారు. “కార్డన్ అండ్ సెర్చ్” ఆపరేషను తరువాత గ్రామస్థులతో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత సమావేశమై, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు, రహదారి భద్రత, మహిళల రక్షణ చట్టాలపై గ్రామస్థులకు అవగాహన చేపట్టి, గంజాయి గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే 1972కు గాని, డయల్ 100/112కు గాని, స్థానిక పోలీసు స్టేషన్ కు గాని సమాచారం అందించాలని ప్రజలను కోరారు. అనంతరం అదనపు ఎస్పీ పి.సౌమ్యలత గారు అక్కడ ఉన్న యువత, ప్రజలతో యాంటి డ్రగ్స్ పై ప్రతిజ్ఞ చేయించి, గంజాయి వలన కలిగే దుష్ప్రభావాలను వివరించి ఎవరు కూడా గంజాయి జోలికి వెళ్ళకుండా ఉండాలని కోరారు. బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలో డిటిసి డిఎస్పీ, ఎం.వీరకుమార్ ఆధ్వర్యంలో బొబ్బిలి పోలీసు స్టేషన్ పరిధిలో మల్లంపేట గ్రామంలో సుమారు 125మంది పోలీసు అధికారులు, సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఆకస్మికంగా సోదాలు నిర్వహించి, అపరిచత వ్యక్తుల వివరాలు సేకరించి, వారి వ్రేలి ముద్రలను ఎం. ఎన్.సి.డి. పరికరాలతో తనిఖీలు చేసారన్నారు. అనంతరం అక్కడి యువత, ప్రజలతో ప్రతిజ్ఞ నిర్వహించారు. రికార్డులు సక్రమంగాలేని 30 మోటారు సైకిళ్ళను సీజ్ చేసి, సంబంధిత పోలీసు స్టేషనుకు తరలించిన పోలీసులు. చీపురుపల్లి సబ్ డివిజన్ పరిధిలో చీపురుపల్లి డిఎస్పీ, ఎస్.రాఘువులు ఆధ్వర్యంలో సంతకవిటి పోలీసు స్టేషన్ పరిధిలో తలాడ గ్రామంలో సుమారు 125మంది పోలీసు అధికారులు, సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఆకస్మికంగా సోదాలు నిర్వహించి, అపరిచత వ్యక్తుల వివరాలు సేకరించి, వారి వ్రేలి ముద్రలను ఎం. ఎన్.సి.డి. పరికరాలతో తనిఖీలు చేసారన్నారు. అనంతరం అక్కడి యువత, ప్రజలతో ప్రతిజ్ఞ నిర్వహించారు. రికార్డులు సక్రమంగాలేని 10 మోటారు సైకిళ్ళను సీజ్ చేసి, సంబంధిత పోలీసు స్టేషనుకు తరలించిన పోలీసులు. “కార్డన్ అండ్ సెర్చ్” ఆపరేషను అనంతరం గ్రామస్థులతో సమావేశమై, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు, రహదారి భద్రత, మహిళల రక్షణ చట్టాలపై గ్రామస్థులకు అవగాహన చేపట్టి, గంజాయి గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే 1972కు గాని, డయల్ 100/112కు గాని, స్థానిక పోలీసు స్టేషన్ కు గాని సమాచారం అందించాలని ప్రజలను కోరారు. గంజాయి వలన కలిగే దుష్ప్రభావాలను వివరించి ఎవరు కూడా గంజాయి జోలికి వెళ్ళకుండా ఉండాలని పోలీసు అధికారులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘువులు, డిటిసి డిఎస్పీ ఎం.వీరాకుమార్, ఈగల్ టీం ఆరఐ టి.ధనుంజయ నాయుడు, సిఐలు, ఎసఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు



# “ఆకాశం లో సగం అవకాశల్లో సగం “


**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చి 07 ::** “ఆకాశం లో సగం అవకాశల్లో సగం “అనే నినాదం తో మహిళలను గౌరవించు కోవాలని, వారి కళలు సాకారం చేసుకోవటానికి మద్దతుగా నిలవాలని విజయనగరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఎస్ జీవన రాణి అన్నారు. నేడు గాంధీ స్మారక నిధి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల లొ ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం లొ ముఖ్య అతిధి గా మాట్లాడుతూ మహిళల హక్కులు, విజయాలు, సమాజం లొ వారి కీలక పాత్రను స్మరంచుకోవటం ఎంతో అవసరమన్నారు. అలాగే మరో అతిది జిల్లా బి సి సంక్షేమ శాఖ అధికారి జ్యోతిశ్రీ మాట్లాడుతూ మహిళదినోత్సవం అంటే కేవలం శుభాకాంక్షలు చెప్పుకునే రోజు మాత్రమే కాదు. మహిళలు ఎదుర్కొంటున్న అన్యాయం అసమానత, హింస వేతన వివక్ష, కుల లింగ ఆధారిత అణిచివేత గురించి ఆలోచించే రోజని ఇంటి నుండి కార్యాలయం వరకు, పల్లెనుండి పార్లమెంట్ వరకు మహిళలు పోరాడుతూనే ఉన్నారన్నారు ఈ సందర్భం లొ మాటలు కంటే చదువు చాలా శక్తి వంత మైనదని కాబట్టి మీరంతా బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని చెప్పారు. గాంధీ స్మారక నిధి ప్రధాన కార్యదర్శి మజ్జి కాంతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లొ వివిధ రంగాలకు చెందిన మహిళలకు సన్మానం చేయటం జరిగింది. 1 వైద్యులు - జె సుధ గారు. 2 అరుణ జ్యోతి గారు ఏ డి విద్యాశాఖ 3 ఏం. లలిత కానిస్టేబుల్ జూ ఎ 2199, 4 వి అనూష గారు అడ్వకేట్ 5. వి రమణ కుమారి గారు కళాకారిణి, 6. బి. శ్రీనివాస లక్ష్మి గారు అధ్యాపకులు. 7.శ్యామల దేవి బి సి సంక్షేమ శాఖ బొబ్బొలి, 8. రాజులమ్మ బి సి సంక్షేమ శాఖ బొబ్బిలి. ఈ కార్యక్రమం లొ సంఘం అధ్యక్షులు కర్రోతు సత్యం, మాజీ గ్రంథాలయ చెర్మన్ రొంగళి పోతన్న, జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పెద్దింటి అప్పారావు, ఉపాధ్యక్షులు ఏడిద వీర్రాజు, కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ వి రాజేష్ కుమార్, దవల సర్వేశ్వర రావు మరికొంత మంది ప్రముఖులు, విద్యార్థులు పాల్గున్నారు.

# జిల్లాలో మార్గదర్శి లు ఎక్కువ బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలి

**- పి జి ఆర్ ఎస్ లో వచ్చే అర్జీలను త్వరితగిన పరిష్కరించాలి**

**- ఐ వి ఆర్ ఎస్ సంతృప్తి స్థాయిని పెంచి జిల్లా ర్యాంకును పెరిగేలా చూడాలి**

**- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**



**పాడేరు రూరల్ మార్చి 7 మనుసులో మాట..** జిల్లాలో ఎక్కువ బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడానికి మార్గదర్శి లను గుర్తించాలని, సమస్యలు పరిష్కరించడానికి అధికారులు ప్రత్యేక కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లా అధికారులతో బంగారు కుటుంబాలు, దత్తత, పిజిఆర్ఎస్, ఐ వి ఆర్ ఎస్ మొదలగు అంశాలపై రెండు జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ఆయన మాట్లాడుతూ బంగారు కుటుంబాలను, మార్గదర్శి లతో రిజిస్ట్రేషన్ చేయించాలనీ, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనుటకు ముందుకు రావాలన్నారు. జిల్లా ప్రజల యొక్క జీవన ప్రమాణాలను మెరుగుపరుచుటకు, మంచి భవిష్యత్తు, ఆరోగ్యము, విద్య అందించుటకు ఈ పథకము ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు . బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనుటలో జిల్లాను పర్యాటకంగా సందర్శించడానికి వచ్చే పర్యటకులను, ఎన్ ఆర్ ఐ లను భాగస్వామ్యం చేయాలన్నారు. ఆ విషయంలో మండల ప్రత్యేక అధికారులు , మండల అభివృద్ధి అధికారులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని, అసంతృప్తి స్థాయి తగ్గే విధముగా , సంతృప్తి స్థాయి పెరిగే విధముగా చర్యలు చేపట్టాలన్నారు. ఐవిఆర్ ఎస్ కాల్స్ ద్వారా వచ్చే నెగటివ్ ఫీడ్ బ్యాక్ ను తగ్గించుటకు శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్య పరిష్కారమయ్యే విధముగా ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమస్యలను అత్యధికం వ్యవసాయం శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా పంచాయతీ, పర్యాటకం, రవాణా, ట్రైబల్ వెల్ఫేర్, శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, నుండి వస్తున్నాయని ఆ శాఖల అధికారులు అర్జీలను త్వరితగతిన పరిష్కరించుటకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఐ వి ఆర్ ఎస్ కాల్స్ లో సంతృప్తి స్థాయి పెంచి, ఐవీఆర్ఎస్ లో సంతృప్తి స్థాయి ని పెంచి జిల్లా ర్యాంకును మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఇంచార్జ్ పి వో శుభం నొక్వాల్, పాడేరు ఇంచార్జ్ డిఆర్ వో పి. అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్డీవో ఎమ్ వివిఎస్ లోకేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా విద్యా శాఖ అధికారి రామకృష్ణ రావు, జిల్లా పంచాయతీ అధికారి కె. చంద్ర శేఖర్, జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల అధికారి పి. ఎస్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రసాద్, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని ఝాన్సీరామ్ పడాల్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల్లో

# నూతన రోడ్లు ఏర్పాటు

**సిసి రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం**



**మునగపాక, మార్చి 7, మనసులో మాట..** ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లన్నీ సీసీ రోడ్లుగా మార్చి ప్రజల రహదారి సౌకర్యాన్ని మెరుగుపరుస్తున్నామని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం అన్నారు. మండలం నారాయుడుపాలెం గ్రామంలో 7,20,000 రూపాయలు స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సిసి రోడ్డు నిర్మాణానికి మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దాసరి కృష్ణ, ప్రభాస్ శీను, చక్రం, రమణ తదితరులు పాల్గొన్నారు.



## భర్త వ్యసనాలకు బానిసైతే ఆ కుటుంబం వ్యధ వర్ణనాతీతం

**విజయనగరం టౌన్ మనసులో మాట (8-3-2026)** భర్త వ్యసనాలకు బానిసైతే ఆ కుటుంబం వ్యధ వర్ణనాతీతం. సంపన్నుల కుటుంబాలలో వ్యసనాలు ఫ్యాషన్ గా మారిన నేటి రోజుల్లో అదే వ్యసనం సామాన్యుల కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తోంది.

సామాన్య దిగువ మధ్యతరగతి కుటుంబాలు వ్యసన పరులైన భర్తలు మూలంగా చిన్నాభిన్నం అవుతున్నాయి. విజయనగరం నియోజకవర్గ పరిధిలోని జమ్మూ గ్రామంలో మద్యానికి బానిసైన భర్తను కోల్పోయి తన ముగ్గురు చిన్నారుల భవిష్యత్తును భగవంతుడిపై భారం వేస్తూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా తన రెక్కల కష్టాలపై కుటుంబ పోషణకు నడుం బిగించింది ఓ మహిళ

వివరాలలోకి వెళితే....... నగర పరిధిలోని ఆరవ డివిజన్ జమ్ము ప్రాంతంలో అశ్విని అనే మహిళ వివాహం జరిగి అనతి కాలంలోనే భర్తను కోల్పోయింది. అప్పటికే పండంటి ముగ్గురు కుమారులకు జన్మనిచ్చిన ఆమె భర్త అకాల మరణంతో దిక్కుతోచని పరిస్థితుల్లో దేవుడే దిక్కు అంటూ ముగ్గురు చిన్నారుల సంరక్షణ బాధ్యతను భుజాల కె త్తుకుంది.

తన తల్లి లలిత సహకారంతో ఓ చిన్న హోటల్ ప్రారంభించి కుటుంబ పోషణకు శక్తి వంచన లేని కృషి కొనసాగిస్తుంది.

ముగ్గురు కుమారులను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తున్నా, తల్లికి వందనం పథకం కూడా వీరి కుటుంబానికి అందని ద్రాక్ష గానే మిగిలిపోయింది. మరోవైపు వితంతు పింఛను కూడా అందక అధికారుల చుట్టూ తిరుగుతోంది.

స్థానిక ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అదృష్టం ఆమెకు ఆమడ దూరంలోనే నిలిచిపోయింది. తన కష్టాలు తీరేది ఎప్పుడు అంటూ నిద్రలేని రాత్రులు గడుపుతోంది అశ్విని.

ఇకనైనా అధికార యంత్రాంగం స్పందించి మానవతా దృక్కోణంలో తన మనోవేదనను గుర్తించాలని, తన కుటుంబాన్ని ఆదుకోవాలని అభ్యర్థిస్తూ, ప్రభుత్వ సాయం కోసం కళ్ళల్లో వత్తులు నింపుకొని నిరీక్షిస్తోంది.

## మహిళల హక్కులను కాపాడాలి

### మహిళలపై వేధింపులు ఆపాలి పరిశ్రమల్లో మహిళా భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలి.




**పరవాడ మార్చ్ 07,(మనసులో మాట)** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరవాడ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం పరవాడ సిఐటియు కార్యాలయం నుండి సిఐటియు, ఐద్వా , ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 100 ఏళ్ల క్రితమే మహిళలు సమాన హక్కుల కోసం పోరాడారని, పురుషులతో సమానంగా ఓటు హక్కు కావాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మహిళలకు భద్రత కల్పించాలని నినదించారని. క్లారా జట్కిన్ అనే ఆమె నాయకత్వంలో మహిళల హక్కుల కోసం ప్రపంచవ్యాప్తంగా పోరాటాలు జరిగాయని. 1917లో రష్యాలో సోషలిస్టు విప్లవం జయప్రదం అయిన తర్వాత మహిళలకు సమాన అవకాశాలు కల్పించారని. అక్కడే ప్రపంచ మహిళా దినోత్సవాన్ని మార్చి 8ని జరపాలని నిర్ణయించారని. దీనికి అనుగుణంగా ఐక్యరాజ్యసమితి కూడా మార్చి 8 మహిళా దినోత్సవం గా ప్రకటించిందని. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నదని. నేడు సనాతన ధర్మం పేరుతో మహిళలను వంటింటికే పరిమితం చేసే చర్యలు తీసుకు వస్తున్నారని. ప్రతిరోజు మహిళలపై అత్యాచారాలు ,వరకట్న వేధింపులు నిరంతరం పెరుగుతున్నాయని. యుద్ధాలు రావడంతో ప్రధానంగా నష్టపోతున్నది మహిళలు, చిన్నపిల్లలని మహిళను వ్యాపార సరుకుగా ప్రపంచం మార్చేసిందని, మహిళలకు సమాన అవకాశాలు ఒక్క సోషలిస్టు సమాజంలోనే ఉంటాయని అందుకే మహిళలందరూ తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కేంద్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం కానుకగా వంట గ్యాస్ సిలిండర్ 60 రూపాయలకు పెంచిందని, ఇదే చాలా దుర్మార్గమని కేంద్ర బీజేపీ ప్రభుత్వం, రాష్ట్ర కూటమి ప్రభుత్వం లేబర్ కోడ్స్ తీసుకువచ్చి మహిళలకు రాత్రిపూట డ్యూటీలు వేయాలని చట్టం చేశారని, పగటిపూట మహిళలకు భద్రత లేకుండా పోతున్నదని. కావున మహిళల హక్కుల కోసం పని భద్రత కోసం మరిన్ని పోరాటాలకు మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు రామలక్ష్మి, సుజాత , వివో ఏ సంఘం మండల అధ్యక్షురాలు ఎన్ పైడి లక్ష్మి, జీ వరలక్ష్మి, ఆశ యూనియన్ నాయకులు సన్యాసమ్మ, హక్కులమ్మ, తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

## రైతు కష్టం కళ్ళముందే

# కాలి బూడిదయింది

### - అగ్నిప్రమాదంలో 5 లక్షల ఆస్తి నష్టం - ఘటనపై పలు అనుమానాలు

### - స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత రైతులు



**దేవరాపల్లి, మార్చి 7, (మనసులో మాట)** : మండలంలోని వెంకటరాజపురం గ్రామంలో రాయపు రెడ్డి వారి కల్లాల వద్ద శుక్రవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో భారీ నష్టం సంభవించింది. ఈ ఘటనకు సంబంధించిన బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయపరెడ్డి పెద శ్రీరామ్, చిన్న శ్రీరామ్ ఇద్దరి పశువుల పాకలు,100 బస్తాలు కలిగిన ధాన్యం పురి, 100 బెల్లపు దిమ్మలు, రెండు గడ్డివాములు అగ్ని మంటలకు ఆహుతి అయ్యాయి. ఈ ప్రమాదంలో ఒక పాడి పశువు పాక్షికంగా కాలింది. ఈ ప్రమాదంలో సుమారు 5 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు బోరున విలపించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే స్థానికులు మంటలను అదుపు చేసేందుకు విశ్వ ప్రయత్నం చేసిన ఫలితం లేకపోవడంతో ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. హుటా హుటిన ఫైర్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అర్పే ప్రయత్నం చేశారు. ఇంతలోనే రైతు కష్టం అగ్నికి కాలి బూడిదయింది. రైతు కళ్ళ ముందే పండించిన పంట కాలి బూడిదవడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సంఘటనపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం ఫిర్యాదు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు.

## నాతవరం మండలంలో వివిధ రంగాల్లో విశేషంగా సేవలు అందిస్తున్న మహిళామూర్తులను సన్మానించిన ఎస్ ఐ. వై. తార్కేశ్వరరావు



**నాతవరం మార్చి 8( మనసులో మాట)..** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నాతవరం మండలంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే నాతవరం మండలంలో వివిధ రంగాల్లో విశేషంగా సేవలు అందిస్తున్న మహిళామూర్తులను సన్మానించడం జరిగింది.

సన్మానితులు : ఎ. లచ్చమ్మ , నాతవరం వికలాంగ విద్యార్థులకు అండగా నిలుస్తూ, వారికి అవసరమైన సహాయం అందిస్తూ వారి ఆలనాపాలనను చూసుకుంటూ సేవలు అందిస్తున్నారు. టి. సత్యవతి , అంగన్వాడీ కార్యకర్త, గోల్కొండపేట స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ సమాజానికి సేవలందిస్తున్నారు. బి .రాజేశ్వరి, మహిళ పోలీస్ కానిస్టేబుల్ నాతవరం పోలీస్ స్టేషన్, విధుల్లో క్రమశిక్షణతో మర్యాదపూర్వకంగా ఫిర్యాదులు రిసీవ్ చేసుకుని అన్ని డ్యూటీలో మగవారితో సమానంగా చురుకుగా పాల్గొనడం. పి. అనురాధ , పీడీ, జెడ్పీహెచ్ఎస్ నాతవరం ఇటీవల రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన నాతవరం విద్యార్థులను జాతీయ స్థాయికి తీర్చిదిద్దడంలో కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా వారికి నాతవరం పోలీసులు తరఫునుండి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, చిరు సత్కారం చేస్తూ బహుమతి ప్రధానం చేయడమైనది మరియు వారి సేవా స్ఫూర్తి మరింత మందికి ఆదర్శంగా నిలవాలని నాతవరం ఎస్ ఐ . వై. తారకేశ్వరరావు ఆకాంక్షిస్తున్నాము అని అన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు

### - సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రేగం



**దుంబ్రిగుడ,మార్చి 07, (మనసులో మాట)** విధి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ భాక. ఈశ్వరి అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ఎవరి పని వారు సక్రమంగా చేయకపోతే ప్రజలు ఎందుకు అధికారులను నిలదీస్తారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మండల సర్వసభ్య సమావేశం అంటే మండల గిరిజనుల అభివృద్ధి కోసం చర్చించే వేదికని అటువంటి సమావేశంలో అధికారులు సమయపాలన పాటించకుండా ఆలస్యంగా హాజరవడం సరికాదు అన్నారు. సమావేశానికి గైరాజర్ అయినా అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు నివేదిక పంపించాలని ఎంపీడీవో విశ్వనాథంకు ఎమ్మెల్యే ఆదేశించారు. 1/70 భూబదలయింపు చట్టంను రెవిన్యూ అధికారులు పతిష్టంగా అమలు పరచాలని అక్రమ కట్టడాలు నిర్మిస్తే వెంటనే కూల్చే విధంగా చూడాలన్నారు. అక్రమంగా తరలించే ఇసుక రిచ్ లను కూడా అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ త్రివేణికు ఆదేశించారు. గసభ పంచాయితీ జంగిడి వలస,, సిమ్లిగూడ గ్రామాల్లో పూజిస్తాయి శాశ్వత భవనం లేక ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆరు బయట చదువులను కొనసాగిస్తున్నారని గత సమావేశంలో కూడా దీనిపై చర్చించడం జరిగిందని, ఇప్పటికి కూడా ఎటువంటి పనులు చేపట్టలేదని గసభ పంచాయితీ సర్పంచ్ పి సునీత అధికారులను నిలదీశారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి పనులు జరిగిన స్థానిక ప్రజాప్రతినిధులకు భాగస్వామ్యం చేయాలని కంద్రం పంచాయతీ సర్పంచ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కె హరి అధికారులను సూచించారు. అనంతరం పంచాయతీ సర్పంచ్ లకు పదవి కాలం ముగియడానికి దగ్గర పడటంతో చివరి సమావేశం కావడంతో ఎంపీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శాలువాలను కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వనాథం, వైస్ ఎంపీపీలు ఎస్ ఆనంద్, లలిత, ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## విల్లా రామ్ మోహన్ కుమార్ కు అభినందన సభ



**గాజువాక(మనసులోమాట )మార్చి 6** గాజువాకలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నామినేటెడ్ పోస్ట్ పొందిన విల్లా రామ్మోహన్ కుమార్ గారు మినిమం వేజెస్ బోర్డ్ మెంబర్గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఘనమైన అభినందన సభ నిర్వహించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన విశాఖ పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జునరావు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా టి.ఎన్.టి.యు.సి జెండాను భుజాన వేసుకుని కార్మికుల కోసం, అలాగే పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని సేవలు అందించిన నాయకుడు విల్లా రామ్మోహన్ కుమార్కు ఈ నామినేటెడ్ పదవి రావడం మనందరికీ వచ్చిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆయన రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి ఉపాధ్యక్షులుగా కొనసాగుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సివిల్ సప్లైస్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు ప్రసాదుల శ్రీనివాసరావు మాట్లాడుతూ, కష్టపడి పనిచేసే నాయకులను పార్టీ ఎప్పటికీ ప్రోత్సహిస్తుందని, విల్లా రామ్మోహన్ కుమార్కు వచ్చిన ఈ పదవి దానికి నిదర్శనమని అన్నారు. అలాగే విశాఖపట్నంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అధిక సంఖ్యలో నామినేటెడ్ పోస్టులు రావడానికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కృషి కారణమని తెలిపారు.

మరో ముఖ్య వక్త విశాఖ పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు నక్క లక్ష్మణరావు మాట్లాడుతూ, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు , రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు ఆధ్వర్యంలో, నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ సారథ్యంలో విశాఖలో టి.ఎన్.టి.యు.సి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ సంఘటిత, అసంఘటిత కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడుతోందని తెలిపారు. ఈ విజయాలలో సీనియర్ కార్మిక నాయకుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

జిల్లా అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, కార్మికుల శ్రేయస్సు కోసం అడ్వైజరీ కమిటీ వర్క్‌షాప్‌లు నిర్వహించి మినిమం వేజెస్ రివిజన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి నాయకులు సిహెచ్ రాము, ఎం.ఎస్. కృష్ణ, పి.ఎం.ఎల్. నాయుడు, సాధు రావు, పుక్కల కృష్ణ, క్లబ్ రమణ, రంజన్ ప్రసాద్, అంజిబాబు, వై శ్రీను, ఎం రమణ, మహేష్, రమణమూర్తి తదితరులు మాట్లాడుతూ, విల్లా రామ్మోహన్ కుమార్ గారు ఈ జీవితాంతం టి.ఎన్.టి.యు.సి అభివృద్ధికి కృషి చేశారని, పార్టీ గుర్తించి ఇచ్చిన ఈ పదవిని మరింతగా కార్మికుల సేవకు వినియోగించాలని కోరారు.

అనంతరం విల్లా రామ్మోహన్ కుమార్ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

అనంతరం సన్మాన గ్రహీత విల్లా రామ్మోహన్ కుమార్ మాట్లాడుతూ, తన సుదీర్ఘ కార్మిక ఉద్యమ ప్రయాణంలో కార్మికుల తరఫున ఎన్నో పోరాటాలు నిర్వహించామని, అనేక సంస్థల్లో టి.ఎన్.టి.యు.సి స్థాపనకు కృషి చేశామని తెలిపారు. ఈ అడ్వైజరీ బోర్డు సభ్యత్వం చిన్న పదవిగా కనిపించినా, దీనిని కార్మికుల సమస్యల పరిష్కారానికి ఒక మంచి అవకాశంగా తీసుకుని రానున్న రోజుల్లో కార్మికులకు కనీస వేతనాలు అమలులో ఉండేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టి.ఎన్.టి.యు.సి ఆర్గనైజింగ్ సెక్రటరీ శివకుమార్, శ్రీనివాస్, నానాజీ, పరమేష్, నూకరాజు, జగన్నాథం, చెల్లిబోయిన శ్రీను, తారక రామారావు, అప్పల్ రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే డాక్‌యార్డ్, షిప్‌యార్డ్, బీహెచ్‌పీవీ, హెచ్‌పీసీఎల్ తదితర సంస్థల నుంచి కార్మికులు, కార్మిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




## కొవ్వూరులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సాధారణ తనిఖీలు గ్రామసభ

**రోలుగుంట మనసులో మాట మార్చి 7..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కొవ్వూరు గ్రామంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజి) సాధారణ తనిఖీల సందర్భంగా గ్రామసభ విజయవంతంగా జరిగింది. ఏపీఓ ఈశ్వరరావు ఆధ్వర్యంలో డిఆర్డీపీఓ రమణబాబు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గ్రామసభలో 2024-25 సంవత్సరానికి రోజుగార్ పథకం పనులు, ప్రయోజనాలు, తనిఖీల వివరాలు విస్తృతంగా చర్చించారు. ఏపీఓ ఈశ్వరరావు మాట్లాడుతూ, పథకం ద్వారా గ్రామీణులకు అందుతున్న ఉపాధి అవకాశాలు, పనుల నాణ్యత, లబ్ధిదారుల సమస్యల పరిష్కారం గురించి వివరించారు. ముఖ్య అతిథిగా డిఆర్డీపీఓ రమణబాబు మాట్లాడుతూ, పథకం సమర్థవంతంగా అమలు చేయాలంటూ, తనిఖీల ద్వారా పారదర్శకత మరింత పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎర్రంశెట్టి కాంతమ్మ, పెద్దలు వై.రాజారావు, ఐటీడీపీ మండల అధ్యక్షుడు బంటు రాజు, వీఆర్పీ యర్రంశెట్టి లక్ష్మి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ లో మునగపాక జడ్పీ హైస్కూల్ ఐదుగురు విద్యార్థులు విజయం



**మునగపాక, మార్చి 7, మనసులో మాట..** మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునగపాక, మునగపాక మండలం, అనకాపల్లి జిల్లా విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం లో ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలో ఏకంగా ఐదుగురు విద్యార్థులు విజయం సాధించారు. వారిలో ఆడారి భవ్య శ్రీ, అనకాపల్లి చరిష్మా, డొక్కా నీలిత, దిమిలి భాను శ్రీ, మరియు జంపా తేజ సెలెక్ట్ అయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు మరియు పాఠశాల చైర్మన్ ఆడారి సూర్యచంద్ర రామారావు ల సమక్షంలో కోచింగ్ ఇచ్చిన గణిత ఉపాధ్యాయులు శ్రీ పెంటకోట సత్యనారాయణ మాస్టారు మరియు కరణం నాయుడు మాస్టారు కు ఇంకా ఇతర ఉపాధ్యాయులకు అందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు.

### -అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా వైద్యు సేవలపై

## క్యాజువాల్టీ మాస్ మాక్ డ్రిల్




**పాడేరు రూరల్, మార్చి 07 మనసులో మాట..** అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పాడేరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జి జి హెచ్)లో క్యాజువాల్టీ మాస్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జీఎంసీ ప్రిన్సిపాల్ డా. పి. వెంకటేశ్వర్లు, జీజీహెచ్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో ఆసుపత్రిలోని వివిధ విభాగాల హెచ్ఓడీలు, క్యాజువాల్టీ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఎల్ఎస్సెస్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా పోలీస్, ఫైర్, పీఆర్ విభాగాల అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో గాయపడిన బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించడం, రోగులను వేగంగా తరలించడం, విభాగాల మధ్య సమన్వయం ఎలా ఉండాలి వంటి అంశాలను ఈ డ్రిల్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా విపత్తు పరిస్థితుల్లో ఆసుపత్రి సిబ్బంది ఎలా స్పందించాలి, రోగులకు వేగంగా మరియు సమర్థవంతంగా వైద్య సేవలు ఎలా అందించాలి అనే అంశాలపై అవగాహన పెంపొందించబడిందని అధికారులు తెలిపారు. ఈ మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించినందుకు పాల్గొన్న అన్ని విభాగాల డాక్టర్లు, సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ అభినందించారు

## గ్రామాల పరిశుభ్రతే... ప్రభుత్వం దేయం అని తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ



**నాతవరం మార్చి 8( మనసులో మాట)..** ఈ రోజు నాతవరం మండలం చిన గొలుగొండ పేట గ్రామంలో శనివారం చిన గొలుగొండపేట లో 25 మంది పంచాయతీ కార్మికులు పారిశుధ్యం పనులు చేపట్టారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ ,మండల ప్రత్యేక అధికారి జి.మంగవేణి ,ఎంపీడీవో శ్రీనువాసు, నాతవరం మండల ఐ.టిడిపి కన్వీనర్ శెట్టి గోపి,డిప్యూటీ ఎంపిడివో మూర్తిబాబు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మనసులో
మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

ఆదివారం 8 మార్చి 2026


# ‘కల్తీ పాలు‘..గుట్టురట్టు చేసిన నివేదికలు

## ఆ పాలలో ‘ఈజీ-ఇథైలిన్ గ్లై కాల్‘ కలిసింది..

- విషపూరితమైన పాలను తాగటం వల్లనే కిడ్నీ ఫెయిల్యూర్ తదితర అనారోగ్య సమస్యలు
- పాల వ్యాపారి అడ్డాల గణేశ్వరరావుపై తొమ్మిది కేసులు నమోదు
- అతనిపై కఠిన చర్యలు తీసుకుంటాం - జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** గత నెల ఫిబ్రవరి 15వ తేదీన రాజమహేంద్రవరం నగరంలో ‘కల్తీ పాల‘ ఘటనకు సంబంధించి అసలు వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. పాల వ్యాపారి అడ్డాల గణేశ్వరరావు సరఫరా చేసిన పాలలో అసలు కల్తీ ఎలా జరిగింది?, ఇంతమంది ఒకేసారి తీవ్ర అస్వస్థతకు గురై, కిడ్నీ ఫెయిల్యూర్ కావటానికి కారణం ఏమిటి?, పాల వ్యాపారి నిర్లక్ష్యమా, కావాలనే ఈ చర్యకు పాల్పడ్డాడా తదితర అనేక సందేహాలు నగర ప్రజల్లో నెలకొన్నాయి. అనేక పుకార్లు షికార్లు చేశాయి. అయితే వీటన్నిటికీ సమాధానంగా శనివారం వచ్చిన ల్యాబ్ రిపోర్టులు అనేక ఆసక్తికరమైన అంశాలు చెప్పకనే చెప్పాయి. ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న ల్యాబ్ రిపోర్టుల్లో ఏముందో..జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు. ఎఫ్ఎస్ఎల్, ఆఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ ల నుంచి వచ్చిన అయిదుగురి రిపోర్టులు, ఫోరెన్సిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పరిశీలించి ఇచ్చిన ఫైనల్ ఒపీనియన్ ఆధారంగా చనిపోయిన బాధితులు విషపూరితమైన “ఈజీ-ఇథైలిన్ గ్లైకాల్‘ కలిసిన కల్తీ పాలను సేవించటం వల్ల ఈ ముప్పు ఏర్పడినట్టు ఎస్పీ పేర్కొన్నారు. కిడ్నీ ఫెయిల్యూర్ ద్వారా మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ అయ్యి మృతిచెందినట్టు వైద్య నివేదికలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. కల్తీ పాలు సరఫరా చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించి పది మంది బాధితులు చనిపోవడానికి కారణమైన అడ్డాల గణేశ్వరరావుపై పలు కేసులు నమోదు చేసినట్టు ఎస్పీ నరసింహ కిషోర్ తెలిపారు. ఇప్పటికే అడ్డాల గణేశ్వరరావుని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించామని, అతనిపై అవసరమైన అన్ని కఠిన చర్యలు తీసుకోనున్నట్టు ఎస్పీ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. ల్యాబ్ రిపోర్టులో పేర్కొన్న అంశాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

అసలు ఈ వ్యవహారం ఎలా వెలుగు చూసిందంటే.. ఫిబ్రవరి 16న సరఫరా చేసిన కల్తీ పాలను త్రాగిన కొంతమందికి యూరిన్ అబ్స్ట్రక్షన్, కిడ్నీ సంబంధిత సమస్యలు రావడంతో వివిధ ఆసుపత్రులలో చేరారు. ఫిబ్రవరి 22న తాడి కృష్ణవేణి (76) కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ‘అనూరియా‘ చికిత్స పొందుతూ మరణించిన తర్వాత కల్తీపాల సంఘటన వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి సదరు మృతురాలు తాడి కృష్ణవేణి బంధువులు కాకినాడ నుండి ఆమె మృతదేహాన్ని రాజమహేంద్ర వరం తీసుకొచ్చే క్రమంలో ఆమెతో పాటు మరికొందరు అదే సమస్యతో వివిధ ఆసుపత్రులలో చేరినట్లు తెలుసుకుని..వారు, పై మృతురాలు ఒకే వ్యక్తి సరఫరా చేసిన పాలు త్రాగిన తరువాత అనారోగ్యం పాలై ఆసుపత్రులలో చేరినట్లు తెలుసుకుని, మృతురాలి కొడుకు తాడి సీతారామయ్య యిచ్చిన ఫిర్యాదుపై ఫిబ్రవరి 22వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు రాజమహేం ద్రవరం 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా విచారణ నిమిత్తం విచారణ అధికారిగా డీఎస్పీ ( కొవ్వూరు సబ్ డివిజన్) దేవ కుమార్ ని నియమించారు. విచారణలో భాగంగా బాధితుల రక్త నమూనాలు, బాధితులకు సరఫరా చేసిన కల్తీ పాలను, పెరుగును అదే విధంగా కోరుకొండ మండలం నరసాపురంలోని అడ్డాల గణేశ్వరరావు నడుపుతున్న వరలక్ష్మి పాల కేంద్రం లోని పాలను, నిల్వ చేయడానికి ఉపయోగించిన ఫ్రీజర్ ను, అక్కడి ఇతర పదార్థాలను ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ (ఎఫ్ఎస్ఎల్), రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ (ఆర్ఎఫ్ఎస్ఎల్), ఇతర ల్యాబ్ లకు సేకరించిన వివిధ నమూనాలు పంపించారు.

**నివేదికలలో వెల్లడైన అసలు నిజాలు..**

ల్యాబ్ పరీక్షల అనంతరం శనివారం 5 కేసులకు సంబంధించిన రిపోర్టులు జిల్లా అధికారులకు అందాయి. ఈ రిపోర్టులను ఫోరెన్సిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పరిశీలించి ఫైనల్ ఒపీనియన్ ఇచ్చారు. 9 కేసులలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు సంబంధించి 3 కేసులలో, బొమ్మూరు పోలీస్ స్టేషన్ కు సంబంధించి 2 కేసులలో మొత్తం 5 గురి రిపోర్టులు శనివారం వచ్చాయి. ఈ ఇన్వెస్టిగేషన్లో భాగంగా వివిధ తనిఖీలు నిర్వహించి, సాక్షులను విచారించగా తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం నరసాపురం గ్రామానికి చెందిన అడ్డాల గణేశ్వరరావు అనే గణేష్ (వయసు 37) గత కొంతకాలంగా నరసాపురం గ్రామ చుట్టుపక్కల 43 మంది రైతుల వద్ద పాలను సేకరించి, వాటిని తన ఇంట్లో రెండు కంటైనర్లు గల ఫ్రీజర్ లో నిలువ చేసి, తర్వాత వాటిని క్యాన్లలోకి మార్చుకుని, రాజమహేంద్రవరం లాలా చెరువు పరిధిలోని చౌడేశ్వరనగర్, స్వరూప్‌నగర్ ప్రాంతాలలో నివాసం ఉంటున్న వారికి ఈ పాలను గత కొంతకాలంగా సరఫరా చేస్తూ పాల వ్యాపారం చేస్తున్నాడు. అప్పటి నుండి.. ఫిబ్రవరి 16 నుండి 24 తేదీ మధ్యలో సుమారు 20 మంది బాధితులు వివిధ ఆసుపత్రులలో చేరగా, వారిలో ఇప్పటి వరకు 10 మంది మరణించారు. మిగిలిన 1o మంది వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.

**పాలు చేదుగా ఉన్నాయన్నా..నిర్లక్ష్యంగా**

ఫిబ్రవరి 15వ తేదీన పోసిన పాలు చేదుగా ఉన్నట్టుగా, వాటిని అమ్మితే ఏదైనా ఇబ్బంది రావచ్చని కొంత మంది ఖాతాదారులు గణేశ్వరరావుకి చెప్పారు. కానీ గణేశ్వరరావు ఆ మరుసటి రోజు అనగా ఫిబ్రవరి 16న కూడా ఆ పాలు రాజమహేంద్రవరంలోని వివిధ ప్రాంతాలలోని ఖాతాదారులకు యధావిధిగా సరఫరా చేశాడు. వారిలో కొంతమంది వరుసటి రోజు పాలు చేదుగా ఉన్నాయని రిపోర్ట్ చేశారు. గణేశ్వరరావు ఫ్రీజర్ లీక్ అవుతున్నట్టు గమనించి, ఫ్రీజర్ ను రాజమహేంద్రవరంలోని టింకరింగ్ వర్క్ షాప్ వద్దకు రిపేరు నిమిత్తం తీసుకువెళ్లి, దానిని రిపేరు చేయిపించి, లీక్ అవుతున్న కంటైనర్ కు ఫ్రీజర్ వాల్స్ కు, ఎం-సీల్ అతికించారు. చివరికి కల్తీ పాల వల్లనే కిడ్నీ ఫెయిల్యూర్ ద్వారా మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ సంభవించి చనిపోయినట్టుగా ఎఫ్ఎస్-ఎల్ ఆర్ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ ల నుంచి వచ్చిన నివేదికలు నిర్ధారించాయి.



# చిరంజీవికి ఎన్టీఆర్ పురస్కారం

## సినీ రంగానికే గుర్తింపు

**అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**

పెదపూడి (మనసులో మాట) మార్చి 7; తెలంగాణ ప్రభుత్వం మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ పురస్కారాన్ని అందించడం అభినందనీయమని, ఇది సినీ రంగానికే గుర్తింపు ఇవ్వటం వంటిదని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పెదపూడిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ పురస్కారాన్ని అందించడం ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. మెగాస్టార్ చిరంజీవికి అవార్డులు కొత్తకాకున్నా, తెలంగాణ ప్రభుత్వం గద్దర్ పురస్కారాల్లో భాగంగా ఎన్టీఆర్ అవార్డులు అందించడం అభినందనీయమన్నారు. కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖ ఆత్మ కమిటీ చైర్మన్ రావాడ నాగేశ్వరరావు (ఆర్.నాగు) మాట్లాడుతూ చిరంజీవి ద్వారా కోట్లాదిమంది పేదలకు నిలిచిన మహానేత మెగాస్టార్ చిరంజీవి మాత్రమే ఉన్నారు. కూటమి పెదపూడి కన్వీనర్ పుట్ట గంగాధర్ చౌదరి, యూత్ నేత ఆరుమిల్ అమ్మన్న చౌదరి, జుత్తుక కృష్ణ, తెలుగుదేశం పార్టీ పెదపూడి మండల శాఖ అధ్యక్షులు తిబిరిశెట్టి వీరన్న, యూత్ నేత బండారు నాగు తదితరులు హర్షం వ్యక్తం చేశారు

# ఏలేశ్వరం మండలంలో పెద్ద పులి సంచారం

-ఒక ఆవు దూడపై దాడిచేసి హతమార్చిన పులి



**ఏలేశ్వరం (మనసులో మాట), మార్చి 7:** ఏలేశ్వరం మండలం కంబాలపాలెం ఏలేరు ప్రాజెక్టు ముంపు గ్రామంలో నీరు లేని ప్రాంతంలోను, చేను మకాం ప్రాంతాల్లోను పెద్ద పులి సంచరించిన ఆనవాళ్లు శనివారం కనిపించాయి. పెద్ద పులి (టీ కృష్ణవరం ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టులో ముంపులో మునిగి పోయిన గ్రామ సమీపంలో) శుక్రవారం రాత్రి చేరుకుని చేను మకాం లో ఉన్న ఆవు దూడపై దాడి చేసి చంపింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఏలేశ్వరం తహసీల్దార్ కే కుశరాజు, ఆర్ఐ పొన్నాలు వెంటనే ఆ గ్రామనికి వెళ్లి ప్రజలను అప్రమత్తం చేశారు. పులి సంచరించే చుట్టు ప్రక్కల గ్రామాల్లో కూడా ప్రజలను అప్రమత్తం చేసేందుకు టాం టాం వేయించినట్టు తెలిపారు. అలాగే పెద్ద పులి విషయంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు ఎవ్వరూ బయటకు రావద్దని ప్రజలను డప్పు ద్వారా చాటింపు వేయించి హెచ్చరిక జారీ చేసారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు స్వయంగా తహసీల్దార్ కే కుశరాజు ప్రత్యేక శ్రద్ద వహించారు. అలాగే అటవీ శాఖధికార్లు కూడా ఈ ప్రాంతాన్ని సందర్శించి పులి పాద ముద్రలను సేకరించారు. ఏలేశ్వరం ఎస్ఐ రామలింగేశ్వరావు ఆ ప్రాంతానికి ప్రజలకు ధైర్యం చెప్పి ఎవ్వరూ రాత్రి సమయం లో సంచరించవద్దని అప్రమత్తం చేశారు. చుట్టు ప్రక్కల గ్రామాలో డప్పు ద్వారా ప్రజలు ధైర్యంగా ఉండాలని, ఇళ్ల నుండి ఎవరూ బయటికి రావద్దని ఏలేశ్వరం తహసీల్దారు కుషరాజు, ఆర్ఐ పొన్నలు హెచ్చరించారు . డ్రోన్ సహాయంతో పులి జాడ కనిపెట్టే పనిలో ఏలేశ్వరం అటవీ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ఏలేశ్వరం మండలం మర్రివీడు కంబాలపాలెం, అడ్డతీగల, తిమ్మాపురం పరిసర ప్రాంతాల ప్రజలెవరూ భయపడవద్దని ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ రాజా అన్నారు.

# ‘కల్తీ పాల‘ ఘటనలో పదికి చేరిన మృతుల సంఖ్య

- వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న మరో పదిమంది.. - వీరిలో ముగ్గురు పసికందులే

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** గత నెల ఫిబ్రవరి 15వ తేదీ మహా శివరాత్రి రోజున పాలను సేవించి తీవ్ర అస్వస్థతకు గురైన చికిత్స పొందుతున్న వారిలో మృతుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. శనివారం స్థానిక డెల్టా ఆసుపత్రిలో బీ అనంతలక్ష్మి (72) మృతిచెందినట్టు హెల్త్ బులెటిన్ ద్వారా వైద్య వర్గాలు తెలిపాయి. దీంతో మృతుల సంఖ్య పదికి చేరింది. గత నెల ఫిబ్రవరి 17న ఆసుపత్రిలో చేరిన అనంతలక్ష్మికి వైద్యులు వెంటిలేటర్ పైనే ఉంచి దయాలసిస్ చేస్తున్నారు. వైద్యుల ప్రయత్నం ఫలించలేదు. కాగా ప్రస్తుతం పది మంది అనురియా బాధితులు నగరంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ముగ్గురు పసికందులు ఉన్నారు. మల్లారెడ్డి రుహన్యా రుద్రతార్వి (5 నెలలు), జైకృత్ రాజ్ (2.9), డీ రిత్విక (1.9). వీరు కాకుండా రెడ్డి అనంతలక్ష్మి (55), ఎన్ కొండబాబు (64), కదలి కృష్ణారావు (73), పిచ్చుక నాగేశ్వరరావు (72), జీ వెంకటేశ్వరరావు (76), బండారు వీరలక్ష్మి (60), సేనాపతి రామలక్ష్మి (73) చికిత్స పొందుతున్న వారిలో ఉన్నారు. కిమ్స్ ఆసుపత్రిలో 4గురు, రెయిన్‌బోలో ముగ్గరు, డెల్టా ఆసుపత్రిలో ఇద్దరు, రవి చైతన్య ఆసుపత్రిలో ఒకరు వైద్య సేవలు పొందుతున్నారు. వెంటిలేటర్, దయాలసిస్ పై ఏడుగురు, దయాలసిస్ పై ముగ్గురు వైద్యం పొందుతున్నట్టు శనివారం విడుదల చేసిన హెల్త్ బులెటిన్ లో వైద్య శాఖ అధికారులు పేర్కొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఇతర వెనుకబడిన వర్గాల సంక్షేమ పథకాలు

# అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

- బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ పూర్తి చెయ్యాలి
- అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు పై క్షేత్ర పరిశీలన చేపట్టాలి
- జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** స్థానిక ఓఎన్‌జీసీ గోదావరి భవన్ సమావేశ మందిరంలో శనివారం ఉదయం జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా ముఖ్య అతిథిగా హాజరై తూర్పు గోదావరి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో అమలు జరుగుతున్న కార్యక్రమాలు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలు, ఎదురవుతున్న సమస్యలు మరియు భవిష్యత్తు కార్యాచరణపై వివరాలను సమర్పించారు. సమీక్షలో భాగంగా చైర్మన్ కిషోర్ మక్వానా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం విద్య, ఉపాధి, సామాజిక సంక్షేమ రంగాల్లో మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యా వ్యాప్తికి ప్రాధాన్యం ఇవ్వాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయాలని అన్నారు. ఆయా వర్గాలకు ప్రయోజనం చేకూరేలా ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి వాటిని సమర్థంగా అమలు చేయడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. డ్రాప్ అవుట్ లు లేకుండా ఆయా వర్గాలకు చెందిన వారు చదువుకునే విధంగా అవగాహన, చైతన్య పరచడం ముఖ్యం అన్నారు. సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని చైర్మన్ స్పష్టం చేశారు. విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు వసతి గృహాల నిర్వహణలో నాణ్యతను పెంచాలని తెలిపారు. ఇందుకు అవసరమైన ఆర్థిక వనరులు మంజూరు కావడానికి కేంద్ర స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకునేలా పరిశీలిస్తామని అన్నారు. ఆ మేరకు ప్రతిపాదనలు పంపాలని స్పష్టం చేశారు. అదే విధంగా ప్రభుత్వ శాఖలలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ అమలు, సంక్షేమ పథకాల అమలు పరిస్థితులు, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై కూడా విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అందుతున్న సేవల్లో పారదర్శకత, సమర్థత ఉండేలా అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని చైర్మన్ కిషోర్ మక్వానా సూచించారు. జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి జీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ వర్గాలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులను సూచించారు. రిజర్వేషన్ నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా అనే అంశంపై కూడా శాఖల వారీగా వివరాలు తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్య, ఉపాధి, సామాజిక భద్రత, గృహ నిర్మాణం వంటి రంగాల్లో ఆయా వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, కమిషన్ సూచనల మేరకు మరింత మెరుగైన కార్యాచరణతో కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తామన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్య వ్యాప్తి కోసం మెరుగైన చర్యలు చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. వసతి గృహాలలో బాలుర కంటే బాలికలు నమోదు ఎక్కువగా ఉన్నారని తెలియ చేశారు. ఓపెన్ కేటగిరీలో విద్యను అభ్యసించే వారితో సమానంగా ఎస్సీ ఎస్టీ తదితర వెనుక బడిన వర్గాల వారు కూడా విద్య ను అభ్యసించే క్రమంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం తగిన చర్యలు తీసుకుంటామని, శాఖల వారిగా ఖాళీలు భర్తీ చేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం అర్హత కలిగిన లబ్ధిదారులకు ఆయా పథకాలు అందించడం కోసం కమిషన్ సూచించిన మార్గదర్శకాలు సూచనలు క్షేత్ర స్థాయిలో అమలు చేస్తామని తెలియజేశారు. జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు రక్షణ భద్రత కల్పించే విషయంలో పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ వర్గాలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసులను వేగంగా నమోదు చేసి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చట్టంపై అవగాహన పెంపొందించే చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎండీ గయాజుద్దీన్, ఇంచార్జి ఆర్డీవోలు కే భాస్కర్ రెడ్డి, ఎంఆర్ఆర్ ప్రేమ్ కుమార్, ఉమ్మడి తూర్పు గోదావరి ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జే సత్యవతి, జిల్లా అధికారులు బీ నగేష్, కే తిలక్ కుమార్, ఎం నాగ మహేశ్వర రావు, కే వాసు దేవరావు, వీ శాంతామణి, ఎంవీవీ రమణ, కే లక్ష్మీ నారాయణ, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

**కాకినాడ (మనసులో మాట) మార్చి 7..** ఏపీజేఎసీ అమరావతి మహిళా విభాగంలో కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, జిల్లా రెవెన్యూ అధికారి టి.తిప్పే నాయక్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎస్.రామ్మోహన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై, కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ శాఖల నుండి వచ్చిన మహిళలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని నృత్య ప్రదర్శనలు, ఆటల పోటీలు పాల్గనగా, విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. మహిళలందరూ ఆనందోత్సాహాలతో ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఏపీజేఎసీ అమరావతి మహిళా విభాగం, కాకినాడ జిల్లా చైర్‌పర్సన్ చల్లా సంధ్యా రాణి, జనరల్ సెక్రటరీ పి.శిరీష, విమెన్ వింగ్ సభ్యులు సమన్వయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు..

- మోస పూరిత హామీలతో చంద్రబాబు వంచన దాడిశెట్టి రాజా



**కాకినాడ (మనసులో మాట) మార్చి 7..** కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా శనివారం జరిగాయి. జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాడిశెట్టి రాజా మాట్లాడుతూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేయడం లేదని, వారిని నిలువునా మోసం చేస్తున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళా పక్షపాత ప్రభుత్వం సాగిందని, సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో అక్కచెల్లెమ్మల ముఖాల్లో చిరునవ్వు చూశామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మహిళలంతా ఏకమై వైఎస్సార్సీపీకి అండగా నిలిచి, జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి తోట నరసింహం, పెద్దాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబు, ప్రత్తిపాడు కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. మహిళా సాధికారత వైఎస్సార్సీపీతోనే సాధ్యమని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, కాకినాడ సిటీ అధ్యక్షురాలు సుంకర ప్రసన్న సాగర్, చంద్రకళా దీప్తి,జమ్మలమడుగు నాగమణి, కృష్ణప్రియ, మాకినీడు శేషు కుమారి ,లక్ష్మి శివ కుమారి, వివిధ నియోజకవర్గాల మహిళా అధ్యక్షురాల్లు తదితరులు పాల్గొన్నారు.

# అధిక లోడు, మార్గదర్శకాలు ఉల్లంఘించిన రెండు ఇసుక లారీలు సీజ్

- అపరాధ రుసుము కింద రూ.1.74 లక్షలు వసూలు
- జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** తూర్పు గోదావరి జిల్లాలో నియమాలను ఉల్లంఘించి అధిక లోడుతో ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలపై చర్యలు తీసుకున్నట్లు జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు, రవాణా శాఖ మార్గదర్శకాలను కఠినంగా అమలు చేస్తున్న నేపథ్యంలో అధిక లోడుతో ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలను గుర్తించి సీజ్ చేసినట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో అధిక లోడుతో ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను గుర్తించి, శాఖా పరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగా శనివారం రాజానగరం హైవే పరిధిలో, అదే విధంగా లాలా చెరువు సమీపంలో పరిమితికి మించి అధిక ఇసుక లోడుతో వెళుతున్న రెండు లారీలను రవాణా అధికారులు పట్టుకుని సీజ్ చేశామన్నారు. అనంతరం సంబంధిత నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి మొత్తం రూ.1,74,000 లు అపరాధ రుసుము విధించి వసూలు చేసినట్లు జిల్లా రవాణా అధికారి తెలిపారు. సీజ్ చేసిన వాహనాలకు విధించిన అపరాధ రుసుము చెల్లించిన అనంతరం వాటిని విడుదల చేసినట్లు తెలిపారు. పరిమితికి మించి ఇసుక రవాణా చేయడం వల్ల రహదారులపై ఇసుక జారిపడి ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి ఘటనల వల్ల గతంలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన, ఆసుపత్రి పాలైన సందర్భాలు కూడా చోటు చేసుకున్నాయని అధికారులు తెలిపారు. అందువల్ల ఇసుక రవాణా చేసే వాహన యజమానులు, డ్రైవర్లు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఇసుకను నిర్ణీత పరిమితి మేరకు మాత్రమే లోడు చేయాలని,



అలాగే రహదారులపై ఇసుక చిందరవందర కాకుండా తప్పనిసరిగా టార్పాలిన్ కప్పి రవాణా చేయాలని రవాణా శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## వివాహ మీడియాటర్ పై దాడి

### వారాహి బెస్ట్ మ్యారేజ్ బ్యూరో ఆఫీసు వద్ద ఉద్రిక్తత



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** నగరంలోని జాగృతి బ్లడ్ బ్యాంక్ సమీపంలో వారాహి బెస్ట్ మ్యారేజ్ బ్యూరో ఆఫీసు వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం రాత్రి 10 గంటలకు వారాహి మీడియేటర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుంకర అన్నపూర్ణ, ఆమె భర్త బి పల్లి విజయ్ ఆఫీసులో ఉన్నారు. ఇటీవల కాలంలో ఆఫీస్ పక్కన ఉన్న ఇతర వాటాల వారి వద్ద నుంచి ఇంటి అద్దెలు వసూలు చేయమని విజయ్ కు ఇంటి యజమాని కోరారు. ఈ నేపథ్యంలో ఈ నెల 6వ తేదీ శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో ఇంటి వెనుక భాగంలో ఉన్న ఏడిద అప్పారావు అనే వ్యక్తిని పిలిచి అద్దె అడిగాడు. కొత్తగా అద్దెకు వచ్చిన విజయ్ అద్దెకు అడగటాన్ని జీర్ణించుకోలేని అప్పారావు వాగ్వాదానికి దిగాడు. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ మొదలైంది. మద్యం మత్తులో ఉన్న అప్పారావు ఇంటి వద్దకు వెళ్లి చాకు తెచ్చుకుని అన్నపూర్ణ, విజయలపై దుర్మార్గంగా దాడి చేశాడు. విజయ్ పొట్ట పైన మెడ మీద దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ సమయంలో అదే కార్యాలయంలో ఉన్న సంతోషి, రాజేష్ లు దాడిని ఆపేందుకు ప్రయత్నించగా వారి పైన కూడా దుర్భాషలాడుతూ దాడి చేశాడు. దీంతో వారాహి కార్యాలయం అంతా రక్తంతో బీభత్సంగా మారింది. వెంటనే ప్రకాష్ నగర్ పోలీసులకు సమాచారం అందివ్వగా హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసుల సహకారంతో రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అధిక రక్తస్రావం కారణంగా వెంటనే అక్కడి నుంచి ప్రకాష్ నగర్ సమీపంలో ఉన్న యూనివర్సల్ హాస్పటల్ కు తరలించారు. పోలీసులు అప్పారావును అదుపులోనికి తీసుకుని విచారిస్తున్నారు. శనివారం ఉదయం ఈ దాడి సమాచారం అందుకున్న 'మీ థియేటర్స్' సంఘాల ప్రతినిధులంతా యూనివర్సల్ హాస్పటల్ వద్దకు చేరుకున్నారు. పెద్ద ఎత్తున 'మ్యారేజ్ మీ థియేటర్స్' అందరూ కలిసి అన్నపూర్ణ విజయ్ దంపతులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రౌడీ షీటర్ గా ఉన్నటువంటి అప్పారావు చిన్న కారణానికి ఇంత దారుణంగా దాడి చేయడం సహించరానిదని అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు నిందితుడిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళ్యాణమస్తు అసోసియేషన్ అధ్యక్షుడు ముద్దం వాసు, గోల్డెన్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమరాజు, విశ్వ కల్యాణ వేదిక అధ్యక్షుడు సలాది సూర్యచంద్రరావు, ది రాజమండ్రి మ్యారేజ్ అధ్యక్షుడు రత్నం రాజు, తలంబ్రాలు అధ్యక్షురాలు సువర్ణ, న్యూ వివాహ ప్రపంచం వీవీ రావు, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పెద్ద ఎత్తున వచ్చి వీరికి సంఘీభావం తెలిపారు.

## నేడు కూడా ఆస్థి పన్నుల చెల్లించవచ్చు

**- సెలవు దినమైనా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు**

**- కమిషనర్ రాహుల్ మీనా**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** ఈ ఆర్థిక సంవత్సరము (2025-2026) మార్చి 31వ తేదీతో ముగియనుంది. కావున ఆస్థి పన్ను, ఖాళీ స్థలము పన్ను, నీటి ఛార్జీలు చెల్లింపుదారుల సౌకర్యార్థం ఈ నెల 8వ తేదీ ఆదివారం శెలవు దినమైనా నగర పాలక సంస్థ ట్రెజరీలో పన్ను చెల్లింపునకు వెసులుబాటు కల్పించబడినదని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పన్ను చెల్లింపుదారులు ఆన్ లైన్ ద్వారా గానీ, చెక్కుల ద్వారా గానీ, జణహీూ.ూౖా. +ూం. ×చీ పోర్టల్ నందు గానీ చెల్లించవచ్చునని చెప్పారు. సమీప సచివాలయాలలో పరిపాలనా కార్యదర్శి ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చునని తెలిపారు. కావున ఆస్థి పన్ను, ఖాళీ స్థలము పన్ను, నీటి ఛార్జీలు చెల్లించవలసినవారు ఈ సదవకాశాన్ని వినియోగించు కొనవలసినదిగా కమిషనర్ రాహుల్ మీనా ఆ ప్రకటనలో కోరారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష..

**- తూర్పు గోదావరి జిల్లాకు విచ్చేసిన జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా**

**- వచ్చిన కొద్ది సేపటికే అస్వస్థతకు గురైన మక్వానా - డెల్టా ఆసుపత్రిలో చికిత్స అనంతరం కోలుకున్న మక్వానా**







**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** రెండు రోజుల పాటు తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించేందుకు శనివారం రాజమహేంద్రవరం వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. స్థానిక డెల్టా ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఆయనను డిశ్చార్జి చేసినట్టు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కాగా అంతకు ముందు జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిశోర్, కమిషన్ కార్యదర్శి గుడే శ్రీనివాస్ రాజమండ్రి ఓఎన్‌జీసీ అతిథి గృహానికి చేరుకున్నారు. వీరికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు స్వాగతం పలికారు. ఛైర్మన్ వెంట జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ గడ్డం సునీల్ కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓఎన్‌జీసీ రాజమహేంద్రవరం అసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అసెట్ మేనేజర్ హేమంత్ రామ్లు ముల్కా, జీజీఎం (ల్యాండ్ మేనేజ్‌మెంట్‌వర్క్స్) టీవీ శేఖర్, హెడ్ హెచ్‌ఆర్ సీజీఎం ఆర్‌ఎస్ రామారావు, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ కొమ్ము సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఓ ఎన్జీసీ అధికారులు, వివిధ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



**అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష..**

జిల్లా అధికారిక పర్యటనలో భాగంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన వివిధ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, వాటి అమలుకు జిల్లా యంత్రాంగానికి దిశా నిర్దేశం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డీ నరసింహ కిషోర్, ఎన్‌సీఎస్‌సీ కార్యదర్శి గూడె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఛైర్మన్ పర్యటనలో భాగంగా అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సహా ఇతర కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.



## ఆదరణ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




**తణుకు మనసులో మాట ఫిబ్రవరి 7..** ఎస్.కె.యస్.డి మహిళా కళాశాల డిగ్రీ & పీజీ (అటానమస్) ప్రాంగణంలో ఆదరణ సేవా ఫౌండేషన్ చైర్మన్ వి. ఆశాజ్యోతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కుని ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ అనేది ప్రేమ, ధైర్యం, సహనం, త్యాగం వంటి మహత్తర గుణాల సమాహారం అని పేర్కొన్నారు. తల్లి రూపంలో అపారమైన ప్రేమను పంచుతూ, సోదరిగా ఆదరణను అందిస్తూ, భార్యగా కుటుంబానికి అండగా నిలుస్తూ, స్నేహితురాలిగా నమ్మకాన్ని కలిగించే మహత్తరమైన వ్యక్తిత్వం మహిళదని అన్నారు. సమాజ అభివృద్ధి, దేశ పురోగతిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేసారు. భారతదేశం మహిళా శక్తిని గౌరవించే దేశమని పేర్కొంటూ, దేశాన్ని ప్రపంచ వేదికపై గర్వంగా నిలబెట్టిన అనేక మహిళలను ఆమె ఉదాహరణగా ప్రస్తావించారు. అంతరిక్ష రంగంలో విశిష్ట కీర్తి సాధించిన కల్పనా చావ్లా, క్రీడా రంగంలో భారతదేశానికి గౌరవం తీసుకొచ్చిన పి.వి. సింధు, మేరీ కోమ్ వంటి మహిళామణులు ప్రతి యువతికి ప్రేరణగా నిలుస్తున్నారని తెలిపారు. అలాగే దేశ రక్షణలో మహిళలు సైతం ముందుండి సేవలందిస్తున్నారని గుర్తుచేసారు. భారత వైమానిక దళంలో యుద్ధవిమానాలను నడిపి చరిత్ర సృష్టించిన అవని చతుర్వేది, అలాగే ధైర్యసాహసాలతో దేశ సేవలో నిలిచిన భావనా కాంత్ వంటి మహిళలు భారత మహిళా శక్తికి ప్రతీకలని అన్నారు. ప్రతి మహిళ తన కలలను నెరవేర్చుకునే అవకాశం పొందాలి, గౌరవంతో, స్వాభిమానంతో జీవించే సమాజాన్ని నిర్మించడం మనందరి లక్ష్యంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోస్టర్ పెయింట్ ను విడుదల చేసి మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళామణులకు ముళ్ళపూడి రేణుక హృదయపూర్వకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్. అరుణకుమారి డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, వావిలాల సరళదేవి సోషల్ (యాక్టివిస్ట్) పశ్చిమగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లైబ్రరీ పరిషత్ డైరెక్టర్ కట్నం విశాలీ బిహెచ్ హిమబిందు ఎస్.కె.ఎస్.డి మహిళా జూనియర్ కళాశాల, ఎమ్. సాయి కళ్యాణి తెలుగు ఉమెన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎస్. శ్రీదేవి డిప్యూటీ తాసిల్దార్ మరియు మహిళలు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని మహిళా సాధికారతపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో యాక్ట్ 12(1) సీ అమలు

### - డీఈఓ వాసుదేవరావు

**- ఆర్టీఈ 2009, సెక్షన్ 12(1)సీ ప్రకారం ఉచితంగా అడ్మిషన్లు - డిస్ట్రిక్ట్ అడ్మిషన్ మానిటరింగ్ కమిటీ సమావేశం**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** విద్యా హక్కు చట్టం కింద 2026-27 విద్యా సంవత్సరా నికి ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత కోటా సీట్ల ప్రవేశాల పై డిస్ట్రిక్ట్ అడ్మిషన్ మానిటరింగ్ కమిటీ పర్యవేక్షిస్తుందని జిల్లా విద్యాశాఖాధి కారి కంది వాసుదేవరావు తెలిపారు. స్థానిక ఎస్కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఈ అంశంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. షెడ్యూలు, లాటరీ విధానం ఎంపిక ప్రక్రియ గురించి చర్చించారు. ఒకటవ తరగతిలో ప్రవేశానికి అభ్యర్థులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, "సీఎస్‌ఈ.ఏపీ. జీవోవీ.ఇన్" వెబ్‌సైట్ ద్వారా గాని, గ్రామ, వార్డు సచివాలయాలు, మండల విద్యా వనరుల కేంద్రం, సంబంధిత పాఠశాల నుంచి దరఖాస్తులు సమర్పించవచ్చునన్నారు. అభ్యర్థులు 2020 జూన్ 2 నుంచి 2021 మే 31 మధ్య జన్మించి ఉండాలన్నారు.

**షెడ్యూలు..**

మార్చి 10వ తేదీ వరకు విద్యార్థుల ఆన్‌లైన్ వివరాల నమోదుకు అవకాశం. మార్చి 17న గ్రామ, వార్డు సచివాలయాల డేటా ఆధారంగా ప్రవేశాలకు విద్యార్థుల అర్హత నిర్ధారణ. 25న మొదటి విడత సీట్ల కేటాయింపు. మార్చి 6 నుంచి ఏప్రిల్ 7 వరకు ప్రవేశాల ధ్రువీకరణ. ఏప్రిల్ 12న రెండో విడత సీట్ల కేటాయింపు. ఏప్రిల్ 13 నుంచి 23వ తేదీ వరకు పాఠశాలల ద్వారా విద్యార్థుల ప్రవేశాల ధ్రువీకరణ. ఈ సమీక్షా సమావేశంలో డీఈఓ వాసుదేవరావు పలు అంశాలను అధికారులకు వివరించారు. ప్రతి ఒక్కరూ పూర్తిగా మానిటరింగ్ చేసి నివేదికను సమర్పించాల న్నారు. షెడ్యూల్ ప్రకారం అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి అవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎస్ సుభాషిణి, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ ఏడీ వెంకట్ రాజు, జీసీడీఓ ఎస్తేర్ రాణి, బొమ్మూరు డైట్ ప్రిన్సిపాల్ ఆర్జేడి రాజు, కొవ్వూరు డివిజన్ డీవైఈఓ బీ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

## 27 శ్రీ రామ శోభాయాత్ర విజయవంతానికి కార్యశాల

**వివిధ అంశాలపై మార్గనిర్దేశనం చేసిన పెద్దలు - ఉగాదికి ప్రతి ఇంటిపై కాషాయ ధ్వజం ఎగిరేలా చూడాలి**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** ఈ నెల 27న శ్రీరామ నవమి సందర్భంగా శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బైక్ ర్యాలీకి సంబంధించి కార్యశాల నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత కార్యకారిణి ఓలేటి సత్యనారాయణ, ఉత్సవ సమితి అధ్యక్షుడు పతివాడ రామరాజు, కార్యదర్శి యడ్లవలి అయ్యప్ప స్వామి, పిక్కి నాగేంద్ర, పుల్ల రాజశేఖర్, కురగంటి సతీష్, వనవాసి కళ్యాణ్ యోజన పద్మావతి, సోముజీ, కురగంటి సతీష్ జగదీష్ రాజ్ పురోహిత్, కర్రి శ్రీనివాస్, పీ గోపాల రెడ్డి, బొమ్ముల రవిచంద్ర, బెజ్జవరపు రవి, ప్రదీప్, లీలా శంకర్, బజరంగ్దళ్ ప్రదీప్ యాదవ్, జై కృష్ణ, గోరక్షణ సమితి దమ్ము మహేష్, సత్య, ఉమా శంకర్ తదితరులు హాజరయ్యారు. ఎవరెవరు ఏయే పనులు పంచుకోవాలి, ఏ విధంగా చేయాలి, శోభాయాత్ర విజయవంతం కోసం ఇప్పటి నుంచే ఎలాంటి ప్రచారం చేయాలి, క్రమశిక్షణతో ర్యాలీ సాగేందుకు ఏ విధంగా వ్యవహరించాలి వంటి అంశాలపై ఓలేటి, పతివాడ మార్గనిర్దేశనం చేశారు. గడిచిన కొన్నేళ్లుగా ప్రతి యేటా నిర్వహించే శోభా యాత్రకు మంచిస్పందన వస్తోందని, ఈసారి మరిన్ని జాగ్రత్తలు తీసుకుని విజయవంతం చేయాలని సూచించారు. ర్యాలీ ప్రారంభించడానికి వెళ్లడానికి మధ్యలో ఉండే వాహనాలు అడ్డుగా ఉండటం వలన చాలా ఇబ్బంది పడాల్సి వస్తోందని, అందుచేత తగిన మార్గం ఉండేలా ముందునుంచీ జాగ్రత్తలు తీసుకోవాలని, రూట్ మ్యాప్ కి అనుగుణంగా క్రమశిక్షణతో ర్యాలీ సాగేలా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే ఉగాది పర్వదినాన్ని పుష్కరించుకుని ప్రతి ఇంటి మీద కాషాయం జెండా ఎగరవేయాలన్నారు.



## జీజీయూ మైత్రిలో సందడి చేసిన సినీ నటి మీనాక్షి చౌదరి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జీజీయూ)లో నిర్వహిస్తున్న మైత్రి యువజన ఉత్సవాలలో తొలి రోజైన శుక్రవారం రాత్రి ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి సందడి చేశారు. విద్యార్థులతో కలసి డాన్స్ చేశారు. రాక్ బాండ్ వారితో కలిసి పాటలు పాడారు. తాను దంత వైద్యం చదివి యాక్టర్ ను అయ్యానని, మీ ఆనందం చూస్తుంటే నేను చదువుకున్న రోజులు గుర్తుకు వస్తున్నాయి అన్నారు. రాబోయే రోజుల్లో మీ లోనే ఎందరో నటీనటులు, దర్శక నిర్మాతలు కావచ్చు అన్నారు. సినీ నటి మీనాక్షి చౌదరి కి జ్ఞాపికను గైట్ ఈడీ లక్ష్మీ శశి వర్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో జీజీయూ ఛాన్సలర్ కేవీవీ సత్యనారాయణ రాజు (చైతన్య రాజు), ప్రో ఛాన్సలర్ కే శశి కిరణ్ వర్మ, వీసీ డాక్టర్ యూ చంద్రశేఖర్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు.

## కావూరి వరలక్ష్మికి 'గృహలక్ష్మి స్వాభిమాన్ అభియాన్' అవార్డు

**అఖిల్ భారతీయ తేరాపంత్ మహిళా మండల్ మహిళ దినోత్సవం ఘనంగా..**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** రాజమండ్రి అఖిల్ భారతీయ తేరాపంత్ మహిళా మండల్ అంతర్జాతీయంగా స్త్రీల అభివృద్ధి కొరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ సుమన్ దేవి బోత్రా ప్రసంగించారు. ఆ తదుపరి సంస్థ సెక్రటరీ ప్రియాంక సింఘి మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా గుడ్ కేర్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు కావూరి వరలక్ష్మి మహిళలను అభినందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ తరపున 56 మంది సభ్యులు పాల్గొన్నారు. గుడ్ కేర్ హెల్పింగ్ సొసైటీ లీగల్ అడ్వైజర్ కావూరి సురేష్ కుమార్ తదితరులు మహిళలను అభినందిస్తూ ప్రసంగించారు.

## నామవరంలో ఘనంగా మహిళా దినోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాజానగరం మండలం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షుడు బుడ్డిగ అప్పారావు అధ్యక్షతన నామవరం గ్రామం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మూర్తులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీ దేవానందం, మండల కార్యదర్శి కాపా సత్యనారాయణ, కోశాధికారి ఏ నాగేశ్వరరావు, దేశాల వీర్రాజు, గోపి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మణికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్షవ్ రివిజన్ రాష్ట్ర కన్వీనర్ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి (మనసులో మాట) మార్చి 7:** కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ గా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నియమితులయ్యారు. బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ అధ్యక్షతన ఢిల్లీలోని బిజెపి నేషనల్ ఆఫీసు నందు శనివారం పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఐదుగురు సభ్యులు ఉండే ఈ కమిటీకి ఎమ్మెల్యే నల్లమిల్లి కన్వీనర్ గావ్యవహరిస్తారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి జాతీయ బిజెపి నిర్దేశించే ప్రతీ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా పాటించే ఎమ్మెల్యే నల్లమిల్లి పనితీరు పట్ల ఆకర్షితులైన, బిజెపి అధిష్టానం ఆయనకు ఇప్పటికే పార్టీలో మంచి ప్రాధాన్యతిస్తూ వస్తుంది. ఇప్పుడు జాతీయస్థాయిలో కీలక కమిటీలలో కూడా ఎమ్మెల్యే నల్లమిల్లికి స్థానం ఇచ్చి గౌరవించడం విశేషం.



## మహిళల గౌరవం సమాజానికి గౌరవం

### మహిళల అభివృద్ధి దేశ అభివృద్ధి -పొత్తూరి రామరాజు

**నర్సాపురం, (మనసులో మాట మార్చి 7 :** మార్చి 8వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు మీడియాతో మాట్లాడుతూ మహిళల గొప్పదనాన్ని కొనియాడారు.

ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ప్రధాన ఆధారమని తెలిపారు. తల్లి, అక్క, చెల్లి, భార్య వంటి అనేక పాత్రలను పోషిస్తూ కుటుంబాన్ని, సమాజాన్ని సుస్థిరంగా ముందుకు నడిపించే శక్తి మహిళలదేనని పేర్కొన్నారు.

మహిళలు ధైర్యం, సహనం, త్యాగం, ప్రేమ వంటి మహత్తర గుణాలతో సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని అన్నారు. మహిళలకు గౌరవం, సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు.

మహిళల సాధికారత కోసం ప్రభుత్వం మరియు సమాజం కలిసి కృషి చేస్తుందనిఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నరసాపురం నియోజకవర్గంలోని సమస్త మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి మహిళ సుఖసంతోషాలతో, గౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు.

## ఆపరేషన్ "వజ్రప్రహార్" లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్



**భీమవరం, (మనసులో మాట) మార్చి 7 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్., ఆదేశాల మేరకు, ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ, ఐపీఎస్., (ఐజీపి) ప్రత్యక్ష పర్యవేక్షణలో, పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్., సారథ్యంలో జిల్లా వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన "మెగా కార్డన్ & సెర్చ్" కార్యక్రమం నిర్వహించబడింది. రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలనకు శ్రీకారం చుట్టిన "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా, జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధిలో ఈ సోదాలు విస్తృతంగా జరిగాయి. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు విక్రయాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక ఆపరేషన్‌ను రూపొందించారు.

భీమవరం డీఎస్పీ రఘువీర్ విష్ణు మరియు తాడేపల్లిగూడెం డీఎస్పీ డి.విశ్వనాథ్ ల నేతృత్వంలో సుమారు 106 మంది పోలీసు అధికారులు మరియు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. ముఖ్యంగా డ్రగ్స్ విక్రయాలకు ఆస్కారం ఉన్న హాట్‌స్పాట్లు, విద్యార్థుల హాస్టళ్లు, పీజీ నివాసాలు, లాడ్జీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు నిర్మానుష్య ప్రాంతాలను జల్లెడ పట్టారు. ఈ క్రమంలో మొత్తం 445 గృహాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, సరైన ధృవీకరణ పత్రాలు లేని 65 మోటార్ సైకిళ్లను గుర్తించి సీజ్ చేయడం జరిగింది. అలాగే, గతంలో గంజాయి మరియు నార్కోటిక్ కేసుల్లో పట్టుబడిన పాత నేరస్తుల నివాసాల్లోనూ సోదాలు నిర్వహించి, వారి కదలికలపై నిఘా ఉంచారు.


శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లను స్పాట్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. వారు తమ నేర ప్రవృత్తిని వీడి, సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మరియు యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక మరియు చట్టపరమైన అనర్థాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ మహమ్మారి యువత భవిష్యత్తును అంధకారం చేయడమే కాకుండా, కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తుందని వివరించారు.

అనంతరం, పోలీసు సిబ్బంది మరియు స్థానిక ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" చేయించారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి సమాచారం తెలిస్తే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. పశ్చిమగోదావరి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చే వరకు ఇటువంటి ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# మానవత్వానికే ఆదర్శం గంటా త్రిమూర్తులు

**- ఆపదలో ఉన్నవారికి సహకారం అందించడం మానవత్వం**

**- వివాహ నిమిత్తం పెళ్లి కూతురుకు రూ 20 వేలు సహకారం అందించిన ఎమ్మెల్యే అంజిబాబు, కార్పోరేషన్ చైర్మన్ త్రిమూర్తులు**



**భీమవరం, మనసులో మాట) మార్చి 7 :** మానవత్వానికే ఆదర్శం గంటా త్రిమూర్తులు అని, సహకారమని ఎవరైనా తన వద్దకు ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా స్పందించే మనసున్న వ్యక్తి త్రిమూర్తులు అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం గునుపూడికు చెందిన మారేళ్ళ మాధవి కుమార్తె కమల పెళ్ళి ఖర్చుల నిమిత్తం శనివారం కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు రూ 20 వేలు సహకారాన్ని ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. భీమవరం గునుపూడిలో నివాసముంటున్న బ్రాహ్మణ కుటుంబానికి చెందిన స్వర్గీయ వెంకటేశ్వరరావు భార్య మేరెళ్ళ మాధవి, తల్లి తమ స్థల సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే అంజిబాబు ను కలిశారు. ఈ నెల 14న మాధవి కుమార్తె కమల వివాహం జరుగుతుండగా స్థల సమస్య తీరితే పెళ్లి ఖర్చులకు ఇబ్బంది ఉండదని వారు వివరించారు. ఆ సమయంలో అక్కడే ఉన్న కృష్ణ బలిజ పూసల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు వారి సమస్య విని ఎంతో సహృదయంతో స్పందించి పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహకారం అందించడం మానవత్వమని, మానవత్వంతో స్పందించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. పేద బ్రాహ్మణ మహిళకు పెళ్లి ఖర్చుల నిమిత్తం ఇటువంటి సహకారం అందించడం అభినందనీయమని, త్రిమూర్తులను అభినందించారు. కార్పోరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ బ్రాహ్మణులంటే భగవంతునితో సమానమని పెద్దలు చెబుతూ ఉంటారని, అటువంటి వారికి కష్టమంటే మనవంతు సహకారం అందించడం నైతిక బాధ్యత అని అన్నారు. వారి కుమార్తె పెళ్ళి ఖర్చులకు మా వంతుగా రూ 20 వేలు సహకారం అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్, మావుళ్ళమ్మ దేవస్థాన ట్రస్ట్ సభ్యులు గున్నేశ్వరరావు, టిడిపి జాయింట్ సెక్రెటరీ యలమంచిలి శ్రీనివాస్, వబిలిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు సంఘీభావం తెలిపిన బార్ అసోసియేషన్



**ముమ్మిడివరం (మనసులో మాట)..** ముమ్మిడివరం మున్సిపల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా, శనివారం మహిళా కార్మికుల రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ముందుగా శిబిరాన్ని ప్రారంభించిన ముమ్మిడివరం బార్ కౌన్సిల్ అధ్యక్షులు వడ్డీ నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. దుర్గాప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సకిలే సూర్యనారాయణ మహిళలకు దండలు వేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వడ్డీ నాగేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ముమ్మిడివరంలో మున్సిపల్ మహిళలకు ఏ సమస్య వచ్చినా లీగల్ గా ఉచిత సర్వీస్ చేస్తానని హామీ ఇచ్చారు.సి ఐ టి యు.జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సఖిలే సూర్యనారాయణ మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేదింపులు, అత్యాచారాలు, హత్యలను అరికట్టాలి, సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఆయా సంస్థల్లో ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలి, మహిళా కార్మికులకు ప్రతినెలా రుతుక్రమం రోజులను సెలవు దినాలు గా అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ దీక్ష జరిగింది అన్నారు. ఈ కార్యక్రమానికి ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులందరూ వచ్చి మద్దతు తెలియజేశారు శిబిరాన్ని ఉద్దేశించి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీనివాస్ ముమ్మిడివరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పెట్టా శివ ప్రసాద్.జిల్లా చెకుముకి కన్వీనర్ అబ్బులు మాస్టర్, సీనియర్ అడ్వకేట్ ధోని పాట ఆంజనేయులు, ముమ్మిడివరం సిఐటియు మండల కో కన్వీనర్ నిమ్మకాయల వెంకటేష్ , అంగన్ వాడి వర్కర్స్ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలివేల నాగలక్ష్మి నిమ్మకాయల మహాలక్ష్మి,జగడం లక్ష్మీ,పలివెల నాగమణి, కే లక్ష్మి ,రేవు వెంకటలక్ష్మి , బి అర్ధవతి డి జయమ్మ, తదితరులు పాల్గొన్నారు. పలివేల ప్రసాద్, ఆనంద్, నాగేంద్ర, భార్గవ్, బొమ్మి శ్రీను, అప్పన్న. సంఘీభావం తెలియజేశారు.

# మహిళలు స్ఫూర్తి ప్రధాతలు




భీమవరం, (మనసులో మాట) మార్చి 7 : "ఎందరో మహిళల జీవితాల్లో స్ఫూర్తిని నింపిన సావిత్రి బాయి పూలే, మదర్ థెరిస్సా, ఝాన్సీ లక్ష్మీబాయి, రాణీ రుద్రమదేవి, సునీత విలియమ్స్, ఇన్ఫోసిస్ డైరెక్టర్ సుధామూర్తి, మలాలా వంటి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని వారిలాగా భావి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్ కూడా మహిళలేనని, ఒకప్పటిలా కాకుండా ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో వున్నారని, ఒక వైపు మహిళలు పురోగమిస్తూ వుంటే మరో వైపు మహిళలపై దాడులు ఎక్కువవుతున్నాయని, శక్తి యాప్ ను సెల్ ఫోనుల్లో డౌన్ లోడ్ చేసుకుంటే అత్యవసర సమయాల్లో పోలీసు సహాయం పొందవచ్చని, మహిళలు విద్యకు ప్రాధాన్యతనివ్వాలని, ఎక్కడ స్త్రీ పూజింపబడుతుందో అక్కడ దేవతలు సంచరిస్తారని" భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) యమ్.సుధారాణి అన్నారు.

మార్చి నెల 8న అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో మహిళల హక్కులు, బాల్య వివాహ నిషేధ చట్టం, సమాజంలో స్త్రీ పాత్ర మొదలగు విషయాలపై నిర్వహించిన న్యాయ అవగాహనా సదస్సుకు మహిళా న్యాయమూర్తులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.హనీష మహిళా సాధికారికత గురించి ప్రసంగించారు. 2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ యన్.జ్యోతి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, వాటిని ఎలా ఎదుర్కోవాలి, స్త్రీ విద్య, బాల్య వివాహ నిషేధం తదితర విషయాలపై విపులంగా ప్రసంగించారు. మహిళలు సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి యోహాన్ (న్యూటన్) డ్రైవింగ్ లైసెన్సు లేకుండా ద్విచక్ర వాహనాలను నడిపి యాక్సిడెంట్ చేస్తే నడిపినవారు, బండి యజమాని కూడా శిక్షార్హులవుతారన్నారు. మహిళ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అహమదున్నీసా మహిళలను వేధించినా, ఈవ్ టీజింగుకు పాల్పడినా ధైర్యంగా పోలీసులకు తెలియపరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ..అనురాధ, ప్యానల్ న్యాయవాదులు పి.అంబేద్కర్, సిహెచ్ వి సూర్యనారాయణ, బి.సంతోష్, కె. వెంకటరమణ, జి ఎం. మహిమా జ్యోతి, పారా లీగల్ వాలంటీరు సంఘ సేవకురాలు జె.యస్. సుధామ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను న్యాయమూర్తులు నివృత్తి చేసారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్..



**కాకినాడ (మనసులో మాట) మార్చి 7** కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. కాకినాడ,సామర్లకోట కెనాల్ రోడ్డుకు ఇరుపక్కల ఉన్న పెంటకుప్పలు, చెత్తను యంత్రాలతో తొలగిస్తున్నారు. ఇంద్రపాలెం బ్రిడ్జ్ దగ్గర నుంచి ప్రతాప్ నగర్ సెంటర్ మీదుగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువులోని చెత్తను రాజమహేంద్రవరం నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన పెద్ద జేసీబీ సహాయంతో చెత్తను తొలగించే పనులను ఈ సందర్భంగా జేసీ పరిశీలించి, అధికారులను వివరాడికి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. అధిక సంఖ్యలో నిధులు వెచ్చించి జిల్లాలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ప్రజలు తిరిగి ఆ ప్రదేశాలను పాడు చేయకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఆయా ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, శుభ్రం చేసిన ప్రదేశాల్లో మరల చెత్తవేసే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని జేసి అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో జేసీ వెంట ఎంహెచ్ఓ డా పృథ్వి చరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ ధర్మరాజు ఇంత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దాపురంలో పోలీస్ కార్టన్ సెర్చ్

### - వాహనాలు సీజ్

పెద్దాపురం (మనసులో మాట) మార్చి 7; పెద్దాపురం పరిస్థితికి చెందిన సురంపాలెం రోడ్డు జగనన్న కాలనీలో శనివారం ఉదయం నుండి పోలీసులు కార్టన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం ఎన్నిసార్లు డిఎస్పి కె వి సత్యనారాయణ ఆధ్వర్యంలో, ఎస్సే మౌనిక పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరు సహకరించాలని, అపరిచితులు అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని. అపరిచితులకు ఇళ్లను అద్దెకు ఇవ్వరాదని, శాంతి భద్రతలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఇన్చార్జ్ డిఎస్పి సత్యనారాయణ హెచ్చరించారు. శాంతి భర్తల పరిరక్షణ కోసం పోలీసులు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై మౌనిక కోరారు. మహిళలు, చిన్నారులు, ప్రధానంగా యువత సైబర్ నేరాల పట్ల, మొబైల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మౌనిక ఆదేశించారు. రికార్డులు సక్రమంగా లేని దీక్షకర్ వాహనాలను పెద్ద ఎత్తున సీజ్ చేశారు. డివిజన్ పరిధిలోని పోలీసులు పెద్ద ఎత్తున కార్టన్ సెర్చ్ లో పాల్గొన్నారు

## కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం నికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



**కొత్తపేట మనసులో మాట మార్చి 7..** డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ూవీజ) ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యవసాయ, సహకార శాఖ ద్వారా జారీ, సంవత్సరం కాలానికి మార్కెట్ కమిటీ సభ్యులను నామినేట్ చేశారు. ఈ కమిటీలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గౌరవాధ్యక్షుడిగా,చైర్మన్ పల్లి మంగాదేవి భీమరావు. వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు లను ప్రభుత్వం నియమించింది. మార్కెట్ కమిటీ సభ్యులు,యర్రంశెట్టి సత్తిబాబు , ,కోలా వెంకట ధనలక్ష్మి,, మల్లిడి విజయ దుర్గ, గోలకోటి రామలక్ష్మి చెకూరి సుజాత, గుడెల్ల దుర్గ,కోట సిరోమణి, సవరపు శ్రీనివాసరావు, దంగేటి సత్యరామ లక్ష్మీ నరసింహమూర్తి, కుంబ పల్లాలమ్మ, వెత్స శ్రీనివాస వాసవి మణికంఠ సురేష్ అనిల్, కుమార్, కుడుపూడి సత్యనారాయణ , బైర్రాజు బంగార్రాజు, రాజవరం్రాూజూ అధ్యక్షుడు, కొత్తపేట అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, కొత్తపేట గ్రామ పంచాయతీ సర్పంచ్, జిల్లా వ్యవసాయ,ట్రేడ్, మార్కెటింగ్ అధికారి, ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎమ్మెల్యే బండారు ను మర్యాదపూర్వంగా కలిసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి భీమరావు దంపతులు



**కొత్తపేట మనసులో మాట మార్చి 7..** కొత్తపేట మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్‌గా నియమితులైన పల్లి మంగాదేవి భీమరావు దంపతులు శనివారం వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం,ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని,.ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసిన , రావులపాలెం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నరు.

## సిడిపిఓ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యార్థులతో సైకిల్ ర్యాలీ



**రౌతులపూడి, (మనసులో మాట ) మర్చి 07:** ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శంఖవరం ప్రాజెక్టు అధికారి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్క బాలికలు మహిళల చట్టాలపై అవగాహన చేసుకోవాలని చదువు, కెరియర్ గైడెన్స్ పై పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం బాలికలచే సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

**అంగన్వాడి సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు..**

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రౌతులపూడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మహిళ అంగన్వాడి సిబ్బందికి గైనిక్ డాక్టర్ డాక్టర్ సౌమ్య చే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ ఉమామహేశ్వర్ రెడ్డి, డాక్టర్స్ మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## ఎన్ ఎం ఎం ఎస్ ఫలితాలలో కాజులూరు విద్యార్థుల విజయభేరి

**కాజులూరు (మనసులో మాట) మార్చి 7..** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ కు సంబంధించిన పరీక్షలో కాజలూరు ఉన్నత పాఠశాల నుండి 7 గురు విద్యార్థులు ఎంపికయ్యారని కాజులూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారని విష్ణుమూర్తి తెలిపారు. శనివారం మండల కేంద్రమైన కాజులూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు భవ్య శ్రీలత, బేబీ జాహ్నవి, అనుష్క, అక్షిత, హేమశ్రీ, లలితాదిత్య, కార్తికేయరాజు లు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి విలేఖరులకు తెలియజేశారు. ఎంపికైన వీరందరికీ ఇంటర్మీడియట్ వరకూ 4 సంవత్సరాలు పాటు సంవత్సరానికి 12వేల రూపాయలు కేంద్రప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు.విద్యార్థులు అకడమిక్ కరికులంతో పాటు ఈ పరీక్ష కోసం అవసరమైన సిలబస్ ను కూడా అదనంగా సాధన చేసి స్కాలర్ షిప్ సాధించినట్లు తెలియజేశారు. విద్యార్థులు స్కాలర్ షిప్ సాధించేలా తర్ఫీదు నిచ్చిన ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి, శివ ప్రసాద్, బాషా, బుజ్జిబాబు, సుజాత, రాజ రాజేశ్వరి, విజయలక్ష్మి, శివకృష్ణ లను అభినందించారు. స్కాలర్ షిప్ సాధించిన వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు మరింత మంది చీవీమీ పరీక్షలో ఎంపికవ్వాలని పిలుపునిచ్చారు. స్కాలర్ షిప్ కి ఎంపికైన విద్యార్థులను కృషి చేసిన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, కమిటీ సభ్యులు, మండల విద్యాశాఖాధికారులు డేవిడ్, జాన్, పాఠశాల విద్యాదాత అన్నం శ్రీ రామచంద్ర మూర్తి, కూటమి నాయకులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు సత్య ప్రసాద్, హరినాథ్,శ్రీనివాసరావు, శ్రీషా లక్ష్మీ కామేశ్వరి, గీతా కృష్ణవేణి,నాగేశ్వరి, మాణిక్యాంబ, ఈశ్వరరావు, రామకృష్ణ, యుగంధర్, పద్మావతి, భవానీ, సురేఖ, సత్యనారాయణ, వెంకట రమణి తదితరులు అభినందించారు.

## కలెక్టరేట్ లో లీగల్ ఎయిడెడ్ క్లినిక్ ను ప్రారంభించిన....

### 3వ అదనపు జిల్లా జడ్జి జి.ఆనంది, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్..



**కాకినాడ (మనసులో మాట) మార్చి 7..** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల ప్రకారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో లీగల్ ఎయిడెడ్ క్లినిక్ ను 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.ఆనంది.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తో కలిసి లాంచనంగా ప్రారంభిచారు. ఈ సందర్భంగా జిల్లా 3వ అదనపు జిల్లా జడ్జి జి.ఆనంది మాట్లాడుతూ.. ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలకు న్యాయ సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో లీగల్ ఎయిడెడ్ క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు అవసరమైన న్యాయపరమైన సలహాలు, సూచనలు తెలియజేయడంలో లీగల్ ఎయిడెడ్ క్లినిక్ కీలకమైన పాత్ర పోషిస్తాదని ఆమె తెలిపారు. న్యాయంపై అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది తమ హక్కులను వినియోగించుకోలేక పోతున్నారని, తమ కేసులను ఎలా పరిష్కరించుకోవాలో తెలియక సతమతమవుతున్నారన్నారు. అలాంటి వారికి ఉచిత న్యాయ సలహాలు ఇచ్చేందుకు ఒక ప్యానల్ అడ్వకేట్ ఈ క్లినిక్ లో అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ఈ కార్యక్రమానికి హాజరైయే ప్రజలు తమ కేసులకు సంబంధించిన న్యాయ సలహాలు, సూచనలు ఉచితంగానే పొందవచ్చన్నారు. ప్రధానంగా మార్చి 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఎన్నో ఏళ్లగా పరిష్కారం కానీ కేసులను ఇరు వర్గాల పరస్పర ఒప్పందంతో పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 14 తేది న నిర్వహించే ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఈ లీగల్ ఎయిడెడ్ క్లినిక్ ద్వారా ప్రజలు తమ న్యాయపరమైన సందేహాలు, సమస్యలపై ఉచితంగా సలహాలు, సూచనలు పొందవచ్చన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ లీగల్ ఎయిడెడ్ క్లినిక్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. న్యాయపరమైన సలహాలు సూచనలు అవసరం ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా రెవిన్యూ అధికారి టి.తిప్పేనాయక్, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, ప్యానల్ అడ్వకేట్ ఏ.సునీల్ కాంత్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ధర పెంపుదల ఉప సంహరించాలి

### - సి.ఐ.టీ.యు. నాయకురాలు కృష్ణవేణి



**మండపేట (మనసులో మాట ) మర్చ్ 7..** వంట గ్యాస్ సిలిండర్ కు రూ.60 వాణిజ్య సిలిండర్ కు రూ.115 కేంద్రం పెంచడాన్నీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సి.ఐ.టి. యూ. కోశాధికారి కే.కృష్ణవేణి తీవ్రంగా ఖండించారు. శనివారం మండపేటలో మాట్లాడారు.ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ దాడి రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపధ్యంలో ధరలు పెరుగుదల ప్రజలపై తీవ్రమైన భారం మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.యుద్ధాన్ని ఖండించి, నిలుపుదల చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంటగ్యాస్ ధర మూల్గె నక్కపై తాటికాయపడే చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఉపాధి కోసం తోపుడుబండ్లు , ఇతర చిన్న వ్యాపారాలతో పొట్ట గడుపుకుంటున్న చిరు వ్యాపారులను, వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు, స్వల్ప ఆదాయాలు కలిగిన వారు కొనుక్కునే టిఫిన్, కర్రీ తదితర ఆహార పదార్థాలపై ధరలు పెరుగుతాయన్నారు. అన్ని విధాల ప్రజా జీవితాన్ని ఘోరంగా నష్టపరిచే గ్యాస్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలని ఆమె డిమాండ్ చేశారు. కూటమిలో ఉన్న భాగస్వామ్య పార్టీలు కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని కృష్ణవేణి విజ్ఞప్తి చేశారు.

## జిల్లా స్థాయి మహిళా దినోత్సవ వేడుకలకు

# పక్కా ఏర్పాట్లు చేయాలి

**- మార్చి 8న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి**

**- అమరావతి నుండి ముఖ్యమంత్రి ప్రసంగం లైవ్ టెలికాస్ట్‌కు ఏర్పాట్లు చేయాలి**



**భీమవరం, (మనసులో మాట) మార్చి 07 :** మార్చి 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణకు జిల్లా కేంద్రంలో విష్ణు కాలేజీ మెయిన్ ఆడిటోరియంలో అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలపై శనివారం కలెక్టరేట్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొనారు. జిల్లా స్థాయి కార్యక్రమంతో పాటు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో కూడా మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. అమరావతి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని జిల్లా స్థాయి మరియు నియోజకవర్గ స్థాయిలో లైవ్ టెలికాస్ట్ చేసేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గానికి జిల్లా స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించామని తెలిపారు. ఆయా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డీఆర్‌డీఏ ఏపీఎంలు, పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేయాలని, ముఖ్యంగా మహిళా వ్యాపారవేత్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హెల్ప్‌లైన్ 112 టోల్ ఫ్రీ సేవలు, గృహహింస నిరోధం, వన్ స్టాప్ సెంటర్ సేవలు, బాల్య వివాహాల నిరోధక చట్టం వంటి అంశాలపై అవగాహన కల్పించే ప్రదర్శనశాల ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శక్తి టీమ్, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ఎస్‌సి, ఎస్‌టి, బీసీ మరియు మైనారిటీ సంక్షేమ శాఖల రుణాలకు సంబంధించిన ప్రదర్శనశాలలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యాపార రంగంలో మంచి పేరు తెచ్చుకున్న మహిళా వ్యాపారవేత్తలను వేదికపైకి ఆహ్వానించి వారి విజయ గాథలను వివరింపజేసి, వారికి ప్రశంసా పత్రాలు అందజేయాలని తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లా మరియు మండల స్థాయి కార్యక్రమాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని, అంబులెన్స్ వాహనాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వోకు సూచించారు. కార్యక్రమ ప్రాంగణంలో శానిటేషన్ మరియు తాగునీటి ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పర్యవేక్షించాలని తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జ్ అధికారులు ఏర్పాట్లను సమీక్షిస్తూ స్థానిక ఎమ్మెల్యేలు మరియు ఇతర ప్రజాప్రతినిధులను కార్యక్రమానికి ఆహ్వానించాలని సూచించారు. పోలీస్ శాఖ బందోబస్తు మరియు లా అండ్ ఆర్డర్ పరిస్థితులను పర్యవేక్షించాలని, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశంలో డీఆర్‌ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి డి.శ్రీలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ ఎమ్ఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి అప్పారావు, సిపిఓ కె.శివ పార్వతి, మెప్మా అధికారి నాని బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీతానగరంలో ఆధ్యాత్మిక చైతన్యం..

## ‘కంబాల కానుక - వనితలకు వేడుక’తో వెలంపేట పులకింత

**-650 మంది మహిళలకు ఉచితంగా పట్టుచీరల పంపిణీ చేసిన బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు**

**-మావుళ్ళమ్మకి రూ.10 లక్షల విలువైన 3.5 కేజీల వెండి కిరీటం సమర్పణ**

**-హైందవ ధర్మ రక్షణే ధ్యేయం -మహిళలకు ‘బంగారు వరలక్ష్మి కానుక‘గా బంగారు రూపులు**





**రాజమహేంద్రవరం (మనసులో మాట) మార్చి 7:** తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం పరిధిలోని సీతానగరం మండలం వెలంపేట గ్రామంలో భక్తి భావం వెల్లివిరిసింది. ధన దుర్గా దేవత జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో “కంబాల కానుక - వనితలకు వేడుక“ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.

**గ్రామస్తుల ఘన స్వాగతం - అమ్మవారికి వెండి కిరీట ధారణ..**

కార్యక్రమంలో భాగంగా తొలుత కంబాల శ్రీనివాసరావు సీతానగరం గ్రామంలో వెలసిన మావుళ్ళమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఆయన రాక సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పూర్ణ కుంభంతో కంబాలకు ఘన స్వాగతం పలికారు. ఇటీవల అమ్మవారిపై తనకున్న భక్తిని చాటుకుంటూ ఆయన రూ. 10 లక్షల వ్యయంతో మూడున్నర కిలోల బరువు కలిగిన వెండి కిరీటాన్ని చేయించారు. ఈ కిరీటానికి ఆలయ అర్చకుల సమక్షంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తుల జయ జయధ్వానాల మధ్య అమ్మవారికి కిరీట ధారణ గావించారు.

**మహిళా శక్తికి గౌరవం - పట్టు చీరల పంపిణీ..**

అనంతరం వెలంపేటలో కొలువైన ధన దుర్గ అమ్మవారిని కంబాల శ్రీనివాసరావు దర్శించుకుని ప్రత్యేక హారతులు సమర్పించారు. జాతర సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సుమారు 650 మంది మహిళలకు ఆయన స్వయంగా ఉచితంగా పట్టు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు కంబాల శ్రీనివాసరావుకు మంగళ హారతులు పట్టి తమ కృతజ్ఞతలు చాటుకున్నారు.

**ధర్మ పరిరక్షణే లక్ష్యం: కంబాల శ్రీనివాసరావు వ్యాఖ్యలు..**

ఈ సందర్భంగా కంబాల మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు ఆధ్యాత్మికంగా, సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతోనే ‘బంగారు వరలక్ష్మి కానుక‘ పేరుతో మహిళలకు బంగారు రూపులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. “ప్రతి ఇంటి ఇల్లాలు అమ్మవారి స్వరూపమని, పండుగలు, జాతరల వేళ ప్రతి మహిళా పట్టుచీర ధరించి ఆనందంగా ఉండాలన్నదే నా తపన. అమ్మవారి ప్రసాదంగా ఈ పట్టుచీరలను పంపిణీ చేస్తున్నాం“ అని ఆయన తెలిపారు. భవిష్యత్తులో రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని ధార్మిక, సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన ప్రతినిధులు, బీజేపీ ముఖ్య నాయకులు, మండల కార్యకర్తలు, కంబాల అభిమానులు, వేలాదిగా తరలివచ్చిన మహిళలు పాల్గొన్నారు.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఆరోగ్య అవగాహన సదస్సు



**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 7..** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. డి. చెన్నారావు ఆధ్వర్యంలో మహిళా సాధికారత సెల్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట డా డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డా. టి.వి. లలిత కుమారి, గౌరవ అతిధులుగా జగ్గంపేట సాయి హాస్పిటల్ కు చెందిన వైద్య నిపుణులు డా. ఎ. సుగంధి (జనరల్ మెడిసిన్), డా.కె. సౌమ్య స్రవంతి (ఎం.ఎస్, ఆర్థోపెడిక్) , డా. జె. వైష్ణవి (గైనకాలజిస్ట్) విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ రోజు మనం జరుపుకుంటున్నది ప్రపంచవ్యాప్తంగా అత్యంత ముఖ్యమైన రోజు–అంతర్జాతీయ మహిళా దినోత్సవం. మహిళలు కేవలం కుటుంబానికి మాత్రమే కాదు, సమాజ అభివృద్ధికి కూడా ప్రధాన శక్తి. ఒక మహిళా చదువుకుంటే ఒక కుటుంబం అభివృద్ధి చెందుతుంది, ఒక సమాజం ముందుకు సాగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగ్గంపేట డా. బి. ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డా. జి.వి. లలిత కుమారి మాట్లాడుతూ, చరిత్రలో ఎన్నో మహిళలు తమ ప్రతిభతో ప్రపంచాన్ని మార్చారు అని, రాజకీయ, ఆర్థిక, వైద్య, విద్య, క్రీడా రంగాలలో మహిళలు ప్రతిభ చాటారని తెలియజేశారు.

ఈ సందర్భంగా సాయి హాస్పిటల్, జగ్గంపేట కు చెందిన వైద్య నిపుణులు విద్యార్థినులకు వివిధ ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. డా. ఎ. సుగంధి (జనరల్ మెడిసిన్) సీపీఆర్ విధానం, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే విధానాలు మరియు పాము కాటుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా తెలియజేశారు. డా. కె. సౌమ్య శ్రావంతి (ఎం.ఎస్. ఆర్థోపెడిక్) ఎముకల ఆరోగ్యం, సరైన పోషకాహారం మరియు వ్యాయామం ప్రాముఖ్యతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అలాగే డా. జె. వైష్ణవి (గైనకాలజిస్ట్) మహిళల గైనకాలజికల్ ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్య పరిరక్షణ గురించి వివరించారు. కళాశాల మహిళా సాధికారత సెల్ కన్వీనర్ డా. డి. సత్యలత మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం, సాధికారతపై అవగాహన కార్యక్రమాలు విద్యార్థినుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు.



## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

**ఏలూరు, మార్చి , 7 (మనసులో మాట)..** స్థానిక జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ల గోడౌన్ ను శనివారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవియం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను ఈవియం యంత్రాలు బి.యులు, సియులు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను వివిధ రాజకీయపక్షాల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం పరిశీలన రిజిస్టరులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవియం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమేరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవియం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటి కప్పుడు గౌడౌన్ ను క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామన్నారు. ఈవియం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు.

### ఆయిల్ ఫామ్ ఉత్తమ సాగు పద్ధతులపై

## రాజపూడిలో రైతులకు అవగాహన సదస్సు



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 7..** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పెద్దాపురం ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా పతంజలి ఫుడ్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డి. జి. మ్ ) ఎ.యస్ ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ చాలా అనుకూలమైన లాభదాయకయమైన పంట అని, సమగ్ర యాజమాన్య పద్ధతులు మరియు ఫెర్టిగేషన్ ఉపయోగించినట్లయితే అధికాలాభాలు పొందవచ్చు అని తెలిపారు.హార్టికల్చర్ ఆఫీసర్ ఎ శ్రీవల్లి ఆయిల్ పామ్ సాగు పై ప్రభుత్వ ఇస్తున్న మొక్క రాయితీలు, డ్రిప్ సబ్సిడీ, అంతర పంటలు గురించి వివరించడం జరిగింది.తరువాత టెక్నికల్ ఫీల్డ్ ఆఫీసర్ సి.హెచ్ దుర్గా ప్రసాద్ ఆయిల్ పామ్ లోని యాజమాన్యం, యంత్రికరణ పద్ధతులు,చీడ పీడలు,తెగుళ్ళు,మల్చించ్, గెలల నాణ్యత, పెర్టిగేషన్ తదితర విషయాలపై అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు,డి.మ్ వై శ్రీనివాస్,క్లస్టర్ ఆఫీసర్ జె చక్రబాబు, క్లస్టర్ ఇంచార్జ్ కె రామకృష్ణ , సూపెర్వైసర్ పి.శివ,జి.తమ్మారావు, ఆర్. గణేష్ , వి రాజా, మరియు ఇతరులు పాల్గొనడం జరిగింది.

## మహిళల అభివృద్ధే ధ్యేయంగా న్యాయస్థానాలు పనిచేస్తున్నాయి




**ఏలూరు, మార్చి 07(మనసులో మాట)..** జిల్లా న్యాయసేవా అధికార సంస్థ భవనము నందు శనివారం మార్చి 08వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా “మహిళా సాధికారిక- సమావేశ అభివృద్ధి“ అంశంపై ప్రభుత్వ బీఎస్సీ నర్సింగు కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సును ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ మహిళా రక్షణ కొరకు అనేక చట్టాలను రూపొందించడం జరిగిందని, ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా అభివృద్ధి, సంక్షేమ పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, ప్రతి మహిళా అందుపుచ్చుకోవాలని అన్నారు. మహిళా అభివృద్ధి ధ్యేయంగా న్యాయస్థానాలు, ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం వరకట్నం మరియు గృహ హింస కేసులు తగ్గాయని, వీటిని సమూలంగా నిర్మించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు. చట్టాలను సరైన మార్గంలో ఉపయోగించినప్పుడు మాత్రమే న్యాయం జరుగుతుందని, ప్రజా సంక్షేమం కోసం రూపొందించిన చట్టాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పథంలో పయనించాలని సూచించారు.





## డ్రంక్ అండ్ డ్రైవ్ తో ప్రమాదాల నివారణ గొల్లపాలెం ఎస్సై ఎం. మోహన్ కుమార్

**కాజులూరు (మనసులో మాట) మార్చి 7..** డ్రంక్ అండ్ డ్రైవ్ తో ప్రమాదాలను నివారించడానికి అవకాశం ఉందని గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని కోలంక గ్రామంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎం. మోహన్ కుమార్ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని ఆయన తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసులు తరచూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత ప్రత్యేకంగా బాధ్యతతో వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదాలు తగ్గించడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై మోహన్ కుమార్ తెలిపారు. నిబంధనలు అధికమించిన పలు వాహనాల యజమానుల నుండి జరిమాన విధించారు. ఈ తనిఖీలో సిబ్బంది రాంబాబు గోవిందు శేఖర్ సత్తిబాబు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు

- నైపుణ్యాల ద్వారా ఆర్థిక స్వావలంబన
- దర్జీ -ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు ప్రారంభం
- జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** ఎస్సీ ఎస్టీ మహిళలు నైపుణ్యాల ద్వారా ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే లక్ష్యంగా..స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా తెలిపారు. దర్జీ, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు ప్రారంభించిన ఆయన ఎస్సీ ఎస్టీ మహిళలకు నైపుణ్యాలను అందించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించడానికి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి ఇది ఒక గొప్ప అవకాశం అని తెలిపారు. "మహిళల్లో ప్రతి ఒక్కరిలో ఒక సృష్టి కర్త ఉన్నారని, ఈ కోర్సులు మీరు నేర్చుకోవడానికి, స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించడానికి, మీ కుటుంబాలు ఆర్థిక స్వతంత్రత కోసం శిక్షణ తరగతులు దారితీస్తాయి" అని అభిప్రాయ పడ్డారు. ఈ కోర్సులు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో 'గివింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, ఓఎన్జీసీ ఎస్సీ ఎస్టీ కాంపోనెంట్ ప్లాన్ ఫండ్ సహాయంతో 130 మంది మహిళలకి శిక్షణ తరగతులు చేపట్టడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. తద్వారా వారు స్వయం ఉపాధిలో ప్రాక్టికల్ అనుభవం పొందగలరన్నారు. ఈ కార్యక్రమం ఎస్సీ ఎస్టీ మహిళలకు దర్జీ, ఫ్యాషన్ డిజైనింగ్ నైపుణ్యాలను నేర్పడం ద్వారా, వారిలోని సృజనాత్మకతను పెంచుకుని, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించడానికి లక్ష్యం పెట్టుకోవాలని వక్తలు సూచించారు. కోర్సుల ప్రధాన ఉద్దేశాలు ఎస్సీ ఎస్టీ మహిళలకు ఆర్థిక స్వావలంబన సాధన, వ్యక్తిగత నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, సృజనాత్మకతకు అవకాశం కల్పించడం అన్నారు. కోర్సులు పూర్తయిన తర్వాత లబ్ధిదార మహిళలకు కుట్టు మిషన్స్ పంపిణీ చేస్తామని అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు. అంతకు ముందు వివిధ అసోసియేషన్ ప్రతినిధులు జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్, కార్యదర్శిని, ఇతర సభ్యులను ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ తరుపున అందజేసిన సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ కమిషన్ (ఎన్సీఎస్సీ), కార్యదర్శి గుడే శ్రీనివాస్, ఓఎన్జీసీ హెచ్ఆర్ హెడ్ ఆర్ఎస్ రామారావు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ చైర్మన్ కొమ్ము సత్య నారాయణ, ఈడీ హేమంత్ రామ్లు ముల్కా, గివింగ్ హ్యాండ్ ఫౌండేషన్ చైర్మన్ బీ కిరణ్ బాబు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కు చెందిన శిక్షణ పొందుతున్న మహిళ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత పై ప్రజల్లో మార్పు అవసరం

**- కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 7 ..** కాకినాడ నగరంలో స్వచ్ఛత పై ప్రజల్లో ఇంకా అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం నగరం లోని 3వ డివిజన్ పరిధిలోని మూడు గుడిళ్ళ సెంటర్, శాంతనపురి కాలనీ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను ,డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపార సముదాయాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన కమిషనర్ సంబంధిత వ్యాపారులను పిలిచి డ్రైనేజీలపై ఆక్రమణలు చేయడం సరికాదని హెచ్చరించారు. త్రాగునీటి కుళాయి ద్వారా వచ్చే నీటితో వాకాలిని శుభ్రం చేస్తున్నట్లు గమనించిన కమిషనర్ ఆ ఇంటికి వెళ్లి ఇంటి యజమానిని మందలించారు. త్రాగునీటిని వృధా చేయడం సరైంది కాదని సూచిస్తూ రెండు రోజుల పాటు ఆ ఇంటి కుళాయి కనెక్షన్ నిలిపివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సామూహిక మరుగు దొడ్లను పరిశీలించిన కమిషనర్ అక్కడి పరిస్థితి అధ్వానంగా ఉండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే మరుగుదొడ్లలో ఉన్న సమస్యలను పరిష్కరించి పరిసర ప్రాంతాలను పూర్తిగా శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు.అలాగే కాలనీలోని పలు వీధుల్లో కొంతమంది ప్రజలు రోడ్డుపై కట్టెల పొయ్యిలు పెట్టుకోవడం గమనించిన కమిషనర్ వాటిని కూడా వెంటనే తొలగింపజేశారు. కొందరు రోడ్డు పైనే అన్నం పారబోస్తున్నట్లు గుర్తించి వాటిని కూడా ప్రజల చేతనే ఎత్తించి డస్ట్‌బిన్‌లో వేయించారు. రోడ్లపై ఆహార పదార్థాలు వేయకూడదని, అలాంటి చర్యలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్కడి ప్రజలను అడిగి త్రాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా, వీధి దీపాలు వెలుగుతున్నాయా, పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ వస్తున్నారా అనే విషయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దడానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలిపారు. ముఖ్యంగా ఈ డివిజన్ ప్రజల్లో స్వచ్ఛతపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రజల్లో మార్పు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ ఫణీంద్ర, టిపిఎస్ రామ్మోహన్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ దుర్గారావు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా చట్టాల సక్రమ అమలుకై

# మహిళలు సామూహికంగా పోరాడాలి...

**- ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు**




**కాకినాడ (మనసులో మాట ) మార్చి 7..** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రం కాకినాడలో శనివారం స్థానిక యు.టి.ఎఫ్ భవనంలో మహిళా సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి అధ్యక్షత వహించగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జిల్లా పరిషత్ సెంటర్ నుండి కలెక్టర్ ఆఫీస్ మీదుగా యు.టి.ఎఫ్ భవనం వరకు మహిళలు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సభను నిర్వహించారు. సభలో ముందుగా అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాటల లో అసువులు బాసిన అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా విచ్చేసిన వీరాంజనేయులు మహిళలను ఉద్దేశించి, మాట్లాడారు. మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం నేపథ్యంలో మహిళల అనన్య త్యాగాల, వీరోచిత పోరాటాలను చేసి ఎనిమిది గంటల పని దినం తో పాటు అనేక హక్కులను సాధించి పెట్టారని, వారు త్యాగాలు ఎనలేని అని కొనియాడారు. మహిళలు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను నేడు పాలకవర్గ పార్టీలు కాలరాస్తున్నయని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి, కార్మిక హక్కులపై దాడి చేస్తున్నారన్నారు. మోడీ మెప్పుకోసం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి 8 గంటల పని దినాన్ని 10 గంటలు చేస్తూ, మహిళలకు నైట్ షిఫ్ట్ లు వంటి నిర్ణయాలు చేస్తున్నారని విమర్శించారు. బేటి బచావో అంటూ నినాదం ఇచ్చిన మోడీ హత్యలు,అత్యాచారాలు చేసిన వారికి పదవులు ఇచ్చి రాజముద్ర వేస్తున్నారని ఆరోపించారు. మహిళలకు ఉన్న చట్టాలు సక్రమంగా అమలు చేయటం లేదని విమర్శించారు.అయుష కేసులో 20 ఏళ్లు నానించి, చివరి కి ఆయేషా కేసులో న్యాయం జరగలేదన్నారు. అసలు దోషులను శిక్షించ లేకపోయారన్నారు. మహిళలను మనుషులుగా చూడని మనువాద భావజాలం ప్రచారం తీవ్రంగా పెరిగిపోయిందని అన్నారు. మహిళలపై ,పసి కందుల పై వికలాంగుల పై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని అన్నారు. ఇప్పటికే స్త్రీలు ఇంట, బయట అనేక సమస్యలు ఎదుర్కొంటుంటే, స్త్రీలను మనుషులుగా చూడని మనువాద భావజాలం తీవ్రంగా పెరుగుతుందని అన్నారు. మహిళలను విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలకు దూరం చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. మహిళలు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాట స్ఫూర్తితో తమ హక్కుల పరిరక్షణకై అన్ని వర్గాల మహిళలు సామూహికంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం స్త్రీ విముక్తి జిల్లా నాయకులు రెడ్డి దుర్గాదేవి మాట్లాడుతూ దేశంలో మహిళలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారన్నారు. సరళీకరణ, కార్పొరేటీకర్ణ పెరిగిన తర్వాత ప్రతి కుటుంబం పరుగులు పెట్టి, పనిచేస్తే తప్ప కుటుంబం గడవని పరిస్థితి దాపురించిందన్నారు. షాపింగ్ మాల్స్, భవన నిర్మాణ రంగం, రొయ్యల పరిశ్రమలలో, హోటల్లో, పెట్రోల్ బంకుల్లో కూడా మహిళలు పనిచేయవలసి వస్తుందన్నారు. మహిళలకు ఎలాంటి హక్కులు లేకుండా అసంఘటిత రంగంలో శ్రమ దోపిడికి గురవుతున్నారన్నారు. మరోపక్క రాష్ట్రంలో గ్రామ, గ్రామాన, అధికార పార్టీ నాయకుల అండతో మద్యం ఏరులై పారిస్తున్నారని విమర్శించారు. దానివల్ల అనేక కుటుంబాలు చిద్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలు నియంత్రించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యారన్నారు. శ్రమ దోపిడికి వ్యతిరేకంగా, సమాన పనికి సమాన వేతనం కై, మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, పితృస్వామ్య ఆదిపత్య భావజాలానికి వ్యతిరేకంగా, స్త్రీ, పురుష సమానత్వానికై మహిళలు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) జిల్లా కన్వీనర్ డి సంగీత, జిల్లా నాయకులు పైడిమల్ల యమునా, అనుష్క, కుమారి, శంకరమ్మ,ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి కుంచె అంజిబాబు, పిడిఎస్యు (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కే రామలింగేశ్వరరావు, వై సత్తిబాబు, వీర మణి, సీతమ్మ, నీలవేణి తదితరులు ప్రసంగించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

### ఆదిత్య విశ్వవిద్యాలయంలో

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**గండేపల్లి (మనసులో మాట) ఫిబ్రవరి 7..** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్గత ఫిర్యాదు కమిటీ (ఐసీసీ) మరియు అభినయ క్లబ్ ఆధ్వర్యంలో మార్చి 2 నుంచి 7 వరకు నిర్వహించిన మహిళా దినోత్సవ వారోత్సవ కార్యక్రమాలు ఘనంగా ముగిసింది.మహిళల సాధికారత, సమానత్వం మరియు గౌరవం వంటి విలువలను ప్రోత్సహించే ఉద్దేశంతో పోస్టర్ ప్రదర్శనలు, ఆధునిక మహిళ పాత్రపై ఎలోక్యూషన్, మహిళా సాధికారత పై కవిత్వం మరియు చిత్రలేఖనం, లింగ సమానత్వంపై విద్యార్థుల ప్రతిజ్ఞ మరియు వాల్ ఆఫ్ కమిట్‌మెంట్ వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళల ప్రాధాన్యత, వారి సామాజిక మరియు విద్యా రంగాల్లోని కీలక పాత్ర పై విద్యార్థులకు అవగాహన పెంపొందించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మార్గదర్శకాల ప్రకారం మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మహిళల ప్రతిభను ప్రోత్సహించేందుకు మా సరస్వతి అవార్డు ను మహిళా అధ్యాపకులు మరియు సిబ్బందికి ప్రదానం చేయగా, విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మేధావి ఛాత్ర అవార్డు ను అందజేశారు.మహిళా దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.బి. శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బిందు మాధవ్, ఐపీఎస్ పాల్గొని మహిళల భద్రత, సాధికారత మరియు సమానత్వంపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ప్రత్యేక అతిథిగా పెద్దాపురం ఉపవిభాగం స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ పాల్గొని మహిళల సాధికారతలో విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఆదిత్య విశ్వవిద్యాలయ ప్రో వైస్ చాన్సలర్ (అకాడెమిక్స్) ఎస్. రమాశ్రీ మహిళల అభివృద్ధి లో విద్యాసంస్థల పాత్రపై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో-చాన్సలర్ ఎం. శ్రీనివాస రెడ్డి, రిజిస్ట్రార్ జి. సురేష్, ప్రో వైస్ చాన్సలర్ (ఇంజినీరింగ్ & సైన్సెస్) ఎ. రమేష్, ప్రో వైస్ చాన్సలర్ (స్ట్రాటజీ అండ్ పార్ట్నర్‌షిప్స్) మరియు స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ టి. రవి, డీన్-అడ్మినిస్ట్రేషన్ వి. సత్యనారాయణ, డీన్-స్టూడెంట్ అఫైర్స్ డా. డి. కిషోర్, డీన్-స్కూల్ ఆఫ్ ఫార్మసీ డా. డి. సతీష్ కుమార్, అసోసియేట్ డీన్-స్కూల్ ఆఫ్ సైన్సెస్ విలాస్ అనిల్ చవాన్, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ డా. కె. రవి శంకర్, ఎస్.టి.వి.ఎస్. కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దాపురం ఎ××× అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి గుబ్బల చంద్ర మౌళేశ్వరి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు విద్య, ఉద్యోగం, సామాజిక సేవ తదితర రంగాల్లో విశేషంగా రాణిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు తమ హక్కులను తెలుసుకొనిధైర్యంగా ముందుకు సాగాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రో వైస్ చాన్సలర్ (ఇంజనీరింగ్ & సైన్సెస్) డా. ఎ. రమేష్ ,డీన్ అకాడెమిక్స్ డా. పుల్లెల ఎస్.వి.వి.ఎస్.ఆర్.కె. కుమార్ , డీన్ అడ్మిన్ డా. వై.కె.ఎస్.సుబ్బారావు పాల్గొన్నారు. అలాగే ఐసీసీ కోఆర్డినేటర్లు శ్వేత, రాధ మరియు పి.ఎన్.ఎస్.లక్ష్మి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మహిళా అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థినుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.



## రౌతులపూడి మండలం లో కార్డెన్ సర్చ్ నిర్వహించిన రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు

**రౌతులపూడి, (మనసులో మాట) మర్చి 07:** మండలంలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో డీజీపీ హరీష్ గుప్త ఆదేశాల మేరకు ప్రత్తిపాడు ఇన్స్పెక్టర్ సూర్య అప్పారావు రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని జల్లెడ పట్టి అనువణువు తనిఖీ చేశారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలు విక్రయం జరుగుతుందన్న అనుమానం వచ్చిన గృహాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను పెద్దలను సమావేశపరిచి గ్రామంలో ఎటువంటి అసంఘిక కార్యక్రమాలకు పాల్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీంకు సమాచారం అందివ్వాలని గంజాయి నాటు సారా అక్రమ రవాణా అరికట్టడమే లక్ష్యం అని సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య అప్పారావు తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా ఎటువంటి పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనం లను సీజ్ చేసామని ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సెర్చ్ లో అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు, అన్నవరం రౌతులపూడి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకీకృత కుటుంబ సర్వే మూడు రోజుల్లో పూర్తి కావాలి

- ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి
- కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట) మార్చి 7..** ఏకీకృత కుటుంబ సర్వే మూడు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు . శనివారం మండల వారీగా కలెక్టర్ టిసి ద్వారా సమీక్షించారు.అనంతరం ఆదివారం నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.

జిల్లాలో 7,55,812 కుటుంబాలకు గాను ఇప్పటివరకు 6,51,697 కుటుంబాలకు సంబంధించి 86.22 శాతం సర్వేను పూర్తి చేయడం జరిగిందని మిగిలిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను ఈనెల 10వ తేదీలోగా యుద్ధ ప్రాతిపదిక పై 100 శాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్లకు,
ఎంపిడివోలకు కలెక్టర్ స్పష్టం చేశారు.ఎక్కువ పెండింగ్ ఉన్న మండలాల అధికారులు ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా వెంటనే పూర్తి చేయాలన్నారు.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు....**


ఈనెల 8వ తేదీ జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ దినోత్సవ కార్యక్రమంలో స్థానిక కాకినాడ పార్లమెంటు సభ్యులు,ఎమ్మెల్సీ లు,ఎమ్మెల్యేలను,స్థానిక ప్రజాప్రనిధులను ఆహ్వానించాలన్నారు.

ఈ యేడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వేగవంతమైన కార్యాచరణ మహిళలు, పిల్లలు అందరికీ హక్కులు, సమానత్వం, సాధికారిత ( "ఆక్సిలేరాటెడ్ యాక్షన్ ఫర్ అల్ ఉమెన్స్ అండ్ చైల్డ్ రైట్స్ ఈక్వలిటీ అండ్ ఎంపవర్మెంట్ ) నినాదంతో ప్రపంచమంతటా జరగనున్నాయని తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన లక్ష్యంతో లక్షమంది మహిళలను ఎన్టర్ ప్రెన్యూర్ లుగా రూపొందారని, ఇందులో సుమారు 4 వేల మంది కాకినాడ జిల్లాలో ఉన్నారన్నారు. స్ఫూర్తిదాయకమైన వీరందరి విజయాలను రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ స్థాయిలో నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకలలో అభినందించడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే మహిళ విద్యా, ఆరోగ్యం, రక్షణ, సాధికారత వంటి ప్రమాణిక అభివృద్ధి సూచికలలో సాధించిన ప్రగతిని కూడా ఈ కార్యక్రమాల ద్వారా అందరికీ వివరించాలన్నారు.

ఎంఎస్ఎంఈ యూనిట్లు, స్టార్టప్ లతో పురోగమిస్తున్న మహిళలు, క్రీడలు, కళలలో రాణించిన మహిళలు, శక్తి యాప్ లబ్దిదారులు ఈ కార్యక్రమాలలో పాల్గొనేట్లు చూడాలని తెలిపారు. 8వ తేదీ ఉదయం 11-30 గంటలకు రాష్ట్ర స్థాయిలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సమయంలోనే, జిల్లా, నియోజక వర్గ స్థాయి వేడుకలను ఏక కాలంలో నిర్వహించాలని ముఖ్యమంత్రి సందేశాన్ని ఈ వేడుకలలో లైవ్ ప్రసారం ద్వారా అందరూ తిలకించే ఏర్పరాటు చేయాలని ఆదేశించారు. వేడుకలలో వివిధ రంగాలలో విజయపథంలో పయనిస్తున్న మహిళలు, క్రీడలలో విశేష ప్రతిభ చూపిన మహిళలు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న మహిళా సంక్షేమ కార్యక్రమాల లబ్ధిపొందుతున్న మహిళల అనుభవాలను మిగిలిన వారికి స్ఫూర్తి నిచ్చేలా అందరితో పంచుకోవాలన్నారు. వేడుకలలో ఎస్ హెచ్ జి బ్రాండ్, లోగో స్వయం ఆవిష్కరణ, గ్రూపులకు బ్యాంకు రుణాల లింకేజి చెక్కుల పంపిణీ, రాబోయే సంవత్సర కాలంలో జిల్లాలో మహిళాభ్యుదయానికి నిర్ధేశించుకున్న లక్ష్యాల ప్రకటన వంటి అంశాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయి వేడుకలో పాల్గొనేందుకు జిల్లా నుండి వెళుతున్న మహిళా పారిశ్రామిక, వ్యాపారవేతలకు ప్రత్యేక బస్సు రవాణా, ఆహారం, ఎస్కార్ట్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పిడి సిహెచ్.లక్ష్మి,పలువురు మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివో లు,తదితర అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక KANCHARLA



## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

**- కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్**

**కాకినాడ (మనసులో మాట ) మార్చి 7..** రోడ్డు ప్రమాదాల నివారణకు ఫేస్ వాష్ అండ్ గో ప్రత్యేక డ్రైవరు ప్రత్యేక డ్రైవ్ రాత్రివేళ ప్రమాదాలను చెక్ పెట్టేందుకు కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాలు అనుసారం కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్ రమేష్ ఎస్సై ఏలేశ్వరం పిఎస్ మరియు సిబ్బందితో ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రిపూట మరియు తెల్లవారుజామున డ్రైవింగ్ చేసే వాహనదారులు అలసట నిద్రమత్తు వలన ప్రమాదాలు గురికాకుండా ఉండేందుకు స్టాఫ్ వాష్ అండ్ గో ఫేస్ వాష్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించి ప్రతి వాహనదారున్ని కిందకి దింపి ఫేస్ వాష్ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణ కొరకు ప్రజల పాటించవలసిన అవగాహన కలిగించారు రాత్రిపూట నిద్రమత్తులో డ్రైవింగ్ చేయరాదని డ్రైవింగ్ ప్రారంభించే ముందే తగిన విశ్రాంతి తీసుకోవాలని అధిక వేగం రాష్ అండ్ నెగ్లిజెన్సీ గా వాహనాలు నడపకూడదని వేగం తగ్గిస్తే మీ ప్రాణాలు మరియు ఇతర ప్రాణాలు కాపాడుకోవచ్చని హెల్మెట్ అండ్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలని చిన్నపాటి దూరమే కదా అని మీ ప్రయాణమును వాహనమును వన్ వే లో వెళ్ళవద్దని మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని మీపై మీ కుటుంబాలు ఎంతో ఆధారపడి ఉందని ట్రాఫిక్ రూల్స్ పాటించండి సురక్షితంగా మీ గమ్యాన్ని ఇచ్చారండి అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



**కొత్తపేట మనసులో మాట మార్చి 7..**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమంలో భాగంగా రావులపాలెం మండలం కొత్త కాలనీ ప్రాంతంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. శనివారం రావులపాలెం పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ సుంకర మురళీమోహన్, పట్టణ సీఐ శేఖర్ బాబు ఈ వివరాలు వెల్లడించారు.డ్రగ్స్, గంజాయి, సారా ,మత్తు పదార్థాల అక్రమ విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మత్తు పదార్థాలు విక్రయించే , వినియోగించే వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అక్రమంగా ముందుగుండు సామాగ్రి కలిగి ఉన్న వారిపై కూడా కేసులు నమోదు చేసి శిక్షిస్తామని పేర్కొన్నారు.ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులు లేదా మత్తు పదార్థాల వ్యాపారం గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతో సమాజాన్ని మత్తు పదార్థాల నుంచి రక్షిస్తామని తెలిపారు.

## ఘనంగా సైన్స్ డే



**కొత్తపేట మనసులో మాట మార్చి 7..** సైన్స్ డే కార్యక్రమాన్ని ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో సాంగ్ ఆఫ్ జాయ్ స్కూల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ కస్పాండెంట్ ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థు లు శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలని కోరారు. ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ తిలకించారు. విద్యార్థి దశ నుండి ఉన్నత ఆవిష్కరణలు చేయడం ద్వారా భవిష్యత్తు విద్యార్థులు ఉంటుందన్నారు.

# మహిళాదినోత్సవాన్ని పురష్కరించుకొని బైక్ ర్యాలీ





**అమలాపురం (మనసులోమాట) మార్చి 7:** మహిళా భద్రత సమాజ భద్రతకు మూల స్తంభంలాంటి వారని మహిళా అభివృద్ధి దేశాభివృద్ధికి కొలమానమని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కుని స్థాని కలెక్టరేట్ నుండి గడియారపు స్తంభం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గడియారపు స్తంభం వద్ద మానవహారంగా ఏర్పడి "సమానత్వం మహిళా సాధికా రత హక్కులు" అనే ఇతి వృత్తంతో బెలూన్లు ఎగర వేసి మహిళా దినోత్సవ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మా ట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తమదైన శైలిలో ముద్ర వేసి మహిళ లు తమలోని శక్తిని గుర్తించి ఆత్మవిశ్వాసంతో ముంద డుగు వేయాలని అప్పుడే ఆశించిన సమానత్వ సమాజాన్ని నిర్మించగలమ న్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం లింగ సమానత్వం, హక్కులు మహిళ లపై హింస వంటి సమస్యలపై దృష్టి పెడుతుందన్నారు. సార్వ త్రిక మహిళా ఓటు హక్కు ఉద్యమం ద్వారా ప్రేరేపించ బడిన అంతర్జా తీయ మహిళా దినోత్సవం 20వ శతాబ్దం ప్రారంభంలో యూరప్, అమె రికాలో జరిగిన కార్మిక ఉద్య మాల నుండి ఉద్భవించిందన్నా రు భారతదేశంలో మహిళా సామాజిక సంస్కర్తలు సావి త్రిబాయి పూలే, దుర్గాబాయి దేశ్ ముఖ్ లు సామా జిక అన్యాయాలకు వ్యతి రేకంగా చురుకుగా ప్రచారం చేసార న్నారు. మహిళల విద్య, బాల్య వివాహాలు నిరోధించడం, వితంతువు లకు ఆశ్రయం, అట్టడుగు వర్గాలను శక్తిమంతం చే యడానికి పనిచేసారన్నా రు.ఈ దినోత్సవం మహిళలు తమ లక్ష్యాలను సాధించడా నికి, వారి హక్కుల కోసం పోరాడటా నికి సమాజంలో నాయకత్వ పాత్రలను చేపట్టడానికి ప్రేరణ, ప్రోత్సాహాన్ని అంది స్తుందన్నారు.ప్రముఖ కవయిత్రి, స్వాతంత్ర్య సమరయోధురాలైన సరోజినీ నాయుడు మహిళా చైత న్యానికి, స్వతంత్ర వ్యక్తిత్వానికి ప్రతీకన్నారు సాంస్కృతిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను గుర్తించడంతో పాటు దేశ భవిష్యత్తును రూపొందించడం కీలకమైన వారి పాత్ర గురించి తెలియ జేయడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యమ న్నారు. స్వాతం త్ర్యోద్యమంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరా డటం తోపాటు స్త్రీ సమానత్వం, హక్కులపై నినదించిన మహోన్నత వ్యక్తుల్లో సరోజినీ నాయుడు ఒకరన్నారు. సృష్టికి మూలం స్త్రీ అని ,ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్ర లు పోషిస్తుందన్నారు. తల్లి మొద లు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోక గా చేయగలదన్నారు ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడు తూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రలు పోషిస్తుందన్నా రు మగవారికి సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుందన్నారు. నేటి కాలం లో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకా శాన్నంటాయనడంలో సందేహం లేదన్నారు. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు .

నేటి మహిళలు అన్ని ం ం ం ల లో పురోగమిస్తున్నారని దేశ ఆర్థికాభివృద్ధి లో వారి పాత్ర కీలకమన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో అవకాశం ఇచ్చి అభివృద్ధికి బాట వేయాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం. మహిళల సామా జిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తు చేసుకుని లింగ సమానత్వాన్ని ప్రోత్స హించడం, మహిళా సాధికారతను చాటడం, మహిళల హక్కుల గురించి అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్య మన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక ఇతివృత్తంతో జరుపుకుం టారని, 2026 కు సంబం ధించి మహిళా సాధికారత, సమానత్వం, నాయకత్వం పై దృష్టి సారించి చేపట్టారన్నారు ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సమాజంలో సాను కూల మార్పులు తీసుకురావ డానికి ఈసారి ప్రత్యేక థీమ్ ద్వారా ఒకరికి ఒకరు సహాయం చేస్తే, అందరికీ ప్రయో జనం చేకూరి సమాజంలో పురోగతి సాధ్యమయ్యేలా ఈ దినోత్సవం నిర్వహించారన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కే నాగమణి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు ద్వారా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు డి రాంబాబు ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

**- అంబేద్కర్ ఆశయాలు, ఆలోచన విధానాన్ని అనుసరించాలి - జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 7:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు, ఆలోచనా విధానాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరంలోని ఓఎన్జీసీ ఎసెట్ వర్క్ షాప్ ప్రాంగణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని చైర్మన్ ఆవిష్కరించి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ కిషోర్ మక్వానా మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ను రాజ్యాంగ నిర్మాతగానో, దళిత నాయకుడుగానో, ప్రపంచ నేతగా గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయన ఒక వ్యక్తి కాదని మహాశక్తి అని, అటువంటి మహానేత విగ్రహాన్ని ఆవిష్కరించడం తనకు దొరికిన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మానవాళిలో అందరిలో ప్రవహించేది ఒకే రక్తం అని, కుల మతాలకతీతంగా సమాజాన్ని స్థాపించినప్పుడే అభివృద్ధి సాధ్యపడతుందని తెలిపారు. దేశమే మొదటి ప్రాధాన్యత అని, అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేడ్కర్ అని కొనియాడారు. విద్య, ఉత్తమ వ్యక్తిత్వం, నిరంతర కృషి ద్వారా సమాజంలోని అసమానతలను తొలగించవచ్చని, యువత కేవలం డిగ్రీల కోసం కాకుండా సామాజిక స్పృహతో విద్యను అభ్యసించాలని, దళిత యువత ఉద్యోగాలకే ఆధార పడకుండా తమ నైపుణ్యాలను, సామర్థ్యాలను మెరుగుపరుచుకుని సంస్థలను స్థాపించి వ్యాపార వేత్తలుగా అభివృద్ధి చెందాలని చైర్మన్ ఆకాంక్షించారు. జాతీయ ఎస్సీ కమిషన్ సెక్రెటరీ గుడే శ్రీనివాస్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సమాజాభివృద్ధికి దోహదపడే అనేక విషయాలపై అపార అవగాహన ఉన్న మేధావి అన్నారు. మహిళా హక్కులు, కార్మిక చట్టాలు వంటి అనేక అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచారని ఆయన వివరించారు. సభానంతరం చైర్మన్ ఇతర సభ్యులతో కలసి ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్, తదితర ప్రాంతాల్లో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కాటన్ బ్యారేజ్ యొక్క వివరాలను జాయింట్ కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఓఎన్జీసీ ఎసెట్ మేనేజర్ హేమంత్ రాములు ముల్క, ఏఐ ఎస్సీఎస్టీఈడబ్ల్యూఏ చైర్మన్ కొమ్ము సత్యనారాయణ, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ గెడ్డం సునీల్ కుమార్ బాబు, రాజకుమార్, ప్రశాంత్ కుమార్, తాళ్లూరి బాబు రాజేంద్ర, ప్రసాద్, కోరుకొండ చిరంజీవి, అసోసియేషన్ నాయకులు, ఓఎన్జీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## మార్చి 11న కాకినాడలో

# వైయస్ఆర్‌సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం

**సమావేశానికి నియోజకవర్గం నుంచి ఎస్సీ నాయకులు భారీగా హాజరుకావాలి**

**అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంబత్తుల చంటి పిలుపు**

- కాకినాడ సూర్య కళామందిరంలో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు కీలక సమావేశం
- రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల నుంచి ఎస్సీ విభాగ నాయకుల హాజరు
- కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఎస్సీ వ్యతిరేక విధానాలపై చర్చ
- ఎస్సీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం పోరాట కార్యాచరణ రూపకల్పన
- జగన్ పాలనలో ఎస్సీలకు పెద్దపీట వైయస్ఆర్‌సీపీ నేతల స్పష్టం



**అనపర్తి (మనసులో మాట) మార్చి 7:** ఈ నెల మార్చి 11న బుధవారం కాకినాడలోని సూర్య కళామందిరంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు, అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంబత్తుల చంటి తెలిపారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టీజెఆర్ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు, రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా ఎస్సీ విభాగ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు తదితరులు కలిపి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి ఎస్సీ విభాగ అధ్యక్షులు, నాయకులు పాల్గొననున్నట్లు సొంబత్తుల చంటి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు అన్ని జిల్లాల నుంచి ఎస్సీ విభాగ నాయకులు భారీ సంఖ్యలో ఈ సమావేశానికి హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రతినిధుల కోసం అవసరమైన ఏర్పాట్లను పార్టీ వర్గాలు ఇప్పటికే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఎస్సీ వర్గాల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి సంబంధించి పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నారని తెలిపారు. గ్రామ స్థాయి వరకు ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ చేపడతాం అని సొంబత్తుల చంటి తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఎస్సీ వర్గాల అభ్యున్నతికి విరుద్ధంగా ఉన్నాయని సొంబత్తుల చంటి తీవ్రంగా విమర్శించారు.

ఎస్సీలకు సంబంధించిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం జరుగుతోందని, ఎస్సీ వర్గాల హక్కులు పలు విధాలుగా దెబ్బతింటున్నాయని అన్నారు.

వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ వర్గాలకు పెద్దపీట వేసి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ దిశగా విరుద్ధమైన విధానాలను అనుసరిస్తోంది అని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాటి నుంచి ఎస్సీ లపై దాడులు పెరిగిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ముందుంటుందని, కాకినాడలో జరగనున్న ఈ రాష్ట్ర స్థాయి సమావేశం ఎస్సీ వర్గాల ఐక్యతకు, భవిష్యత్ పోరాటాలకు బలమైన దిశానిర్దేశం చేయనుందని సొంబత్తుల చంటి స్పష్టం చేశారు. అన్ని జిల్లాల నుంచి ఎస్సీ విభాగ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# జనసేన సభ్యత్వ నమోదు

**కపిలేశ్వరపురం(మనసులో మాట) మార్చ్ 7..** కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో ఇంటింటికి జనసేన సభ్యత్వం నమోదు ప్రక్రియ జరుగుతుందని జనసేన పార్టీ నాయకులు పిల్లా బసవరాజు దానేటి శరత్ అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు ఫిబ్రవరి 26 తారీకు నుంచి ప్రారంభమైందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరికి సభ్యత్వ నమోదు గురించి వారికి తెలియజేసి పార్టీ సభ్యులుగా చేర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువమంది మహిళలు సభ్యత్వం చేయించుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని మీడియా సమావేశంలో పిల్ల బసవరాజు అన్నారు ఇప్పటివరకు అంగర గ్రామంలో 600 సభ్యత్వాలు నమోదయాయని 1200 సభ్యత్వాలు చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది ఈ యొక్క సభ్యత్వ నమోదు మార్చి పదో తేదీ వరకు మాత్రమే ఉందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పిల్లా బసవరాజు దానేటి శరత్ అభిశెట్టి దుర్గబాబు మేడిద రాంబాబు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాడు**

**వై. సి. పి. ఇంచార్జి ముద్రగడ**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 7..** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయం లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా అధ్యక్షత వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు కూడా పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గాల ఇంచార్జిలు పాల్గొని మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దాడిశెట్టి రాజా మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దిశ యాప్ ద్వారా మహిళలకు అత్యున్నత రక్షణ కల్పించామని, మహిళా భద్రతకు పెద్దపీట వేశామని ఆయన గుర్తు చేశారు.మహిళల గౌరవం, రక్షణ కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు.

# యానాంలో రూ.1.39కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గొల్లపల్లి భూమి పూజ

- ఐదేళ్లలో ఎన్నో అడ్డంకులు సృష్టించినా... అభివృద్ధి పనులు చేయగలిగా...
- 5 ఏళ్లలో రూ. 33 కోట్ల అభివృద్ధి నిధుల సాధన
- యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ వెల్లడి

**యానాం (మనసులో మాట) మార్చి 07:** కేంద్రపాలిత ప్రాంతమైన యానాం



నియోజకవర్గంలో రూ.1.39 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ శనివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస అశోక్ మాట్లాడుతూ ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా శాసనసభ్యుడు హోదాలో ఎమ్మెల్యే లాడ్ , ఎమ్మెల్సీ లాడ్, సిఎస్ఆర్ వంటి విభాగాలు ద్వారా కోట్లాది రూపాయలు సాధించి ఆ నిధులతో పలు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్ లు, భవనాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేశానని తెలిపారు. తాను మంత్రి వంటి ఉన్నత స్థానంలో లేనప్పటికీ కేవలం ఒక శాసనసభ్యుడిగా అయిదు సంవత్సరాల్లో నియోజవర్గానికి అన్ని నిధులు కలిపి సుమారు రూ. 33 కోట్ల రూపాయలు సాధించగలిగానని అన్నారు. ఆకర్షిత పనుల వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలం ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైన్లు, విద్యుత్, తాగునీరు, వ్యవసాయ రంగానికి సాగునీరు వసతి , విద్య తదితరంగాలకు ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు. పుదుచ్చేరి లో మిగిలిన నియోజకవర్గాల తో పోలిస్తే తాను ఎక్కువగానే నిధులు సాధించగలిగానని భావిస్తున్నట్లు తెలిపారు. శనివారం నియోజకవర్గ పరిధిలో ఈ సందర్భంగా కురసాంపేటలో రూ.3 లక్షల54 వేలతో చేపట్టే రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి, రూ. 7 లక్షల 33 వేల తో చేపట్టే రహదారి నిర్మాణంకు, రూ.6 లక్షల 99 వేలతో గోపాల్ నగర్ సమీపంలో సంతోష్ నగర్ లో అసంపూర్తిగా మిగిలిన రోడ్డు నిర్మాణంకు, రూ. 13 లక్షల 25 వేలతో బ్రహ్మానందనగర్ లో మొదటి వీధి రోడ్డు నిర్మాణం కు రూ. 9 లక్షల 10 వేలతో యర్రగార్డెన్ లో స్విమ్మింగ్ పూల్ గేట్ సమీపంలో రోడ్డు కు , రూ.9లక్షల 14 వేల తో ఫెర్రీ లో దివ్యంగుల స్కూల్ రోడ్డు కు, రూ.7లక్షల 76 వేల తో కనకాల పేటలో రహదారి నిర్మాణం, రూ. 15 లక్షల 43 వేల తో సాయిబాబా ఆలయం సమీపంలో రహదారులు డ్రైన్లు నిర్మాణంకు, రూ .6 లక్షల 68 వేల తోకనకాల పేట వాటర్ ట్యాంక్ రహదారిలో రోడ్లు డ్రైన్లు నిర్మాణం కు, కనకాల పేటలో యర్రం శెట్టి చక్రం ఇంటి సమీపం నుంచి సిమెంట్ రోడ్డు నిర్మాణంకు, పోలేరమ్మ నగర్లో రూ.7 లక్షల 96వే లతో చేపట్టే సిసి రోడ్లు డ్రైన్ల నిర్మాణం కు, గిరి కాలనీలో రూ . 30 లక్షలతో చేపట్టే రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి, కనకాల పేటలో కళ్యాణ మండపం వద్ద రూ.20 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యూడి ఇంజనీర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కోటనందూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక అవగాహన



**కోటనందూరు ( మనసులో మాట) మార్చి 7..** కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఛూా ఆదేశాల మేరకు, పెద్దాపురం ఇన్చార్జ్ డిఎస్పీ సత్యనారాయణ మరియు తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవ రావు పర్యవేక్షణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు కోటనందూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక అవగాహన నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సందర్భంగా కోటనందూరు గ్రామంలో మహిళా పోలీసులు మరియు స్థానిక హై స్కూల్ విద్యార్థినులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా మహిళల భద్రత, మహిళా సాధికారత, మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ మరియు మహిళల హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని, తమపై జరిగే అన్యాయాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీస్ అధికారులు సూచించారు. సమాజంలో మహిళల గౌరవం మరియు భద్రత కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కూడా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటనందూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీసులు, స్థానిక ప్రజలు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారం ఉంటే మాదక ద్రవ్యాలను అరికట్టవచ్చు

## - జిల్లా పోలీస్ అధికారులు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 7..** మాదక ద్రవ్యాలను నిర్మూలించేందుకు ఆపరేషన్ వజ్ర ప్రహార్ అనే కార్యక్రమాని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల అనుసారం ఏ ఎస్ పి దేవరాజ్ పాటేల్ పర్యవేక్షణలో కాకినాడ జిల్లా,సిటీ పోలీసులు ఆధ్వర్యంలో కాటన్ సెర్చ్ కార్యక్రమాన్ని ఏటి మొగ ప్రాంతంలో నిర్వహించినట్లు పోర్ట్ సిఐ జి. వెంకటేశ్వర రావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటి మొగ ప్రాంతంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు ముఖ్యంగా మాదకద్రవ్యాలు వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలను అద్దె ఇల్లు, విద్యార్థులు హాస్టల్స్, కాళీ భవనాలు అనుమానాస్పద ప్రదేశాలను ప్రజలను వాహన వివరాలను అనుమాన సదపద వ్యక్తులపై పరిశీలన లో భాగంగా 150 ఇళ్లను 360 మంది వ్యక్తులను 120 వాహనాలను తనిఖీ నిర్వహించగా సరైన పత్రాలు లేని 80 వాహనాలను గుర్తించి 20 వాహనాలను సీజ్ చేశారు ఆ ప్రాంతంలో రౌడీషీటర్లు స్పాట్లో పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం పోలీస్ అధికారులు సిబ్బంది మరియు ప్రజలతో కలిసి ఆపరేషన్ వజ్ర ప్రహార నిర్వహించి మాదిగ ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సమాజంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు ప్రజల సహకారం తోనే డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రథమ లక్షణం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పాఠ్యాంశంగా అవయవ దానం - డాక్టర్ సానా ప్రవీణ్



**కాకినాడ (మనసులో మాట) మార్చి 7..** ఒకరి అవయవ దానం ద్వారా 8 మంది ప్రాణాలను నిలబెట్టడానికి ఎంతో అవకాశం ఉంటుందని ట్రస్ట్ హాస్పిటల్ ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ సాన అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన రోటరీ సమావేశ మందిరంలో జరిగింది. తొలుత రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి వాటర్ శానిటేషన్ మరియు హైజనిక్ (వాష్) మాసోత్సవాలను లాంచనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ట్రాన్స్ ప్లాంటేషన్ లో ప్రపంచంలోనే మూడవ స్థానంలో భారతదేశం ఉందని ఆయన చెప్పారు. అవయవదానంపై సరియైన అవగాహన లేకపోవడం వల్ల చనిపోయిన వారిని మట్టిలో కలపడానికైనా కుటుంబ సభ్యులు ఇష్టపడుతున్నారే గాని అవయవ దానానికి ముందుకు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్గానిక్ డొనేషన్ మరియు బ్రెయిన్ డెత్ అంశాలపై పాఠశాల మరియు కళాశాల స్థాయిలో పాఠ్యాంశాలుగా తీసుకురావడం వల్ల నేటి తరానికి వీటి విలువ పై అవగాహన కలగడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని ,ప్రభుత్వాలు పరిశీలించాల్సింది గా ఆయన విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల మరణిస్తున్న వారి సంఖ్య అధికంగా ఉండటమే కాక ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉన్నామని, వీరి నుండి ఆర్గానిక్ డొనేషన్ మాత్రం 70వ స్థానంలో ఉండడం దురదృష్టకరమని ఆయన చెప్పారు .

అవయవ దానం చేసిన వారిని స్టేట్ హీరోస్ గా ప్రభుత్వం గుర్తించడమే కాక వారి క్రిమేషన్ సమయంలో జిల్లా యంత్రాంగం నుండి ఉన్నత స్థాయి అధికారులను పాల్గొనే విధంగా ఆదేశాలు ఉన్నాయని డాక్టర్ సానా ప్రవీణ్ చెప్పారు. అవయవ దానం చేసిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి కూడా వున్న అవకాశాలను ప్రభుత్వం చర్చల స్థాయిలో ఉండడం త్వరలో అది అమలు జరిగితే సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్న అభిప్రాయాన్ని డాక్టర్ సానా ప్రవీణ్ వ్యక్తం చేశారు. అవయవాదానం చేసిన వారి కుటుంబానికి ఆర్థిక పరిహారాన్ని కూడా అందించే ఆలోచనలో ప్రభుత్వం ఇటీవల ఆరోగ్య సమీక్ష సమావేశంలో ప్రస్తావనకు రావడం శుభ పరిణామం అని డాక్టర్ ప్రవీణ్ ప్రస్తావించారు. మనం తీసుకునే డ్రైవింగ్ లైసెన్స్ లో కూడా అవయవ దానానికి తాను సుముఖంగా ఉన్నట్లు ధృవీకరణ కూడా ఇస్తున్న విషయం ఆయన ప్రస్తావిస్తూ ప్రధానంగా హెల్మెట్లు ధరించకపోవడం వల్లే ఎక్కువగా బ్రెయిన్ డెత్ లు అవుతున్నాయి డాక్టర్ ప్రవీణ్ వివరించారు. కుటుంబ సభ్యులు అంగీకారం జీవన్ దాన లో నమోదు చేసుకోవడం ద్వారా అవసరమైన ఉన్నవారికి ప్రాధాన్యత క్రమంలో అందజేయపడుతుందన్నారు. కుటుంబ సభ్యుల అంగీకారం లేకుండా అవయవ దానాన్ని వైద్యులు చేపట్టరని డాక్టర్ ప్రవీణ్ స్పష్టం చేశారు .బ్రెయిన్ డెత్ కి నార్మల్ డెత్ కి ఉన్న వ్యత్యాసాన్ని విపులంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. విదేశాలలో స్కిన్ డొనేషన్ కు అధిక ప్రాధాన్యత ఉండడాన్ని ఆయన విశ్లేషించారు. క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ అవయవ దానం విషయంపై ప్రభుత్వం కూడా ప్రత్యక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని ,దానివల్ల సామాన్యులు కూడా మేలు జరిగే అవకాశం ఉందని అన్నారు. అవయవదానంపై ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో మూడు ప్రాంతాల కేంద్రంగా హాస్పిటల్స్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సామాన్యులు కూడా అవయవ దానం ద్వారా లబ్ధి పొందుతారని చెప్పారు. కోవిటి తర్వాత లంగ్స్ సమస్యలు అధికమై మృత్యువాత పడుతున్నారని అటువంటి వారి నుండి అవయవాలను సేకరించడానికి అంగీకారం అవసరం అని అన్నారు. ఆర్థిక వ్యయం అధికంగా ఉండడం వల్ల సామాన్యులకు లభించలేకపోతుందని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్య మరియు వైద్యుల సూచనలను తీసుకెళ్లడం జరిగిందని డాక్టర్ గోపీనాథ్ గుర్తు చేశారు. అవయవ దానం పై సమగ్రంగా విశ్లేషణాత్మకంగా సుదీర్ఘంగా ప్రసంగించిన డాక్టర్ సానా ప్రవీణ్ ను రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి చేతుల మీదుగా ఘనంగా సత్కరించి జ్ఞాపకం చేశారు. కార్యక్రమంలో కోశాధికారి ఉదయ్ చక్రవర్తి, డాక్టర్ సతీష్, చోడిశెట్టి పద్ద రాజు, లంక సాయిబాబు, మాజేటి పవన్, ఠాగూర్, చందు, పరశురాం, బుజ్జి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మహిళపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను ఖండిద్దాం

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తిని కొనసాగిద్దాం - ఎస్ ఎఫ్ ఐ, ఐద్వా పిలుపు



**కాకినాడ (మనసులో మాట ) మార్చి 7..** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడ ఇంద్ర పాలెం లాకుల వద్ద ఉన్న ఐడియల్ డిగ్రీ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ- ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు విద్యార్థులు-నేటి పరిస్థితి అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ఎస్ఎఫ్ఐ 5వ జిల్లా అధ్యక్షులు భూలక్ష్మి, లోవరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్, గీతాంజలి సంయుక్తంగా మాట్లాడుతూ మహిళలు అనేక పోరాటాల ఫలితంగా నేడు మహిళా దినోత్సవ నిర్వహించుకుంటున్నామని, ఇది నేటి మహిళలకు ఎంతో ఆనందదాయకమని అన్నారు. మహిళలు ఒకప్పుడు ఇంటికి పరిమితం అయితే నేడు అనేక రంగాల్లో ముందుండి పురుషులతో పాటు సమానంగా ఎదుగుతున్నారని అన్నారు. ఐద్వ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్. రమణి మాట్లాడుతూ అనేక పోరాటాలు ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సాధించుకున్నామని, కానీ నేటికీ మహిళలకు సమాన అవకాశాలు ప్రభుత్వాలు అందించడం లేదని అన్నారు. మహిళ రక్షణ కోసం ఉన్నటువంటి చట్టాలు పూర్తిస్థాయిలో అమలవడం లేదని వాటిని ప్రతిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అన్నారు. మహిళలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లోనూ సమాన అవకాశాలు కల్పించమే కాకుండా, వివక్షతను తొలగించాలని అన్నారు. మహిళలపై జరిగే ఘటనలకు ప్రధానంగా మద్యం, గంజాయి ప్రధానంగా ఉన్నాయని వాటిని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుకునే సమయం నుంచి కుటుంబంలో ఆడపిల్ల మగ పిల్లోడు అని తారతమ్యంతో ఆడపిల్లలను ప్రభుత్వ పాఠశాలకు, మగ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు చదివించాలని తల్లిదండ్రుల వ్యత్యాసాన్ని తీసుకురావడంతో వివక్షత మొదలవుతుందని చిన్నప్పటినుంచి విద్యార్థినుల పట్ల వివక్షత విడనాడాలని డిమాండ్ చేశారు. నేడు చదువుల్లో ఉద్యోగంలో మగవాళ్ళతో పాటు సమానంగా పోటీ పడుతున్నారని వాళ్ళకి వెన్నంటే ఉండి ప్రోత్సాహం కుటుంబ సభ్యులు అందించాలని కోరారు. అమ్మాయిలకు రక్షణగా అనేక చట్టాలు వచ్చినప్పటికీ వాటిని దుర్వినియోగం చేసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని, నిజమైన కార్కు శిక్షలు పడడం లేదని విమర్శించారు. కావున మహిళలకు రక్షణ కల్పించాలని, విద్యార్థిని విద్యార్థులు సోదర భావంతో కలిగి ఉండాలని, సమాజంలో విద్యార్థినులకు అన్నగా తమ్ముడు గా అన్ని విధాల సహాయకారిగా ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సోషల్ మీడియాలో వాళ్ళ విద్యార్థులు, పిల్లలు నష్టపోతున్నారని సోషల్ మీడియా వేదికలని నిషేధించాలంటున్నారు గానీ, మహిళలు చిన్నారిపై జరిగే దాడులకు ప్రధాన కారణం అయినటువంటి మద్యం, గంజాయి,మత్తు పదార్థాలను ఎందుకు పూర్తిస్థాయిలో నిషేధించడం లేదని విమర్శించారు. తక్షణమే రాష్ట్రంలో మత్తు పదార్థాలను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి పి.సత్యం వందనం సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మోహన్, సత్య శ్రీ, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకురాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రశిక్షణ మహా అభియాన్' కార్యక్రమం విజయవంతం

**కాజులూరు, (మనసులో మాట) మార్చి 7..** కేంద్ర, రాష్ట్ర, పార్టీ ఆదేశాల మేరకు మరియు కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కాజులూరు పెద్ద ఆంజనేయస్వామి ఆలయం సమీపంలోని కళ్యాణ మండపంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని 24 గంటల పాటు నిరవధికంగా 7 కాలాంశాలుగా నిర్వహించారు.

మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలు, గ్రామ స్థాయి కార్యకర్తల బాధ్యతలపై వివరించారు. బూత్ స్థాయి కార్యకర్తలు పార్టీ బలోపేతానికి ముఖ్య శక్తిగా పనిచేయాలని సూచించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా తమనంపూడి రామకృష్ణారెడ్డి, కర్రి చిట్టిబాబు, విత్తనాల కరిమెల స్వామి, సలాది శేఖర్, సలాది వీరబాబు పాల్గొని వివిధ అంశాలపై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. సుమారు 200 మంది పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, మండల ప్రశిక్షణ కన్వీనర్ నిమ్మన రాజేష్, కో-కన్వీనర్లు ముసిని ఏడుకొండలు, జక్కా శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, నియోజకవర్గ స్వచ్ఛభారత్ కన్వీనర్ మరియు సొసైటీ డైరెక్టర్ దేవు పట్టాభి, జగన్నాథగిరి ఎంపీటీసీ కొప్పన లక్ష్మి, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు తలాటం అమ్మాజీ, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు పైడికొండల రామకృష్ణ, కె. శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి తలాటం వెంకటరమణ, పల్లిపాలెం సొసైటీ డైరెక్టర్ కోటి నాగేశ్వరరావు, రొక్కాల సత్తిబాబు, చందాల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో విస్తృతంగా ప్రకృతి వ్యవసాయం

## - జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి



**పల్నాడు ,మార్చి 7 , (మనసులో మాట)..** పల్నాడు జిల్లాలో ప్రకృతి వ్యవసాయం విస్తృతంగా అమలు అవుతోందని జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి తెలిపారు. శనివారం బెల్లంకొండ మండలం నాగిరెడ్డిపాలెం గ్రామంలో ఆరోగ్య పోషణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ పంటలు, విలువ జోడింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 2016లో ఐదు మండలాల్లోని 50 గ్రామాల్లో 1,000 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం దశలవారీగా విస్తరిస్తూ ప్రస్తుతం జిల్లాలో 132 గ్రామాల్లో సుమారు 60 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం సాగుతోందని పేర్కొన్నారు.

202627 సంవత్సరాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సహజ వ్యవసాయ జాతీయ మిషన్ కింద జిల్లాలోని 190 క్లస్టర్లలో లక్ష ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేపట్టనున్నట్లు వివరించారు.

జిల్లాలో 21,500 మంది రైతుల పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 25 ప్రకృతి వనరుల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, రాబోయే ఆరు నెలల్లో మరో 100 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రకృతి వ్యవసాయం వల్ల భూమి భూసారం మెరుగుపడటంతో పాటు నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుందని, పంటల ఉత్పాదకత అధికమవుతుందని తెలిపారు. పంటలకు చీడపీడలను తట్టుకునే శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ అందజేసి, పండించిన ఉత్పత్తులకు మార్కెట్ ధరల కంటే సుమారు 15 శాతం అదనపు విలువ లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజర్ ప్రేమరాజు, జిల్లా సిబ్బంది నందకుమార్, సైదయ్య, మేరీ, అప్పలరాజు, సౌజన్య, పవన్ కుమార్, అంజలి, అనంతలక్ష్మి, వీరమ్మతో పాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# అన్నదాన ప్రసాద ట్రస్టుకు విరాళాలు వెల్లువ

**అయినవిల్లి,(మనసులో మాట)మార్చి 7..** ప్రసిద్ధి చెందిన అయినవిల్లి శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన ప్రసాద ట్రస్టుకు శనివారం భక్తులు విరాళాలు సమర్పించారు. హైదరాబాద్ వాస్తవ్యులు భూపతి రాజు అనంత ఈషన్ కుటుంబ సమేతంగా స్వామి వారి ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన ప్రసాద ట్రస్ట్ కు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. అలాగే ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన మేకల శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని అన్నదాన ప్రసాద ట్రస్ట్ కు రూ.10,116 విరాళాన్ని అందజేశారు. అలాగే అయినవిల్లి మండలం సిరిపల్లి గ్రామానికి చెందిన మట్టపర్తి లక్ష్మీ శ్రీ తేజ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన ట్రస్ట్ కు రూ.25000 విరాళాన్ని ఆలయ అర్చకులకు అందజేశారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేదా శీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను చిత్రపటాన్ని అందజేశారు.

# ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమ్మేళనం

- తల్లిదండ్రులు కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి...
- కళాశాల ప్రిన్సిపాల్ డా.డి సునీత



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 7..** ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. సునీత మాట్లాడుతూ పి.ఎం ఉషా ఆర్థిక సహాయంతో 5 కోట్లతో జరిగే వివిద రకాల అభివృద్ధి కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించారు. అదే విదంగా వార్షిక ప్రణాళికలు తెలియజేశారు . విద్యార్ధునులకు కనీసం 21 సంవత్సరాలు రాకుండా వివాహాలు చేయవద్దని, లింగ బేధం లేకుండా అందరినీ సమానంగా చూడాలని, క్రమం తప్పకుండ కళాశాలకు హాజరయ్యేటట్టు చూడాలని తల్లిదండ్రులను కోరారు. తరువాత తల్లిదండ్రులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి బహుమతులు అందసేశారు. ఈ కార్యక్రమమంలో తల్లిదండ్రులు వారి అభిప్రాయాలు తెలిపారు. కళాశాలలో ఉండే పురుష సిబ్బంది కళాశాల మహిళా సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చిరు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు వి రామరావు , కె సురేశ్ , డా. మదీనా, డా. శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, వీరభద్ర రావు, డా. బంగారాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ మరియు అధ్యాపకేత సిబ్బంది ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , పెద్ద సంఖ్యలో విద్యార్దిని విద్యార్దులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలి

## - జార్జిపేట సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 07:** విద్యార్థినీ, విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసి శాస్త్ర, సాంకేతిక రంగాలలో రాణించాలని ఆర్సీఎం చర్చి ఫాదర్ యుగల్ కుమార్ కోరారు. శనివారం తాళ్లరేవు మండల పరిధిలోని జార్జిపేట పంచాయతీలోని సెయింట్ జోసెఫ్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ కు ఫాదర్ యుగల్ కుమార్ తో పాటు తాళ్లరేవు ఆర్సీఎం చర్చి ఫాదర్ బాలజోజి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి నైపుణ్యాలను వారు చేసిన ప్రాజెక్టుల ద్వారా ప్రదర్శించారు. విద్యార్థుల ప్రాజెక్టులను అతిథులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే సైన్స్లో ఉన్నత ఆవిష్కరణలు చేయడం ద్వారా ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్యామల, ప్రిన్సిపాల్ విజయ భారతి, సైన్స్ టీచర్ జూలీ నిషా, హాన్ ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# షర్మిల పర్యటన విజయవంతం చెయ్యాలి



**తణుకు మనసులో మాట ఫిబ్రవరి 7.** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై. ఎస్ షర్మిల రెడ్డి ఈనెల 9 సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా వస్తున్నారని తణుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దిర్శిపో రామకృష్ణ తెలిపారు. ఆయన పార్టీ కార్యక్రమం లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉపాది హామీ పరిరక్షణ యాత్ర లో భాగంగా కాళ్ళ మండలం లో రచ్చ బండ కార్యక్రమం లో షర్మిల పాల్గొంటారు. అనంతరం భీమవరం లో బహిరంగ సభ కావున తణుకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొవాలన్నారు. సోమవారం ఉదయం 7 గంటలకు తణుకు నరేంద్ర సెంటర్ నుండి కార్లు బయలుదేరతాయన్నారు. ఈ కార్యక్రమం లో చుక్కాకుల వరలక్ష్మి, పెనుమొత్స రామకృష్ణం రాజు, రుద్ర అన్నవరం, ఆకుల సాయి, అన్నెపు శ్రీను, దిర్శిపో శాంతారావు లు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## ఎన్టీఆర్ వైద్య సేవ కింద పేదవారికి మెరుగైన చికిత్సలను అందించాలి

### రోగి వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయి

### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, (మనసులో మాట) మార్చి 7 :** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం లో శనివారం ఎన్టీఆర్ వైద్య సేవ ఫిర్యాదులపై డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న వైద్య సేవలు, రోగుల నుండి వచ్చిన ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలపై రోగుల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించడం జరిగిందని, ప్రస్తుతం రోగుల నుండి కొత్తగా ఎటువంటి ఫిర్యాదులు నమోదు కాలేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ కి సంబంధించి ప్రైవేటు ఆసుపత్రులు.. రోగులకు క్యాష్ లెస్ వైద్య సేవలు అందించాలన్నారు. రోగులకు వైద్య సేవలు అందించడంలో జాప్యము చేయరాదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రులలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జి.గీతా బాయి, డి సి హెచ్ ఎస్ పి.సూర్యనారాయణ, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కీర్తి కిరణ్, ఆర్కే గాయత్రి, వర్మ, ఆపిల్ హాస్పిటల్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం, దేశం ఆరోగ్యవంతంగా ఉంటుంది

### కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ




**కాళ్ళ, (మనసులో మాట) మార్చి 7 :** సర్వికల్ క్యాన్సర్ నివారణ కోసం మహిళలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, 9 నుండి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలికకు హెచ్‌పివి (హ్యూం) వ్యాక్సిన్ వేయించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు.

కాళ్ళ మండలం పెదఅమిరం వెస్ట్ బెర్రీ ఉన్నత పాఠశాలలో శనివారం లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 316 జి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వికల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. భీమవరం నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ఫిబ్రవరి 28న రాజస్థాన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సర్వికల్ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం, దేశం ఆరోగ్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు. 9 నుండి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలికకు ఈ వ్యాక్సిన్ వేయించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. ఈ వ్యాక్సిన్ ద్వారా సర్వికల్ క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. సుమారు రూ.32 వేల విలువైన ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించేందుకు ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్‌ను మంత్రి అభినందించారు. 914 సంవత్సరాల బాలికలకు రెండు డోసులు, 1445 సంవత్సరాల మహిళలకు మూడు డోసులు ఇవ్వడం ద్వారా సర్వికల్ క్యాన్సర్‌ను నివారించవచ్చని వివరించారు. లయన్స్ క్లబ్ చేపట్టే ప్రతి సామాజిక కార్యక్రమానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు. అనంతరం స్థానిక అక్షర ఆసుపత్రిలో వ్యాక్సిన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి, ఉండి నియోజకవర్గం శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ సర్వికల్ క్యాన్సర్ నివారణ కోసం 9 సంవత్సరాలు నిండిన ప్రతి బాలికకు ఈ వ్యాక్సిన్ అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. లయన్స్ క్లబ్ ద్వారా ఈ వ్యాక్సిన్ అందించడం అభినందనీయమన్నారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బాలికలు, మహిళలు సర్వికల్ క్యాన్సర్ బారిన పడుతున్న నేపథ్యంలో హెచ్‌పివి వ్యాక్సిన్ ద్వారా ఈ వ్యాధి నుండి రక్షణ పొందవచ్చన్నారు. ఈ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు. మహిళలు తమ పరిసర ప్రాంతాల్లో కూడా ఈ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలని కోరారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన లయన్స్ క్లబ్‌ను కలెక్టర్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.వి.వి.ఎస్.పాపారావు నాయుడు, లయన్స్ ప్రతినిధులు సి.హెచ్. కృష్ణంరాజు, ఎం.శ్రీనివాస్, డి.సుబ్బారావు, ఆర్వీఎస్ సూర్యనారాయణ రాజు, కె.వేణుబాబు, ఎ.సుధాకర్ రెడ్డి, పి.సుభాష్ బాబు, వి.విజయ్ కుమార్ రాజు, ఎం.శ్రీరామ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ మహిళా సమాఖ్య ( ఎన్ఎఫ్ఐడబ్ల్యు) ఆధ్వర్యంలో తణుకులో

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### - మహిళల పోరాట ఫలితమే మార్చి 8 అంతార్జాతీయ మహిళా దినోత్సవం

### - సామాజిక ఉద్యమనేత సంకు మనోరమ




**తణుకు మనసులో మాట మార్చి 7..** అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) ఆవిర్భావం వెనుక శ్రామిక మహిళలు,సోషలిస్టు మహిళల పోరాటం వారి కృషి వెలకట్టలేనిదని సామాజిక ఉద్యమ నేత సంకు మనోరమ అన్నారు.శనివారం తణుకు వంక సత్యనారాయణ సురాజ్య భవన్ లో ఏపీ మహిళా సమాఖ్య( ఎన్ఎఫ్ఐడబ్ల్యు) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.తొలుత మహిళా సమాఖ్య పతాకాన్ని మనోరమ ఆవిష్కరించారు.

అనంతరం ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి అధ్యక్షతన జరిగిన సభలో మనోరమ,పుష్పకుమారి, ప్రముఖ మహిళా వైద్యురాలు డాక్టర్ వంక వసుంధర, చేనేత కార్పొరేషన్ మాజీ చైర్మన్ వావిలాల సరళాదేవి,సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు,పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు మాట్లాడుతూ మహిళా దినోత్సవం కేవలం వేడుక కాదని శ్రమశక్తిలో మహిళల సమానత్వం కోసం జరిగిన ఒక గొప్ప రాజకీయ ఉద్యమం అన్నారు.మహిళా కార్మికులకు మెరుగైన వేతనాలు, సమానపనికి సమాన వేతనం,పని గంటల తగ్గింపు, ఓటు హక్కు,ప్రసూతి సెలవులు, లింగ వివక్షతకు వ్యతిరేకంగా సమానత్వం సాధన కోరుతూ శతాబ్దానికి పైగా శ్రామిక, సోషలిస్టు మహిళలు చేసిన పోరాటాల ఫలితంగా మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆవిర్భావం జరిగిందన్నారు. జర్మనీ కు చెందిన సోషలిస్టు ఉద్యమ నేత క్లారా జట్కిన్, రోసా లక్సెంబర్గ్ లాంటి కమ్యూనిస్ట్ మహిళలు అనేక అంతర్జాతీయ వేదికలపై మహిళలు అణచివేత,వివక్షత, శ్రమదోపిడీ, అధిక పనిగంటలపై తమ గళాలు విప్పి ఉద్యమించారన్నారు. వీరి పోరాటాలు ఫలితంగా ఐక్యరాజ్యసమితి 1975లో మర్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించిందనన్నారు. మహిళా దినోత్సవానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ఘనత జర్మన్ సోషలిస్టు నాయకురాలు క్లారా జెట్కిన్ కు దక్కుతుందన్నారు.దేశంలో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సీపీఐ ఎంపీలు గీతా ముఖర్జీ, రేణుచక్రవర్తి లాంటి మహిళా నేతల సుదీర్ఘ పోరాటాల ఫలితమేన్నారు. తొలుత మహిళా బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి రాజ్యసభలో ఆమోదింప చేసిన ఘనత గీతాముఖర్జీ దే నన్నారు.మహిళలపై ఇంకా కొనసాగుతున్న దాడులు, అత్యాచారాలు,వివక్షతలకు వ్యతిరేకంగా సమానత్వ సాధన దిశగా మహిళలు సంఘటితంగా ఉద్యమించాలన్నారు.

మహిళా సమాఖ్య నాయకులు సావారపు దేవీ,పిండి సత్యవతి, పట్టపు కృష్ణవేణి, దుర్గ, లక్ష్మి,మీసాల జయలక్ష్మి,కవల మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ జి జి హెచ్ లో

## పెట్రేగిపోతున్న సిఐటియు ఆగడాలను అరికట్టండి

### - మహిళా సెక్యూరిటీ గాడ్స్ పై దాడి చేసిన రౌడీలను అరెస్టు చేయండి

### - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్




**కాకినాడ (మనసులో మాట) మార్చి 7** ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గాడ్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం అధ్యక్షులు కె.వి రామయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగిన సెక్యూరిటీ గార్డ్స్ దాడి పై శనివారం ఉదయం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మెయిన్ గేటు వద్ద నిరసన ఆందోళన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా సెక్యూరిటీ గార్డ్స్ పై దాడి చేసిన సిఐటియు దుర్గా అల్లరి మూకల రౌడీలను తక్షణమే అరెస్టు చేయాలని, షేర్ దుర్గ ఉద్యోగం నుండి తొలగించాలని, మహిళలపై సిఐటియు దాడి చేయించడం సిగ్గు సిగ్గు అని నినాదాలు చేయడం జరిగింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సెక్యూరిటీ గార్డ్స్ పొట్టి రామలక్ష్మి, కాటూరి రాజులను పరామర్శించారు. సమస్యను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డ్స్ పై విచక్షణ రహితంగా దాడులు చేయడం, సెక్యూరిటీ గార్డ్స్ పై పిడుగులు గుద్దడం స్పృహ కోల్పోయేంత గా కొట్టడం అనేది చాలా బాధాకరంగా ఉందని, మహిళలైనా చూడకుండా వారిపై దాడి చేయించడం సిఐటియుకు సిగ్గు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఒక కుటుంబంలో కలిసిమెలిసి విధులు నిర్వహిస్తున్నారని, అటువంటి వారి మధ్య చిచ్చులు పెట్టేందుకు అసమర్థ వర్గాన్ని ప్రోత్సహించి గ్రూపులు కట్టి కార్మికులను రెచ్చగొట్టే విధంగా సిఐటియు సీనియర్ నాయకులు తర్ఫీధిస్తున్నారని, మహిళలపై దాడులు చేస్తున్న సిఐటియు వంకర బుద్ధి మారలేదని ఆయన అన్నారు. మహిళలపై దాడులు జరిగిన సిఐటియు సీనియర్ నాయకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని,వారిచ్చిన ఆదేశాలే జిజిహెచ్ లో వారి కార్యకర్తలు అమలు జరుపుతున్నారని ఆయన అన్నారు. కార్మికుల సమస్యలపై కాంట్రాక్టర్ తో పొట్లాడాలి, ఆసుపత్రి సూపరెండెంట్ సమస్యలను వివరించాలి కానీ యూనియన్ల పై విభేదాలు సృష్టించడం అనేది సిఐటియు ఎజెండా ఉందని,ఒకపక్క ప్రజా సంఘాల ఉద్యమాలు చేస్తూనే మరోపక్క ఇతర ట్రేడ్ యూనియన్ సంఘాలపై దాడులు చేయించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆయన అన్నారు . సెక్యూరిటీ గార్డ్స్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తక్షణమే అరెస్టు చేయాలని లేకుంటే దీనిపై ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆయన అన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ పై సిఐటియు దాడి వాస్తవం లేదని పత్రిక ప్రకటించడం సిగ్గుగా ఉందని, ఇదే వారి సంఘాలపై దాడి చేస్తే ప్రభుత్వ కార్యాలయాల పై దండయాత్ర చేస్తారని ఇప్పటికైనా సీఐటీయూ కుంటి ప్రకటన లు పక్కన పెట్టి వాస్తవాలు తెలుసుకోవాలని, కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ ఆఫీసు వద్ద మహిళ సెక్యూరిటీ దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని కాంట్రాక్ట్ వారికి తెలియజేసి నిరసన తెలియజేయడం జరిగింది ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. అనిల్ కుమార్,మధు,జాన్ బాబు, వెంకటేష్, లోవ, మీరాభి, రమణమ్మ, రమణి, నాగూర్ బి తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలో 'మెగా కార్డన్ డే'

### – ఆపరేషన్ 'వజ్రప్రహార్' లో విస్తృత తనిఖీలు





**గోకవరం (మనసులో మాట), మార్చి 7 :** మండల కేంద్రం గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలో "మెగా కార్డన్ డే"ఆపరేషన్ "వజ్రప్రహార్" లో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. డి.ఎస్.పి హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశముల మేరకు ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ ఐపీఎస్, ఐ జి పి పర్యవేక్షణలో తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిశోర్ ఆధ్వర్యములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా, నార్త్ జోన్ ఇన్చార్జ్ డీఎస్పీ రామకృష్ణ సమక్షంలో కోరుకొండ సర్కిల్ లోని గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రైవర్స్ కాలనీ లో గోకవరం, కోరుకొండ స్టేషన్ సిబ్బంది, ఈగల్ టీం సంయుక్తంగా శనివారం తెల్లవారుజాము 4 గం!!ల నుండి ఉదయం 7 గం!!ల వరకు విస్తృతంగా మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టినట్లు గోకవరం ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాటలాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. గోకవరం ఎస్సై తో పాటు, కోరుకొండ ఎస్సై అంకరావు, ఈగల్ టీం ఎస్సై నారాయణ స్వామిలు మూడు బృందాలుగా డ్రైవర్స్ కాలనీ లోని హాట్‌స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు, ఖాళీ భవనాలు, ఇతర అనుమానాస్పద ప్రదేశాలతో పాటు పాత గంజాయి, నార్కోటిక్ కేసులలో ఉన్నటువంటి ముద్దాయిలను సోదా చేసినట్లు తెలిపారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 27 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారన్నారు, తనిఖీలో భాగంగా మొత్తం 163 మంది వ్యక్తులను, 78 వాహనాలను తనిఖీ చేసి, సరైన పత్రాలు లేని 15 వాహనాలను గుర్తించినట్లు, వాటి రికార్డు లు పరిశీలించనున్నట్లు తెలిపారు

**రౌడీ షీటర్లు సస్పెక్ట్ షీట్లు లకు కౌన్సెలింగ్**

రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్ లో పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారికీ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించామని, ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించి, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించామన్నారు.

**సమాచారం ఇస్తే వారి పేరు గోప్యంగా ఉంచుతాం**

ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టీం టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.

**ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ**

ఈ కార్యక్రమం చివరలో పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

**డ్రగ్స్ రహిత సమాజామే ప్రధాన లక్ష్యం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు



## ప్రజా సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ సిపిఐ పార్టీకి విరాళాలు ఇచ్చి సహకరించండి

### - ఏరియా కార్యదర్శి వెంకట్రావు

**ఉండి. (మనసులో మాట) మార్చ్.7..** ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్న సిపిఐ పార్టీకి విరివిగా విరాళాలు ఇచ్చి సహకరించాలని పార్టీ ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని మహాదేవపట్నం గ్రామంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిపిఐ నిధి సేకరణలో భాగంగా ఇంటింటికి తిరిగి విరాళాలు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు, ఉద్యమాలు, చేస్తుందన్నారు. పేదల పక్షాన పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీ అని గుర్తు చేశారు. వందేళ్లు చరిత్ర ఉన్న పార్టీకి గ్రామాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, పేదలు, బడుగు ,బలహీన వర్గాల ప్రజలు విరివిగా విరాళాలు ఇచ్చి ప్రజా పోరాటాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కరపత్రం ఇచ్చి గడపగడపకు ఇంటింటికి తిరిగి రూ 3,800 నిధి సేకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సనపాల శ్రీను, తమరాని శ్రీనివాస్, కోన గొల్లయ్య, కర్రీ సూరిబాబు, జుత్తుగా నాగమణి, వీరవల్లి ఏడుకొండలు, వీరవల్లి పౌలు, మల్లుల ప్రసాదు, సిహెచ్. సత్యనారాయణ, జుత్తిగమీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా


## మొక్కలు నాటిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులు



**ఉండి. (మనసులో మాట) మార్చ్.7 :** ఈరోజు ఉండి హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ నారాయణ ఈరోజు ఉండి హై స్కూల్లో మరియు ఎన్ ఆర్ పి అగ్రహారం ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ లక్ష్మీనారాయణ గారు విద్యార్థులు హాజరుయ్యారు ఈ సందర్భంగా ఉండి మండల ఎంఈఓ కే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంస్థల పైన పోరాటాలు కాకుండా విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంచడం కోసం అలాగే సమాజ పరిరక్షణ కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని విద్యార్థులందరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొని శాస్త్రీయ అవగాహన పెంచుకొని దేశ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించాలని ఆయన కోరారు.. ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కో కన్వీనర్ టీ రేష్మ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో విద్యార్థినిలు మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని పురుషులతో పాటు మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కాబట్టి ఈ ప్రభుత్వాలు ఉచిత హామీలకు కాదు ఉచిత విద్యను అందించే విధంగా విద్యార్థులందరూ రక్షణ కల్పించే విధంగా పనిచేయాలని విద్యాసంస్థల్లో కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల అసభ్యకర ప్రవర్తన చేస్తున్నారని వారిపైన శాఖపరమైన చట్టపరమైన చర్యలు తీసుకున్న శిక్షించాలని అలాగే దేశంలో రోజురోజుకీ దాడులు పెరుగుతున్నాయని వాటిని వెంటనే అరికట్టాలని ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన మహిళలకు రక్షణ లేకుండా పోతుందని దేశంలో ప్రతిరోజు ఏదో ఒక మూల విద్యార్థినులు మహిళలపైన దాడులు పెరుగుతున్నాయని ప్రభుత్వాలు దాడి తరిగిన తర్వాత స్పందించడం కాకుండా అటువంటి దాడులు జరగకుండా అరికట్టాలని కోరారు. అలాగే విద్యాసంస్థల్లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విద్యార్థులు అందరికీ శానిటరీ ఆప్షన్స్ అందించాలని ఇది విద్యార్థినిలకు హక్కు అని అన్నారు... ఎస్ఎఫ్ఐ సమాజంలో మహిళలకు అన్ని రకాల రంగంలో విద్యార్థులకు సమాన హక్కులు కల్పించాలని కోరుతూ అనేక పోరాటాలు నిర్వహిస్తుందని అలాగే విద్యార్థినులలో కొన్ని రకాల మూఢనమ్మకాలు వ్యతిరేకంగా శాస్త్రీయ అవగాహన పెంచుకొని ముందుకు సాగాలనే ప్రయత్నంలో సేవా కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులను నిరంతరం ముందుకు తీసుకెళ్లే విధంగా ఎస్ఎఫ్ఐ పనిచేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కే రోహిత్, యుటిఎఫ్ మండల నాయకులు భవాని ప్రసాద్ టీవీ రాంమోహనరావు, యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సంఘం జిల్లా డైరెక్టర్ సిహెచ్ వెంకటరత్నం, ప్రధానోపాధ్యాయులు ఎంపీపీఎస్ ఉండి అగ్రహారం రామలక్ష్మి గారు ఉండి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## దీపం2 పథకంలో నాలుగో విడత ఉచిత గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు జమ కాని లబ్ధిదారుల సాంకేతిక సమస్యలు

### - క్షేత్రస్థాయిలో పరిష్కరించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**ఉండి, (మనసులో మాట) మార్చి 7 :** పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామంలో శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి దీపం2 పథకంలో నాలుగో విడత ఉచిత గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు జమ కాని లబ్ధిదారుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగో విడత సబ్సిడీ డబ్బులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమకావడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గొల్లలకోడేరు గ్రామంలోని పోస్టాఫీసుకు స్వయంగా వెళ్లి ఒక లబ్ధిదారుడి ఆధార్ నంబర్‌ను పోస్టాఫీస్ ఖాతాకు మ్యాపింగ్ చేయించారు. జిల్లాలో నాలుగో విడత సబ్సిడీ పొందని 98 మంది లబ్ధిదారుల జాబితాను సంబంధిత గ్యాస్ ఏజెన్సీలు మరియు తహసీల్దార్లకు పంపినట్లు తెలిపారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే బ్యాంక్ అధికారులు వెళ్లి ఆధార్ మ్యాపింగ్ పూర్తి చేస్తారని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అనంతరం గొల్లలకోడేరు గ్రామంలోని రేషన్ షాపులు నెం.0537029, 0537035 లను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపుల్లో నిత్యవసర సరుకుల నిల్వలు మరియు ఆన్లైన్ నమోదుల్లో ఎలాంటి తేడాలు ఉండకూడదని, కార్డుదారులకు నాణ్యమైన సరుకులు అందించాలని డీలర్లకు సూచించారు. 65 సంవత్సరాల పైబడిన కార్డుదారులకు ఇంటి వద్దకే సరుకులు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్.సరోజ, ఏఎస్ఓ ఎన్.రవిశంకర్, సీఎస్డీటీ శేషయ్య, వీఆర్వో, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం

చిత్తూరు | కడప




# మర్యాదపూర్వకంగా...



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని నందికొట్కూరు గౌరవ శాసనసభ్యులు గిత్త జయసూర్య అసెంబ్లీ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి వివరించి.. కొణిదెల అభివృద్ధికి సొంత నిధులతో మీరు మంజూరు చేసిన రూ.50 లక్షల నిధులతో 90 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న ఓవర్హెడ్ నీటి ట్యాంకు నిర్మాణం పూర్తయింది అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి వివరించి ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య నియోజకవర్గ అభివృద్ధి పంచాయతీరాజ్ పనుల గురించి పవన్ కళ్యాణ్ గారికి వివరిస్తూ కొణిదెల గ్రామానికి 'పల్లె పండుగ 1.0'లో రూ.20 లక్షలకు పైగా వెచ్చించి 3 అంతర్గత రోడ్లు పల్లె పండుగ 2.0'లో రూ.45 లక్షలతో చేపట్టిన 7 సీ రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయి ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు తెలపడం జరిగింది. అనంతరం: కొణిదెల జిల్లా పరిషత్తు స్కూలు నుంచి పగిడ్యాల మండల పరిధిలోని లక్ష్మాపురం వరకు 5 కి.మీ. మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు, పంచాయతీ రాజ్ నిధులు రోడ్డు నుంచి గ్రామం వరకు రోడ్డు పునరుద్ధరణకు రూ.45 లక్షలు మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు విన్నపించుకోవడం జరిగింది. అంతరం: పంచాయతీ రాజ్ సంబంధించిన నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో చాలా రోడ్లు అభివృద్ధికి నోచుకోలేక, నిర్లక్ష్యానికి గురయ్యాయి. కనీసం రోడ్ల మరమ్మత్తు పనులు కూడా గత ప్రభుత్వం చేపట్టకపోవడంతో అనేక గ్రామాలలో రోడ్లు చాలా అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయి. వర్షాలకు నియోజవర్గంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ తరఫున రోడ్ల మరమ్మతుకు, కొత్త రోడ్ల నిర్మాణానికి అధిక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య కోరడం జరిగింది. అనంతరం: కొత్తపల్లి మండలం శివపురం గ్రామం నల్లమల్ల ఫారెస్ట్ పరిధిలో వెలిసినటువంటి కొలనుభారతి సరస్వతి అమ్మవారి గుడికి వెళ్ళుటకు బీటీ రోడ్డుకు మరియు విద్యుత్ సౌకర్యానికి మరియు జూపాడు బంగ్లా మండలం పారమంచాల గ్రామం నుంచి మిడ్తూర్ మండలం బరక సంజరాయుడు వరకు గతంలోనే అనుమతి ఇచ్చిన బీటి రోడ్డుకు ఫారెస్ట్ అధికారులు ఆటంకం కలిగిస్తున్నారు, మానవత్వ దృక్పథంతో మా నియోజకవర్గంలో ఉన్న గుళ్ళు కు రహదారులకు నిర్మించుటకు సహకరించవలసిందిగా పవన్ కళ్యాణ్ గారికి విన్నపించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు స్పానుకులంగా స్పందిస్తూ త్వరలోనే నందికొట్కూరు నియోజకవర్గం సమస్యలపై, అభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందిస్తామని, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా నిధుల మంజూరు, రోడ్డు పనులు, స్థానిక సమస్యలపై త్వరలోనే చర్యలు చేపడతామని స్వయంగా కొణిదెల గ్రామాన్ని సందర్శిస్తామని భరోసా ఇచ్చారు. నందికొట్కూరు గౌరవ శాసనసభ్యులు గిత్త జయసూర్య , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి నియోజకవర్గం సమస్యల పైన స్పానుకులంగా స్పందించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు..



## లింక్ ఛానల్ పై కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు గురించి వినతి

నందికొట్కూరు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గిత్త జయసూర్య ఈరోజు విజయవాడ లో భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గం లోని పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామం పాత మూరవకొండ గ్రామం మధ్య రాకపోకలకు కొత్త బ్రిడ్జి కనెక్టివిటీ ద్వారా, నందికొట్కూరు మండలం మల్యాల గ్రామ రైతులకు పంట పొలాలకు వెళ్లేందుకు లింక్ ఛానల్ పై కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు గురించి చర్చించి వినతి పత్రం సమర్పించి రైతులకు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉందని త్వర త్వరగా పనులను పూర్తి చేయించాల్సిందిగా గౌరవ నిమ్మల రామానాయుడుకి నందికొట్కూరు గౌరవ శాసనసభ్యులు గిత్త జయసూర్య విన్నపించుకోవడం జరిగింది.



## ప్రొద్దుటూరులో మరో విద్యార్థి దుర్మరణం...

కడప జిల్లా : నడింపల్లి పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థికి ఫిట్స్ వచ్చిన విషయం తల్లిదండ్రులకు చెప్పి వారు వచ్చేంతవరకు పాఠశాలలోనే విద్యార్థిని ఉంచడంతో మృతి. పాఠశాల హెడ్ మాస్టర్ ఉపాధ్యాయుల నిర్లక్ష్యం పట్ల తల్లిదండ్రుల ఆందోళ. తల్లిదండ్రులు వచ్చి విద్యార్థి ని ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తీసుకురావడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యుల వెల్లడి...

# సమస్యలు పరిష్కారం ప్రభుత్వం చొరవ చూపాలి..

**- 9వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు. జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్**



**ధర్మవరం మార్చి 07 (మనసులో మాట)..** మా సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని, అంతవరకు రిలే నిరాహార దీక్షలు ఆపము అని జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుల్లాయప్ప యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు తాసిల్దార్ కార్యాలయ ముందు దీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ దీక్షా శిబిరం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు హిందూ దేవాలయాలలో జరుగుతున్న అన్యాయాలు, పరిష్కరించని సమస్యలపై హిందూ సమ్మేళనా కమిటీ పోరాటం చేస్తుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తాము హిందూ ధర్మం కాపాడడం కోసం అనేక పోరాటాలు సల్పడం జరిగిందని, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ నిరాహార దీక్షల చేస్తున్నామని తెలిపారు. దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తొలగించాలని, స్వతంత్ర హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని, విద్యా సంస్థలలో హిందూ ధర్మ బోధన అనుమతించాలని, దేవాలయ మాన్యాలు ఆక్రమణలు తొలగించాలని, హిందూ మైనారిటీ విద్యాసంస్థలు ఏర్పాటుకు అనుమతించాలని, పూజారులకు 15వేల రూపాయలు నెలసరి వేతనం ఇవ్వాలని, పల్లెటూరు లలో ప్రజల ప్రాణాలు కాపాడడానికి పల్లెటూరు హాస్పిటల్ లో 24 గంటల పాటు ఎంపీపీ ఎస్ డాక్టర్ అందుబాటులో ఉండాలని, ప్రతి పీహెచ్సీ లో ముగ్గురు ఎంపీపీ ఎస్ డాక్టర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షను నిర్వహిస్తున్న డాక్టర్ వివేక్ తో పాటు విష్ణు సమాజ్ సభ్యులు ధర్మవరం నారాయణ, సేటు దుర్గా సింగ్, నరేష్, సోనారాం, చల్లారాం, దారా పోతులయ్య, భరత్ సింగ్, డిష్ రాజు కు మద్దతు తెలిపారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఈ దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అంబటి సతీష్, పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, నబి రసూల్, రాధమ్మ, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## డోన్‌లో సీఎం చంద్రబాబుకు వ్యతిరేకంగా సిపిఐ నిరసన




డోన్ పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు "గో బ్యాక్ ముఖ్యమంత్రి" అంటూ నినాదాలు చేశారు. ఎన్నికల ముందు డోన్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చకుండా మోసం చేశారని వారు ఆరోపించారు. తక్షణమే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా.,

## మహిళలు మరింత గా అన్ని రంగాలలో ముందంజలో ఉండాలి

**మానస నృత్య కళాకేంద్రం అధ్యక్షురాలు ఆర్. మానస.**



ధర్మవరం మార్చి 07 (మనసులో మాట) మహిళలు మరింతగా అన్ని రంగాలలో ముందంజలో ఉంటూ మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని మానస నృత్య కళాకేంద్ర అధ్యక్షురాలు ఆర్. మానస తెలిపారు. ఈ సందర్భంగా వారు మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు ఏదో ఒక రంగంలో ఉంటూ ముందంజలో ఉంటూ అందరికీ ఆదర్శంగా నిలవాలని, కళా రంగంలో కూడా మహిళలకు ఉన్న ప్రాధాన్యత ఎక్కడా లేదని తెలిపారు. ఒక మహిళ అనుకుంటే సాధించలేనిది ఏది కూడా ఉండదని, కాబట్టి ఎవరైనా కూడా వారికి ఇష్టమైన రంగాల్లో ఉంటూ స్వతంత్రంగా బతకాలని వారు పిలుపునిచ్చారు. అంతేకాకుండా జీవితాలను ఇంటికే పరిమితం చేసుకోకుండా ధైర్యంగా ముందడుగు వేసి వారి కలలను చేదించి, కుటుంబాలకు ఆదర్శంగా ఉండాలని తెలిపారు.

# ఆపరేషన్ 'వజ్రప్రహార్' లో మెగా కార్డన్ డే



పలమనేరు మార్చి 7 (మనసులో మాట)చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూ డే ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా "మెగా కార్డన్ డే" సందర్భంగా పలమనేరు డి.ఎస్.పి దేగల ప్రభాకర్, పర్యవేక్షణలో పలమనేరు అర్బన్ సీఐ కే.మోహన్ రెడ్డి, పలమనేరు రూరల్ పి.ఎస్ పరశురాముడు, బైరెడ్డిపల్లి ఎస్సై, పంజాని ఎస్ఐ, వారి సిబ్బంది. పలమనేరు అర్బన్ పిఎస్ సిబ్బందితో కలసి ఏపీ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా సబ్ డివిజన్, పలమనేరు అర్బన్ పి.ఎస్ పరిధిలో ఉన్న గాంధీనగర్, కాకాతోపు, పలమనేరు టౌన్ నందు ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ మెగా కార్డ్ అండ్ సర్చ్ ఆపరేషన్‌ను నిర్వహించారు.పోలీసు అధికారులు, సిబ్బంది, కలిసి గుర్తించిన గాంధీనగర్, కాకాతోపు హాట్‌స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న గాంధీనగర్,కాకాతోపు, టౌన్ నందు అద్దె ఇళ్లు, విద్యార్థుల హాస్టళ్లు, పీజీ నివాసాలు, చిన్న లాడ్జీలు, ఖాళీ భవనాలు, ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో పాత గంజాయి. నార్కోటిక్ కేసులలో ఉన్నటువంటి ముద్దాయిలను పోలీసులు సోదాలు నిర్వహించారు.

ఈ కార్డన్ & సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 30 మంది పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు,వాహనాల వివరాలు అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టారు.

ఈ ఆపరేషన్‌లో మొత్తం 45 మంది వ్యక్తులను తనిఖీ చేశారు. 42 వాహనాలను తనిఖీ చేశారు. రౌడీ షీటర్లు సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్ లో పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారికీ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి. ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు.

ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది. ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## భూ ఆక్రమణ కంచె తొలగింపు చేసిన సిద్ధవటం వీఆర్వో కేశవులు



అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు ప్రభుత్వ రెవెన్యూ భూమి కబ్జా చేసి భూమి చుట్టూ కంచె పాతడంతో ఎట్టకేలకు రెవిన్యూ యంత్రాంగం శనివారం తొలగింపు చర్యలు చేపట్టారు ఈ సందర్భంగా వీఆర్వో కేసులు మాట్లాడుతూ జంగాలపల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 207 కొండ పరంబోకు భూమిలో ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసి చుట్టూ ఉన్న కంచెను తొలగింపు చేపడుతున్నామని ప్రభుత్వ భూమి కబ్జా గురి కాకుండా హెచ్చరిక బోర్లు ఏర్పాటు చేస్తామని కొంతమంది భూమి చదును చేశారని తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు ఆదేశాలతో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని వీఆర్వో కేశవులు తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏ, వెంకటపతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రపంచ రాజకీయాలు ప్రజల్ని భయపెడుతున్నాయి

**- భారత్ పై అమెరికా పెత్తనం ఏంటి? - గ్యాస్ పెంపుదల ఉపసంహరించుకోవాలి**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి**




అమెరికా అనుమతి లేకుండా భారత్ దేశ ఇంధన అవసరాలకు స్వతంత్ర నిర్ణయం తీసుకోలేని దౌర్భాగ స్థితిలో మోడీ ప్రభుత్వం ఉండటం దారుణమని,వంట గ్యాస్ సిలిండర్‌కు రూ.60లు, వాణిజ్య సిలిండర్‌కు రూ.115లు కేంద్ర ప్రభుత్వం పెంచడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ నగర సమితి సమావేశంలో హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా యుద్ధోన్మాదంతో ప్రపంచ రాజకీయాలు ప్రజల్ని భయాందోళనకు గురి చేస్తున్నాయన్నారు.ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి, రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ఈ ధరల పెంపుదల ప్రజలపై శరాఘాతంగా మారిందన్నారు. ఈ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆ భారాన్ని నేడు ప్రజలపై నెట్టడం ఘోరమన్నారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు పెరిగి సతమతమ వుతున్న సామాన్యులపై వంటగ్యాస్ ధర పెంపు పెద్ద దెబ్బ. అలాగే ఉపాధి కోసం తోపుడు బళ్ళు, ఇతర చిన్న చిన్న వ్యాపారాలతో పొట్ట గడుపుకుం టున్న చిరు వ్యాపారులను వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. అంతేకాక అసంఘటిత కార్మికులు స్వల్ప ఆదాయాలు కలిగిన వారు కొనుక్కునే టిఫిన్, కర్రీ తదితర ఆహార ధరలు కూడా పెరుగుతాయన్నారు. అన్ని విధాల ప్రజా జీవితాన్ని ఘోరంగా నష్టపరిచే గ్యాస్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మనుగడకు ఆక్సిజన్ సమాకురుస్తున్న టిడిపి కూడా ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. పి మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా, నగర కార్యదర్శిలు గాలి చంద్ర, యన్. వెంకట శివ , జిల్లా కార్యవర్గ సభ్యులు జి.వేణుగోపాల్, నగర కార్యవర్గ సభ్యులు నాగార్జున రెడ్డి, మల్లికార్జున రెడ్డి, బ్రహ్మం, మున్నయ్య, భాగ్యలక్ష్మి, యేసు రత్నం, చంద్రశేఖర్ రెడ్డి, నారాయణ, భరత్, పకీరప్ప, దేవి, నరసమ్మ, శేఖర్ ,మధు, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటనాయునిపల్లి గ్రామంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళామణులను సత్కరించిన స్ఫూర్తి సంస్థ**




**స్ఫూర్తి సేవా సమితి. డోన్ నంద్యాల జిల్లా**

డోన్ మండలం, వెంకటనాయుని పల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్) నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నాడు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్య, వైద్యం, సామాజిక రంగాల్లో గ్రామానికి సేవలు అందిస్తున్న 20 మంది మహిళామణులకు స్ఫూర్తి సంస్థ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు. మహిళల కృషి, పట్టుదల ఎందరికో స్ఫూర్తిదయకమని, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వేలకట్టలేనిది అని స్ఫూర్తి సంస్థ అధ్యక్షుడు స్ఫూర్తి మధు అన్నారు. ఈ కార్యక్రమంకి ఆర్థిక సహకారం అందించిన వెంకటనాయునిపల్లి ప్రభుత్వ పాఠశాల టీచర్ రంగనాథ్ కు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు

ధర్మవరం మార్చి 07 (మనసులో మాట) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అడ్వకేట్ డాక్టర్ జే. సుమలత మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గత 16 సంవత్సరాలుగా న్యాయవాదిగా సేవలందిస్తూ సమాజ సేవలో కూడా చురుకుగా పాల్గొంటున్నట్లు ఆమె తెలిపారు. అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ అండ్ యాంటీ క్రైమ్ బ్యూరో సంస్థల ద్వారా న్యాయ, సామాజిక సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ధర్మవరం డివిజన్‌లోని పోలీస్ డిపార్ట్‌మెంట్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌లో 5 సంవత్సరాల పాటు సేవలందించినట్లు చెప్పారు. ఇన్నర్ వీల్ క్లబ్‌లో 15 సంవత్సరాలుగా సభ్యురాలిగా కొనసాగుతూ మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం, వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సబ్ జైలు కమిటీ సభ్యురాలిగా, ఫ్రీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యురాలిగా, కోర్టు ఫ్యామిలీ కౌన్సిలింగ్ సభ్యురాలిగా కూడా పనిచేసినట్లు వివరించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతి మహిళ ధైర్యంగా ముందుకు సాగాలని కోరుతూ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పలమనేరు అమ్మాయికి సివిల్స్ లో 360వ ర్యాంకు

### విద్యాభ్యాసం అంతా కూడా పలమనేరులోనే

### ఆన్లైన్ క్లాసుల ద్వారా సివిల్స్ మూడో అటెంప్ట్ లో సాధించిన జయశ్రీ



**పలమనేరు మార్చి 7( మనసులో మాట)** పలమనేరు రూరల్ మండలంలోని కురుమాయి పంచాయితీ జరవారి పల్లి గ్రామానికి చెందిన మనెమ్మ, శ్రీరాములు రెడ్డి కుమార్తె జయశ్రీ ఆల్ ఇండియా సివిల్స్ నందు 360 ర్యాంకు సాధించి సత్తా చాటారు. ఈ నేపథ్యంలో పలమనేరు పట్టణం క్లాక్ టవర్ వద్దకు జయశ్రీ చేరుకోగానే వారి కుటుంబీకులు బంధువులు బాణసంచా కాల్చి సంబరాలు జరిపి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం శ్రీసత్య గంగమ్మ గుడి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పలమనేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి, ఎస్ఐ స్వర్ణ తేజ సివిల్స్ ర్యాంకర్ జయశ్రీని దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సివిల్స్ ర్యాంకర్ జయశ్రీ మాట్లాడుతూ...

జరావారి పల్లిలో జన్మించిన తాను 10వ తరగతి వరకు ఎలినా బెటినీ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్, ఇంటర్మీడియట్ ఎం వి ఆర్, సాయి శ్రీ చైతన్య, బీటెక్ జేఎన్టీయూ పులివెందులలో చదివానన్నారు. సివిల్స్ కు ఆన్లైన్ క్లాసుల ద్వారా ప్రిపరేషన్ కావడం జరిగిందన్నారు. మూడవసారి 360 ర్యాంకు సాధించడం చాలా ఆనందం కలిగించిందన్నారు. ఈ విజయానికి తన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ డైరెక్టర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన అంతర్జాతీయ దినోత్సవం వేడుకలు



**ధర్మవరం మార్చి 07 (మనసులో మాట)** ఎర్రగుంటలో గల ఐసిడిఎస్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు సిడిపిఓ జయంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రగుంట వైఎస్ఆర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారం చేసి ప్రజలకు అవగాహన సదస్సును, మహిళా దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ జయంతి మాట్లాడుతూ నేడు సమాజంలో అన్ని రంగాలలో పురుషులతో పాటు మహిళలు కూడా అన్ని రంగాలలో ముందంజలో ఉంటూ మంచి గుర్తింపు పొందుతున్నారని తెలిపారు. అటు కుటుంబాన్ని, ఇటు విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ మంచి గుర్తింపును పొందడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. తదుపరి ఐసిడిఎస్ కార్యాలయంలో అవగాహన సదస్సును 240 మంది అంగన్వాడీ టీచర్లకు మహిళ హక్కులు, వాటి బాధ్యతలు, మహిళలపై జరుగుతున్న అరాచకాలు వాటిని ఎదుర్కొనే విధానంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జ్ నందిని పాల్గొన్నారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఉంటూ సేవలు చేస్తూ కుటుంబంలోనూ, వృత్తి రీత్యా ఉద్యోగంలో కూడా రాణిస్తున్న రాణి సుందరం గర్వించదగ్గ విషయమని తెలిపారు. కోర్టులో మహిళా చట్టాలు ఉన్నాయని వాటిని ప్రతి మహిళ ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలకు ప్రభుత్వం కూడా అనేక రకాల చట్టాలను కల్పించిందని, వాటిని సద్వినియోగం చేసుకున్నప్పుడే మహిళలకు పూర్తి రక్షణ ఉద్యోగ భద్రత కలుగుతుందని తెలిపారు. తల్లి మొదటి గురువు అని, క్రమశిక్షణతో పిల్లలను ఆడ ,మగ అని తేడా లేకుండా పెంచాలని సమానంగా చూసుకోవాలని తెలిపారు. అనంతరం టిడిపివో తో పాటు అంగన్వాడీ కార్యకర్తలు జడ్జి నందిని ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 8 మంది అంగన్వాడీ సూపర్వైజర్స్ తోపాటు 230 మంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# రిషి విద్యాలయ లో ఘనంగా ఖఅంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ధర్మవరం మార్చి 07 (మనసులో మాట)..** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రిషి విద్యాలయలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులను పాఠశాలకు ఆహ్వానించి మహిళల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీన్ భాస్కర్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి, సమాజానికి బలమైన స్థంభాలని అన్నారు. మహిళల ప్రోత్సాహం వల్లే పిల్లలు మంచి భవిష్యత్తును నిర్మించగలరని తెలిపారు. సీఏఓ రవీంద్ర మాట్లాడుతూ మహిళలు తమపై నమ్మకం పెట్టుకుని జీవితంలో ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి మాట్లాడుతూ తల్లి ప్రతి పిల్లవాడి జీవితంలో మొదటి గురువని తెలిపారు. మహిళలు తమను తాము గౌరవించుకోవడం, తమ విలువను గుర్తించుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. అనంతరం తల్లుల కోసం వివిధ రకాల ఆటలను నిర్వహించారు. విజేతలకు పాఠశాల యాజమాన్యం ద్వారా బహుమతులు అందజేశారు. తదుపరి అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిదర్శనం

### - రూ. 6 లక్షల విలువైన బంగారాన్ని అప్పగించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు



**తిరుపతి జిల్లా వెంకటగిరి..** నేటి సమాజంలో నైతిక విలువలు అంతరించిపోతున్నాయని అనుకునే వారికి ఈ విద్యార్థినులు తమ నిజాయితీతో చెంపపెట్టులాంటి సమాధానం ఇచ్చారు. రోడ్డుపై దొరికిన సుమారు 6 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలతో పాటు నగదును పోలీసులకు అప్పగించి, ఒక నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వెంకటగిరి జడ్పీ హైస్కూల్ విద్యార్థినుల ఉదంతం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

వెంకటగిరి ప్రభుత్వ జడ్పీ హైస్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థినులు గురువారం సాయంత్రం పాఠశాల ముగిసిన అనంతరం తమ గ్రామానికి వెళ్లేందుకు వెంకటగిరి ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో మన్నవరం బస్సు కోసం వేచి ఉన్నారు. ఈ క్రమంలో 8వ తరగతి చదువుతున్న బి. గురుప్రియ, బి. గీతిక, ఎం. గీతిక, 6వ తరగతి విద్యార్థిని పద్మజ, 7వ తరగతి చదువుతున్న హేమలతలకు రోడ్డుపై ఒక పర్సు పడి ఉండటం గమనించారు. ఆ పర్సును తెరిచి చూడగా అందులో సుమారు 6 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు, కొంత నగదుతో పాటు ఆధార్ కార్డు వంటి ముఖ్యమైన పత్రాలు ఉన్నాయి.

అంత విలువైన సొత్తును చూసి కూడా ఆ చిన్నారులు ఏమాత్రం ఆశపడలేదు. తక్షణమే స్పందించి ఆ పర్సును తీసుకుని వెంకటగిరి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ విధుల్లో ఉన్న పోలీసులకు జరిగిన విషయాన్ని వివరించి, ఆ పర్సును అప్పగించారు. పోలీసులు పర్సులోని ఆధార్ కార్డు ఆధారంగా వెంటనే బాధితులను గుర్తించి సమాచారం అందించారు. పోగొట్టుకున్న నగలు తిరిగి దొరకవని ఆవేదనలో ఉన్న బాధితులు, విద్యార్థినుల నిజాయితీని చూసి ఆశ్చర్యపోయారు. పోలీసుల సమక్షంలో తమ బంగారాన్ని, నగదును అందుకున్న బాధితులు ఆ చిన్నారులను దీవిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ విషయం తెలుసుకున్న తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆ విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినులను ఆశీర్వదిస్తూ వారికి ప్రశంసాపత్రాలు, పుస్తకాలతోపాటు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే ఇంతటి గొప్ప నిజాయితీని చాటిన ఈ విద్యార్థినిలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు ఇలాంటి నైతిక విలువలను అలవర్చుకోవాలని, వీరు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు చూపిన ఈ నిజాయితీపై గ్రామస్తులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బేడ బుడగ జంగం కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్



నంద్యాల జిల్లా, డోన్......

బేడ బుడగ జంగం కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి మనోహర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేడ బుడగ జంగం కులానికి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలుమార్లు హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు చేయకపోవడం చాలా సిగ్గుచేటు అని విమర్శించారు. కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు మండలంలో నిర్వహించిన సభలో బేడ బుడగ జంగం కులానికి ప్రత్యేక సర్క్యులర్ ద్వారా న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న రిజర్వేషన్ సమస్యను చట్టబద్ధంగా పరిష్కరిస్తామని చెప్పారని తెలిపారు.... అయితే తమ జాతికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 10న నిర్వహించాల్సిన చలో అమరావతి కార్యక్రమాన్ని సీఎం ఇచ్చిన హామీ నేపథ్యంలో వాయిదా వేస్తున్నామని తెలిపారు. ఈ నెల 9వ తేదీన సీఎం డోన్ నియోజకవర్గానికి రానున్న నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం సర్క్యులర్ లేదా జీవో విడుదల చేసి బేడ బుడగ జంగం కులానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ, పార్లమెంట్‌లో సమావేశాల్లో పాలకులు తమ జాతి సమస్యపై మాట్లాడినప్పటికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు న్యాయం చేయకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నేళ్లుగా రిజర్వేషన్ హక్కులు లేక చదువు, ఉద్యోగాలు, సంక్షేమంలో తమ జాతికి అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. సీఎం ఇచ్చిన హామీ నెరవేరనిచో తిరిగి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డోన్, దొరపల్లె నాయకులు పుల్లయ్య, అన్నమయ్య, మద్దిలేటి, సుధాకర్, ఎల్లయ్య, పోలపు బడి, శ్రీను, అద్దాల ఎల్లప్ప, కదిరప్ప, జమ్మన్న, సుంకన్న, మహేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# కుక్కల దాడిలో 30 గొర్రె పిల్లలు, ఒక గొర్రె మృతి గొర్రెల కాపరి ఆవేదన

**తాడిమర్రి మార్చి 07(మనసులో మాట)..** మండలం చిల్ల కొండయ్యపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బిల్లే పెద్ద హోసూర్ కుమారుడు బిల్లే శివయ్యకు చెందిన గొర్రెలపై కుక్కలు దాడి చేసి భారీ నష్టం కలిగించాయి. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలు లేకపోవడం, పంటలకు సరైన మద్దతు ధరలు లేకపోవడంతో జీవనోపాధి కోసం గొర్రెలను మేపుకుంటూ జీవిస్తున్న శివయ్య, ప్రతిరోజులాగే గొర్రెలను కొండపైకి మేపడానికి తీసుకెళ్లి సాయంత్రం గొర్రెల పాక వద్దకు తీసుకువచ్చాడు. ఈ సమయంలో దాదాపు 30 గొర్రె పిల్లలు మరియు ఒక గొర్రెపై వీధి కుక్కలు విచక్షణారహితంగా దాడి చేసి చంపివేశాయి. ఈ ఘటనతో గొర్రెల కాపరి శివయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. సంవత్సరానికి ఒక రైతుకు పంట ఎలా ముఖ్యమో, గొర్రెల కాపరికి గొర్రెలు ఈనడం కూడా అదే విధంగా అతని పంటలాంటిదని తెలిపారు. ఒక్కసారిగా జరిగిన ఈ నష్టంతో తన జీవనోపాధి దెబ్బతిన్నదని వాపోయాడు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి తనకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించి ఆదుకోవాలని శివయ్య ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాడు. గ్రామస్థులు కూడా ప్రభుత్వ అధికారులు స్పందించి బాధిత గొర్రెల కాపరికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# అటవీ సిబ్బందికి నూతన సర్వే విధానాలు, అటవీ అగ్ని నివారణపై అవగాహన శిక్షణ

### నిర్వహించిన కడప జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ ఆధ్వర్యంలో కడప జిల్లాలో అటవీ సిబ్బందికి సర్వే విధానాలు, ఆధునిక సర్వే సాంకేతికతలు మరియు వేసవి కాలంలో అటవీ అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేందుకు జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ ×ఖీా గారు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కడప జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది.

కడప జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ ×ఖీా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో అటవీ శాఖతో పాటు ఫైర్ డిపార్ట్‌మెంట్ మరియు సర్వే డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు. అటవీ ప్రాంతాల పరిరక్షణలో సర్వే ప్రక్రియ కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా ఆధునిక సర్వే సాంకేతిక పద్ధతులు, జీపీఎస్ ఆధారిత మ్యాపింగ్, డిజిటల్ డేటా సేకరణ వంటి అంశాలపై అటవీ సిబ్బందికి ప్రాక్టికల్ మార్గదర్శకాలు అందించారు. వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో అటవీ అగ్ని ప్రమాదాలను ముందస్తుగా గుర్తించడం, నివారణ చర్యలు తీసుకోవడం, ఫీల్డ్ స్థాయిలో సమన్వయంతో పనిచేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు.

అటవీ అగ్నిప్రమాదాల సమయంలో ఫైర్ డిపార్ట్‌మెంట్‌తో సమన్వయం ఎలా ఉండాలో, అటవీ ప్రాంతాల్లో పర్యవేక్షణను ఎలా బలోపేతం చేయాలో నిపుణులు సిబ్బందికి వివరించారు. అటవీ సంపదను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అటవీ సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ ×ఖీా గారు అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఫైర్ డిపార్ట్‌మెంట్ నుంచి ־ూంర్ ఫైర్ ఆఫీసర్ బసివి రెడ్డి గారు మరియు ఇతర సిబ్బంది .మరియు సర్వే డిపార్ట్‌మెంట్ నుంచి శివ ప్రసాద్ & బాలాజీ గారు ఇతర అధికారులు పాల్గొన్నారు,అటవీ శాఖకు ూఖదీ-ణఖీూ'ం ౣతీశీసఞబతీ & దీుసజవశ్రీ , ఫారెస్ట్ రేంజ్ అధికారుల నుంచి ఏబీఓల వరకు పలువురు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా అటవీ పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై సిబ్బందికి అవగాహన పెరిగిందని అధికారులు తెలిపారు.





KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
ఆదివారం 08 మార్చ్ 2026 పేజీ :19

# గవర్నర్ జిష్ణుదేవ్‌తో భట్టి భేటీ



**హైదరాబాద్, మార్చి 7:** మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీపై వెళుతున్న జిష్ణు దేవ్ వర్మని లోక్ భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్ప గుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలను పంచుకు న్నారు. అలాగే ఇంతకాలం తెలంగాణ గవర్నర్గా ఇక్కడి అభివృద్ధిలో భాగమైనందుకు అభినం దించారు. ఇటీవలి మార్పుల్లో జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా వెళుతున్నారు.

# 99 రోజుల్లో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి



**హైదరాబాద్, మార్చి 7:** ప్రజాపాలన- ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను మంత్రి శనివారంనాడు సచివాలయంలో ప్రారంభించారు. అలాగే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పోస్టర్‌ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ 99 రోజుల్లో హౌసింగ్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్ నిర్ధేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఇండ్లు, ప్లాట్లు, స్థలాలను వాయిదాల రూపంలో కొనుగోలు చేశారని ఇందులో కొంతమంది అసలు మరికొంతమంది వడ్డీలు చెల్లించాలని, ఇంకొంతమంది వాయిదాల గడువు ముగిసిపోయిందని ఈ విధంగా దాదాపు ఐదు వేల మంది తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిఉందని ఈసందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. దీనిపై మంత్రిగారు స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసలు, వడ్డీ, ప్రస్తుత మార్కెట్ ధరలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ పోర్టల్ వల్ల ప్రజలు ఎవరూ అధికారుల చుట్టూ తిరగవలసిన అవసరం ఉండదని, పూర్తి సమాచారం పోర్టల్ లోనే ఉంటుందన్నారు. టాయింపుదారులు తమ రిజిస్ట్రేషన్లు, చెల్లింపుల ధృవీకరణ మరియు ఇతర లావాదేవీల పర్యవేక్షణను ఒకే వేదిక ద్వారా సులభంగా పూర్తి చేసుకోవచ్చు. డిజిటల్ విధానం వల్ల పారదర్శకత పెరగడమే కాకుండా, పౌరులకు సేవలు మరింత చేరువవుతాయి. ఇది హౌసింగ్ బోర్డు మరియు అలాటీల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

**హైదరాబాద్, మార్చి 7 :** తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు చివరిదశకు చేరుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. సుప్రీ కోర్టు విధించిన గడువు శనివారంతో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే తీర్పుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ప్రధానంగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్లపై దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ఛాంబర్ లో కీలక విచారణ జరిగింది. ఇప్పటికే పదిమంది ఎమ్మెల్యేలను ప్రశ్నించారు స్పీకర్, అనంతరం 8 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చీట్ ఇచ్చారు. దానం, కడియం కేసులో తీర్పు రిజర్వ్ ఉంచారు. ఉభయ పక్షాల వాదనలు విన్న అనంతరం ఈ కేసులో కూడా విచారణ ముగిసినట్లు స్పీకర్ కార్యాలయం ప్రకటించింది.





# మహిళల రక్షణ సమాజం బాధ్యత

### మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి

### వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం

## ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు

## స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సీఎం రేవంత్

**హైదరాబాద్, మార్చి 7:** మహిళల రక్ష ణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కా ర్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పా ల్గొ న్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వె య్యి బస్సులకు మహిళలే యజ మానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భహంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయి-ఁనట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపు లను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

# లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత

### 130 మంది మావోయిస్టులు లొంగుబాటు

### గణపతి కూడా లొంగిపోవాలన్న రేవంత్

**హైదరాబాద్, మార్చి 7:** శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'. ఈాష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి కూడా లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా



లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు. పూర్తి వివరాలు వీడియోలో చూడండి.

### ఆయుధాలను అప్పగించిన మావోలు

తెలంగాణలో మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు తెలంగాణ పోలీసులు ముందు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టుల నుంచి పోలీసులు ఇప్పటి వరకు 266 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి 7 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. 124 తుపాకులు, 5205 తూటాలతో సహా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి పోయారు. మావోయిస్టులు సరెండర్ చేసిన ఆయుధాలలో రైఫిళ్లు ఇతర తుపాకులు ఉన్నాయి. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఇక, లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి ఇస్తోంది. తెలంగాణ ప్రభుత్వం జనజీవన స్రవంతిలో కలిసిపోయిన డివిజనల్ కమిటీ సభ్యులకు ఐదు లక్షల రూపాయలు, ఏరియా కమిటీ సభ్యులకు నాలుగు లక్షల రూపాయలు, పార్టీ సభ్యులకు లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రకటించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం ఆయుధాలతో సహా జనజీవన స్రవంతిలో కలుస్తున్న క్యాడర్లకు అదనంగా ప్రోత్సాహకాలు అందనున్నాయి.

# హైదరాబాద్ కేంద్రంగా

### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, మార్చి 7:** కృత్రిమ మేధ ఆధారిత ఆర్థిక సాంకేతిక రంగంలో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందని ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం బాచుపల్లిలోని విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో ఫిక్కి నిర్వహించిన సిఎఫ్ఓల సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు. ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక సంస్థలు నగరంలో తమ ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ కేంద్రాలను స్థాపిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కృత్రిమ మేధ టెక్నాలజీ పాత్రను పూర్తిగా మార్చేస్తోంది. ఇప్పటివరకు కంపెనీ ఖర్చులను లెక్కించడానికి ఉపయోగపడిన టెక్నాలజీ, ప్రస్తుతం ఆవిష్కరణలు, మెరుగైన ఆర్థిక నిర్ణయాలకు సహాయపడుతోంది. హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత బలమైన ఫైనాన్షియల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌లలో ఒకటిగా అభివృద్ధి చెందింది. వ్యాన్ గార్డ్, యుబిఎస్ , వెల్స్ ఫార్గో, బ్యాంక్ ఆఫ్ అమెరికా, మాస్ మ్యూచువల్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జెపి మోర్గాన్ చేస్ , గోల్డ్ మ్యాన్ శాక్స్, సిటి గ్రూప్ లాంటి ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు నగరంలో భారీ టెక్నాలజీ, అనలిటిక్స్ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. నగరంలో ప్రస్తుతం 400 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు మూడు లక్షల మందికి పైగా వృత్తి నిపుణులకు ఉపాధి కల్పిస్తున్నాయి. తెలంగాణ ఐటీ రంగం ఎగుమతులు సంవత్సరానికి దాదాపుగా 40 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. తదుపరి దశ విస్తరణ కోసం ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐకేఏఎం లను ఏర్పాటు చేస్తున్నాం. వీటి ద్వారా ఏఐ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడం, డిజిటల్ మౌలిక వసతులను మెరుగుపర్చడం, ఏఐ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నిపుణులను తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం అని మంత్రి అన్నారు. డిజిటల్ యుగంలో సీఎఫ్ఓల పాత్ర మరింత కీలకంగా మారింది కృత్రిమ మేధ, డేటా ఆధారిత రంగాల్లో పెట్టుబడులకు మార్గనిర్దేశర చేయడంలో వారి సేవలు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని శ్రీధర్ బాబు వివరించారు. సదస్సులో మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి, ప్రముఖ నిర్మాత, విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ అధ్యక్షుడు దగ్గుబాటి సురేశ్ బాబు, ఫిక్కి సిఎఫ్ ఓ కౌన్సిల్ ఛైర్మన్ రజనీష్ జైన్, కో ఛైర్మన్ సుబ్బయ్య కుమార్, విజ్ఞాన జ్యోతి సంస్థల సిఇఓ, మాజీ డిజిపి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట — KANCHARLA — సంచలన తెలుగు దిన పత్రిక



# రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

**మూడు పంటలకని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వరా**

**కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు**

**కరీంనగర్, మార్చి 7:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయాంలో మూడు పంటలకు రైతుబంధు ఎగొట్టారని ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం గోపాలరావుపల్లిలో హరీశ్‌రావు పర్యటించారు. గోపాలరావుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు లేక అన్నదాతలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు....? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లగలరా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించేది కాళేశ్వరం నీళ్లేతోనేనని తేల్చిచెప్పారు. తమపై చిల్లర వ్యాఖ్యలను బంద్ చేయాలని.. లేకపోతే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని అడ్డగోలు ఆరోపణలు చేస్తారా..? అని ఆగ్రహించారు. ఈ ప్రాజెక్టును ఎండబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ పిల్లర్లను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరిచ్చారా....? అని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# కామారెడ్డిలో చిన్నారుల మిస్సింగ్ కలకలం

**పదేళ్ల లోపు ఐదుగురు చిన్నారులు అదృశ్యం**

**రంగంలోకి దిగిన పోలీసులు**



**కామారెడ్డి, మార్చి 7:** కామారెడ్డి పట్టణంలోని గంటల వ్యవధిలోనే చిన్నారుల మిస్సింగ్ కలకలం రేపుతోంది. 24 గంటల వ్యవధిలో ఐదుగురు చిన్నారులు అదృశ్యం కావడం ఆందోళనకు గురిచేస్తోంది. అదృశ్యం అయిన వాళ్ళంతా 10 ఏళ్ల లోపు పిల్లలే. కామారెడ్డి పట్టణంలోని సంగి కాలనీకి చెందిన సింహాద్రి(10), విజయ్(9) అనే ఇద్దరు చిన్నారులు శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. సాయంత్రం దాటినా పిల్లలు రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు.. ఆర్బీ నగర్ కాలనీకి చెందిన అక్కాచెల్లెళ్లు అదృశ్యం కావడం మరింత భయాందోళనకు గురిచేస్తోంది. సీఫాత్(8), అయాత్(7), మరియం(5) అనే ముగ్గురు పిల్లలను వారి తండ్రి ఆటోలో తీసుకువెళ్లి ఒక షాపు వద్ద వదిలిపెట్టాడు. కొద్దిసేపటి తర్వాత తిరిగి వచ్చి చూసేసరికి అక్కడ వాళ్లు కనిపించకుండా పోయారు. చిన్నారు అదృశ్యంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. బాధిత కుటుంబాల ఇంటికి వద్దకు వెళ్లిన కామారెడ్డి అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి వివరాలు సేకరించారు. కామారెడ్డి పట్టణ సీఐ నరహిరి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్ ఆధ్వర్యంలో పోలీసులు 3 బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

# సివిల్స్‌లో ఓబీసీ అభ్యర్థులకు ర్యాంకులు

**అభినందించిన తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్**



**హైదరాబాద్, మార్చి 7:** ఇటీవల విడుదలైన సివిల్ పరిక్షా ఫలితాల్లో తెలంగాణకు చెందిన 20 మంది అభ్యర్థులకు మంచి మార్కులు రావటం, అందులో 10 మంది అభ్యర్థులు ఓబీసీ వర్గానికి చెందినవారు కావడం ఎంతో సంతోషదాయకమని తెలంగాణ బీసీ కమిషన్ అభివర్ణించింది. బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి తెలంగాణ నుండి మంచి ర్యాంకులు సాధించిన 20 మంది అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. తెలంగాణ నుండి మంచి ర్యాంకులు వచ్చిన 20 మందిలో 10 మంది బీసీ వర్గాలకు చెందిన వారు కావడం బీసీల్లో విద్యాపరంగా కలుగుతున్న చైతన్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు సబ్సిడీ నిధులు

- నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ
- విధివిధానాలను తయారుచేయాలి
- ఏప్రిల్ నెలాఖరు వరకు పచ్చిరొట్ట విత్తనాలను సిద్ధం చేయాలి
- రెడ్కో సహకారంతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు
- ఖరీఫ్ సీజన్ కోసం ముందుగానే ఎరువులు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, మార్చి 7:** వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన సబ్సిడీ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసే విధానాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలించి, అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులు కొనుగోళ్లు చేసిన పనిముట్లకు 40 శాతం సబ్సిడీ నిధులను సదరు కంపెనీలకు అందించే పద్ధతి ఉంది అలా కాక, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ చేసే అవకాశాలను పరిశీలించి అందుకు తగ్గ విధివిదానాలను తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను వచ్చే ఏప్రిల్ నెలాఖరు సిద్దంగా ఉంచుకోవాలని అందుకు తగ్గ ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఇందుకు రెడ్కో సంస్థ సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదట ప్రయోగాత్మకంగా జంగారెడ్డిపల్లి మరియు జనంపేట రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి వాటి పనితీరును పరిశీలించిన తరువాత మొదటి దశలో రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో రెడ్కో ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈనున్న ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే తెప్పించి నిల్వ ఉంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన కూడ ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటల సాగు విస్తృతంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మక్క పంటకు వరి లేదా పత్తి పంటలతో పోలిస్తే యూరియా అవసరం దాదాపు మూడింతలు ఎక్కువగా ఉంటుందని చెప్పారు. నీటి నిల్వలు సమృద్ధిగా ఉండటం, నేలలో తేమ నిల్వ ఉండటం, అలాగే దక్షిణ పశ్చిమ రుతుపవనాలు సాధారణంగా ప్రారంభమవుతాయనే అంచనాల నేపథ్యంలో రానున్న ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం సుమారు 60.60 లక్షల హెక్టార్లలో సాగు అయ్యే అవకాశం ఉ ందని వెల్లడించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్?2026 సీజన్‌కు రాష్ట్రానికి 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు.

# మహిళా సాధికారతతోనే సామాజిక మార్పు

- సైబరాబాద్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన జీహెచ్ఎంసీ కమిషనర్ సృజన.. పారిశుధ్య కార్మికులకు గౌరవం



**హైదరాబాద్, మార్చి 7:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో శనివారం వేడుకలు అంబరాన్నంటాయి. 'గివ్ టు గెయిన్' థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ సృజన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వివిధ రంగాల ప్రముఖులు, పోలీస్ అధికారులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మహిళలు ఏ రంగంలోనైనా రాణించాలంటే క్రమశిక్షణ, స్పష్టమైన లక్ష్యం, నిరంతర కృషి అవసరమని ఈ సందర్భంగా కమిషనర్ సృజన పేర్కొన్నారు. తన తండ్రి బాలరామయ్య స్ఫూర్తితో సివిల్ సర్వీసెస్ వైపు అడుగులు వేసి, యూపీఎస్సీలో 44వ ర్యాంక్ సాధించిన విధానాన్ని వివరిస్తూ, యువత తమపై తాము నమ్మకం ఉంచితే ఎంతటి కఠినమైన లక్ష్యాన్నైనా సులభంగా సాధించవచ్చని ఆమె సూచించారు. సమాజంలో మహిళల ఆరోగ్యమే కుటుంబానికి పునాది అని పేర్కొంటూ, ప్రకృతి వ్యవసాయం మరియు పోషకాహారంపై వక్తలు అవగాహన కల్పించారు. 'సేవ' ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు విజయ్ రామ్ మాట్లాడుతూ రసాయన రహిత ఆహారం తీసుకోవాలని, సుభాష్ పాలేకర్ విధానాలను అనుసరిస్తూ ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ప్రముఖ పోషకాహార నిపుణులు డాక్టర్ నిదా ఫాతిమా మాట్లాడుతూ శారీరక శక్తితో పాటు మెదడు పనితీరుకు, మానసిక ప్రశాంతతకు పోషక విలువలున్న ఆహారం ఎంతో అవసరమని వివరించారు. అలాగే కౌమార దశలో ఉన్న పిల్లల మానసిక వికాసంపై కన్సల్టెంట్ హరిణి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన మహిళా అధికారులతో పాటు, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న మియాపూర్, పటాన్‌చెరు, నిజాంపేట్, మాదాపూర్ ప్రాంతాల మహిళా పారిశుధ్య కార్మికులను వేదికపై ఘనంగా సన్మానించారు. ఏఎస్ఐ వనజ నేతృత్వంలో జరిగిన యోగా ప్రదర్శన, శ్రీలత–శ్రీకృష్ణల గీతాలాపన అలరించాయి. కమిషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎక్స్‌పోలో చేనేత వస్త్రాలు, అలంకరణ వస్తువులు, పోషకాహార స్టాల్స్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీసీపీలు కోటి రెడ్డి, శ్రీనివాస్, అన్నపూర్ణ, ముత్యం రెడ్డి, సుధీంద్ర, సృజన కరణం, సంజీవ్, సాయి మనోహర్ మరియు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం: షబ్బీర్ అలీ**

**కామారెడ్డి, మార్చి 7:** పేదవాడి సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. శనివారం కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ఆయన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌తో కలిసి ప్రారంభించారు. గ్రామానికి చెందిన భిక్కనూర్ లక్ష్మి, చిట్యాల రాజమణిలకు నిర్మించిన ఇళ్లలో శాస్త్రోక్తంగా గృహప్రవేశాలు నిర్వహించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పాదయాత్ర సమయంలో కూలిపోయిన ఇళ్లను చూసి చలించిపోయారని, అధికారంలోకి రాగానే ఇళ్లు నిర్మించి ఇస్తానని ఇచ్చిన హామీని నేడు నిలబెట్టుకున్నారని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు లబ్దిదారులకు నిత్యావసర సరుకులు, వస్త్రాలను అందజేశారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కతో ఫోన్ ద్వారా మాట్లాడించగా, ఆమె లబ్దిదారులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు.



# పోలీసులతో టచ్‌లో మావో అగ్రనేత గణపతి?

- లొంగిపోవాలని ఇప్పటికే సీఎం, డీజీపీల వినతి



**హైదరాబాద్, మార్చి 7:** మావోయిస్టు అగ్రనేత గణపతి తెలంగాణ పోలీసుల టచ్‌లోకి వచ్చాడరిన సమాచారం. నిజానికి శనివారం లొంగిపోతాడని ప్రచారం జరిగింది. కానీ అలా జరగలేదు. అయితే వారం, పది రోజుల్లో గణపతి లొంగిపోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోలీస్ బృందం నేపాల్, ఫిలిప్పీన్స్ వెళ్లనుంది. గణపతి పోలీసుల ముందు లొంగిపోతే రక్షణ కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి పిలుపు ఇచ్చిన గంటల్లోనే గణపతి పోలీసుల టచ్‌లోకి వచ్చాడంటూ వార్తలు రావటం గమనార్హం. ఇకపోతే నేటితో తెలంగాణ మావోయిస్ట్ రాష్ట్ర కమిటీ అంతర్థానమైంది డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. తెలంగాణకు చెందిన 7 మంది మావోయిస్టులు మాత్రమే మిగిలి ఉన్నారని, ఆ ఏడు మంది తెలంగాణలో కాకుండా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని వెల్లడించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 'మావోయిస్టు అగ్రనేత గణపతి అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన అనారోగ్య కారణాలతో అజ్ఞాతంలో ఉ న్నట్టు సమాచారం ఉంది. లొంగిపోవాలని గణపతికి విజ్ఞప్తి చేస్తున్నాము. మావోయిస్టు అగ్ర నేతలు లొంగిపోవడంతో.. రాష్ట్ర కమిటీ నేతలు, కమిటీ సభ్యులు కూడా లొంగిపోవడానికి ముందుకు వస్తున్నారు.





# మహిళల పట్ల సమాజంలో గౌరవం పెరగాలి

- ఆర్థిక స్వావలంబన దిశగా మహిళా ఉద్యోగుల అడుగులు
- ముఖ్య అతిథులుగా హాజరైన సివిల్ జడ్జి తరుణి, డాక్టర్ రాధిక
- టిఎన్జీఓ ఆధ్వర్యంలో ఆటపాటలతో సందడి
- సిద్దిపేటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు!

**మనసులో మాట - సిద్దిపేట**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టిఎన్జీఓ) సిద్దిపేట జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో పబ్లిక్ సర్వెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు సివిల్ జడ్జి వేముగంటి తరుణి, వైద్య నిపుణులు డాక్టర్ రాధిక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

### మహిళల గౌరవమే సమాజ బాధ్యత

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం కేవలం ఒక రోజు వేడుకలకే పరిమితం కాకూడదని, మహిళల పట్ల నిరంతరం గౌరవం, మానవత్వంతో వ్యవహరించే భావన సమాజంలో పెరగాలని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రస్తుతం మహిళలు కుటుంబ బాధ్యతలను మోస్తూనే, ఉద్యోగ రంగంలోనూ రాణిస్తూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని కొనియాడారు.

### ఆరోగ్యమే మహాభాగ్యం

మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య నిపుణులు సూచించారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల సలహాలు తీసుకోవాలని కోరారు. స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని వివరించారు. మహిళలు చేసే పనులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, కుటుంబాన్ని సత్పథంలో నడిపించే బాధ్యత వారిపైనే ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రమ్ రెడ్డి, సహాధ్యక్షులు నిమ్మ సురేందర్ రెడ్డి, కోశాధికారి అశ్వక్ అహ్మద్ పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా మహిళా విభాగం సభ్యులు వినయ సుకుమారి, అనురాధ, అరుణ, జమున రాణి, సుజాత, శ్వేత, చంద్రకళ, మంజుల, మౌనిక, మానస, జయశ్రీ, పుష్పలత తదితరులు హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

# రైతు భరోసా నిధులు వెంటనే ఇవ్వాలి!

- యాప్‌ల ఇబ్బందులు వీడి సకాలంలో యూరియా అందించాలి
- స్వామినాథన్ కమిటీ సిఫార్సులు పక్కాగా అమలు చేయాలి
- జన్నారం మండల రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక





**జన్నారం, మార్చి 7 (మనసులో మాట):**

రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, యాప్‌లతో సంబంధం లేకుండా రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బోడెంకి చందు డిమాండ్ చేశారు. శనివారం జన్నారం మండల కేంద్రంలో కొండగుర్ల లింగన్న అధ్యక్షతన రైతు సంఘం జనరల్ బాడీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బోడెంకి చందు మాట్లాడుతూ.. దేశానికి వెన్నెముక అయిన రైతు అభివృద్ధికి ప్రభుత్వాలు చేయూతనివ్వాల్సింది పోయి రకరకాల యాప్‌ల పేరుతో వారిని మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా, రుణమాఫీ నిధులను తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన కోరారు.

సాగు చేస్తున్న కౌలు రైతులకు కూడా భరోసా కల్పించి ప్రభుత్వం అండగా నిలవాలని చందు సూచించారు. రైతుల ఆదాయం పెరగాలంటే స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం సీ2+50 విధానాన్ని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను అందించి సాగు ఖర్చును తగ్గించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం రైతులంతా ఏకమై పోరాటాల ద్వారా ప్రభుత్వాల మెడలు వంచి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జన్నారం మండల రైతు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుక్కటికారి శ్రీనివాస్, కార్యదర్శిగా దుర్గం దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఒడిపెల్లి చంద్రన్న, కోరుట్ల శంకరయ్య ఎన్నికయ్యారు. అలాగే సహాయ కార్యదర్శులుగా అంబటి కాంతాయ్య, గడ్డం విజయ్ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే. అశోక్, సీఐటీయూ మండల కన్వీనర్ అంబటి లక్ష్మణ్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.





# మనం మారుదాం - మన పట్టణాన్ని మార్చుదాం!

- ఎర్ర చెరువు వద్ద కమిషనర్ అశ్రిత్ కుమార్ పారిశుద్ధ్య పనులు
- బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారికి జరిమానాలు తప్పవు
- 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మొక్కలు నాటిన అధికారులు

**మనసులో మాట - సిద్దిపేట**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సిద్దిపేట పట్టణంలోని ఎర్ర చెరువు వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ స్వయంగా సిబ్బందితో కలిసి ఈ పనుల్లో పాల్గొన్నారు. చెరువు నీటిలో పేరుకుపోయిన ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లను తొలగించడమే కాకుండా కట్టపై ఉన్న పిచ్చి మొక్కలు, గడ్డిని శుభ్రం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ సూచించారు. స్వయంగా కమిషనర్ చీపురు పట్టి ఎండిన ఆకులను ఊడ్చి చెత్త వాహనంలో వేశారు. సిబ్బంది అందరూ బృందాలుగా ఏర్పడి చెరువు కట్టను సుందరంగా తీర్చిదిద్దారు.

పట్టణ ప్రజలు తమ ఇళ్లలో వెలువడే వ్యర్థాలను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకే అందజేయాలని కమిషనర్ కోరారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం వల్ల పట్టణ పరిశుభ్రత దెబ్బతింటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో దాదాపు ప్రతి ఇంటి నుండి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేస్తున్నారని తెలిపారు. కొందరు మాత్రమే అవగాహన లేని కారణంగా బహిరంగ ప్రాంతాల్లో వ్యర్థాలను వేస్తున్నారని.. అలాంటి వారిని గుర్తించి జరిమానాలు సైతం విధిస్తున్నామని హెచ్చరించారు. మనలో మార్పు వస్తేనే పట్టణంలో మార్పు వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, బందారం రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని మిలన్ గార్డెన్ వద్ద కమిషనర్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చారు.



# బస్వాపూర్ గీతాంజలి పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్!

**విద్యార్థుల్లో పోషకాహారంపై అవగాహన**

**సంప్రదాయ వంటకాలతో అదరగొట్టిన చిన్నారులు**

**జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని పిలుపు**



**కోహెడ, మార్చి 7 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలోని గీతాంజలి పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించేందుకు 'ఫుడ్ ఫెస్టివల్' వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల నేతృత్వంలో రకరకాల పోషకాహార వంటకాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శనకు ఉంచారు. చిన్నారులు తయారు చేసిన పలు రకాల సంప్రదాయ వంటకాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. బయటి తినుబండారాలు అంటే జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు బయటి వస్తువులను వదిలి, ఇంట్లో తయారు చేసిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ శాలిని కుమారి సూచించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పోషక విలువలున్న ఆహార ప్రాముఖ్యతను చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ తాటిపాముల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శాలిని కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ సర్పంచ్ బానోత్ లింగంనాయక్, ఉపసర్పంచ్ తాటిపాము ప్రవీణ్, రంజిత్, బండి శ్రీను, విరస్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# ఉపాధి కూలీలకు వడదెబ్బ తగలకుండా పక్కా చర్యలు!

**ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 6 నుండి 11 గంటల వరకే పని**

**పని ప్రదేశాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, టెంట్ల ఏర్పాటు**

**జన్నారం మండలంలో ఉపాధి పనులను పరిశీలించిన ఏపీవో రవీందర్**

**జన్నారం, మార్చి 7 (మనసులో మాట)**



మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీల సంక్షేమం కోసం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఉపాధి హామీ పథకం ఏపీవో రవీందర్ తెలిపారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న పనులను ఆయన స్వయంగా పరిశీలించి కూలీలకు పలు సూచనలు చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పని వేళల్లో మార్పులు చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కూలీలు ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు మాత్రమే పని చేయాలని, మధ్యాహ్నం ఎండలోకి రావద్దని ఆయన సూచించారు.

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ప్రతి పని స్థలం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచామని రవీందర్ తెలిపారు. కూలీల దాహం తీర్చడానికి సరిపడా తాగునీటిని, విశ్రాంతి తీసుకోవడానికి టెంట్లను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. పని ప్రదేశంలో ఎవరికైనా నీరసంగా అనిపించినా.. ఆరోగ్యం క్షీణించినా వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లకు సమాచారం అందించాలని ఏపీవో కోరారు. కూలీల ఆరోగ్యం, రక్షణ తమకు ముఖ్యమని, నిబంధనల ప్రకారం వారికి రావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# పల్లె దవాఖానలో మెరుగైన వైద్యం అందించాలి

**అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్**

**99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా బస్వాపూర్ లో తనిఖీలు**



**కోహెడ, మార్చి 8 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో ప్రజాపాలన లక్ష్యం నెరవేరేలా.. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పల్లె దవాఖానను శనివారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని హాజరు పట్టికతో పాటు మందుల నిల్వలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని.. ఆస్పత్రికి వచ్చే రోగులతో ప్రేమ, ఆప్యాయతతో మాట్లాడి వారికి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. దవాఖాన ఆవరణను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు అనిత, శారదకు విజ్ఞప్తి చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ స్వయంగా అక్కడ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర కార్యాలయాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీవో రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ సర్పంచ్ బానోత్ లింగం, ఉప సర్పంచ్ తాటిపాముల ప్రవీణ్, వార్డు సభ్యులు బండి సంపత్, పుల్లూరి నవీన్, తాటిపాముల శంకర్ హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి రేఖ, హుస్నాబాద్ డివిజన్ రైతు ఆత్మ కమిటీ డైరెక్టర్ తాటిపాముల లింగం, కోహెడ మార్కెట్ డైరెక్టర్ బిజుగా యాదగిరి పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు అమరేందర్ రెడ్డి, తాడేం శంకర్, సానది సింగరి, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# సమాజ నిర్మాణంలో మహిళలదే కీలక పాత్ర

"స్త్రీ లేకపోతే జననం లేదు
స్త్రీ లేకపోతే గమనం లేదు
స్త్రీ లేకపోతే జీవం లేదు
స్త్రీ లేకపోతే సృష్టి లేదు"




ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ మహిళా దినోత్సవం మహిళల సాధనలను గుర్తించి గౌరవించడమే కాకుండా, సమాజంలో వారి హక్కులు, సమానత్వం మరియు సాధికారత గురించి అవగాహన పెంపొందించే ఒక ముఖ్యమైన రోజు. ఒక కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందాలంటే మహిళల పాత్ర అత్యంత కీలకం. అయినప్పటికీ ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో మహిళలు ఇప్పటికీ వివక్ష, అసమాన అవకాశాలు, హింస వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మహిళా దినోత్సవం కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాకుండా, సమాజం తన బాధ్యతను గుర్తు చేసుకునే రోజు కూడా.

## మహిళా దినోత్సవం - చారిత్రక నేపథ్యం

ప్రపంచ మహిళా దినోత్సవం ఆరంభం 20వ శతాబ్దం ప్రారంభంలో జరిగింది. ఆ కాలంలో పరిశ్రమల విస్తరణతో పాటు మహిళలు కూడా కార్మిక రంగంలో ప్రవేశించారు. అయితే వారికి తక్కువ వేతనం, ఎక్కువ పని గంటలు మరియు అనేక అన్యాయాలు ఎదురయ్యాయి. ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమాలు ప్రారంభించారు.

మహిళలకు సమాన వేతనం, ఓటు హక్కు మరియు మెరుగైన పని వాతావరణం కోసం జరిగిన పోరాటాల ఫలితంగా మహిళా హక్కుల ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా బలపడింది. క్రమంగా ఈ ఉద్యమం అంతర్జాతీయ స్థాయికి చేరి, మార్చి 8ను మహిళా దినోత్సవంగా గుర్తించడం ప్రారంభమైంది. అప్పటి నుంచి ఈ రోజు మహిళల హక్కుల కోసం జరుగుతున్న పోరాటానికి ప్రతీకగా నిలుస్తోంది.

## సమాజ నిర్మాణంలో మహిళల కీలక పాత్ర

స్త్రీ అనేది కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు; ఆమె అనేక పాత్రల సమాహారం. తల్లి, సోదరి, భార్య, స్నేహితురాలు వంటి అనేక రూపాల్లో మహిళ కుటుంబాన్ని మాత్రమే కాకుండా సమాజాన్ని కూడా నిర్మిస్తుంది.

ప్రాచీన కాలం నుంచి నేటి వరకు మహిళలు సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను తరతరాలకు అందిస్తూ సమాజాన్ని ముందుకు నడిపించారు. ఒక మహిళ విద్యావంతురాలైతే ఒక కుటుంబం మాత్రమే కాదు, ఒక సమాజం కూడా అభివృద్ధి చెందుతుంది. అందుకే మహిళా విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అనేక సామాజిక సంస్కర్తలు ఎప్పటినుంచో చెప్పుతున్నారు.

## ఆధునిక కాలంలో మహిళల విజయాలు

ఇటీవలి దశాబ్దాల్లో మహిళలు అనేక రంగాల్లో విశేషమైన విజయాలను సాధించారు. విజ్ఞానశాస్త్రం, సాంకేతికత, రాజకీయాలు, క్రీడలు, వ్యాపారం, కళలు, ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను నిరూపిస్తున్నారు.

భారతదేశంలో కూడా మహిళలు అనేక కీలక పదవులను అలంకరించారు. విద్యావంతమైన మహిళలు ఆర్థిక రంగంలో, పరిపాలనలో మరియు పరిశోధనలో విశేష కృషి చేస్తున్నారు. క్రీడల్లో భారతీయ మహిళలు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తూ దేశానికి గౌరవాన్ని తీసుకొస్తున్నారు. ఇది మహిళల సామర్థ్యానికి ఒక స్పష్టమైన ఉదాహరణ. సరైన అవకాశాలు మరియు ప్రోత్సాహం ఉంటే మహిళలు ఏ రంగంలోనైనా అగ్రస్థానానికి చేరగలరని ఈ విజయాలు చూపిస్తున్నాయి.

## గ్రామీణ మహిళల సాధికారత

పట్టణాల్లో మహిళల పురోగతి కొంతవ రకు కనిపిస్తున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఇంకా పూర్తిగా మారలేదు. అయినప్పటికీ స్వయం సహాయక సంఘాలు గ్రామీణ మహిళలకు ఒక కొత్త దారిని చూపిస్తున్నాయి.

ఈ సంఘాల ద్వారా మహిళలు చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళలు కీలక పాత్ర పోషిస్తూ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తున్నారు.

అభివృద్ధి జరిగినప్పటికీ మహిళలు ఇంకా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో లింగ వివక్ష ఇంకా కొనసాగుతోంది. మహిళలకు సమాన వేతనం లేకపోవడం, ఉద్యోగాల్లో వివక్ష, విద్యలో అసమాన అవకాశాలు వంటి సమస్యలు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. అదనంగా గృహ హింస, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా వంటి సమస్యలు మహిళల భద్రతను సవాలు చేస్తున్నాయి. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి చట్టాలు ఉన్నప్పటికీ వాటి అమలు మరింత బలంగా ఉండాలి.

## విద్య - మహిళా సాధికారతకు మూలం

మహిళా సాధికారతలో విద్య కీలక పాత్ర పోషిస్తుంది. ఒక బాలికకు విద్య లభిస్తే ఆమె తన జీవితాన్ని స్వయంగా నిర్మించుకునే సామర్థ్యాన్ని పొందుతుంది. విద్య మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది, సమాజంలో తమ హక్కుల కోసం నిలబడే శక్తిని అందిస్తుంది. అందుకే ప్రతి బాలికకు నాణ్యమైన విద్య అందించడం సమాజం యొక్క ముఖ్య బాధ్యత. బాలికల విద్యలో పెట్టుబడి పెట్టడం అంటే భవిష్యత్తులో సమాజ అభివృద్ధికి పెట్టుబడి పెట్టినట్టే.

## మహిళల భద్రత - అత్యవసర అంశం

మహిళల భద్రత అనేది సమాజంలో అత్యంత ముఖ్యమైన అంశం. మహిళలు భయభ్రాంతులు లేకుండా జీవించగలిగే వాతావరణం కల్పించడం ప్రతి ప్రభుత్వానికి మరియు సమాజానికి బాధ్యత.

సాంకేతికత అభివృద్ధి చెందిన ఈ కాలంలో మహిళల భద్రత కోసం అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇంకా సమాజ దృక్పథంలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. మహిళల పట్ల గౌరవం అనే విలువ చిన్నప్పటి నుంచే పిల్లలకు నేర్పించాలి.

## సమానత్వం - నిజమైన అభివృద్ధి దిశ

ఒక సమాజం నిజంగా అభివృద్ధి చెందాలంటే మహిళలకు సమాన అవకాశాలు ఉండాలి. ఉద్యోగాల్లో, రాజకీయాల్లో, విద్యలో మహిళలకు సమాన భాగస్వామ్యం కల్పించడం అత్యంత అవసరం.

మహిళా సాధికారత కేవలం మహిళల సమస్య మాత్రమే కాదు, అది సమాజం మొత్తం అభివృద్ధికి సంబంధించిన అంశం. మహిళలు బలపడితే కుటుంబాలు బలపడతాయి, కుటుంబాలు బలపడితే దేశం అభివృద్ధి చెందుతుంది.

భవిష్యత్తులో మహిళల సాధికారతను మరింత బలపరచడానికి సమాజం, ప్రభుత్వం మరియు విద్యాసంస్థలు కలిసి పనిచేయాలి. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం, వారి భద్రతను నిర్ధారించడం, వారి ప్రతిభను ప్రోత్సహించడం వంటి చర్యలు అవసరం.

మహిళల పట్ల గౌరవం, సమానత్వం అనే విలువలను సమాజం ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుంది. ప్రపంచ మహిళా దినోత్సవం మహిళల సాధనలను గౌరవించడమే కాకుండా, సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలను గుర్తుచేసే రోజు. మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుంది. అందుకే మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు మరియు గౌరవం కల్పించడం ప్రతి సమాజం యొక్క ప్రధాన బాధ్యత. మహిళల సాధికారతను ప్రోత్సహించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడే సమానత్వం ఉన్న ప్రపంచాన్ని నిర్మించగలుగుతాము.

***"మహిళ ఎదిగితే కుటుంబం ఎదుగుతుంది, కుటుంబం ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది."***

*ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మాతృమూర్తులకు శుభాకాంక్షలు*

గడ్డం సత్యనారాయణ
జర్నలిస్టు
9490019787



---

# డాక్టర్ నోముల వెంకటేశ్వర్లుకు 'తెలంగాణ బెస్ట్ సైకాలజిస్టు' అవార్డు!

**వరుసగా రెండో ఏడాది ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక**

**హరిహర కళా భవన్ లో నేడు అవార్డు ప్రదానం**

**ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే, గవర్నర్ బండారు దత్తాత్రేయ**

**ఎల్బీనగర్, మార్చి 7 (మనసులో మాట):**



హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్, ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ నోముల వెంకటేశ్వర్లుకు అరుదైన గౌరవం దక్కింది. సర్ సి.వి. రామన్ అకాడమీ ఆధ్వర్యంలో ఆయన "తెలంగాణ బెస్ట్ సైకాలజిస్టు అవార్డు 2026" పురస్కారానికి ఎంపికయ్యారు. సికింద్రాబాద్ లోని హరిహర కళా భవన్ లో మార్చి 8 ఆదివారం నాడు ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. గత 2025 సంవత్సరంలో కూడా తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ నుండి ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు. మానసిక ఆరోగ్య అవగాహన, ఉచిత కౌన్సెలింగ్ సేవలు అందించడంలో ఆయన చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా వరుసగా రెండోసారి ఈ పురస్కారం దక్కింది.

ఈ అవార్డు ప్రదానోత్సవానికి కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలే తో పాటు హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. సమాజంలో మానసిక ఆరోగ్యంపై చైతన్యం కల్పించడంలో డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా నిర్వాహకులు కొనియాడారు. ఆయన నిరంతర కృషితో ఎంతో మందికి మానసిక ప్రశాంతత లభిస్తోందని పేర్కొన్నారు. విద్యావేత్తగా, సైకాలజిస్టుగా ఆయన చేస్తున్న ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.

డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు ఈ గౌరవానికి ఎంపిక కావడం పట్ల హయత్‌నగర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు, మానసిక ఆరోగ్య కార్యకర్తలు, మేధావులు ఆయనను అభినందనలతో ముంచెత్తారు. విద్యావేత్తలు, సామాజిక సేవకులు పాల్గొనే ఈ కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. వరుసగా రెండు సార్లు ఉత్తమ సైకాలజిస్టుగా నిలవడం ఆయన వృత్తి పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమని సహచరులు ప్రశంసించారు.

---




# విద్యతోనే మహిళలకు ఆత్మవిశ్వాసం!

- మహిళా సాధికారతలో విద్యది కీలక పాత్ర
- హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు
- బాలికల విద్య సమాజ అభివృద్ధికి పెట్టుబడి అన్న ప్రిన్సిపాల్

**ఎల్బీనగర్, మార్చి 7 (మనసులో మాట):**

హయత్‌నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ అపర్ణా చతుర్వేది ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందాలంటే మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మహిళా సాధికారతలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని.. ఒక బాలికకు విద్య లభిస్తే ఆమె తన జీవితాన్ని స్వయంగా నిర్మించుకునే సామర్థ్యాన్ని పొందుతుందని వివరించారు.

విద్య మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని.. సమాజంలో తమ హక్కుల కోసం నిలబడే శక్తిని అందిస్తుందని ఆయన గుర్తు చేశారు. ప్రతి బాలికకు నాణ్యమైన విద్య అందించడం సమాజం యొక్క ముఖ్య బాధ్యత అని ఆయన అన్నారు. బాలికల విద్యలో పెట్టుబడి పెట్టడం అంటే భవిష్యత్తులో సమాజ అభివృద్ధికి పెట్టుబడి పెట్టినట్టేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఇందిర, ప్రొఫెసర్ నాగేంద్ర పాల్గొన్నారు. అలాగే అధ్యాపకులు డాక్టర్ గీతానాయక్, డాక్టర్ వెంకటలక్ష్మి, డాక్టర్ విజయలక్ష్మి, రజిత, ఉమారాణి, మమత, శిరీష, సుభాషిణి, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

---

# తాండూరు ఆర్టీసీ డిపోలో ఘనంగా మహిళా దినోత్సవం!

**మహిళా కండక్టర్లు, సిబ్బందికి ఘన సన్మానం**

**ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్**

**మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్న నీరజ బాల్ రెడ్డి**



**తాండూరు మున్సిపల్, మార్చి 8:** తాండూరు ఆర్టీసీ డిపోలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. డిపో మేనేజర్ సురేష్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి తో పాటు కమిషనర్ మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో ప్రతిభ చాటుతున్న మహిళా కండక్టర్లు, డిపో సిబ్బందిని ఈ వేదికపై ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిపోకు చెందిన మహిళా కండక్టర్లు, ఇతర కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు.



# తెల్లని చర్మం కోసం
## తేలికైనా చిట్కాలు..





అందం ఎవరి సొంతం కాదు. కానీ కొందరు మాత్రం తెల్లగా ఉంటేనే అందంగా ఉన్నట్లు అనుకుంటుంటారు. అందుకోసం తెల్లగా రావాలని అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. సోషల్ మీడియాలో చెప్పే రకరకాల రెమెడీలను ట్రై చేసి లేనిపోని చిక్కుల్లో పడుతుంటారు. కొందరైతే వీటితో చర్మంపై లేనిపోని మచ్చలు వచ్చి మరింత ఆత్మనిమ్యూనతకు గురవుతుంటారు. మొఖంపై ఏదైనా ఎలర్జీ వస్తే ప్రధానంగా పసుపు రాయడం ద్వారా దానిని చాలా వరకు కంట్రోల్ చేసుకోవచ్చు. తగ్గని సమయంలో వైద్యులను సంప్రదించడం మంచిది. కానీ కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తే ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా చర్మ సౌందర్యాన్ని పెంచుకోవచ్చని సౌందర్య నిపుణులు చెప్తున్నారు. కానీ తెల్లటి చర్మమే అందం అనుకోవడం మాత్రం భ్రమే అని అంటున్నారు. అయితే చర్మం తెలుపుకు రావడం కోసం ఈ చిట్కాలను పాటించమంటున్నారు. మరి ఆ చిట్కాలు.. ఫేస్ మాస్కులు ఏంటంటే..

**అవకాడో, తేనె:** సగం అవకాడో, టీస్పూన్ తేనె తీసుకుని బాగా కలుపుకోవాలి. ఆతర్వాత వచ్చిన మిశ్రమాన్ని మొఖానికి బాగా పట్టించాలి. 20 నిమిషాలు ఆగిన తర్వాత గోరు వెచ్చని నీటితో మొఖాన్ని కడిగేసుకోవడమే. అవకాడాలో ఉండే విటమిన్ఇ చర్మానికి కావాల్సిన పోషణను అందిస్తుంది. తేనె చర్మానికి గ్లో వచ్చేలా చేస్తుంది. దీనిని వారంలో రెండు మూడు సార్లు చేస్తే చాలు మూడు వారాల్లోనే మన చర్మంలో తేడాను చూడొచ్చని సౌందర్య నిపునులు చెప్తున్న మాట.

**ఓట్స్, పెరుగు:** రెండు స్పూన్ల పెరుగు, రెండు స్పూన్ల ఓట్స్ తీసుకోవాలి. ముందుగా ఓట్స్‌ను పౌడర్‌లా చేసుకుని అందులో పెరుగు వేసి బాగా కలుపుకోవాలి. ఆ మిశ్రమాన్ని మొఖానికి పట్టించి. ఒక ఐదు నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. ఆ మిశ్రమం బాగా ఆరిపోయే వరకు లేదా 2030 నిమిషాల పాటు ఉంచుకుని ఆ తర్వాత కడిగేసుకోవాలి. పెరుగు మన చర్మానికి కావాల్సిన తేమను అందిస్తుంది. కాగా ఈ మిశ్రమాన్ని ఆయిల్ స్కిన్ వారు కూడా ట్రై చేయొచ్చు.

**అరటిపండు, తేనె:** టీస్పూన్ తేనె, సగం అరటి పండు తీసుకుని మెత్తగా చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని మొఖానికి మాస్క్ తరహాలో వేసుకోవాలి. 20 నిమిషాలు ఉంచుకుని కడిగేసుకుంటే సరిపోతుంది. అరటిపండు మన చర్మాన్ని మృధువుగా చేస్తుంది. అదే విధంగా తేనె మన చర్మానికి కావాల్సిన తేమను అందించడంతో పాటు చర్మం గ్లో వచ్చేలా చేస్తుంది.

**శనగపిండి, పెరుగు:** మూడు స్పూన్ల శనగపిండి, రెండు టీస్పూన్ల పెరుగు తీసుకుని మెత్తగా మిక్స్ చేసుకోవాలి. ఆ మిక్చర్‌ను మొఖానికి పట్టించి అరగంట ఆగిన తర్వాత కడిగేసుకోవాలి. వనగపిండి చర్మంలోని మలినాలను తీసేయడంలో సహాయపడుతుంది. అలాగే పెరుగు చర్మానికి కావాల్సిన తేమను అందిస్తుంది.

**రోజ్ వాటర్, గ్లిజరిన్:** రెండు స్పూన్ల రోజ్ వాటర్, టీస్పూన్ గ్లిజరిన్‌ను బాగా కలిపి ఆ మిశ్రమాన్ని మొఖానికి పట్టించాలి. అరగంట ఆగిన తర్వాత కడిగేసుకోవాలి. రోడ్ వాటర్ మన చర్మం రిలాక్స్ అయ్యేలా చేస్తుంది. గ్లిజరిన్ చర్మంలోని తేమను పెంచి అందంగా మారుస్తుంది.

వీటితో పాటుగా ఇంత పని కూడా చేసుకోలేం అనుకునే వారు. మార్కెట్లో దొరికే విటమిన్ఇ కాప్సుల్స్‌ను తీసుకుని.. ఒక కాప్సుల్‌కు రంధ్రం చేసి లోపలి ఔషదాన్ని చేతిలో వేసుకోవాలి. అందులో రెండు మూడు చుక్కల కొబ్బరినూనె లేదా ఆలివ్ ఆయిల్ లేదా బాదం ఆయిల్ కలుపుకుని మొఖానికి బాగా పట్టించాలి. అరగంట ఆగిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా చేయడం ద్వారా కూడా చర్మ సౌందర్యం పెరుగుతుందని సౌందర్య నిపుణులు చెప్తున్నారు.



# గుండె ఆరోగ్యం కోసం
## వీటిని తినాల్సిందే..!


మన శరీరంలో నిరంతరం పనిచేసే అవయవం గుండె. రాత్రింబవళ్లు ఇది పనిచేస్తూనే ఉంటుంది. అటువంటి ఈ గుండె ఈ మధ్య చాలా వీక్‌గా మారుతోంది. చిన్నారులు సైతం హార్ట్ ఎటాక్ ఉచ్చులో పడి ప్రాణాలు కోల్పోతున్నారు. రానురాను గుండె సంబంధిత సమస్యలు అధికమవుతున్నాయని వైద్యులు చెప్తున్నారు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకునే బాధ్యత వారిపైనే ఉంటుంటుందని, సరైన డైట్ మెయింటెయిన్ చేయడం ద్వారా గుండెను పదిలంగా ఉంచుకోవచ్చని అంటున్నారు నిపుణులు. శరీరంలో కొవ్వు పెరిగితే అది గుండెపై తీవ్ర ప్రభావం చూపుతుంది. గుండెకు పని పెరిగి బకెట్ తన్నేనే ప్రమాదం పొంచి ఉంటుందని వైద్యులు అంటున్నారు. మరి గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలో చూద్దాం..

శరీరంలో అధికంగా పెరిగిన కొవ్వును తగ్గించడంలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అద్భుతంగా పనిచేస్తాయి. కాబట్టి ఈ ఒమెగా 3 ఆమ్లాలు ఉండే ఆహారలు.. చేపలు, వాల్‌నట్స్, అవిసెలు వంటి వాటిని మన రోజువారీ ఆహారంలో ఉండేలా చూసుకోవడం మంచిదని పోషకాహార నిపుణులు చెప్తున్నారు.

దాంతో పాటుగా మన ఆహారంలో ప్రొటీన్ పుష్కలంగా ఉండే బీన్స్, చిక్కుళ్ళు, టోఫూ వంటి వాటిని కూడా కలుపుకోవాలని చెప్తున్నారు నిపుణులు. ప్లాంట్ బేస్డ్ ప్రొటీన్ మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయని చెప్తున్నారు. దాంతో పాటుగానే మన రుచి గ్రంథులకు సంతృప్తి కలిగించే కొవ్వులను తీసుకోవడం తగ్గించాలని చెప్తున్నారు నిపుణులు. ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడ వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని వివరిస్తున్నా నిపుణులు.

గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం కూడా తీసుకోవాలని చెప్తున్నారు నిపుణులు. దీని వల్ల బాడీలోని చెడు కొవ్వు శాతం తగ్గుతుందని, మంచి కొవ్వు పెరుగుతుందని చెప్తున్నారు. అందుకోసం ఫైబర్ అధికంగా ఉండే ఓట్స్, బార్లీ, ఫ్రూట్స్ వంటి వాటిని తీసుకోవాలి. దీని వల్ల జీర్ణ సమస్యలు కూడా తగ్గుతాయి. యాంటీ ఆక్సిండెంట్స్ అధికంగా ఉండే ఫలాలు తీసుకోవడం కూడా బాగా పెంచాలని చెప్తున్నారు నిపుణులు.

ఇవన్నీ చేస్తూనే ప్రతి రోజు ఉదయాన్ని కాసేపు వ్యాయామం చేయడం కూడా గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా వ్యాయామం బాగా పనిచేస్తుంది. దాంతో పాటుగానే మన బరువును కూడా అదుపులో ఉంచుకోవాలని పోషకాహార నిపుణులు చెప్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడమే కాకుండా బరువు కూడా తగినంతే ఉండాలని, వయసు, ఎత్తును బట్టి ఎంత బరువు ఉండాలో అంతే మెయింటెన్ చేయాలని నిపుణులు





# రోజూ రోటీలు లాగించేస్తున్నారా..
## ఈ సమస్యలు తప్పవు..

బరువు తగ్గాలని అనుకునేవారు, పర్ఫెక్ట్ డైట్ మెయింటెన్ చేయాలనుకునే వారు చాలా వరకు వారి ఆహారంలో మార్పు చేస్తారు. అది కూడా అధికశాతం రాత్రి పూట భోజనాన్ని రోటీలతో రీప్లేస్ చేసుకుంటారు. మంచిదే కదా అని రోటీలను ప్రతి రోజూ లాగించేస్తుంటారు. కానీ ఇలా చేయడం కూడా తీవ్ర అనారోగ్యాలకు దారి తీస్తుందని, రోజూ రోటీలు తినడం వల్ల కొన్ని సమస్యలను కోరి తెచ్చుకున్నట్లే అవుతుందని వైద్య నిపుణులు చెప్తున్నారు. పోషకాహార నిపుణులు కూడా ఇది వాస్తవమేనని అంటున్నారు. బరువు తగ్గాలని అనుకునే వారు రోజుకో వెరైటీ డైట్ ఫుడ్ తీసుకోవచ్చని, కానీ ప్రతి రోజూ రోటీలే తింటే మాత్రం తిప్పలు తప్పవని అంటున్నారు

ప్రతి రోజూ ఒకపూట రోటీలు తింటే మూడు నెలలకల్లా కొవ్వు కరిగి ఫ్లాట్ పొట్ట వస్తుందని కొందరు అనుకుంటే.. రాత్రిపూట భోజనం మానేసి రోటీలు తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు వస్తాయని మరికొందరు భావించి ఈ డైట్‌లోకి దిగుతారు. కానీ ప్రతి రోజూ రోటీలను తినడం వల్ల ఎన్ని లాభాలు ఉన్నాయో.. అన్నే సమస్యలు కూడా వస్తాయని, ఈ సమస్యలు ఉన్నవారు రోటీలను రోజూ తింటే ఆ సమస్య మరింత అధికమవుతుందని అంటున్నారు నిపుణులు. మరి రోటీలతో అంతటి సమస్యలు ఏమొస్తాయో ఒకసారి తెలుసుకుందామా..

**గెండె సమస్యలు:** రోజూ రోటీలు తినడం వల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందంటున్నారు వైద్య నిపుణులు. గోధుమల్లో ఉండే కార్బోహైడ్రేట్లు మన శరీరంలో కొవ్వు పెరుగుతుంది. తద్వారా రక్తనాళాలపై ఒత్తిడి పెరిగి గుండెకు పనిభారం అధికమవుతుంది. అది ఎక్కువ అయినప్పుడు గుండె సంబంధిత రోగాలు అనేకం వస్తాయి.

**అధిక బరువు:** గోధుమల్లో పుష్కలంగా ఉండే కార్బోహైడ్రేట్లు మన బరువు పెరగడానికి అద్భుతంగా పనిచేస్తాయి. వీటివల్ల కొవ్వు పెరిగి తక్కువ సమయంలోనే అధికంగా బరువు పెరుగుతాం. రోజూ రోటీలు తినడం వల్ల బరువు తగ్గడమేమో కానీ బరువు పెరగడం మాత్రం ఖాయం.

**థైరాయిడ్:** థైరాయిడ్ సమస్య ఉన్న వారు గోధుమలకు వీలైనంత దూరంగా ఉండాలి. గోధుమల్లో ఉండే గ్లూటెల్ ఆటో ఇమ్యూన్ థైరాయిడ్ సమస్యల ప్రమాదాన్ని అధికం చేస్తుంది. దీని వల్ల థైరాయిడ్ సమస్య కూడా పెరుగుతుంది. కాబట్టి థైరాయిడ్ సమస్య ఉన్న వారు గోధుమ పిండి పదార్థాలకు దూరంగా ఉండటం మంచిదని, వాళ్లు డైట్ మెయింటెన్ చేయాలనుకుంటే రొట్టెలకు బదులుగా మరేమైనా ట్రై చేయడం మంచిదని నిపుణులు అంటున్న మాట.

**నీరసం:** నీరసంగా ఉన్న సమయంలో గోధుమ రొట్టెలను తింటే నీరసం తగ్గకపోగా అధికమవుతుందని నిపుణులు అంటున్నారు. వీటిలో అధికంగా ఉండే కార్బోహైడ్రేట్లు అలసటను అధికం చేస్తాయని, రోటీలను ఎంత ఎక్కువగా తీసుకుంటే నీరసం అంత పెరుగుతుందని, మరికొందరికి ఈ కారణంగానే ఎన్ని తీన్నా ఆకలి తీరిన ఫీలింగ్ రాదని పోషకాహారా నిపుణులు వెల్లడిస్తున్నారు.

**ఏం చేయాలంటే:** రొట్టెలు మన ఆరోగ్యానికి మంచిదే అయినా వాటిని రోజూ తీసుకుంటే ఈ సమస్యలు వస్తాయి. కానీ వారంలో ఒకటి రెండు సార్లు తీసుకోవడం ద్వారా ఈ సమస్యల నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చని అంటున్నారు నిపుణులు. కాగా ఆ తినే ఒకటి రెండు రోజులు కూడా వరుసగా కాకుండా మధ్య రెండు మూడు రోజులు గ్యాప్ వచ్చేలా చూసుకోవాలని వివరిస్తున్నారు. మిగిలిన రోజుల్లో ఇతర డైట్ ఫుడ్స్‌ను ట్రై చేయొచ్చని, ఓట్స్, సలాడ్స్ వంటి వాటిని తినడం అలవాడు చేసుకోవచ్చని అంటున్నారు.

లేదు రోజూ రోటీలే తినాలి అనుకుంటే మాత్రం రెండుకు మంచి రొట్టెలు తినొద్దంటున్నారు. ఆ రెండు రొట్టెలకు అధికంగా ఫైబర్ ఉండే కూరలను ఎక్కువగా తీసుకోవాలని చెప్తున్నారు నిపుణులు. కూర ఎక్కువగా తినడం ద్వారా ఈ సైడ్ ఎఫెక్ట్స్ చాలా వరకు కంట్రోల్ చేయొచ్చని చెప్తున్నారు. అయితే ఎంత ప్రయత్నించినా డైట్ మార్చిన కొద్ది రోజుల్లోనే ఏమైనా ఆరోగ్యం తేడాగా అనిపిస్తే మాత్రం డాక్టర్‌ను కన్సల్ట్ అవ్వాలని, వైద్యులు చెప్పిన దాని ప్రకారం డైట్‌లో మార్పులు చేర్పులు చేసుకోవాలని నిపుణులు వెల్లడిస్తున్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# తరాలకు వారధి మహిళ



## అబల కాదు ఆమె సకల శక్తి స్వరూపిణి



'కార్యేషు దాసి' అంటూ.. 'దాస్యరికం' అంటగడుతరు
'కరణేషు మంత్రి' అంటూ..తన ఆలోచనలనే కొట్టిపారేస్తరు
'భోజ్యేషు మాత' అంటారే తప్ప..అంతటి స్థానం ఇవ్వరు
'శయణేషు రంభ' అని తన ఇష్టాయిష్టాలను లెక్క చేయరు
'రూపేషు లక్ష్మీ' అని పొగుడుతూనే..పక్క చూపులు చూస్తరు
'క్షమయా ధరిత్రి' అని..కీర్తిస్తూనే ఓపికకే పరీక్ష పెడుతరు

అలాంటి 'అపురూపమైన-ఆడజన్మ' ఔన్నత్యాన్ని గుర్తించి జరుపుకునేదే నేటి 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'

'భూ-దేవంత' సహనాన్ని నింపుకొని..ఆ దేవుని ప్రతిరూపంగా ప్రేమిస్తూ..అడుగడుగునా అవహేళన అఘాయిత్యాలు భరిస్తూ.. అందులోనే చిన్ని సంతోషాలనూ వెతుక్కుంటూ తృప్తిపడుతూ... బ్రతికే 'అల్పాసంతోషి' మహిళ.!

అమృత హృదయాన్ని కలిగివున్న దేవతాస్వరూపిణి మహిళ.!అమ్మమనసుతో క్షమించే పార్వతీ మాత మహిళ.! తన ఉనికిని అంతమొందించే ఆగడాలు హద్దుదాటిన వేళ అపర కాళికై అంతమొందించే శక్తిస్వరూపిణీ..మహిళా..!

సమాన హక్కులంటూ వీధిన పడే ఓ మహిళా.. నీ ఔన్నత్యమెంతటిదో నీవేరుగవా..? సమస్త సృష్టికి ఆధారభూతం నీవేకదా..

నీవు లేనిదే పురుషుడు ఏ శుభకార్యానికీ పనికిరాడంటూ వేదమే ఘోషిస్తుంది.!

స్త్రీత్వం నింపుకుని సమస్త జగత్తు శోభిస్తుంది..మహిళ అంటే 'మమతల కోవెల'.! పరమాత్మ సృష్టిలో అమృతమయమైన దీవెన..సమస్త మానవాళికి 'ఆడదే..ఆధారం' మనందరి కథ 'ఆడ'నే ఆరంభం.!!

మేడవరపు రంగనాయకులు

సృష్టికి మూలం ఆమె.. ప్రగతికి ప్రాణం ఆమె. ఒక చేత్తో ఊయల ఊపుతూనే, మరో చేత్తో ప్రపంచాన్ని శాసించగల శక్తి మహిళ సొంతం. తల్లిగా, భార్యగా, సోదరిగా కుటుంబ భారమంతా మోస్తూ, అందరి సుఖ సంతోషాల కోసం తనను తాను అర్పించుకునే త్యాగమూర్తి ఆమె. విద్య, వైద్యం, రాజకీయం, క్రీడలు, అంతరిక్ష పరిశోధనలు.. ఇలా రంగమేదైనా సరే, పురుషులతో సమానంగా, కొన్నిసార్లు వారిని మించి ప్రతిభను చాటుతోంది. సమాజంలో ఎదురయ్యే వివక్షను, అడ్డంకులను ఎదిరిస్తూ తన ఉనికిని చాటుకోవడానికి ఆమె నిరంతరం చేస్తున్న పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఆశయ సాధనలో అలుపెరుగక పోరాడుతూ, అవాంతరాలను అధిగమిస్తూ, అంచెలంచెలుగా ఎదుగుతున్న మహిళా మూర్తులకు వందనం చేసే సమయం ఇది. నేడు 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా మహిళామణులు అందరికీ శుభాకాంక్షలతో.. "మనసులో మాట" అందిస్తున్న ప్రత్యేక కథనం.



### మనుగడకు మూలం.. ప్రగతికి సోపానం

మహిళ లేని జగతిని, పరిణతి లేని ప్రకృతిని ఊహించలేం. మానవ మనుగడకు మూలమైన స్త్రీ, నేడు అన్ని రంగాల్లోనూ తన ముద్ర వేస్తోంది. అంతరిక్ష పరిశోధనల నుండి అట్టడుగు వర్గాల సంక్షేమం వరకు ఆమె లేని చోటు లేదు. మహిళల సాధికారత కేవలం ఒక నినాదం కాదు, అది ఒక సామాజిక అవసరం. వివక్షకు వ్యతిరేకంగా, సమాన హక్కుల కోసం కార్మిక ఉద్యమం నుండి పుట్టిన ఈ దినోత్సవం, నేడు ప్రపంచ వ్యాప్తంగా మహిళల సత్తాను చాటుతోంది.

### సవాళ్లు - వాస్తవాలు

ఎన్నో చట్టాలు, హక్కులు అందుబాటులోకి వచ్చినా, నేటికీ మహిళలు మతం, ఆచారం, సంస్కృతి మరియు వరకట్నం వంటి సమస్యల సుడిగుండంలో చిక్కుకుంటూనే ఉన్నారు. ఒకవైపు సామాజికంగా ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నా, మరోవైపు లైంగిక వేధింపులు, అత్యాచారాలు వంటి అమానుష కృత్యాలు ఆమెను వెంటాడుతూనే ఉన్నాయి. "న స్త్రీ స్వాతంత్ర్యమర్హతి" అనే పాతకాలపు భావజాలాన్ని తుడిచిపెట్టి, మహిళా స్వేచ్ఛకు పునాదులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### ఆలోచనా విధానంలో మార్పు రావాలి

కేవలం మహిళా దినోత్సవం రోజున మాత్రమే ఆమెను గౌరవించి, మిగిలిన రోజుల్లో విస్మరించే ధోరణి మారాలి. మహిళా దినోత్సవం అనేది ఒక రోజు వేడుక కాదు, అది నిరంతర గౌరవ ప్రక్రియ. పరాయి స్త్రీని తల్లిగా భావించే సంస్కారం ప్రతి పురుషుడిలో కలగాలి. ఆంక్షల సంకెళ్లు, సమాజం విధించే అనవసరపు ఆంక్షలు తెంచుకున్నప్పుడే ఆమె ఆకాశమే హద్దుగా ఎదగగలదు. మహిళా శక్తికి సాటిలేదు. ఓర్పులో భూదేవిని, కరుణలో మాతృమూర్తిని, ధైర్యంలో వీరనారిని పుణికి పుచ్చుకున్న మహిళకు మనం ఇచ్చే అతిపెద్ద బహుమతి 'గౌరవం' మరియు 'సమానత్వం'. మహిళా లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు!

### గుర్తింపు ఇంట్లోనే మొదలవ్వాలి

"యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా" (ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు) అన్న మాట అక్షర సత్యం కావాలంటే, మహిళకు గుర్తింపు ముందుగా ఆమె ఇంటి నుండే మొదలవ్వాలి. బయట ప్రపంచంలో ఎన్ని విజయాలు సాధించినా, ఇంట్లో ఆదరణ లేక వేదనకు గురవుతున్న మహిళలు ఎందరో ఉన్నారు. సమాజంలో ఆమెపై పడుతున్న కామాంధుల కన్ను, నర మృగాల కోరల నుండి రక్షణ కల్పించడం మనందరి బాధ్యత.










## అభిమానులకు గుడ్ న్యూస్

### అభిమానుల కోసం ప్రత్యేక రైలు..!

**అహ్మదాబాద్:** టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ లో భారత్, న్యూజిలాండ్ జట్లు ఆదివారం (మార్చి 8)న అహ్మదాబాద్‌లో తలపడనున్నాయి. ఈ హై వోల్టేజ్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడాలనుకునే అభిమానుల కోసం నార్తర్న్ రైల్వే ప్రత్యేక రైలును ప్రకటించింది. ఫైనల్ మ్యాచ్ టికెట్లు ఆలస్యంగా విడుదల కావడంతో చాలామంది క్రికెట్ అభిమానులు ముందుగానే ప్రయాణ ఏర్పాట్లు చేసుకోలేకపోయారు. మరోవైపు విమాన టికెట్ల ధరలు భారీగా పెరగడంతో అభిమానులు ఇబ్బందులు పడుతున్నారు. దీనితో నార్తర్న్ రైల్వే ఢిల్లీ నుంచి సబర్మతి వరకు ప్రత్యేక రైలును నడిపేందుకు సిద్ధమైంది. ఈ ప్రత్యేక రైలు నేడు (మార్చి 7)రాత్రి 11:45 గంటలకు ఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరుతుంది. ఆ రైలు మార్చి 8 మధ్యాహ్నం 2:30 గంటలకు సబర్మతి రైల్వే స్టేషన్ కు చేరుకుంటుంది. ఈ రైలు ఢిల్లీ కంటోన్మెంట్ రైల్వే స్టేషన్, గురుగ్రామ్, జైపూర్ మార్గంగా ప్రయాణిస్తుంది. 04062 ట్రైన్ నంబర్ కలిగిన ఈ రైలులో మొత్తం 19 కోచ్‌లు ఉండగా.. వాటిలో థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ కోచ్‌లు కూడా ఉంటాయి. భారత జట్టు శుక్రవారం నాడే అహ్మదాబాద్ కు చేరుకుంది. ఈ రోజు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రాక్టీస్ సెషన్ నిర్వహించనుంది. మరోవైపు న్యూజిలాండ్ జట్టు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ప్రాక్టీస్ చేయనుంది. న్యూజిలాండ్ జట్టు ప్రీ-మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్ మధ్యాహ్నం 1:30 గంటలకు జరగనుంది. భారత్ మీడియా సమావేశం మాత్రం ప్రాక్టీస్‌కు 15 నిమిషాల ముందు ప్రారంభమవుతుంది. ఇది ఇలా ఉండగా.. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ ఇప్పటివరకు న్యూజిలాండ్‌ను ఒక్కసారి కూడా ఓడించలేదు. దీనితోపాటు సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టుకు ఈసారి

## అభిషేక్ విషయంలో కోచ్, కెప్టెన్ సంచలన నిర్ణయం

### టీమిండియా తుది జట్టు ఫిక్స్!


నేడు (మార్చి 8) టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్. న్యూజిలాండ్‌తో పోరుకు భారత్ సిద్ధమైంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. అయితే.. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ అభిషేక్ శర్మపై అందరి దృష్టి ఉంది. ఈ మ్యాచ్‌లో అభిషేక్‌ను ఉంచుతారా? లేదా? తొలగిస్తారా? అనే అంశంపై జోరుగా చర్చ జరుగుతోంది. అయితే.. టోర్నమెంట్ మొత్తం అభి ప్రదర్శన నిరాశ కలిగించినప్పటికీ జట్టు నిర్వహణ మాత్రం అతనిపై నమ్మకం కోల్పోలేదని తెలుస్తోంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో జట్టులో ఎలాంటి మార్పులు చేసేందుకు కోచ్, కెప్టెన్, మేనేజ్‌మెంట్ ఇష్టపడటం లేదని సమాచారం. వాస్తవానికి.. టోర్నమెంట్ ప్రారంభమైనప్పుడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉండేది. మొదట్లో అభిషేక్ శర్మ భారత ఓపెనింగ్ బ్యాటింగ్‌కు ప్రధాన బలం అవుతాడని అందరూ భావించారు. మరోవైపు సంజూ స్థానంపై అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. ఈ టోర్నమెంట్ సంజూపై ఆశలు తక్కువగానే ఉన్నాయి. అయితే వెస్టిండీస్‌తో జరిగిన కీలక మ్యాచ్ తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సంజూ శాంసన్ స్థిరంగా ఆడుతూ విమర్శకుల నోర్లు మూయించగా, మరోవైపు అభిషేక్ శర్మ ఫామ్‌పై ప్రశ్నలు మరింత పెరిగాయి. ప్రారంభంలో శామ్సన్ గురించి చర్చలు జరిగితే, ఇప్పుడు మాత్రం టోర్నమెంట్ చివరి దశకు వచ్చేసరికి అభిషేక్ శర్మ నిరాశాజనక ప్రదర్శనే ప్రధాన చర్చగా మారింది. విధ్వంసకర బ్యాట్స్‌మెన్‌గా పేరొందిన అభిషేక్ ఈ టోర్నమెంట్‌లో రాణించలేకపోయాడు. గత ఆరు మ్యాచ్‌ల్లో అభి చేసిన పరుగులు చూస్తే పరిస్థితి స్పష్టంగా తెలుస్తుంది. వరుసగా 0, 0, 0, 15, 10, 9 పరుగులు మాత్రమే చేశాడు. జింబాబ్వేపై చేసిన అర్ధశతకం తప్ప ఈ టోర్నమెంట్‌లో చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఏదీ లేదు. అయినా తుది పోరు సమీపిస్తున్న సమయంలో ఓపెనింగ్ జంటను మార్చే ఆలోచన జట్టు నిర్వహణలో లేదని సమాచారం. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇద్దరూ అభిషేక్ శర్మపై పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. అశ్విన్ లాంటి కొంత మంది మాజీ ప్లేయర్స్ సైతం అభిషేక్‌కు మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో అవకాశం కల్పించాలని.. అభిషేక్‌ను ఒత్తిడికి దూరంగా పెడితేనే మంచి ఫలితం వస్తుందని చెబుతున్నారు. అంతేకాదు.. అభిషేక్ న్యూజిలాండ్ బౌలర్లను గతంలో సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. ఇప్పుడు కూడా అదే ఫామ్ కొనసాగిస్తాడనే నమ్మకం ఉంది.

**భారత్ (ప్లేయింగ్ XI) అంచనా:** అభిషేక్ శర్మ, సంజూ శాంసన్(w), ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్(c), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చకరవర్తి, జస్ప్రీత్ బుమ్రా.




# ముందే సంబరాలు

- ఆకట్టుకోనున్న స్టార్ల ప్రదర్శనలు




**అహ్మదాబాద్:** 2026 ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ ఉత్కంఠభరితమైన చివరి దశకు చేరుకుంది. ఈ మెగా టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం (మార్చి 8) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగనుంది. ఫైనల్‌లో భారత్ మరియు న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. ఈ హై వోల్టేజ్ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. టాస్ సాయంత్రం 6:30 గంటలకు జరుగుతుంది. అయితే, ఫైనల్ మ్యాచ్‌కు ముందు అభిమానులను అలరించేందుకు నిర్వాహకులు గ్రాండ్ ముగింపు వేడుకను ఏర్పాటు చేశారు. ఈ వేడుక సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతుంది. క్రికెట్ అభిమానులకు ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ వేడుకలో ప్రముఖ అంతర్జాతీయ పాప్ స్టార్ రాకీ మార్టిన్ప్రత్యేక ప్రదర్శన ఇవ్వనున్నారు. అలాగే బాలీవుడ్ మరియు పంజాబీ గాయకుడు సుఖ్‌బీర్ తన హిట్ పాటలతో ప్రేక్షకులను అలరించనున్నారు. గుజరాతీ జానపద సంగీతానికి ప్రతీకగా నిలిచిన ఫాల్గుని ఫాటక్‌కూడా తన ప్రత్యేక ప్రదర్శనతో వేదికను సందడిగా మార్చనున్నారు. సంగీతం మరియు క్రికెట్ కలయికతో అభిమానులకు గుర్తుండిపోయే అనుభవాన్ని అందించేందుకు ఈ కార్యక్రమం సిద్ధమైంది. ఇక క్రికెట్ విషయానికి వస్తే, భారత జట్టు అద్భుత ప్రదర్శనతో ఫైనల్‌కు చేరుకుంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత జట్టు సెమీఫైనల్లో ఇంగ్లాండ్ జట్టును ఏడు పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగింది. చివరి ఓవర్ వరకు సాగిన ఈ మ్యాచ్ అభిమానులను ఉత్కంఠకు గురి చేసింది. ఇదే సమయంలో న్యూజిలాండ్ జట్టు కూడా అద్భుత ప్రదర్శనతో ఫైనల్‌కు చేరుకుంది. సౌతాఫ్రికాపై తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గారట జరిగిన విషయం విదితమే.. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో భారత జట్టు నాలుగోసారి ఫైనల్‌లోకి ప్రవేశించింది. ఈ మ్యాచ్ గెలిస్తే, భారత్ మూడోసారి టీ20 ప్రపంచ కప్ టైటిల్ గెలిచిన తొలి జట్టుగా కొత్త రికార్డు సృష్టించే అవకాశం ఉంది. మరోవైపు న్యూజిలాండ్ జట్టు రెండోసారి ఫైనల్‌కు చేరుకుంది. కివీస్ ఇప్పటివరకు టీ20 ప్రపంచ కప్ టైటిల్ గెలవలేదు. ఈసారి తమ తొలి ట్రోఫీని గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. స్వదేశంలో మ్యాచ్ జరుగుతుండటం భారత జట్టుకు కొంత ప్రయోజనంగా భావిస్తున్నారు. అయితే ఐసీసీ టోర్నీల్లో న్యూజిలాండ్ తరచుగా భారత్‌కు గట్టి పోటీ ఇచ్చిన విషయం కూడా గమనించాల్సిందే. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌లలో భారత్ ఓడిపోయిన రికార్డు ఉంది. కాబట్టి ఈసారి జరిగే ఫైనల్ మ్యాచ్ మరింత ఉత్కంఠభరితంగా ఉండబోతుందని క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## బిగ్‌షాక్

### క్రికెట్ అభిమానులకు బ్యాడ్ న్యూస్

- నేడు రిటైర్‌మెంట్ ప్రకటించనున్న సూర్యకుమార్ యాదవ్!?
- స్కై రిటైర్‌మెంట్ ప్రకటించనున్నట్లు ప్రచారం




**అహ్మదాబాద్:** భారత క్రికెట్ అభిమానులకు ఒకవైపు టీ20 ప్రపంచకప్ ఫైనల్ ఉత్సాహం ఉంటే.. మరోవైపు ఒక చేదు వార్త సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో నేడు (మార్చి 8)న న్యూజిలాండ్‌తో జరగనున్న ఈ చారిత్రాత్మక పోరు తర్వాత.. టీమ్ ఇండియా 'మిస్టర్ 360' ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రస్తుతం భారత టీ20 జట్టుకు సారథిగా వ్యవహరిస్తున్న సూర్యకుమార్, ఈ మెగా టోర్నీ ఫలితంతో సంబంధం లేకుండా తన కెరీర్‌కు ముగింపు పలకాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. గెలిచినా, ఓడినా ఇదే తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ అని ఆయన భావిస్తున్నట్లు నెట్టింట వార్తలు వైరల్ అవుతున్నాయి.

ముఖ్యంగా యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతోనే స్కై ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సూర్యకుమార్ యాదవ్ అంటేనే విధ్వంసకర బ్యాటింగ్ గుర్తొస్తుంది. అయితే.. ఈ ప్రపంచకప్‌లో ఆయన గణాంకాలు చూస్తుంటే ఆ పదును కాస్త తగ్గినట్లు కనిపిస్తోంది. ఈ టోర్నీలో ఇప్పటివరకు 8 ఇన్నింగ్స్‌ల్లో 242 పరుగులు చేసినా.. ఆయన స్ట్రైక్ రేట్ 137.50 వద్దే ఆగిపోయింది. గతంలో 150కి పైగా స్ట్రైక్ రేట్‌తో విరుచుకుపడే సూర్య, ఇప్పుడు కాస్త నెమ్మదించడం అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు ఇషాన్ కిషన్, సంజు శాంసన్ వంటి కుర్రాళ్లు 180కి పైగా స్ట్రైక్ రేట్‌తో దూసుకుపోతుండటం కూడా స్కై ఆలోచనలో మార్పు తెచ్చి ఉండవచ్చని టాక్.

35 ఏళ్ల వయసులో ఉన్న సూర్యకుమార్.. ప్రస్తుతం కేవలం టీ20 ఫార్మాట్‌కే పరిమితమయ్యారు. టెస్టుల్లో ఒక్క మ్యాచ్, వన్డేల్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడం (37 మ్యాచ్‌ల్లో 773 పరుగులు) ఆయన కెరీర్‌పై ప్రభావం చూపాయి. టీ20ల్లో 112 మ్యాచ్‌ల్లో 3272 పరుగులు సాధించి లెజెండరీ హోదా పొందినప్పటికీ.. భవిష్యత్తు టీమ్ బిల్డింగ్ దృష్ట్యా స్వచ్ఛందంగా తప్పుకోవడమే మేలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన అనేది రాలేదు. ఒకవేళ ఇదే నిజమైతే.. రేపు జరగబోయే ఫైనల్ మ్యాచ్ సూర్యకుమార్ యాదవ్ కెరీర్‌లో ఒక ఎమోషనల్ ఎండింగ్ కానుంది. మరి ఈ స్టార్ ప్లేయర్ కప్పుతో తన ప్రయాణాన్ని ముగిస్తారో లేదో చూడాలి.

## గంభీర్ కాస్త జాగ్రత్త!

### అహ్మదాబాద్ పిచ్‌పై టీమిండియాను ముంచే 'ముల్లు' ఇతనే!

అహ్మదాబాద్: క్రికెట్ ప్రపంచం మరో మహా సంగ్రామానికి రంగం సిద్ధమైంది. 2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ టైటిల్ వేటలో భారత జట్టు ఆఖరి మెట్టుపై నిలిచింది. హోమ్ గ్రౌండ్ అహ్మదాబాద్‌లో న్యూజిలాండ్‌తో తలపడనున్న టీమిండియాకు ఈ మ్యాచ్ అంత సులువు కాదనిపిస్తోంది. ముఖ్యంగా సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన కివీస్ ఫామ్ చూస్తుంటే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్‌లు సరికొత్త వ్యూహాలు రచించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మ్యాచ్‌లో కివీస్ జట్టు నుంచి టీమిండియాను ముంచే ముల్లు ఎవరో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

విధ్వంసక బ్యాటర్లు ఒకెత్తయితే.. ఆ స్పిన్నర్ మరొకెత్తు!

న్యూజిలాండ్ జట్టులో ఫిన్ అలెన్, టిమ్ సీఫెర్ట్ వంటి విధ్వంసక బ్యాటర్లు ఉన్నప్పటికీ, భారత బౌలర్లు వారిని కట్టడి చేయగలరనే నమ్మకం ఉంది. కానీ, టీమిండియా బ్యాటర్లకు అసలైన సవాలు విసిరేది మాత్రం కివీస్ స్పిన్ అస్త్రం, భారత సంతతి ఆటగాడు రచిన్ రవీంద్ర. సాధారణంగా రచిన్ రవీంద్ర బ్యాటర్‌గా గుర్తింపు పొందినప్పటికీ, ఈ ప్రపంచ కప్‌లో బౌలర్‌గా అదరగొడుతున్నాడు. ఇప్పటివరకు 8 మ్యాచ్‌ల్లో 6.88 ఎకానమీతో 11 వికెట్లు పడగొట్టి కివీస్ తరఫున టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. తన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెడుతూ మ్యాచ్ విన్నర్‌గా మారుతున్నాడు.

ఒకప్పుడు స్పిన్ ఆడటంలో భారతీయులు దిట్టలు అనే పేరు ఉండేది. కానీ ఇటీవల కాలంలో టీమిండియా బ్యాటర్లు స్పిన్ బౌలింగ్‌లో తడబడుతున్నారు. ఈ టోర్నమెంట్‌లో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఎక్కువ సార్లు స్పిన్నర్లకే వికెట్ పారేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఫామ్‌లో ఉన్న సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్‌లను ఎడమచేతి వాటం స్పిన్నర్లతో కట్టడి చేయడం కివీస్ ప్లాన్‌గా తెలుస్తుంది. రచిన్ రవీంద్రకు భారత పిచ్‌లపై ఉన్న అపారమైన అవగాహన (ఖూహా అనుభవం) అతడిని మరింత ప్రమాదకారిగా మారుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నరేంద్ర మోడీ స్టేడియంలోని పిచ్ స్పిన్నర్లకు సహకరిస్తే, రచిన్ రవీంద్ర భారత జట్టు విజయానికి అడ్డుగోడలా నిలిచే అవకాశం ఉందని అంటున్నారు. స్వదేశీ గడ్డపై ఆడుతున్నప్పటికీ, కివీస్ జెర్సీ ధరించిన ఈ భారత సంతతి ఆటగాడిని టీమిండియా ఎలా ఎదుర్కొంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. భారత విజయానికి కోచ్ గంభీర్, కెప్టెన్ సూర్య ఎలాంటి వ్యూహాలను అమలు చేయబోతున్నారు అనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.



# గద్దర్ సినీ అవార్డుల ప్రకటన



- చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు
- కమలహాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు
- సుద్దాల అశోక్ తేజకు సినారె అవార్డు
- ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి
- ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా
- ఉత్తమ తృతీయ చిత్రంగా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్‌షో
- ఉత్తమ నటుడిగా నాగచైతన్య..
- ఉత్తమ నటిగా రష్మిక మందన్నా
- ఉత్తమ దర్శకుడిగా సాయిలు
- ఉత్తమ సంగీత దర్శకుడు - మార్క్ రాబిన్
- ఉగాది రోజు అవార్డుల బహుకరణ






**హైదరాబాద్,మార్చి7:** గద్దర్ సినీ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 2025లో విడుదలైన చిత్రాలకు గద్దర్ అవార్డులను శనివారం ప్రకటించారు. అగ్ర నటుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతో సత్కరించనున్నారు. ఇక, ప్రముఖ నటుడు కమల్ హాసన్‌ను పైడి జయరాజ్ అవార్డు, గేయ రచయిత సుద్దాల అశోక్ తేజను సినారె అవార్డు వరించింది. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికెట్ పొందిన చిత్రాలకు, షార్ట్‌ఫిల్మ్‌లకు ఈ అవార్డులు ప్రకటించారు. మార్చి 19 ఉగాది రోజున ఈ పురస్కారాల ప్రదానం జరగనుంది. ఈ ప్రకటన సినీ వర్గాల్లో, అభిమానుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. గతేడాది ప్రారంభమైన ఈ పురస్కారాల పరంపర, ఈసారి మరిన్ని ప్రతిష్మాత్మక విభాగాలతో ముందుకు వచ్చింది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవికి 'ఎన్టీఆర్ నేషనల్' అవార్డు ప్రకటించడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డుల స్థానంలో సినీ కళాకారులకు గద్దర్ అవార్డులను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దాదాపు దశాబ్ద కాలంపాటు నిలిచిపోయిన ప్రభుత్వ పురస్కారాల సంప్రదాయం రేవంత్‌రెడ్డి సర్కార్‌లో మళ్లీ ప్రారంభం కావడంతో కళాకారులకు ఎంతగానో ప్రోత్సాహంగా ఉందని సినీ ప్రముఖులు చెబుతున్నారు. ఈసారి ఉగాది రోజున సినీతారల సందడితో ఈ వేడుకను అత్యంత వైభవంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహించనుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' రెండో విడత విజేతలను జ్యూరీ కమిటీ ప్రకటించింది. ఈ ఏడాది అవార్డుల్లో దిగ్గజ నటీనటులు, సాంకేతిక నిపుణులకు పెద్దపీట వేశారు. ఈ ఏడాది వివిధ విభాగాల్లో ఎంపికైన ప్రముఖుల జాబితాను ప్రకటించింది. స్పెషల్ అవార్డుల విభాగంలో ఎన్టీఆర్ జాతీయ అవార్డు - చిరంజీవిని వరించింది. రఘుపతి వెంకయ్య అవార్డు - రమేశ్ ప్రసాద్, పైడి జయరాజ్ అవార్డు - కమల్ హాసన్,నాగిరెడ్డి చక్రపాణి అవార్డు - అశ్వనీదత్,ఏఎన్ఆర్ అవార్డు - జయసుధ, టీఎల్.కాంతారావు అవార్డు - ఆర్.నారాయణ మూర్తి,సి.నారాయణ రెడ్డి అవార్డు - సుద్దాల అశోక్ తేజ,బీఎన్ రెడ్డి అవార్డు - సింగీతం శ్రీనివాసరావులను వరించాయి. ఇక ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి, ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా, ఉత్తమ తృతీయ చిత్రంగా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షోలను ఎంపిక చేశారు. ఉత్తమ నటుడు - నాగచైతన్య (తండేల్),ఉత్తమ నటి - రష్మిక (ది గర్ల్ ఫ్రెండ్),ఉత్తమ దర్శకుడు - సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి),బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ అన్ నేషనల్ ఇంటిగ్రేషన్ - తండేల్,ఉత్తమ సందేశాత్మక చిత్రం - కోర్ట్,ఉత్తమ ప్రజాదరణ చిత్రం - సంక్రాంతికి వస్తున్నాం,ఉత్తమ నూతన దర్శకుడు - సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్),ఉత్తమ బాలల చిత్రం-అనగనగా ఉత్తమ సహాయ నటుడు - శివాజీ (దండోరా),ఉత్తమ సహాయ నటి - భూమిక (యుఫోరియా),ఉత్తమ సంగీత దర్శకుడు - మార్క్ రాబిన్ (దండోరా),ఉత్తమ గాయకుడు - అనురాగ్ కులకర్ణి (రాజు వెడ్స్ రాంబాయి),ఉత్తమ గాయని - సాహితీ చాగంటి (కన్నప్ప), ఉత్తమ బాలనటుడు - మాస్టర్ రోహన్ (ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో),ఉత్తమ కథా రచయిత - గుణశేఖర్ (యుఫోరియా),ఉత్తమ స్క్రీన్ ప్లే - అనిల్ రావిపూడి (సంక్రాంతికి వస్తున్నాం),ఉత్తమ గేయ రచయిత - నందకిశోర్ (కుబేర),ఉత్తమ సినిమాటోగ్రాఫర్ - కార్తీక్ ఘట్టమనేని (మిరాయ్),ఉత్తమ ఎడిటర్ - శ్రీకర్ ప్రసాద్ (మిరాయ్),ఉత్తమ ఆడియోగ్రాఫర్ - ఎం.ఆర్ రాధాకృష్ణన్ (కిష్కింధపురి),ఉత్తమ కొరియోగ్రాఫర్ - సందీప్ (ఛాంపియన్),ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్ - తోటతరణి (ఛాంపియన్),ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ - గోవిందరాజు (అఖండ -2),ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ - చంద్రకాంత్ (ఛాంపియన్),ఉత్తమ యాక్షన్ కొరియోగ్రాఫర్ - పీటర్ హెయిన్స్ (ఛాంపియన్),స్పెషల్ జ్యూరీ అవార్డుల కింద శ్రీరాజ్ రాచకొండ (23 ఫిల్మ్),చైతు జొన్నలగడ్డ (రాజు వెడ్స్ రాంబాయి),రోషన్ మేక (ఛాంపియన్),అనంతిక (8 వసంతాలు)కు దక్కాయి. గద్దర్ అవార్డులపై సినీరంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ అవార్డులను మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించే వేడుకలో ప్రదానం చేయనున్నారు. స్పెషల్ జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ నేతృత్వంలోని కమిటీ ఈ అవార్డులను ఎంపిక చేసింది.

## చిరుకు ఎన్టీఆర్ అవార్డు రావడం అభినందనీయం

### అవార్డు విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్

### నాగచైతన్యకు అవార్డుపై నాగార్జున ఆనందం

**హైదరాబాద్, మార్చి 7:** అగ్ర కథానాయకుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారం వరించింది. దీంతో ఆయనకు అభినందనలు చెబుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్ట్ పెట్టారు. ఈ వార్త తనకెంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమలో చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. గద్దర్ అవార్డులకు ఎంపికైన ప్రతి ఒక్కరికీ పవన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇక ఈ అవార్డు విజేతలకు అగ్ర కథానాయకుడు నాగార్జున కూడా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తన కుమారుడు నాగచైతన్యను ప్రత్యేకంగా అభినందించారు. చైతూ ఉత్తమ నటుడిగా ఎంపికైనందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. 'తండేల్' సినిమాలో అద్భుతంగా నటించాడని, ఈ అవార్డుకు అతడు అర్హుడని కొనియాడారు. 'దుల్ల కొడతా నాన్న' అంటూ తండేల్ డైలాగుకు హార్ట్ ఎమోజీ జోడించి అభినందించారు. తెలంగాణ ప్రభుత్వానికి నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు. ఏయన్నార్ పేరుతో అవార్డును ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏయన్నార్ అవార్డు జయసుధకు రావడం ఆనందంగా ఉందన్నారు.తాజాగా ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో ఈటీవీ విన్ సత్తా చాటింది. నాణ్యమైన కంటెంట్‌తో కుటుంబ ప్రేక్షకులను అలరించేందుకు ఎప్పుడూ ముందుండే ఈటీవీ విన్ ఏకంగా 6 అవార్డులను సొంతం చేసుకుంది. ఈ సంస్థ నిర్మించిన రాజు వెడ్స్ రాంబాయి 4 అవార్డులకు ఎంపిక కాగా.. ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ (డెబ్యూ)గా లిటిల్ హార్ట్స్, ఉత్తమ బాలల చిత్రంగా అనగనగా నిలిచాయి.



## దీపికకు మద్దతు ప్రకటించిన

# అనన్య పాండే



ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన వర్కింగ్ అవర్స్ అంశంపై తాజాగా నటి అనన్య పాండేమాట్లాడారు. కరీనా కపూర్, కల్యాణి ప్రియదర్శన్‌లతో కలిసి ఆమె 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో వర్కింగ్ అవర్స్ గురించి ప్రస్తావించారు. 'దీపికా పదుకొణె అంకితభావం ఉన్న నటి. నేను ఆమెతో కలిసి పని చేశాను. అప్పుడు దీపిక ఎలాంటి డిమాండ్లు చేయలేదు. వర్క్‌షాప్‌లకు కూడా వచ్చేవారు. షూటింగ్ విషయంలో ఎప్పుడూ ఫిర్యాదులు చేయలేదు. ఇప్పుడు ఆమె ఒక బిడ్డకు తల్లి. ఆ పాపకు కనీసం రెండేళ్లు అయినా పూర్తిగా దీపిక అవసరం ఉంటుంది. అందుకే ఇప్పుడు ఇలాంటి డిమాండ్ చేశారు. ఇందులో తప్పేం లేదు. ఆమె డిమాండ్‌కు పూర్తి మద్దతు ఇస్తాను' అని అనన్య అన్నారు. కరీనా తల్లి అయిన తర్వాత ఇండస్ట్రీలో పాత ఆలోచనా ధోరణిని మార్చేశారని అనన్య అభిప్రాయపడ్డారు. ఆమె తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఇప్పుడు వస్తోన్న హీరోయిన్లకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నాయన్నారు. పరిశ్రమలో హీరోయిన్స్ తమ వ్యక్తిగత జీవితానికి, వృత్తికి మధ్య సమతుల్యత పాటించేలా నిర్మాతలతో చర్చలు జరపడంలో తప్పులేదని అనన్య పేర్కొన్నారు. పని వేళల విషయంలో ఎటువంటి కఠినమైన నిబంధనలు ఉండకూడదన్నారు. దీపికా లాంటి స్టార్ హీరోయిన్ ఇలాంటి మార్పును డిమాండ్ చేయడం వల్ల భవిష్యత్తులో అందరికీ మేలు జరుగుతుందని పేర్కొన్నారు.



## ఉస్తాద్ భగత్‌సింగ్.. నెట్‌ఫ్లిక్స్‌తో కుదరిన డీల్

ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న హరీశ్ శంకర్ ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభమైన కొన్ని రోజుల్లోనే ఓటీటీ డీల్ కుదిరినట్లు ఆయన తాజాగా తెలిపారు. తన వ్యక్తిగత పరిశీలన కోసం కీలక సన్నివేశాలను ఎడిట్ చేసి ఒక చిన్న వీడియో సిద్ధం చేసుకున్నానని.. ఆ విజువల్స్ చూసిన నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులు సినిమాపై సంతృప్తి వ్యక్తం చేశారని హరీశ్ శంకర్ పేర్కొన్నారు. ఆ క్లిప్స్‌లోని కంటెంట్, మేకింగ్ స్టైల్ నచ్చడంతో 20 నిమిషాల్లోనే డీల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆయన వివరించారు. రూ.80కోట్ల కు ఈ సినిమా ఓటీటీ డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ - హరీశ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఓవర్సీస్‌లో దీని బుకింగ్స్ కూడా ప్రారంభమైన విషయం తెలిసిందే.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861